ఈనాడు
కర్నూలు
ఆదివారం 31 డిసెంబరు 2017 16 పేజీలు

■ మొక్కల పెంపకానికి రెండేళ్లలో రూ.5.75 కోట్ల ఖర్చు
■ మారాకు వేయకుండానే మాయం
■ ఘోరంగా విఫలమైన పథకం
■ బోసిపోతున్న రహదారులు

పచ్చ ధనం.. స్వాహాయణం



అశోకుడు బాటలకు ఇరువైపులా చెట్లు నాటించెను. అని పాఠాల్లో చదువుకుంటాం. ఆయన స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శంగా నిలవాలనుకుంటాం. ఆధునిక అశోకులు కూడా మొక్కల పెంపకంపై ఎనలేని ప్రేమ చూపుతున్నారు. కానీ, వారు చేసే సోకులన్నీ పచ్చ'ధనం' మేసేసేందుకే. ఎలాంటి ఖర్చు లేకుండా ఒకప్పుడు మన పెద్దలు వేసిన మొక్కలే నేడు వృక్షరాజాలై దశాబ్దాలుగా తరగని సేవలందిస్తున్నాయి. పలు రహదారులను రక్షిస్తున్నాయి. ప్రయాణికులను సేద తీరుస్తున్నాయి. నేడు విభిన్న శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న మొక్కల పెంపకం మాత్రం 50 శాతం కూడా విజయవంతం కావడం లేదు. పథకం మాటున మాత్రం రూ.కోట్లు పెద్దల బొక్కసాల్లో చేరిపోతున్నాయి.

- న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు, మంత్రాలయం

విఫల నేత్రం

రహదారులకు ఇరువైపులా మొక్కలను పెంచాలని ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి పథకం కింద నిధులు మంజూరు చేసింది. పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల పరిధిలో ఉండే మార్గాల్లో మొక్కల పెంపకం చేపట్టాలని భావించారు. దీనికోసం ముందుగా రహదారుల ఇరువైపులా గుంతలు తవ్వడం, మొక్కల సరఫరా, రోజూ నీళ్లు పోసేందుకు కూలీలకు ఉపాధి పనులు కేటాయించారు. ఇంత పకడ్బందీగా ప్రణాళిక చేసినా ఫలితం ఎందుకు లేదంటే అవినీతి చీడే కారణమన్నది బహిరంగ రహస్యం. మొక్కల పేరిట నిధులు మెక్కేయడంతో నేడు రహదారులన్నీ వెలవెలబోతున్నాయి.

రెండేళ్లుగా... : మొక్కల పెంపకం కింద 2016-17, 2017-18లో మొక్కలు పెంచేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రహదారికి గుంత తవ్వితే రూ.35, నీళ్లు పోసేందుకు రోజుకు రూ.125 చొప్పున కూలి కేటాయించారు. వీటిని ఆయా మండలాల పరిధిలో కూలీలకు అప్పగించారు. రహదారుల్లో మొక్కలకు నీళ్లు పోసినట్లు జాబ్‌కార్డులో నమోదు చేసుకున్నారే తప్ప మొక్కలు బతికింది లేదు. ఏ గ్రామానికి వెళ్లి చూసినా మొక్కలు బదులుగా ముళ్ల పొదలు కనిపిస్తున్నాయి. అధికారులు, మేట్లకు దాహం తీరిందే తప్ప పచ్చదనం కనిపించదు.

ఏం చేయాలి?: రహదారికి ఇరువైపులా వేసిన మొక్కలకు నీటి ట్యాంకరు ద్వారా రోజూ ఉదయం, సాయంత్రం నీరు పోయాలి. మొక్క చుట్టూ కంచె ఏర్పాటు చేసి పెంపకం చేపట్టాలి. ముఖ్యంగా కానుగ, వేప, నీలగిరి, ఇతర మొక్కలను నాటాలి. వీటికి కనీసం మూడేళ్ల పాటు నీరు పోసి బతికించాలి. ఇవేవీ పట్టించుకోకుండా వదిలేశారు. మొదట్లో కొన్నిచోట్ల నాటారే తప్ప ఆ తర్వాత సంక్షరణ చేపట్టలేదు. ఫలితంగా నిధులు

(మిగతా 2లో)



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

జన్మభూమిని విజయవంతం చేద్దాం

■ ప్రతి నియోజకవర్గానికి ఐఏఎస్ స్థాయి ఉన్నతాధికారి
■ ఫిర్యాదులన్నీ ఆన్‌లైన్‌లో నమోదు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అధికారులంతా కలసికట్టుగా విజయవంతం చేయాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం తన క్యాంపు కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఒక్కోరోజు ఒక్కో అంశంపై అన్ని గ్రామాల్లో చర్చ జరగాలన్నారు. జిల్లా, (మిగతా 2లో)

జలసిరులు సొంతం
పాడిపంటల భాగ్య వసంతం 8, 9లో

ఈనాడు క్లాసిఫైడ్స్
6, 7 పేజీలలో



మాతృమూర్తులం.. మమతానురాగాల కోవెలలం..

పాణ్యంలోని ఓ పాఠశాలలో నిర్వహించిన ఫ్యాషన్ షోలో విద్యార్థుల తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దైనందిన కార్యక్రమాలకు విభిన్నంగా ఆటపాటలతో గడిపారు.

- వివరాలు 16లో

అవివాహితులకు సువర్ణావకాశం

అన్ని కులస్థుల వధూవరులకు ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం



కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులస్థుల అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించాం. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరమవుతుంది. ఆసక్తి గల యువతీ యువకుల తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు 31వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

ఈనాడు కార్యాలయం, 40- 319-1, ఒకటో అంతస్తు, రాజ్ థియేటరు ఎదురుగా, రాజ్‌విహార్, కర్నూలు.

ఫోన్ నంబర్లు: 8008551140, 9100058127.

రిజిస్ట్రేషన్ కోసం వచ్చేటప్పుడు వధువు, వరుడు వివరాలను Biodata, ID proof(Aadhar/Pan-card/Voter ID/Driving Licence/Passport) & photos వెంట తీసుకురావాలి. లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు.

నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోసం నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు సైతం లభ్యమవుతాయి.

www.eenadupellipandiri.net వైబ్‌సైట్లోకి వెళ్లి ఆన్‌లైన్‌లో సైతం రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దాత విఠల్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి శనివారం నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్‌కు చెందిన కె.విఠల్ శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. పర్యవేక్షకులు దాతకు శ్రీస్వామిఅమ్మవార్ల ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

గ్రామీణాభివృద్ధే ప్రధాన ధ్యేయం

☛ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వెంకటరెడ్డి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా బ్యాంకు పనిచేస్తుందని కడప ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వెంకటరెడ్డి అన్నారు. ఆదోని పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో శనివారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నూతన శాఖను ఛైర్మన్ వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్ మాట్లాడారు. బ్యాంకు వ్యవసాయ, అనుబంధ రంగాలకు ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రంగానికి 80 శాతం రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు, కడప, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుకు సంబంధించి 544 శాఖలు ఉన్నాయన్నారు. ఐదు జిల్లాలో రూ.23500 కోట్ల వ్యాపారం జరుగుతుందన్నారు. అన్ని రకాల రుణాలు అందిస్తూ ఖాతాదారుల సేవలు అందిస్తున్నామన్నారు. 2016లో రూ.4,912 కోట్లు ఉండేదని, ప్రస్తుతం ప్రతి సంవత్సరం బ్యాంకు వ్యాపారం పెరుగుతుందన్నారు. ఈ ఏడాది అర్ధ సంవత్సరానికి 12 శాతం అభివృద్ధి సాధించామన్నారు. డిపాజిట్లపై అత్యధికంగా వడ్డీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు కర్నూలు రీజనల్ మేనజరు రామసుబ్బారావు, కర్నూలు సీనియర్ మేనేజరు శ్రీనివాసమూర్తి, ఆదోని నూతన బ్రాంచ్ మేనేజరు సుదర్శన్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్లు రామచంద్రరావు, రఘు,ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వెంకటరెడ్డి

పచ్చ 'ధనం'.. స్వాహాయణం

(మొదటిపేజీ తరువాయి) మాత్రం కరిగిపోయాయి. ప్రస్తుతం ఏ దారిలో చూసినా ఒక మొక్క కనిపించడం లేదు.

◆ కోసిగి మండలంలో 11 పంచాయతీల్లో 30 కి.మీ.లకు రూ.కోటికి ప్రతిపాదనలు పెట్టగా 22.25 కి.మీ.లకు రూ.79.80 లక్షల మంజూరు చేశారు. మొదట ఏడాది మాత్రమే మొక్కలు పెంచి ఆ తర్వాత వదిలేశారు. వీటి పరిధిలో రూ.5.92 లక్షలు ఖర్చు చేసినట్లు చూపించారు. జంపాపురం రహదారిలో 1.5 కి.మీ. మొక్కలు వేసినట్లు చూపించి రూ.38 వేలు నొక్కేశారు.

◆ డోన్‌లో 8.52 కి.మీ.కు రూ.2.53 లక్షలు, కోడుమూరు మండలంలో 59 కి.మీ.కు రూ.39 లక్షలు, ఆదోని మండలంలో 59 కి.మీ.కు రూ.29 లక్షల ఖర్చు చేసినట్లు చూపారు. ఈ మండలాల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయి.

◆ సి.బెళగల్ మండలంలో 29 కి.మీ.కు రూ.29 లక్షలు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, బేతంచర్ల, గూడూరు, నందికొట్కూరు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటినట్లు సాకు చూపి రూ.50 లక్షల పైగానే సొమ్ము చేసుకున్నారు. ఇదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల పరిస్థితి ఉంది.



రహదారికి ఇరువైపులా మొక్కలు లేని దృశ్యం

40 శాతం బతికే ఉన్నాయి

పుల్లారెడ్డి, ఉపాధి హామీ పథకం పీడీ

జిల్లాలో నాటిన మొక్కలకు కూలీలకు డబ్బు చెల్లించారు. బతికిన వాటికి మాత్రమే జాబ్ కార్డు ప్రకారం చెల్లించాం. రెండేళ్లలో రహదారుల ఇరువైపులా వేసిన మొక్కల్లో 40 శాతం బతికి ఉన్నాయి. ప్రస్తుతం మొక్కల పెంపకం కోసం రక్షణ చర్యలు చేపడతాం. రహదారులకు ఇరువైపులా నీళ్లు, కంచె ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేశాం.

మండలాలు : 53	**పనులు జరిగినవి :** 2,213
జిల్లాలో మొత్తం పనులకు ప్రతిపాదనలు: 2,215	**కి.మీ.:** 966
కిలోమీటర్లు : 1,085	**మొక్కలు ఉన్నవి:** 3,86,560
మొత్తం మొక్కలు : 4,33,990	**ఖర్చు :** 5,79, 06,000



ముళ్ల పొదల మధ్య ఉన్న ఈ బోర్డు మహాత్మాగాంధీ మొక్కల పెంపకం పథకానిది. ఇది నాగలదిన్నె-నందవరం రహదారికి ఇరువైపులా మూడు కిలోమీటర్ల మేర రెండేళ్ల కిందట మొక్కలు వేసినట్లు తెలుపుతోంది. కానుగ, వేప, ఇతర మొక్కలు 1280 నాటినట్లు రాశారు. వీటికి రూ.11 లక్షలు కేటాయించగా రూ.5.10 లక్షలు ఖర్చయినట్లు చూపించారు. రహదారి వెంబడి మొక్కలను పరిశీలిస్తే అక్కడక్కడా మాత్రమే కనిపిస్తున్నాయి. వీటికి అసలు నీళ్లు పోసింది లేదని స్థానికులు తెలిపారు. రూ.లక్షల నిధులు దుర్వినియోగమయ్యాయి.



ఇది ఎమ్మిగనూరు-సోగనూరు రహదారి. ఈ మార్గంలో 425 మొక్కలను నాటినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. వీటి కోసం రూ.1.10 లక్షలు ఖర్చు చేశారు. వీటి నిర్వహణ నీటి వసతి, బోదులు తీయడం, పెంపకం కోసం మరో రూ.28 వేలు ఖర్చు చేశారు. దారి పొడవునా ఒక్క మొక్క కనిపించడం లేదు. అంతా ముళ్ల చెట్లు దర్శనమిస్తున్నాయి. ఎమ్మిగనూరు మండలంలో బనవాసి, ఏనుగుబాల, గుడేకల్లు, కడిమెట్ల, కడివెళ్ల, కందనాతి, కోటేకల్లు, మల్కాపురం, టీఎస్‌కూలూరు గ్రామాల్లో 59.5 కి.మీ.లకు రూ.1.85 కోట్ల ప్రతిపాదనలు పెట్టగా ఇందులో 37.9 కి.మీ. మొక్కలు నాటి రూ. 1193 లక్షలు ఖర్చు పెట్టినట్లు రికార్డుల్లో పేర్కొన్నారు. రహదారుల్లో ఆలనా పాలనా లేక మొక్కలన్నీ నామరూపాలు లేకుండాపోయాయి.



మాచాపురం-ఇబ్రహీంపురం రహదారిలో కిలోమీటరుకు రూ.3.57 లక్షలను మొక్కల పెంపకానికి ఖర్చు చేశారు. కానీ, రహదారిలో చూద్దామన్నా ఒక మొక్క లేదు. అన్నీ ముళ్లపొదలు, ఎండిన గడ్డపరకలు దర్శనమిస్తున్నాయి. హాలహర్విలో 10.34 కి.మీ.లకు రూ.1.76 లక్షలు, కనకవీడు పేటకు 7 కి.మీ.కు రూ.4.78 లక్షలు, మిట్టసోమాపురం రహదారిలో 5 కి.మీ.కు రూ.3.55 లక్షలు, ఖర్చు చేసినట్లు చూపించారు. అయినా పచ్చదనం లేదు.



కల్లుదేవకుంట-సూగూరు రహదారిలో 400 మొక్కలు నాటినట్లు రికార్డులో నమోదు చేశారు. దీనికి రూ.1.10 లక్షలు ఖర్చు చేసినట్లు నిధులు స్వాహా చేశారు. కానీ, నేడు మొక్కలు లేవు. మంత్రాలయం మండలంలో 61 పనులకు 9 కి.మీ. పరిధిలో 3,560 మొక్కలు నాటి రూ.3.60 లక్షలు ఖర్చు చేసినట్లు చూపించారు. అసలు ఏ గ్రామంలోనూ మొక్కలు వేసిన దాఖలాలు లేవు.

జిల్లాకు 21 మంది ఉప సర్వేయర్లు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాకు 21 మంది డిప్యూటీ సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని సర్వే ఏడీ చిన్నయ్య శనివారం తెలిపారు. జిల్లాలో 27 పోస్టులు ఖాళీగా ఉండగా 21 మందిని నియమించినట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీన వీరికి పోస్టింగులు ఇస్తామన్నారు.

జన్మభూమిని విజయవంతం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి) మండల, గ్రామాల్లో సాధించిన ప్రగతి వివరాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రోజు ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని, ఈ ప్రసంగాన్ని టెలివిజన్ల ద్వారా ఫైబర్ కనెక్షన్, ఫేస్‌బుక్ తదితర మార్గాల ద్వారా ప్రత్యక్ష ప్రసారాలను ప్రజలకు చూపేలా చేయాలన్నారు. 11వ తేదీన మండలస్థాయిలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, బ్రాహ్మణ తదితర కార్పొరేషన్ల నుంచి లబ్ధిదారులకు పెద్దఎత్తున రుణాలు పంపిణీ చేయాలని ఎల్‌డీఎం మోహన్‌కు సూచించారు. ఎన్‌ఆర్‌ఐలు, రాష్ట్రేతర ప్రాంతాల్లో స్థిరపడిన వారిని జన్మభూమి కార్యక్రమానికి ఆహ్వానాలు పంపి జన్మభూమి గ్రామసభల్లో పాల్గొనేలా చూడాలన్నారు. జన్మభూమి కమిటీ బృందాలను పక్కనపెట్టి లబ్ధిదారుల వినతులను గుర్తించి అర్హత మేరకు వాటిని పంపాలన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ధ్రువపత్రాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ ప్రసన్న వెంకటేష్, రెండో జేసీ రామస్వామి, డీఆర్వో శశిదేవి, ముఖ్య ప్రణాళికశాఖ జేడీ ఆనంద్‌నాయక్, జడ్పీ సీఈవో బీఆర్ ఈశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు జిల్లా అధికారులతో మంత్రి కాల్వ సమీక్ష

ఐదో విడత జన్మభూమి కార్యక్రమ నిర్వహణపై కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆదివరాం సమీక్షించనున్నారు. ఈ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది.



సదస్సుకు హాజరైన అధికారులు


విత్తనం జాతి పొట్టేళ్లు

మహిళల జీవనోపాధులు పెంచి వారి స్థితిగతులు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపట్టింది. పంటలపై ఆధారపడి జీవిస్తున్న రైతులు.. వర్షాభావం తక్కువ ఉన్న గ్రామాలను ఎంపిక చేసి స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మాదిరిగానే పురుషులను భాగస్వామ్యం చేస్తూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సమ్మిళిత అభివృద్ధి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నిధులు కేటాయిస్తోంది. స్థానికంగా అధికంగా పండించే పంటలను ప్రామాణికంగా ఎంపిక చేసి చిన్నపాటి వ్యాపారానికి అతి తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తూ వారి అభివృద్ధికి చేయూతనిస్తోంది.

- న్యూస్‌టుడే-కర్నూలు విద్య

- గ్రామీణ సమ్మిళిత పథకం కింద తక్కువ వడ్డీకి రుణాలు
- జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు
- 15 మండలాలకు రూ.1.50 కోట్లు మంజూరు

జిల్లావ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సమ్మిళిత అభివృద్ధి పథకం గతేడాది నుంచి (ఏపీఆర్‌జీఐపీ) 17 మండలాల్లో అమలవుతోంది. ఇందులో 16 మండలాల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటుచేశారు. గొర్రెలు, మేకలపై అధికంగా జీవనం సాగిస్తున్న రెండు మండలాల్లో లైవ్‌స్టాక్ (వ్యవసాయ ఆధారితమైన) సంఘాలను అధికారులు ప్రారంభించారు. మొత్తంగా జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘంలో 2,021 గ్రూపులు ఉండగా బిజినెస్ ప్రణాళిక కింద ఒక్కో మండలానికి రూ.10 లక్షల చొప్పున రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. రుణాలు పొందిన లబ్ధిదారులు తిరిగి నిర్దేశించిన సమయంలోపు రూ.25 పైసల వడ్డీతో రుణాలు చెల్లించాలి.

స్వయంవృద్ధి.. పేదలకు లబ్ధి

- రెండు పథకాలు అమలవుతున్న 17 మండలాల్లో గుర్తింపు పొందిన గ్రూపులు రివాల్వింగ్ ఫండ్ పొందే సౌకర్యం ఉంది. సెర్ప్ నుంచి మొదటి విడతగా ఒక్కో గ్రూపునకు రూ.10 వేల చొప్పున 973 గ్రూపులకు రూ.97.30 లక్షలను ఖాతాలో జమ చేశారు.

- రెండు మండలాల్లో లైవ్‌స్టోక్ పథకానికి 134 గ్రూపులకు గొర్రెలు, మేకల ఉత్పత్తిని మరింత పెంపొందించి జీవనోపాధి వృద్ధి చేసుకొనేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనికిగాను రూ.15 వేల విలువ చేసే ఒక్కో విత్తనం పొట్టేలును మొదటి విడతగా 90 అందజేసింది. మిగిలిన మరో 40 పొట్టేళ్లను రెండో విడతలో సరఫరా చేయనున్నారు.

గ్రూపు నియామకం ఇలా..

ఆర్‌జీఐపీ పథకంలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన మండలాల్లో లబ్ధిదారుల ఎంపిక జరిగింది. గ్రూపులోని సభ్యులు పరిమితంగా ఒక్కో గ్రూపులో 10-12 చొప్పున ఉన్నారు. ఇందులో స్త్రీ, పురుషుల బేధం లేకుండా ఎవరైనా సభ్యత్వం పొందొచ్చు. ప్రతి సభ్యుడు ప్రతినెలా రూ.100 చొప్పున సంఘంలో జమ చేయాల్సి ఉంది. బోర్డు ఆఫ్ డైరెక్టర్ అనుమతి మేరకు సంఘం నుంచి రుణాలు పొందిన లబ్ధిదారుడు వ్యాపారం కోసం మాత్రమే ఖర్చు చేయాలి. మహిళా సంఘాల మాదిరిగానే వ్యాపారాభివృద్ధికి చర్చించేందుకు సమావేశాలు ఏర్పాటుచేసుకోవాలి. గొర్రెలు, మేకల ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు మందులు, చికిత్స కోసం రైతులు రివాల్వింగ్ ఫండ్ ద్వారా రుణాలు తీసుకునే రూ.25 పైసల వడ్డీతో తిరిగి నిర్దేశించిన సమయానికి చెల్లించాలి.

రైతు ఉత్పత్తిదారుల సంఘం

జిల్లాలో తక్కువ వర్షపాతం, ఎస్సీ ఎస్టీ జనాభా అధికంగా జీవిస్తున్న మండలాల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను అధికారులు ఏర్పాటు చేశారు. పెద్దకడుబూరులో 119 గ్రూపులు, గూడూరు 120, నందవరం 121, కృష్ణగిరి 129, బేతంచెర్ల 121, కొత్తపల్లి 155, జూపాడుబంగ్లా 122, కొలిమిగుండ్ల 103, వెల్దుర్తి 122, కౌతాళం 132, దేవనకొండ 124, తుగ్గలి 131, ఆస్పరి 131, ఆలూరు 120, కోసిగి 117, హొళగుందలో 121 గ్రూపులను తయారు చేశారు. ప్రతి మండలంలో లబ్ధిదారులు లావాదేవీలు జరుపుకొనేందుకు రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఆయా గ్రూపులు బ్యాంకులో రుణాలు తీసుకుని వ్యవసాయ రంగానికి అవసరమైన టార్పాలిన్, ఆయిల్ ఇంజిన్, పవర్ స్ప్రేయర్ కొనుగోలు చేయడం, నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి పంట దిగుబడి పెంచుకోవచ్చు. పశుపోషణ కలిగిన రైతులు దాణా తయారీ యంత్రాలు కొనుగోలు చేయవచ్చు.


పొట్టేళ్లను రైతులకు పంపిణీ చేస్తున్న అధికారులు

లైవ్‌స్టాక్ పథకం

ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంతో అనుబంధం ఉండి గొర్రెలు, మేకల ద్వారా అధిక జనాభా జీవనం సాగిస్తున్న మండలాలను అధికారులు ఎంపిక చేశారు. ఇక్కడ గొర్రెలు, మేకల రైతు ఉత్పత్తిదారుల సంస్థను నెలకొల్పారు. మేలైన జాతి గొర్రెలు, మేకలను ఉత్పత్తి చేసి రైతులు అధిక ఆదాయం ఆర్జించేలా చర్యలు చేపట్టారు. గొర్రెలు, మేకల గుంపులో మంచిరకం విత్తనం పొట్టేళ్లను నిపుణుల ద్వారా గుర్తించి రైతుకు అందిస్తారు. దీనిద్వారా ప్రతి రైతు నెలకు రూ.10 వేల ఆదాయం పొందాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే సంఘాలకు విత్తనం పొట్టేళ్లను పంపిణీ చేస్తున్నారు.

రెండో విడతలో పంపిణీ చేస్తాం - నాగరాజు, డెయిరీ ఏపీడీ



గొర్రెలు, మేకలు ఈ సమయంలోనే ఎక్కువగా ఎదకు వస్తుంటాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విత్తనం పొట్టేళ్లను పంపిణీ చేస్తోంది. నిబంధనల ప్రకారం పొట్టేళ్ల కొనుగోళ్లు ఇతర జిల్లాలో జరగాల్సి ఉంది. ఇటీవల ప్రకాశం జిల్లాలో కొనుగోలు చేసి మేలైన జాతి పొట్టేళ్లను రైతులకు అందజేశాం. మొదటి విడతలో 70 శాతం లక్ష్యం పూర్తైంది. మరిన్ని మరో వారంలో కొనుగోలు చేసి రైతులకు అందిస్తాం. ఈ పథకం ద్వారా ప్రతి రైతు ఆదాయం పొందాలన్నది ప్రభుత్వ లక్ష్యం.


శేఖర్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రవీంద్రుడు

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు వేంపెంట ఉపాధ్యాయుడు

వేంపెంట(పాములపాడు),న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు మండలంలోని వేంపెంట ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు శేఖర్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 29 వరకు నంద్యాల కేశవరెడ్డి కళాశాలలో 45 వ జవహర్‌లాల్ నెహ్రూ సైన్స్ గణితం ఉపాధ్యాయ ఎగ్జిబిషన్ జరిగింది. అందులో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల సహోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు అభినందించారు.


ఈవో ప్రసన్నలక్ష్మికి నగదును అందిస్తున్న భక్తులు

ఆలయానికి రూ.1,51,116 విరాళం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఆర్‌ఎస్‌రంగాపురం పరిధిలోని వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంలో అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు విరాళం అందజేశారు. శనివారం కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామనికి చెందిన కీర్తిశేషులు బింగిదొడ్డి ఎంఈ ఎల్లయ్యగౌడ్, ఎంఈ లక్ష్మీదేవమ్మ జ్ఞాపకార్థం వారు కుమారులు, కోడళ్లు రామకృష్ణగౌడ్, ఆయన భార్య లక్ష్మిదేవి, విజయభాస్కర్ గౌడ్, ప్రమీలమ్మ, మనవళ్లు, మనవరాళ్లు రామప్రసాద్‌గౌడ్, మానస, శివరామ ప్రసాద్‌గౌడ్, మానస చేతులమీదుగా రూ.1,51,116 లక్షల నగదును ఈఓ ప్రసన్న లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా వారిని దర్శనానంతరం శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాద వితరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి అమ్మవారికి పెద్దఎత్తున పూజలు చేశారు.


హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

శ్రీమఠంలో కొనసాగుతున్న హుండీ లెక్కింపు

- రూ.1.40 కోట్లకు చేరిన ఆదాయం

మంత్రాలయం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో డిసెంబర్‌కు సంబంధించిన హుండీ ఆదాయం లెక్కింపు మూడురోజులుగా కొనసాగుతుంది. శనివారం నాటికి రూ.1.40 కోట్ల వరకు జమ అయినట్లు మఠం ఏఏవో మాధవశెట్టి శనివారం తెలిపారు. చిల్లర, బంగారం, వెండి ఆభరణాలు, విదేశీ కరెన్సీ లెక్కింపు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కొత్త నోట్లను లెక్కిస్తున్నట్లు చెప్పారు.

5వ తేదీ తరువాతే వేరుసెనగ కొనుగోళ్లు

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఇప్పటికే మార్కెట్‌కు వచ్చిన వేరుసెనగ బస్తాలతో మార్కెట్‌యార్డు నిండిపోవటమే కాకుండా కాటా పట్టిన బస్తాలు సైతం వేల సంఖ్యలో ఉండటం వల్ల వాటి తరలింపునకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని, ఇక్కడి పరిస్థితుల దృష్ట్యా జనవరి నెల 5వ తేదీ వరకు రైతులెవ్వరూ వేరుసెనగ బస్తాలను తీసుకురావద్దని ఆయిల్ ఫెడ్ ప్రతినిధి మురళీమోహన్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సరకును తరలించడడానికి లారీలు అందుబాటులో లేవన్నారు. దీంతో వేరుసెనగ విక్రయించిన రైతులు వాటికి కాపలా ఉండలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఓ వైపు సరకు తరలించలేక ఇబ్బందులు పడుతుంటే కొందరు రైతులు బస్తాలను విక్రయించేందుకు తీసుకొస్తున్నారన్నారు. కనుక తిరిగి కొనుగోళ్లు ప్రారంభమయ్యే వరకు రైతులు మార్కెట్‌కు సరకును తేవద్దని ఆయన కోరారు.

శ్రీశైలం

విద్యార్థి సమస్యల పరిష్కారానికి పోరాటం

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థి సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివశంకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో దినేష్, విజయ్, రాఘవ, శ్రీరాము, రామనాథం, కిరణ్, సురేష్, గణేష్, ధర్మ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మహానందీశుని దర్శనంలో పాండిచ్చేరి విప్ దంపతులు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం రాత్రి పాండిచ్చేరి విప్ ఆర్‌కేఆర్ అనంతరామన్ దంపతులు శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయ పర్యవేక్షకులు ఓ.వెంకటేశ్వరుడు, పండితులు స్వాగతం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.

పురపాలిక ఒడిలో మరో ఏడాది

★ అభివృద్ధి బాటన ఆత్మకూరు పురపాలిక

★ రాజకీయంగా మార్పు చేర్పులతో స్తంభన



పాత సంవత్సరం గడిచిపోతోంది. ఆత్మకూరు పురపాలిక ఒడిలో మరో ఏడాది ఒదిగిపోయింది. ఈ ఏడాది పురపాలికలో అంతర్గత రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం మెరుగుపడింది. సుమారు 60 శాతం అంతర్గత రహదారులు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల అభివృద్ధి నిధుల్లో భాగంగా రూ.కోట్లు వెచ్చిస్తోంది. వీటిని సక్రమంగా వినియోగించుకుంటే ఈ ఏడాది మరింత అభివృద్ధి సాధ్యమయ్యేది. నగర పంచాయతీగా ఏర్పడినప్పటి నుంచి మరికొన్ని సమస్యలు అలాగే నిలిచిపోయాయి. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలు మారటంతో రాజకీయంగా స్తంభన నెలకొంది.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం



అపరిష్కృతంగా ఉన్న సమస్యలు

ఆత్మకూరు నగర పంచాయతీగా ఏర్పడి ఆరేళ్లయినా పరిష్కారం కాని శాశ్వత సమస్యలు అలాగే ఉన్నాయి. నగర పంచాయతీ కార్యాలయం కోసం రూ. 50 లక్షల నిధులు అందుబాటులో ఉన్నా స్థలం సమస్యలతో నిర్మాణం ప్రారంభం కాలేదు. ఇరుకైన గదిలో పరిపాలన కష్టంగా మారింది. పురపాలికలో రోజూ వెలువడే చెత్తను, వ్యర్థాలను తరలించేందుకు డంపుయార్డు లేదు. చెత్తను రహదారుల పక్కగా ఎక్కడపడితే అక్కడే వేయటం వల్ల ప్రజలు రోగాలపాలవుతున్నారు.

పక్కా గృహ నిర్మాణ పథకం ఇంకా ప్రారంభం కాలేదు. లబ్ధిదారుల గుర్తింపు పూర్తి కాలేదు. సర్వేల పేరుతో కాలయాపన చేయటం వల్ల ప్రజలకు పక్కా గృహయోగం కలగటం లేదు. ప్రతి వర్షాకాలంలో కాలనీలు నీట మునుగుతున్నాయి. వరద నీటి నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రణాళికలు రూపొందించటంలో విఫలమయ్యారు.

రాజకీయంగా స్తంభన

ఆత్మకూరు నగర పంచాయతీలో రాజకీయంగా ప్రతిష్టంభన నెలకొంది. ఈ ప్రతిష్టంభనతో వార్డుల్లో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. ఎమ్మెల్సీగా గెలుపొందిన శిల్పా చక్రపాణిరెడ్డి వైకాపాలోకి, వైకాపా నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే తెదేపాలోకి చేరారు. ఆత్మకూరు పురపాలక కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయారు. పది మంది శిల్పా వైపు, మరో పది మంది ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వైపు ఉండటంతో అభివృద్ధి జరగటం లేదు. వార్డు సభ్యులు తమకు అనుకూలంగాలేరనే కారణంతో రహదారులు, మురుగు కాల్వలు, సబ్సిడీ రుణాలు, సంక్షేమ పథకాలు, పక్కా గృహాల కేటాయింపులో వివక్ష చూపుతున్నారు. ప్రజాప్రతినిధులను నమ్ముకున్న ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ఈ రాజకీయం పొదుపు సంఘాలపైనా ప్రభావం చూపింది. రెండు వర్గాలుగా విడిపోయిన మహిళలు లీడర్ల కేటాయింపులో విబేధాలతో పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగారు.





అభివృద్ధి బాటన పురపాలిక

ఆత్మకూరు నగర పంచాయతీలో అంతర్గత రహదారులు, మురుగు నీటి కాల్వల నిర్మాణం ఈ ఏడాది జోరుగాసాగింది. ప్రభుత్వం అభివృద్ధి పనులకు రూ.కోట్లు వెచ్చిస్తోంది. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు, 13, 14వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్ఎఫ్‌సీ నిధులు వెచ్చించింది. ఈ నిధులతో ఇందిరానగర్, గరీబ్‌నగర్, ఎన్జీఓ హోం, కొత్తపేట, వడ్లపేట, ఎస్పీజీ పాలెం, ఏబీఎంపాలెం, అర్బన్‌కాలనీల్లో అంతర్గత రహదారులు నిర్మించారు. పురపాలికలో సుమారు 60 శాతం అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేశారు. వచ్చే ఏడాది మిగిలిన రహదారుల నిర్మాణం పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతున్నారు. నాన్ అమృత్ పథకం కింద రూ.వంద కోట్లతో శాశ్వత నీటి సరఫరా పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పథకం పూర్తయితే నీటి సమస్య తీరుతుంది.

అన్నదాన పథకానికి విరాళం

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి మండలంలోని సిద్దేపల్లికి చెందిన మేడం. నట్టలయ్య, తిరుపతమ్మ దంపతులు రూ. 25 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎన్.పీ. రామయ్య, గౌరవాధ్యక్షులు వంగాల శివరామిరెడ్డి, కరివేన సర్పంచి బోయినపల్లి రాణి దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరూరు సైకిల్‌పై తిరుగుతూ ఫినాయిల్, యాసిడ్ వ్యాపారం చేసుకుంటున్న చిరువ్యాపారి అన్నదాన పథకానికి విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రతి శనివారం ఆలయంలోని కల్యాణ మంటపంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు, పెద్దలు

శ్రీపతిరావు పేట పాఠశాల దస్త్రాల అప్పగింత

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీపతిరావు పేట గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల దస్త్రాలను అప్పటి ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్‌రావ్ అప్పగించినట్లు మండల విద్యాధికారి జానకిరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం పల్లెపిలుపునకు వచ్చిన అధికారులకు గ్రామస్థులు ప్రధానోపాధ్యాయుడి నియామకంపై వినతిపత్రం అందజేయడంతో సమస్యను గుర్తించి పాఠశాల దస్త్రాలను అప్పగించాల్సిందిగా పూర్వ ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్‌రావ్‌కు తాఖీదులు ఇచ్చినట్లు తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు ఆయన దస్త్రాలను అప్పగించారన్నారు. ప్రస్తుతం సీనియర్ ఉపాధ్యాయిని శాతాజ్‌బేగంను ప్రధానోపాధ్యాయినిగా నియమించామని ఆమె సెలవుల్లో ఉండటం వల్ల తర్వాత సీనియర్ రత్నంకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.

విద్యార్థులు లక్ష్యం దిశగా పయనించాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుల్లో ఓ లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ లక్ష్యం దిశగా పయనించాలని ఎస్ఐ విష్ణునారాయణ సూచించారు. శనివారం స్థానిక జ్యోతి పాఠశాలలో కరస్పాండెంట్ నర్ల బలరామిరెడ్డి అధ్యక్షతన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎస్ఐ, ఎంపీడీఓ సుబ్బమ్మల చేతులమీదుగా నూతన క్యాలెండరును ఆవిష్కరించారు.



ధ్వజస్తంభాన్ని దర్శించుకుంటున్న న్యాయమూర్తి శివాజీపాండే

మల్లన్నసేవలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను శనివారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి శివాజీ పాండె కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. ఆదివారం న్యాయమూర్తి కుటుంబ సమేతంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు బండిఆత్మకూరు ఆదర్శ పాఠశాల విద్యార్థి కార్తీక్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పీర్‌బాషా తెలిపారు. శనివారం ఆయన స్థానిక పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంతో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారన్నారు. జనవరి 3న నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొననున్నట్లు చెప్పారు. సైన్స్ అధ్యాపకులు అసీనాబేగం, మహమ్మద్‌గని, జమాల్, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



పవన్‌ను అభినందిస్తున్న పీర్‌బాష



రాస్తారోకో నిర్వహిస్తున్న ముస్లింలు

ముస్లింలపై దాడులు అరికట్టాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: ముస్లింలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని పలు సంఘాల ముస్లిం నేతలు పేర్కొన్నారు. ఈ నెల 28న అర్ధరాత్రి లాలాచెరువులోని నూరాని మసీదు మౌజన్ హత్యను వీరు ఖండించారు. దీనికి నిరసనగా శనివారం పాత బస్టాండు నుంచి ప్రధాన కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించిన అనంతరం తహసీల్దారు కార్యాలయం చేరుకున్నారు. కార్యాలయంలో జూనియర్ సహాయకులు వినతిపత్రం అందజేశారు.

జన్మభూమి మా ఊరు జయప్రదం చేయండి

వెలుగోడు, న్యూస్‌టుడే : మండలంలో జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ అన్నారపు సీతమ్మ పేర్కొన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 2న మాధవరం, 3న మోతుకూరు, 4న బోయరేవుల, 5 రేగడగూడూరులో, 6న వేల్పనూరు, 8న అబ్దుల్లాపురం, 9న గుంతకందాల, 10, 11వ తేదీల్లో వెలుగోడులో నిర్వహిస్తామని తెలిపారు. ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దారు శ్రీనివాసగౌడు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్నారపు సీతమ్మ

శ్రీశైలం

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

హోరాహోరీగా సెమీస్

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: సున్నిపెంటలోని సన్‌షైన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. 2013,14 బ్యాచ్ శ్రీశైలం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీశైలం ఫైనల్‌కు, ఆత్మకూరు ఎల్ఐజీ స్టార్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆత్మకూరు విజయం సాధించింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్ ఆత్మకూరు శ్రీశైలంల మధ్య ఉంటుందని నిర్వాహకులు విజయ్, నాగరాజు, రవికుమార్ తెలిపారు.

నూతన సంవత్సర స్వాగత సందడి



గదిని అలంకరిస్తూ

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నూతన ఏడాది వేడుకల్లో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ముందుగానే నిమగ్నమయ్యారు. ఒకటవ తేదీకి ముందు రోజు ఆదివారం కావటం, కళాశాల సెలవు దినం కావటంతో ముందస్తు అలంకరణలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతి గదులను శుభ్రం చేసి రంగు రంగుల ముగ్గులు వేశారు. తరగతి గదిలోని బ్లాక్‌బోర్డు (నల్లబల్ల)లపై నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ అందంగా అలంకరించారు. గదులతో పాటు వరండా కళాశాల ప్రాంగణానికి శుభ్రం చేశారు. బాలికోన్నత పాఠశాల, డిగ్రీ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలలతో పాటు వివిధ పాఠశాలల్లో విద్యార్థులు తరగతి గదులను శుభ్రం చేశారు. బడులు, కళాశాలలను అందంగా ముస్తాబు చేశారు.



నల్లబల్లపై స్వాగతం పలుకుతూ రాస్తున్న విద్యార్థినులు

నూతన సంవత్సర వేడుకలపై పోలీసు నిఘా

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: నిరంతర నిఘాతో నూతన సంవత్సర వేడుకల్లో శాంతి భద్రతలను పరిరక్షిస్తామని డీఎస్పీ మాధవరెడ్డి శనివారం విలేకర్లతో పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇవ్వకూడదన్నారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తొలగించి పెద్ద పెద్ద శబ్దాలు చేయటం, మద్యం తాగి నడపటం చేయరాదన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని సాయంత్రం నుంచే డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మద్యం తాగి పట్టుబడితే ద్విచక్ర వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాత్రి వేళల్లో రోడ్లపై టైర్లు, కాగితాలు కాల్చటం, కేకులు కట్ చేయరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు, హోటళ్లు, బార్లు తెరిచి ఉంచితే కేసులు పెడతామన్నారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం అర్ధరాత్రి తప్పతాగి అనుచితంగా ప్రవర్తించటం, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్లటం, సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడం లాంటి ఘటనలను సహించేది లేదన్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తామని పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దశరథరామిరెడ్డి, సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

మహానంది, న్యూస్‌టుడే: కొత్త ఏడాది వేడుకల పేరుతో మద్యం తాగి అల్లర్లు సృష్టిస్తే సహించమని ఎస్ఐ పెద్దయ్యనాయుడు అన్నారు. గ్రామాల్లో మూడు బృందాలుగా పోలీసులు సంచరిస్తారన్నారు. ప్రజాజీవనానికి ఇబ్బందికరంగా పరిస్థితులను మార్చితే దండన తప్పదన్నారు.

వేడుకలు వద్దు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలో డిసెంబర్ 31వ తేదీ ఆదివారం, ఆంగ్ల సంవత్సరాది సంస్కృతికి విరుద్ధమైన కార్యక్రమాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని శివశక్తిసేన రాష్ట్ర అధ్యక్షుడు ఎ.అరవిందరెడ్డి డిమాండ్ చేశారు. బాణాసంచాలు కాల్చడం, మద్యపానం, ధూమపానం, మాంసాహారం, కేకులు పంచడం, పెద్దగా శబ్దాలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

మాతాశిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మాతా, శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యంగా పని చేయాలని వైద్యాధికారి కాంతారావు నాయక్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సిబ్బందికి బ్రిడ్జ్ కోర్స్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గర్భిణులను గుర్తించి, వారిని దత్తత తీసుకొని ఆరోగ్య పరీక్షలు అందించడం గురించి వివరించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే ప్రభుత్వం అందజేస్తున్న వ్యాక్సిన్ తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి అందజేయాలని, దీనివల్ల ధనుర్వాతం, టీబీ, తట్టు, దగ్గు, రూబెల్లా, మెదడువ్యాధి, కంటి సంబంధిత జబ్బులు రాకుండా రక్షణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిస్థలాలు ఇచ్చి ప్రాణాలు కాపాడండి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని శ్రీనగరంలో నంద్యాల-మహానంది ప్రధాన రహదారి పక్కన నివాసం ఉన్న నిరుపేదలకు ఇంటిస్థలాలను ఇవ్వాలని పేదలు అధికారులకు మొరపెట్టుకున్నారు. శనివారం మహానందిలోని శిబిర రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఏసీ సుబ్బరాయుడుకు గ్రామపెద్దలు కుచేల్‌రావు సారథ్యంలో వినతి పత్రాలు అందజేశారు. ఇంటి స్థలాలు లేకపోవడంతో రహదారికి పక్కన తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు.

రూ. 7 లక్షలతో అధునాతన బల్బుల ఏర్పాటు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానం ఆధ్వర్యంలో ఇటీవల కాల్వను చదునుచేసిన ప్రదేశంలో యాత్రికులు, భక్తుల వాహనాలు నిలిపేందుకు వసతులు కల్పించారు. ఈ క్రమంలోనే శనివారం ఈఈ చంద్రశేఖరరెడ్డి సుమారు రూ. 7 లక్షలు విలువచేసే అధునాతన విద్యుత్తు స్తంభానికి (ఒక్కోదానికి ఆరు) బల్బులు అమర్చి వెలుగులు విరజిమ్మేలా చేశారు. వీటిని పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు ఒ.వెంకటేశ్వర్లుడు, ఆలయ ఉపప్రధానార్చకులు అర్జునశర్మ, ఆర్.ఎస్.శ్రీనివాసులు, సురేంద్రనాథరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

మహానంది, న్యూస్‌టుడే: మండలంలోని పలు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులను శనివారం ఎంఈఓ రామసుబ్బయ్య పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు యు.శ్రీనివాసులు, వెంకటరెడ్డి, సుధాకరరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించి వారి జీవితానికి బాటలు వేయాలని విద్యాధికారి బ్రహ్మానాయక్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో యూటీఎఫ్ డైనందిని, కాలమానపట్టికలను విడుదల చేశారు. యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగస్వామినాయక్, గౌరవాధ్యక్షుడు రామకృష్ణ, అధ్యక్షుడు రఫిక్, సభ్యులు సుబ్రహ్మణ్యం, పాండునాయక్, పాపన్న, రామకృష్ణలు పాల్గొన్నారు.

యువత స్వయంశక్తిలో రాణించాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: యువత తమ చదువు నిరుపయోగం కాకుండా తాము నేర్చుకున్న నైపుణ్యంతో స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేసుకుని జీవితంలో రాణించాలని జిల్లా పరిశ్రమలశాఖ పీడీ వెంగళరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్టార్‌యూత్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ పథకాలు, రాయితీలపై అవగాహన కల్పించారు. చిన్న మధ్య తరగతి పరిశ్రమలు నెలకొల్పాలనుకునే వారికి ప్రధాన మంత్రి ఉపాధి పథకం కింద పారిశ్రామిక అభివృద్ధి విధానం గురించి వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నందుకు ఎవరు అర్హులు ఎలా దరఖాస్తు చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టార్‌యూత్ అసోసియేషన్ సీఈఓ హసన్, పలువురు యువకులు, మహిళలు, వ్యాపారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమలశాఖ పీడీ

జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రజలు జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి నటరాజ్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయం సమీపంలో ప్రధానమంత్రి జన్ ఔషధ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కేంద్రంలో 40 శాతం రాయితీతో జనరిక్ మందులు అందజేస్తారన్నారు. బిజ్జం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: సున్నిపెంటలోని వెస్ట్రన్ కాలనీలో 7వ వార్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న బి.శ్రీనువాసులు అనే యువకుడు శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గుర్తించిన తల్లిదండ్రులు చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. డాక్టర్ కీర్తి ప్రథమ చికిత్స చేసిన ప్రాణాపాయం లేదన్నారు. వ్యాపారంలో నష్టం రావడంతో భాగస్వామికి డబ్బు ఇవ్వలేకపోయానని అతడి నుంచి వేధింపులు ఎక్కువవడడంతో అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరి భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నిర్మూలన

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అందరి భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని నగర పంచాయతీ ఛైర్మన్ నూర్‌మహమ్మద్, తహసీల్దారు రాజశేఖర్‌బాబులు అన్నారు. ఎయిడ్స్ మాసోత్సవ ముగింపు కార్యక్రమం సందర్భంగా మెరీబా ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గౌడ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు, పొదుపు సిబ్బంది, మెరీబా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జుల్ఫికర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గౌడ్ కూడలిలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు మెరీబా సిబ్బంది

ఆర్థిక ప్రగతికి అక్షరాస్యత దోహదం

పుట్టుపల్లె, (మహానంది), న్యూస్‌టుడే: ఆర్థిక ప్రగతికి అక్షరాస్యత దోహదం చేస్తుందని, ఇందులో ప్రజల జీవనఉపాధి విలువలే లక్ష్యంగా బ్యాంకులు పని చేస్తున్నాయని మేనేజర్ మల్లికార్జున పేర్కొన్నారు. పుట్టుపల్లెలో శనివారం తిమ్మాపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సహకారంతో జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి (నాబార్డ్) సంస్థ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని, 'ప్రజల ఆర్థిక ప్రగతికి బ్యాంకుల చేయూత' అనే సమావేశాన్ని నిర్వహించారు. మైదుకూరుకు చెందిన కేపీఎస్ రూరల్ మీడియా అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వై.రమేష్, వెంకటరమణలు ఇంద్రజాల ప్రదర్శనలు, జానపద గేయాలు, నృత్యాలు చేసి ఆహూతులను ఆనందపరిచారు. ఈకార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్త చింతకుంట శివారెడ్డి, బ్యాంకు క్షేత్రసహాయాధికారి చిరంజీవి, ఆర్.సుబ్బయ్య, చంద్రమౌళీశ్వరుడు, తమడపల్లె శివయ్య, పెద్దశివ, సీపీఎం సీనియర్ నాయకురాలు వెంకటమ్మ, రోజమ్మ, పాఠశాల విద్యాకమిటీ మాజీ ఛైర్మన్ సీతమ్మ పాల్గొన్నారు.



పుట్టుపల్లెలో ఇంద్రజాల ప్రదర్శన కళాకారులు

కౌన్సిల్ సమావేశం అపహాస్యం

☛ కౌన్సిల్ సమావేశంలో భర్తలు, తనయులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు ఏర్పాటు చేసిన సమావేశాన్ని పిచ్చాపాటీ కబుర్లకే పరిమితం చేస్తున్నారు. శనివారం ఛైర్మన్ నూర్‌మహమ్మద్ అధ్యక్షతన శనివారం సాయంత్రం జరిగిన కౌన్సిల్ సమావేశం తూతూమంత్రంగాసాగింది. కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన అజెండానే రూపొందించలేదు. రెండు వర్గాలుగా విడిపోయిన కౌన్సిలర్లలో పది మంది సభ్యులు సమావేశ సమయానికంటే ముందుగా ఉదయమే కార్యాలయం వచ్చి హాజరు పట్టీలో సంతకాలు చేసి వెళ్లిపోయారు. మిగిలిన పది మంది కౌన్సిలర్లు సాయంత్రం సమావేశానికి హాజరయ్యారు. కౌన్సిలర్లు హాజరుకాకపోయినా భర్తలు, కుమారులు సమావేశానికి వచ్చి కౌన్సిలర్ల కుర్చీల్లో కూర్చోవటం గమనార్హం. అనధికార వ్యక్తులు అధికార సీట్లలో కూర్చున్నా అధికారులు మిన్నకుండిపోయారు. సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు అరగంటపాటు పిచ్చాపాటీగా మాట్లాడుకుని ప్రజా సమస్యలను విస్మరించారు.



సమావేశంలో అనధికార వ్యక్తులు

✝ రెండవ జ్ఞాపకార్థ కూడిక ✝

"ప్రభువు నందు మృతినొందు మృతులు ధన్యులు" ప్రకటన 14:13

కీ.శే. శ్రీ యమ్మని నాగన్న గారు మమ్మల్ని వదిలి 2 సంవత్సరాలు పూర్తి అయినను వారి జ్ఞాపకాలు మా మదిలో పదిలంగా ఉంటాయని తెలియజేస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుకుంటూ...



కీ.శే. యమ్మని నాగన్న గారు (జాన్ ప్రభాకర్), రిటైర్డ్ టీచర్

మరణం: 31-12-2015

ఇట్లు: కుటుంబ సభ్యులు

కార్యస్థలం: 31-12-2017 ఆదివారం మధ్యాహ్నం 12:00 గం.లకు మా స్వగృహం, ఇందిరానగర్, ఆత్మకూరు నందు జ్ఞాపకార్థ కూడిక జరుగును.

EENADU THE WAY CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



PERSONAL MESSAGE

మీ ఇంటిలో ప్లంబింగ్ మోటర్ & ఎలక్ట్రికల్ సమస్య "ఇంకెందుకూ చింత" ఒక్క ఫోన్ కాల్‌తో మీ చెంతకు శ్రీకృష్ణ ఏజెన్సీస్, కర్నూలు. సంప్రః 99492 10105, 90008 92015.

REAL ESTATE

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

కర్నూలు To నంద్యాల రోడ్డుకు 2.75 సెంట్లలో 13,00,000/-లకే హౌస్ కట్టించి ఇవ్వబడును. ప్లాట్స్ 3,50,000/- మాత్రమే. సంప్రః 93934 64660, 94900 12607.

అమృత హోమ్స్: కర్నూలు, బి.తాండ్రపాడు నందు శ్రీ చైతన్య స్కూలు వెనుకల అన్ని వసతులతో అప్రూవల్ కల్గిన. 1 BHK (13 లక్షల నుండి) మరియు 2 BHK (19 నుండి 26 లక్షలలో) ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. Cont: 99853 43829.

సాయికృప హోమ్స్: కర్నూలు నుండి కోడమూరు రోడ్డులో, రేడియో స్టేషన్ దగ్గర, అన్ని వసతులతో మున్సిపల్ అప్రూవల్ కల్గిన 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. Cont: 99853 43829.

సిద్ధార్థ హోమ్స్: కర్నూలు, బళ్లారి చౌరస్తాలో హనుమాన్ వే బ్రిడ్జి దగ్గర, అన్ని వసతులతో మున్సిపల్ అప్రూవల్ కల్గిన 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. Cont: 99853 43829.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్రః S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

FOR SALE

కర్నూలు, ఒబుళయ్యనగర్, D.No. 81-77A, షాపు నం: 3, క్రిష్ణభవన్ హోటల్ దగ్గర, గుత్తిరోడ్డు నందు గల పారగాన్ ఫుట్‌వేర్ షాపు అమ్మకానికి కలదు. ✆ 81794 47130, 81254 38090.

EDUCATION

D.Ed. అడ్మిషన్ కొరకు 2016-2018 అడ్మిషన్‌లు కలవు. D.Ed. సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో కలవు. కొద్ది సీట్లు మాత్రమే కలవు. Ag సంప్రః 90598 60817, 77029 66308.



మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడు లో ఇవ్వండి

కలర్ ప్రకటన కేవలం రూ. 800/- మాత్రమే.

B/W ప్రకటన కేవలం రూ. 600/- మాత్రమే.

ప్రకటనపై 5% GST అదనం

Contact: Timings 10 AM to 6 PM

97044 83815, 80087 09793

నంద్యాల రోడ్డు, బళ్లారి చౌరస్తా, నందికొట్కూరు రోడ్డులలో 2.75 సెంట్లు మరియు 3.5 సెంట్లలలో ఇల్లు కలవు. సంప్రః 99853 43829.

PLOT FOR SALE

నంద్యాల చెక్‌పోస్టు, near గుడ్‌షెప్పర్డ్ స్కూల్, MS9 శ్రావణి హైట్స్, IInd ఫ్లోర్, 6 ఫ్లాట్స్, 3 Bed 4 ఫ్లాట్స్, 1430 S.Ft. 2 ఫ్లాట్స్, 1750 S.Ft. విత్ కార్ పార్కింగ్, ఫుల్లీ ఫర్నీష్డ్, ✆: 93934 64660.

నంద్యాల ITC కంపెనీ ప్రక్కన, తూర్పు పడమర ఫేస్‌లో 60x36.50 సైజ్‌లో 5 సెంట్ల ప్లాటు అమ్మకానికి కలదు. సంప్రః 81794 47130, 81254 38090.

ప్లాట్ నెం. 154 (133.3 చ॥గ॥) అమ్మకమునకు కలదు. అడ్రస్: కర్నూలులోని రాగమయూరిలో ఉన్న, నారాయణ కాలేజీ వెనుక వైపు, నంద్యాల రోడ్, కర్నూలు. ✆ 94913 42900, 95505 39329.

శ్రీ సాయి అమృత కాలనీ-2, ఎయిర్‌పోర్ట్, ఉర్దూ యూనివర్సిటీ, సోలార్ హబ్, జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ మొదలగు వాటితో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్ ప్రాంతం నందు హైవే నుండి సోలార్ ప్రాజెక్టుకు వెళ్లేదారిలో రోడ్డుకు ఆనుకొని 2.75 సెంట్ల ప్లాట్లు కేవలం 1,70,000/- లలో అమ్మకమునకు కలవు. సంప్రః 99853 43829.

10 సెంట్లు తూర్పు 80 అ॥, పొడవు 60 అ॥ రోడ్డు కర్నూలు, బుధవారపేట. 23, 24 ప్లాట్లు అమ్మబడును. మంచినీటి బోరు 6 1/2" ఉన్నది. సంప్రః 94929 43527, 98669 84077.

LEASE / RENT

కర్నూలు సంతోష్‌నగర్ హైవేపై రైస్‌మిల్ ఎదురుగా, హర్ష హోటల్ పైన, I ఫ్లోర్, 34.5x50=1725 sq, IInd ఫ్లోర్ 34.5x50= 1725 sq. Lease/ Rent ఇవ్వబడును. ✆ 98855 19522.

TOLET

కర్నూలు అబ్బాస్‌నగర్ మసీదు లైన్‌లో 2 BHK, 3 BHK కొత్త బిల్డింగ్‌లో 2వ ఫ్లోర్ నందు కలవు. సంప్రః 90328 75378, 70136 58051.

For Rent: Spacious 3 BHK House On Ground Floor Near Amma Hospital. Ready To Occupy. Call: 7337069700

COMMERCIAL

కర్నూలు కొత్తబస్టాండ్ వెనుక, శ్రీనివాస థియేటర్ రోడ్, రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎదురుగా 40x90 sft స్థలం కన్‌స్ట్రక్షన్ చేసి అద్దెకు కలదు. బ్యాంక్‌లు, షోరూమ్స్, హాస్టల్స్/ కాలేజీలకు అనుకూలం. ✆ 94415 10229/ 97045 13345.

JOBS

Required P.R.O.'s for Admissions in D.Ed. (T.T.C) U.M. SLS College of Education, Kurnool. & Sree Sai College of Education, Nandikotkur, Kurnool (Dt.) Contact: 98486 03082.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 80961 83999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."

మోహన్ పాపడ్ వర్క్ నందు డోర్ టు డోర్ సేల్స్ చేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. Ph: 95737 72565, 98857 40077.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.

FACULTY / TEACHERS

English Fluent Addl. Teachers for Social, Physics, Lower Classes & Office Receptionist. # Unique EHS. ✆ 97045 75543.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

1993 Contessa Car, 2007 Ambassador Car Both with Floor Gears and I sujuen Genes. A/C working Running Condition 93938 20914.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుబత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్రః 73580 90036, 73973 21499.

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

జిల్లా వ్యాప్తంగా GST సువిధ కేంద్రాలు ఏర్పాటు చేసి GST రిటన్స్ దాఖలు చేయుటకు దరఖాస్తులు/ ఫ్రాంఛైజ్‌లు కోరుచున్నాము. ✆ 94941 23514.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

కర్నూలు సిటీ బిజినెస్ ఏరియాలో St.జోసఫ్ కాలేజికి దగ్గరలో ఐస్‌క్రీం పార్లర్+ చైనీస్, చాట్‌బండార్ గుడ్‌విల్‌కు ఇవ్వబడును. Ph: 91603 38911, 99852 12055.

FOR SALE

40 Easy Chair's, 20 Deluxe Chair's అమ్మబడును. ✆ 94406 30349.

EDUCATION

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

PERSONAL INTEREST CATEGORY

TAILORING

Adaa క్రియేషన్స్ & బొటిక్, స్టిచ్చింగ్ డిజైనర్ బ్లౌజెస్, డ్రస్సెస్, గాగ్రాస్, ఆల్ వెరైటీస్ & మగ్గం వర్క్ అతి త్వరగా తయారు చేసి ఇవ్వబడును. & లాక్నోవి డ్రస్సెస్ (జెంట్స్ & లేడీస్) కొరకు సంప్రః 93920 18248.

REAL ESTATE

కర్నూలు కొత్తబస్టాండ్ దగ్గర షాప్స్ వాయిదాల పద్ధతిలో అమ్మబడును & ఓపెన్ ప్లాట్స్ వాయిదాల పద్ధతిలో కలవు. & కర్నూలు దగ్గరలో ఇండిపెండెంట్ ఇల్లు కలవు. క్రిష్ణమూర్తి: 95330 49765.

హైదరాబాద్‌లో తుర్కాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9849688626

FLAT FOR SALE

నంద్యాలకు అతిసమీపంలో అందరికి అందుబాటు ధరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో 30x40 సైజులతో Open Plots కలవు. Free site vist spot Registration. ✆ 96401 22383, 86392 97770.

HOUSE FOR SALE

కర్నూలు నగరంలో నంద్యాల చెక్‌పోస్టుకు కేవలం 1 కి.మీ. దగ్గరలో రోహిణి ఇన్‌ఫ్రా వారి మరో ప్రతిష్ఠాత్మకమైన "శ్రీవారి సుదర్శనం" నందలి ఇండిపెండెంట్ 2BHK హౌసెస్, బ్యాంకు లోన్. 91600 38988.

అంజనాద్రి బిల్డర్స్ & డెవలపర్స్ కర్నూలు న్యూ కన్‌స్ట్రక్షన్స్ నందికొట్కూరు రోడ్డు, యెలుకూరు ఎస్టేట్స్ ప్రక్కన 2BHK తూర్పు ఫేస్, ఇండ్లు కలవు. సంప్రః ✆ 98859 03499.

కర్నూలు బాలాజినగర్ నందు AZ ఫంక్షన్ హాలు దగ్గర, H.No: 2-1-2 GF, 1st F, సెంటు హౌస్ గల ఇల్లు అన్ని వసతులతో అమ్మకంనకు కలదు. Ph: 97050 78811, 93916 55970.

LAND FOR SALE

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

కర్నూలు నుండి రాజధాని రోడ్డులో 12 కి.మీ. దూరంలో గార్గేయాపురం దగ్గర, తూర్పు ఉత్తరం సిమెంటు రోడ్డు కల్గిన 1 ఎకరా 46 సెంట్లు పొలం అమ్మకానికి కలదు. ధర 60 లక్షలు. 83090 44632.

PLOT FOR SALE

45'x60 Open Plot for sale. 40' Road Face (West), Peddapadu Road, Near Second Petrol Bunk, Surrounded by Houses 98488 74275.

20'x50 Size North Face, 40'x60 Size South Face Plot Sat Seharan Nagar, Near Santosh Nagar, Tata Showroom Behind Compound wall. 98488 74275.

1,00,000/-కే 2 సెంట్లు ప్లాట్ కోడుమూర్, టౌన్ ఆనుకొని Alblsole స్కూల్ దగ్గరలో కలవు & 1,49,000/- లకే 2.75 సెంట్లు గల ప్లాటు ఓర్వకల్లు సోలార్ పార్కు, ఎయిర్‌పోర్టు దగ్గరలో నెలసరి కంతులతో కలవు. P.C.పవన్‌కుమార్. 93462 16647.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

2.5 సెంట్ల ప్లాటు కేవలం 1,66,000/- మాత్రమే. కర్నూలు, ఓర్వకల్లు దగ్గర నంద్యాల రోడ్డులో ఎయిర్‌పోర్టు, సోలార్ ప్రాజెక్టు మధ్యలో వెలసిన శ్రీ ఆంజనేయ ఎస్టేట్స్ వారి జయలక్ష్మినగర్ నందు ప్లాట్లు కలవు. సంప్రః 97015 93238.

కర్నూలు -నంద్యాల రోడ్డుకు మయూరి గ్రీన్ సిటి నందు ప్లాటు నెం: 101 (15 సెంట్ల) నార్త్ ఫేస్ గల ప్లాటు అమ్మబడును. Rate: 1.50 L per cent. Cell: 70132 12127.

కోడుమూరు రోడ్డు సల్కాపురం దగ్గర మెయిన్ రోడ్డును అనుకొని శ్రీరాఘవేంద్రనగర్‌లో & కాల్వబుగ్గ దగ్గర 30X40 సైజులో ప్లాట్లు అతితక్కువ ధరకే కలవు. ✆ 9440768615, 7799116657.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

COMMERCIAL SPACE FOR SALE

SHOP for Sale 625sft Main Road Facing Shop, T.J. Shopping Mall City Prime area SBI Circle, Kurnool. Ph: 8919358900/ 9010351111.

TOLET

కర్నూలు మద్దూర్ నగర్ 3వ లైను మాయస్ స్కిన్ సెంటర్ ఎదురుగా 2BHK ఇండిపెండెంట్ హౌస్ అన్ని వసతులతో అద్దెకు కలదు. Ph: 96520 54834, 86397 92821.

కర్నూలు సి.క్యాంపు సర్కిల్ దగ్గరలో ఇండియన్ బ్యాంక్ క్రింద 2 కమర్షియల్ షాపులు అద్దెకు ఇవ్వబడును. ఆఫీసులకు కూడా అనుకూలం. Cont: 90004 44886, 79814 74253.

JOBS

Wanted PRO's, computer operator, Lab Technicians. Qly: Degree. Radha Krishnan Hospital, Prakash Nagar, KNL. 94910 37073, 94402 51360.


Wanted Computer Operator, Minimun Qualification Inter. Cont: Monginis Bekers, Kurnool. ✆ 90327 68104.

మిగతా క్లాసిఫైడ్స్ 7వ పేజీలో

HEALTH CARE — A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం

డా॥ కె.చంద్రమౌళీరెడ్డి, M.D.GEN, MED, IDCCM. జనరల్ ఫిజిషియన్ & ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ ఉ॥ 10-00 AM to 2-00 PM కు, సా॥ 5-00 PM to 9 PM సంప్రః శ్రీ సాయిచంద్ర క్లీనిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 230794.

GASTROENTEROLOGY



డా॥ వి.సురేష్ కుమార్‌రెడ్డి
M.S. DNB (సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ)
Fellowship in లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ & హెపటోపాన్‌క్రియాటికో బిలియరీ సర్జరీ (న్యూఢిల్లీ).
ప్రత్యేకతలు: గ్యాస్ట్రో ఇంటెస్టినల్ క్యాన్సర్, అడ్వాన్స్‌డ్ ల్యాపరోస్కోపి సెంటర్, లివర్, ప్రాన్‌క్రియాస్, గాల్ బ్లాడర్, పెద్ద ప్రేగు, చిన్నప్రేగు ల్యాప్ హెర్నియా, పైల్స్, ఫిస్టులా.
శ్రీ అశ్విని క్లినిక్
విశ్వభారతి హాస్పిటల్ ఎదురుగా, గాయత్రిఎస్టేట్, కర్నూలు
Cell: 9100356541

ENT

డా॥ వి.సుబిన్, M.S. (ENT) చెవి, ముక్కు, గొంతు వ్యాధి వైద్య నిపుణులు, ఆధునిక ఎండోస్కోపి సదుపాయం కలదు. Time 6 PM-9 PM. అడ్రస్: శ్రీ సాయిగణేష్ మెడికల్స్, మద్దూరునగర్, కర్నూలు. Ph: 08518-273919.

CHEST PHYSICIAN

డా॥ శివకృష్ణ.K, MBBS, M.D [Chest] ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు & అలర్జి స్పెషలిస్ట్. శ్రీశ్వాస చెస్ట్ & అలర్జి స్పెషాలిటి క్లినిక్, 3వ లైను, N.R.పేట, కర్నూలు. ✆ 08518-227337, 97007 16443,

DENTAL

డా॥ లక్ష్మణ్‌కుమార్, BDS, MDS పళ్లులేనివారికి పక్కపళ్లు అరగతీయకుండా అత్యాధునికంగా ఇంప్లాంట్ ద్వారా చికిత్స & ఎత్తు వంకరపళ్లకు క్లిప్స్ ద్వారా చికిత్స & దంత సమస్య ఎటువంటిదైనా సం॥ కిడ్స్ 'n' క్లిప్స్ దంత వైద్యశాల, మౌర్య ఇన్ సర్కిల్. Ph: 99490 06460.

ORTHOPEDIC

సన్‌రైజ్ హాస్పిటల్ నంద్యాల చెక్‌పోస్టు సర్కిల్ డా॥ రాజయ్య, M.S. [Ortho] జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్ మరియు ట్రామా, స్పైన్, ఆర్థోస్కోపి సర్జన్. సంప్రః 99593 94645.

డా॥ M.రాజేష్‌కుమార్, MS, Ortho ఫెల్లోషిప్ ఇన్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ (సన్‌షైన్ హాస్పిటల్స్ Hyd) విజయ డయోగ్నోస్టిక్స్ దగ్గర, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. E.H.S కేసులకు చికిత్స. Cont: 99492 47168.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

NUERO

డా॥ హరి న్యూరోమైండ్ క్లినిక్, మానసిక ఒత్తిడి, దిగులు, భయం, అనుమానం, మద్యపానం మానుటకు మొ॥నవి. డా॥ హరిప్రసాద్ (10 AM-3 PM) డా॥ S.జీవన (6 PM-9 PM) బుధవారపేట, కర్నూలు. ✆ 88860 77788.

AYURVEDIC

యోగఋషి బాబారాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వే చికిత్స అందించబడును. డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం. సంప్రః పతాంజలి చికిత్సాలయం, పాత కంట్రోల్‌రూమ్ దగ్గర, కోట్లసర్కిల్, హర్యాన జిలేబి సెంటర్‌పైన, కర్నూలు. 98856 22516, 226641.

EYE

కంప్యూటర్‌తో కంటి చికిత్స డా॥ పి.వెంకటేశ్వర్లు, M.S., ప్రభుత్వ కంటి వైద్యులు ఇంటి దగ్గర, బిర్లా గుడి, లక్ష్మినగర్ 4 to 6 వరకు & నవజ్యోతి ఐ క్లినిక్, గాంధీనగర్, కర్నూలు. 6 to 9 ✆ 248987.

GASTROENTEROLOGY

డా॥ M.D.జిలాని, M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం. మొ॥ ★ డా॥ ఫెహమీనా. M.D. గర్భిణీ & స్త్రీవ్యాధి నిపుణులు. KGN హాస్పిటల్, KVR గార్డెన్, కర్నూలు. ★ హెల్త్‌కార్డ్ సౌకర్యం కలదు. 94417 64542.

SKIN

డా॥ వై.వెంకటసుబ్బయ్య, M.D. D.D. చర్మ, సుఖ మరియు కుష్ఠ వైద్యనిపుణులు సంప్రః చక్రి మెడికల్స్, SBI బ్యాంక్ ప్రక్కన, విశ్వభారతి లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 08518 - 232999, 94923 93693.

డా॥ ఎస్.కొండారెడ్డి, M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd), క్లినిక్. అపోలో ల్యాబ్ దగ్గర, NRపేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV ఎయిడ్స్, సెక్స్ సమస్యలు చూడబడును. 08518 - 228666, 89787 66142.

CHILDREN & SKIN SPECIALIST

డా॥ N.శ్రీనివాసులురెడ్డి, M.D., DCH చిన్నపిల్లల & చర్మవ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp: బాలాజీ నర్సింగ్ హోమ్, N.R.Peta, కర్నూలు. ఫోన్: 08518 225031, సెల్: 98491 46647.

GYNOCOLOGY

డా॥ ఎం.మౌనిక, M.B.B.S., DNB, OBG, గర్భిణి మరియు స్త్రీవ్యాధి నిపుణులు. ఉ: 10 A.M to 2 PM. సంప్రః రజినీస్ క్లినిక్, పార్క్ స్క్వేర్, Opp: ఇన్‌కమ్ టాక్స్ ఆఫీస్, N.R.పేట, కర్నూలు. Ph: 77024 94434.

డా॥ కె.అరవింద, M.B.B.S., DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణులు సా॥ 5 PM to 9.00 PM వరకు సంప్రః శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయిత్రి ఎస్టేట్, కర్నూలు. Cell: 88970 87874, 230794.

INFERTILITY

డా॥ బి.టి.సీత టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్, రాధాకృష్ణన్ హాస్పిటల్స్, ప్రకాష్ నగర్, కర్నూలు నందు సంతానం లేనివారికి IUI, IVF, ICSI, Vitrification ఆధునిక పద్ధతిలో చికిత్స. సెల్: 94402 59748.

PSYCHIATRIST

డా॥ రాజశేఖర్‌రెడ్డి.కె.టి., M.D., (Psychiatry) (Vizag) నరములు & మానసిక వైద్యనిపుణులు. సంప్రః 10 AM-2 PM, 5 PM-9 PM. కాటం న్యూరో సైక్యాట్రి క్లీనిక్, విజయ డయోగ్నోస్టిక్స్ ప్రక్కన, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 99483 12813.

THYROID

డా॥ పి.రాధారాణి, M.D., D.M. ఎండోక్రైనాలజి & షుగర్ వ్యాధి నిపుణులు. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ డయాబెటిక్ సెంటర్, రెయిన్‌బో హాస్పిటల్ లైన్, N.R.పేట, కర్నూలు. ప్రతినెల 2వ ఆదివారం షుగర్ టెస్ట్ ఉచితంగా చేయబడును. ✆ 90528 28519.

డా॥ పి.శ్రీనివాసులు, MDDM [PGI చండీగర్] రాయలసీమలో సీనియర్ [ప్రొఫెసర్], ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు వంశీ డయాబెటిక్ ఎండోక్రైన్ & మెటర్నిటీ సెంటర్, కర్నూలు. 229922, 234567.

NUERO

డా॥ సౌజన్య, MD, DM (Neuro) మెదడు, వెన్నుపాము, నరముల స్పెషలిస్టు. డా॥ అనంత్, MD, DM (Nephro) మూత్రపిండాల స్పెషలిస్టు. సోయ, కిడ్ని & న్యూరో క్లినిక్, N.R.పేట, కర్నూలు. Ph: 08518-278888.

HAIR CARE

డా॥ యం.సుబ్రమణ్యస్వామి, M.D., బట్టతలకు రోబోటిక్, FUE Techniqus ద్వారా Hair Transplant చేయబడును. తెల్ల మచ్చలు నయం చేయబడును. Cont: బిర్లాగేట్, కర్నూలు. ✆ 98662 37227, 275507.

CLASSIFIEDS



మాడరల్ ఐ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫిమేల్ స్టాఫ్ కావలెను. Qlf: ఇంటర్ to డిగ్రీ. బయోడేటాతో సంప్రదించండి. Ph: 08518 235050, 99669 91050.

కర్నూలు జిల్లాలో ప్రతి గ్రామం & టౌన్‌లో పనిచేయుటకు ప్రతినిధి కావలెను. జీతం: 10,000/- రూ. చదువుతో సంబంధం లేదు. ఏ వయస్సు వారైనా కూడా సంప్రదించండి. 85208 79660.

త్రిల్ డిటర్జెంట్సులో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (3) కావలెను. అర్హత: S.S.C. ఓర్వకల్లు మం॥ వారికి ప్రాధాన్యత. జీతం+ TA+DA+ ఇన్‌సెంటివ్స్. 97008 70076.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

శ్రీ సర్వోదయ ITI, మద్దూర్ నగర్, కర్నూలులో పనిచేయుటకు B.Tech, డిప్లోమా అర్హత కల్గిన డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఆటో మొబైల్ ట్రేడ్ టీచింగ్ ఫ్యాకల్టీ కావలెను. ✆ 9885771219.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

Wanted Qualified ANM/GNM Nurses and Receptionist (Qlf: Inter/ Degree) Bhageeratha Hospital, Opp: Birla Compound, KNL. 91606 89040, 91541 10110.

రిలయన్స్ JIO సంస్థ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. M/F, జీతం: 6000+ ఇన్సెంటివ్ Shop నెం.10, 3rd ఫ్లోర్. స్కంద బిజినెస్ మాల్, కర్నూలు వారికి ప్రాధాన్యత. 98495 33306.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహం కలిగిన యువతీ యువకులు కావలెను. అర్హత: Inter/ Degree. 83176 36475.

రమ హోటల్ (వెజ్ & నాన్ వెజ్) నందు పనిచేయుటకు సీనియర్ వంటమాస్టర్ (శాఖహార & మాంసహార) కావలెను. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఎదురుగా, బుధవారపేట, కర్నూలు. Cell: 98667 58310, 76800 43506.

శ్రీ హరిప్రియ ఎనర్జి E-Rikshaw Show Room నందు ఎగ్జిక్యూటర్స్/ రిసెప్షనిస్ట్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం/ ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును. మీ బయోడేటాతో సంప్ర॥ చిరునామా: శ్రీ హరిప్రియ ఎనర్జీ, బొమ్మలసత్రం, నంద్యాల. ✆ 95508 99667, 98856 36019.

Wanted Airtel Sales Men contact: Sri Sai Srinivasa Enterprises. 13/78, Mundy Bazar, Kurnool. Cell: 98497 92924.

Walk in Interview: B.Tech., Graduates & Post Graduates, who are having good English skills and good typing skills may come with your Resume and passport size photo to the office Polymath BPO Services Pvt. Ltd. at T.J.Shopping Mall, 4th floor, Opp: S.V.Complex, Kurnool.

దేశంలోనే అతిపెద్ద కో-ఆపరేటివ్ సొసైటీ నందు కర్నూలు, నంద్యాల, ఆత్మకూరు బ్రాంచిలలో స్టాఫ్ కావలెను. Qlf: Any డిగ్రీ, 2 సం॥ మార్కెటింగ్ అనుభవంగలవారు సంప్ర॥ 99594 94099.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

Wanted B.Ed & P.G. Teachers for UP Classes to Teach English, Telugu, Social, Hindi. Graduates for K.G. Classes. ✆ 95734 42804, 83281 83717.

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.



గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి + 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న. శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వాలీబాల్ చూసేందుకు వెళ్లి మృత్యుఒడిలోకి

■ జోనల్ పోటీలు చూసి వస్తూ విద్యార్థి మృతి ■ మరో ఇద్దరికి గాయాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి సమీపంలోని అవుకు రహదారిలో శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. ఘటనలో యాగంటిపల్లెకు చెందిన డి.సురేంద్రనాథ్‌రెడ్డి (19) అక్కడికక్కడే మృతిచెందగా ఇతడి స్నేహితులు ఎ.చంద్రబాబు, రాజేష్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. అవుకులో జరుగుతున్న జోనల్ క్రీడలను చూసి సాయంత్రం ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రైసు మిల్లు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొంది. స్థానిక ఎస్.ఐ.రాకేష్ ఘటనా స్థలం పరిశీలించారు. చిన్నతనం నుంచి వాలీబాల్ అంటే ఎంతో ఇష్టం పెంచుకున్న సురేంద్రనాథ్‌రెడ్డి క్రీడలు ఎక్కడ జరిగినా అక్కడికి వెళ్లి చూడటంతో పాటు జూనియర్లకు పలు సూచనలు ఇవ్వడం అలవాటు చేసుకున్నాడు. యాగంటిపల్లెకు చెందిన పుల్లారెడ్డి, పుణ్యావతిలకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సంతానం కాగా ఒక్కగానొక్క కుమారుడు సురేంద్రనాథ్‌రెడ్డి మృతిచెందడంతో తల్లిదండ్రుల రోదనలు కలిచివేశాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, మృతుడి తల్లిదండ్రులను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైకాపా నాయకుడు కాటసాని తిరుపాల్‌రెడ్డి పరామర్శించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఘటనా స్థలం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు (అంతర్ చిత్రంలో) సురేంద్రనాథ్‌రెడ్డి (పాతచిత్రం)

రహదారి ప్రమాదంలో...

కోవెలకుంట్ల గ్రామీణ, న్యూస్‌టుడే : కోవెలకుంట్ల నుంచి ఆళ్లగడ్డకు వెళ్లే మార్గంలో శనివారం రాత్రి రహదారి ప్రమాదం జరిగి వ్యక్తి మృతిచెందారు. సంజామల మండలంలోని ముక్కమల్ల గ్రామానికి చెందిన సత్తార్ (42) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కోవెలకుంట్ల మీదుగా ఆళ్లగడ్డ వైపు వెళ్తుండగా భీమునిపాడు, కంపమల్ల గ్రామాల మధ్యన కుందరవాగు సమీపంలో ఎదురుగు వస్తున్న వరి కోత యంత్రం ఢీకొని అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై మంజునాథ్ ఘటనా స్థలం చేరుకొని వివరాలు సేకరించారు.

సాగుతున్న తవ్వకాలు


బురుజులో నుంచి బండరాళ్లు తొలగిస్తున్న కూలీలు

తుగ్గలి, న్యూస్‌టుడే: చెన్నంపల్లి కోటలో 18వ రోజు శనివారం తవ్వకాలు జరిగాయి. బురుజులో జరుగుతున్న తవ్వకాలలో బయటపడిన మట్టిని, బండరాళ్లను బయటకు తరలించడం కూలీలకు కష్టమైంది. దీంతో బండరాళ్లను ముక్కలు ముక్కలు తొలగించి బయటకు పడేస్తున్నారు. శనివారం తవ్వకాలను ఆర్డీవో ఓబులేసు, మైనింగ్ ఏడీ నటరాజన్, తహసీల్దారు గోపాలరావు, తుగ్గలి ఎస్ఐ కేశవ పరిశీలించారు.

ఫిబ్రవరి 6 నుంచి శ్రీశైలంలో శివరాత్రి ఉత్సవాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైల మల్లన్న సన్నిధిలో ఫిబ్రవరి 6 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి పర్వదినానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఎస్. సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. గతేడాది ఉత్సవాల్లో జరిగిన లోపాలను సరిదిద్దుకుని ఈఏడాది శివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శ్రీశైల దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ గోపినాథ్‌జట్టి, జేసీ ప్రసన్న వెంకటేష్, శ్రీశైలం దేవస్థానం ఈవో భరత్‌గుప్తాలతో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీశైలం వెళ్లే మార్గంలో రహదారి మార్గాలకు మరమ్మతులు చేయించాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీలైనన్ని తాత్కాలిక మరుగుదొడ్లు, బస్సులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ భార్గవరాముడుకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటుచేసి వైద్యులు, ఆరోగ్య సిబ్బందిని నియమించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. ఎస్పీ గోపినాథ్‌జట్టి మాట్లాడుతూ శ్రీశైలం ఆలయ పరిసర ప్రాంతాల్లో ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. పాగాలంకరణ రోజున బారికేడింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అధిక సంఖ్యలో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. భక్తులకు ముఖ్య ప్రాంతాలు తెలిసేలా ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని ఈవోకు సూచించారు. శ్రీశైలం దేవస్థానం ఈవో భరత్‌గుప్తా మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా ఫిబ్రవరి 9న తిరుమల తిరుపతి దేవస్థానం, 10న రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. ఈ సమావేశంలో రెండో జేసీ రామస్వామి, డీఆర్వో శశిదేవి, ఆత్మకూరు డీఎఫ్‌వో సెల్వం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్‌జట్టి, శ్రీశైలం ఈవో భరత్‌గుప్తా తదితరులు


ఎస్సీ వసతిగృహంలో విద్యార్థులకు బకెట్‌లు పంపిణీ చేస్తున్న రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్, తదితరులు

మూడు నెలల్లో మట్కాను అరికడతాం

■ వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టండి ■ ఐజీ ఇక్బాల్ మహమ్మద్

డోన్, న్యూస్‌టుడే: ప్రజలను పట్టిపీడిస్తున్న మట్కా మహమ్మారిని మూడు నెలల్లో అరికడతామని రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శనివారం డోన్ డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల్లో మట్కాను పూర్తిగా అరికట్టాలని సంబంధిత స్టేషన్ అధికారులకు ఆదేశాలిచ్చామని, ఇందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మట్కా కొనసాగితే సంబంధిత స్టేషన్ అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీసులు చేపట్టిన చర్యలతో రహదారి ప్రమాదాలు తగ్గాయన్నారు. డాభాలలో మద్యం విక్రయాలను అరికట్టామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువత సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీసు సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు ఉన్నతాధికారుల దగ్గరకు రావాల్సిన అవసరం లేదని, స్థానికంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి, సామాజిక సేవలో పాల్గొనాలని సూచించారు. అనంతరం కొండపేటలోని వసతిగృహం, ఆసుపత్రి, ఉన్నత పాఠశాలలో అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. వసతిగృహ విద్యార్థులకు బకెట్‌లు, మగ్గులు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సమస్య లేకుండా ట్యాంకు, కుళాయిలు ఏర్పాటు చేయించారు. పాతపేట ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అంతకుముందు డీఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీలలో భాగంగా దస్త్రాలు పరిశీలించారు. డీఎస్పీ బాబాఫక్రుద్దీన్, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐలు జయశేఖర్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

చిన్నారి కిడ్నాప్‌కు యత్నం

- అడ్డుకున్న స్థానికులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణం హనుమాన్‌నగర్ శివారు ప్రాంతంలో ఓ విద్యార్థినిని కిడ్నాప్ చేసేందకు కొందరు యత్నించారు. ఈఘటన శనివారం వెలుగు చూసింది. ఆదోని పట్టణం శివారు మాసామసీదు ప్రాంతంలో షేక్‌నబీ, జుబేదా దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి కుమార్తె గౌసియా అదే ప్రాంతంలో ఉన్న పురపాలక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతోందన్నారు. గౌసియా ఉదయం 9గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి పాఠశాలకు వస్తుండగా గుర్తుతెలియని ఒక వ్యక్తి, మహిళ కారులో వచ్చి గౌసియాకు చాక్లెట్ ఇస్తామని పిలిచారన్నారు. దగ్గరకు వెళ్లి చూసేసరికి ఆ కారులో కొందరు విద్యార్థులు ఏడుపులు వినిపించడంతో అక్కడి నుంచి పరుగెత్తుకొని వచ్చానని చిన్నారి గౌసియా తెలిపింది. ఆలోపు గుర్తించిన స్థానికులు కారులో వచ్చిన వారిని ప్రశ్నించడంతో.. తాము చీరల వ్యాపారానికి వచ్చామంటూ అక్కడి నుంచి పరారయ్యారన్నారు. కాగా.. ఆ కారులో ఏడుస్తున్న విద్యార్థులు ఎవరు..? వారిని కిడ్నాప్ చేసి తీసుకెళుతున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పామని చిన్నారి తాత షేక్షావలి తెలిపారు. ఒకటో పట్టణ ఎస్సై బాబును వివరణ కోరగా.. తమ దృష్టికి రాలేదన్నారు.


తాతయ్య, తల్లితో గౌసియా

అదుపుతప్పి వ్యాన్ బోల్తా- 30 గొర్రెల మృతి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: 44వ జాతీయ రహదారిలోని మదార్‌పురం గ్రామసమీపంలోని ఉపరితల వంతెనపై ఐచర్ వాహనం అదుపుతప్పి శనివారం తెల్లవారుజామున బోల్తా పడింది. కర్నూలు వైపు నుంచి డోన్‌కు గొర్రెలను ఆ వాహనంలో తీసుకెళ్తున్నారు. అయితే చోదకుడు అజాగ్రత్త కారణంగా వాహనం బోల్తాపడింది. దీంతో అందులో ఉన్న దాదాపు 30 గొర్రెలు మృతిచెందాయి. మరో 20 గొర్రెలు గాయపడ్డాయి.


బోల్తాపడిన వాహనంలో మృతిచెందిన గొర్రెలు



విద్యామణిహారం



✤ ఉన్నతవిద్యకు కేంద్రంగా కందనవోలు

✤ ఆశలు మోసుకొస్తున్న 2018

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కందనవోలు ఉన్నత విద్యకు కేంద్రంగా.. అవకాశాలకు నిలయంగా అవతరిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తుకు కేంద్రంగా.. ఉపాధికి నిలయంగా 2018కు ఆహ్వానం పలికేందుకు సిద్ధమైంది. జిల్లా కేంద్రంలో ఏర్పాటయిన వర్సిటీలు, కేంద్ర విద్యాసంస్థలు బాలారిష్టాలను అధిగమించి విద్యార్థులకు దశదిశ చూపే దిశగా అడుగులు వేస్తున్నాయి. ట్రిపుల్ ఐటీ తరగతులు కాంచీపురంలో నిర్వహిస్తుండగా స్థానికంగా నిర్వహించేందుకు చర్యలు వేగవంతం చేశారు. వర్సిటీల కేంద్రంగా విద్యార్థుల్లో సృజనాత్మకత.. నూతన ఆవిష్కరణల దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

స్థానికంగానే ట్రిపుల్ ఐటీ : 2018 విద్యా సంవత్సరం నుంచి జిల్లాలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ట్రిపుల్ ఐటీ) ప్రారంభం కానుంది. ఇప్పటికే బి.తాండ్రపాడు సమీపంలో 151 ఎకరాల స్థలంలో తరగతి గదులు, పరిపాలన భవనాల నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీ డీఎం) సంస్థకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. ట్రిపుల్ ఐటీకి 2015-16లో రూ.3 కోట్లు, 2016-17లో రూ.20 కోట్లు, 2017-18లో రూ.30 కోట్ల నిధులను కేటాయించారు. కళాశాలలో ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సులు నిర్వహించనున్నారు. ప్రతి కోర్సులో 25 మంది విద్యార్థుల చొప్పున ఎంపిక చేస్తారు. జిల్లాకు ట్రిపుల్ ఐటీ వచ్చినప్పటికీ సరైన మౌలిక వసతులు, తరగతి గదులు, ల్యాబ్‌లు అందుబాటులో లేకపోవడంతో తమిళనాడులోని కాంచీపురంలో తరగతులు నిర్వహిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి జిల్లాలోనే తరగతులు చేపట్టాలని పనులు వేగవంతం చేస్తున్నారు.

క్లస్టర్ విశ్వవిద్యాలయం

జిల్లాలో మూడు డిగ్రీ కళాశాలలకు విశ్వవిద్యాలయం గుర్తింపును ప్రభుత్వం కల్పించింది. సిల్వర్‌జూబ్లీ కేంద్రంగా ప్రభుత్వ బాలుర, కేవీఆర్ మహిళా కళాశాలలను కలిపి క్లస్టర్ విశ్వవిద్యాలయంగా ఏర్పాటుచేశారు. అంతర్జాతీయ స్థాయిలో సాంకేతిక కోర్సులను యువతకు అందుబాటులోకి తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. తరగతులకు అవసరమైన నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం రూ.55 కోట్లు మంజూరు చేసింది. సిల్వర్‌జూబ్లీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర కోర్సులను కేటాయించింది. తరగతి గదులు, వసతిగృహం, ఆడిటోరియం, క్రీడా మైదానం నిర్మాణాలకు రూ.22.39 కోట్లు, కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ కోర్సులకు సంబంధించి రూ.16.54 కోట్లు, ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో ఆర్ట్స్ కోర్సులకు రూ.16.06 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు పంపారు. నూతన కోర్సుల అమలైతే డిగ్రీ కోర్సులకు 60 మంది, పీజీ కోర్సులకు 40 మంది విద్యార్థుల ఎంపిక జరుగుతుంది.

అంతర్జాతీయ అవకాశాలకు అనుసంధానం

– అబ్దుల్ ఖాదర్, ప్రిన్సిపల్, సిల్వర్‌జూబ్లీ కళాశాల



మూడు కళాశాలలు కలిపి క్లస్టర్ విశ్వవిద్యాలయం ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు సంప్రదాయంతో పాటుగానే ఉపాధి లభించే విధంగా విద్యాభ్యాసం జరుగుతుంది. స్థానిక వనరులను అంతర్జాతీయ అవసరాలకు అనుసంధానం చేయనున్నారు. ఒక్కో కళాశాలలో ఒక ప్రాముఖ్యం కలిగిన కోర్సు అమలు కానుంది. స్థానికంగా అధికంగా లభించే మైనింగ్, అధిక విస్తీర్ణంలో ఉన్న నల్లమల అడవులను దృష్టిలో పెట్టుకుని పర్యావరణం, గిరిజన అధ్యయనం, మరోవైపు పుణ్యక్షేత్రాలు ఎక్కువగా ఉండటంతో టూరిజం కోర్సులు వంటివి రూపుదిద్దుకుంటున్నాయి. ఇప్పటికే జమ్ముకశ్మీర్ వంటి ప్రాంతాలను సందర్శించి కొంతమేరకు వివరాలు సేకరించి నివేదికలు ఉన్నతాధికారులకు అందజేశాం. భవన నిర్మాణాలకు సంబంధించి స్థల సేకరణ పనులు పూర్తయ్యాయి.

న్యాక్ గుర్తింపు దిశగా ఆర్‌యూ



ఒడుదొడుకలతో ప్రారంభమైన రాయలసీమ విశ్వవిద్యాలయం ప్రస్తుతం సాంకేతికతలో ముందంజలో ఉంది. అభివృద్ధే ధ్యేయంగా గడిచిన ఏడాదికాలంలో నిర్మాణాలు, పరిపాలన, పరీక్షల నిర్వహణ, శాశ్వత అధ్యాపకుల భర్తీ, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, భవనాల ఆధునికీకరణ, నూతన కోర్సులకు అంకురార్పణ జరిగింది. వర్సిటీలో అధ్యాపకులు, విద్యార్థులకు ఆధునిక వైఫై సౌకర్యం ఏర్పాటైంది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన లైఫ్ సైన్సు భవనం, సాంస్కృతిక కళా వేదికైన ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, స్వతహాగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు ఉపకేంద్రం, ఆధునిక హంగులతో కూడిన సెనేట్‌హాల్, పరిపాలన, ఆన్‌లైన్ లావాదేవీలు, నూతన వసతిగృహాలకు అధికారులు శ్రీకారం చుట్టారు. వీటితోపాటు నూతన వసతిగృహాలు, గణిత భవనాలకు పునాదులు వేశారు. వరుస స్నాతకోత్సవాల సంబరాలు నిర్వహిస్తూనే న్యాక్ గుర్తింపునకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఆర్‌యూ వర్సిటీ ఆన్‌లైన్ పీజీ ప్రవేశ పరీక్షలు, ఆడ్మిషన్ విధానంతో రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలిచింది. దశాబ్ద కాలంగా ఎదురు చూసిన 61 పోస్టుల భర్తీకి సంబంధించి 21 పోస్టులకు ఇప్పటికే మౌఖిక పరీక్షలు నిర్వహించగా మరో 41 సహాయ ఆచార్య పోస్టుల భర్తీ ప్రకటన విషయంలో ఇతర విశ్వవిద్యాలయాలతో పోల్చితే ఆర్‌యూ ముందంజలో ఉంది.


మరో రెండు కొత్త కోర్సులపై దృష్టి

– వై.నరసింహులు, ఉపకులపతి, ఆర్‌యూ



వర్సిటీలో అత్యాధునిక సాంకేతికతను అమలు పరుస్తున్నాం. ఉన్న కోర్సులను మరింత పటిష్టపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. మరో రెండు కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించాం. బోధనా సిబ్బంది ఖాళీలను ఛాలెంజ్‌గా తీసుకుని భర్తీకి కృషి చేస్తున్నాం. వచ్చే ఏడాది పీహెచ్‌డీ ప్రకటన విడుదల చేయాలని నిర్ణయించాం. కమ్యూనికేషన్ స్కిల్స్, ఉపాధి రంగాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వర్సిటీకి న్యాక్ గుర్తింపు లక్ష్యంతో సిబ్బంది పనిచేస్తున్నారు.

'ఉర్దూ' విద్యకు మహర్దశ



జిల్లాలో డా.అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం స్థాపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఓర్వకల్లు సమీపంలో 143.34 ఎకరాలను కేటాయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 2015, నవంబరు 9న దీనికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం తాత్కాలికంగా నగరంలోని ఉస్మానియా కళాశాల ఆవరణలో 2016 ఆగస్టు 16న 82 మంది విద్యార్థులతో యుజీ, పీజీల్లో ఆరు (ఆనర్స్) కోర్సులతో తాత్కాలిక తరగతులను మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. 2017లో యూజీలో రెండు, పీజీలో ఒక కోర్సును అదనంగా ప్రవేశపెట్టగా ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో మొత్తంగా 173 మంది విద్యార్థులతో బోధన జరుగుతోంది. వచ్చే విద్యా సంవత్సరంలో యూజీ, పీజీ కోర్సులు ప్రవేశపెట్టి వర్సిటీని విస్తృతపరుస్తామని ఉపకులపతి ప్రకటించారు. ఇప్పటికే స్థానికంగా అర్హత కలిగిన అభ్యర్థులు 13 మందికి విశ్వవిద్యాలయంలో ఉపాధి కల్పించారు. వర్సిటీలో శాశ్వత భవన నిర్మాణాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ.18 కోట్లకుపైగానే నిధులు మంజూరు చేసింది. ముందుగా అడ్మినిస్ట్రేషన్, అకాడమీ భవనాలు, బాలికల వసతిగృహ భవన నిర్మాణాలు ప్రారంభించారు.

ఇంటిగ్రేటెడ్ కోర్సులతో ముందుకు

– ముజఫర్ అలీ, ఉపకులపతి, ఉర్దూ వర్సిటీ



విద్యార్థుల ఉన్నతవిద్య శ్రేయస్సు లక్ష్యంగా వర్సిటీ అంచెలంచెలుగా అభివృద్ధి చెందనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అన్నివిధాలుగా సహకారం అందిస్తోంది. వచ్చే ఏడాదిలో ఇంటర్ తరువాత ఐదు సంవత్సరాల సైన్స్ కోర్సులు (ఇంటిగ్రేటెడ్) అమలుచేయాలని ప్రణాళికలు సిద్ధం చేశాం. రాయలసీమ ప్రాంతంలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ సైన్సు విభాగంలో పూరైన విద్యార్థులు సుమారుగా 500 మంది ఉన్నట్లు గుర్తించాం. 2018 జనవరిలో అడ్వాయిజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ముఖ్యంగా కంప్యూటీ విభాగానికి బయటి నుంచి ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇందులో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కంప్యూటర్ సర్టిఫికేట్ కోర్సులు ప్రవేశపెట్టాని లక్ష్యంగా పెట్టుకున్నాం. శాశ్వత భవనాల ప్రణాళికలు సిద్ధం చేశారు. ఫిబ్రవరిలో పనులు ప్రారంభిస్తాం.

సేవలకు చిరునామా





కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: సొంత లాభం కొంతమానుకొని పొరుగువారికి సాయపడవోయ్ అన్న నినాదాన్ని అక్షరాలా పాటిస్తున్నారు డా.రామిరెడ్డి. 43 ఏళ్లుగా కోవెలకుంట్ల ప్రాంత ప్రజలకు విస్తృత వైద్య సేవలందిస్తూ కమలపురి వైద్యులుగా ప్రత్యేక గుర్తింపు సాధించారు. కోవెలకుంట్లలో ప్రతిశుక్రవారం జరిగే వారపు సంత సందర్భంగా వందలాదిమంది రోగులకు ఉచిత సేవలందిస్తున్నారు. వచ్చిన సంపాదనలో ప్రతి నెలా రూ.40వేలు పేదలకు విరాళంగా ఇస్తున్నారు.

సంజామల మండలం కమలపురి వెంకటరెడ్డి స్వగ్రామం. వెంకటరెడ్డి, లక్ష్మమ్మలకు రెండోసంతానం. 1949 జులై 1న జన్మించిన రామిరెడ్డి పాఠశాల విద్యాభ్యాసం సంజామలలో, పీయూసీ (ఇంటర్మీడియట్) ఆదోనిలో సాగింది. ప్రభుత్వ కోటాలో సీటురావడంతో కర్నూలు వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. ఆవెంటనే 1974 అక్టోబరు 26న కోవెలకుంట్లలో మరో వైద్యులు నరసింహారెడ్డితో కలసి వైద్యవృత్తిని చేపట్టారు.

- ప్రతివారం ఉచితవైద్య సేవలు
- నెలకు రెండు గ్రామాల్లో వైద్యశిబిరాలు
- పేదలకు ప్రతినెలా రూ.40వేల విరాళం
- 43 ఏళ్లుగా సేవలు

సేవాసమితి ఏర్పాటు

వైద్యవృత్తిలో వచ్చిన ఆదాయంలో అధిక శాతం సామాజిక సేవకు ఖర్చుచేస్తున్నారు. పేదలకు తనవంతు సహాయ సహకారాలు అందించాలన్న లక్ష్యంతో 2014 ఏడాదిలో రామిరెడ్డి సేవా సమితి ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి ప్రతినెలా విరాళాలు అందిస్తున్నారు. చదువుకోవడానికి ఆర్థికస్థోమత లేనివారికి, పేదల వివాహాలకు, దివ్యాంగులకు, అనాథలకు ఈ విరాళాలు అందిస్తున్నారు. పేదలకే కాకుండా ఇటీవల స్థానిక పాండురంగ విఠలేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు, శివాలయ ఆధునికీకరణ పనులకు రూ.20 వేలు, కమలపురి గ్రామంలో చెన్నకేశవ ఆలయాభివృద్ధికి రూ.20వేలను విరాళంగా ఇచ్చారు. జనవరి 18 నుంచి పేదలకు సేవలు మరింత విస్తృతం చేయడం కోసం ప్రతినెలా 2 గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడానికి ప్రణాళికలు ఏర్పాటుచేసుకున్నారు.

రెండు రూపాయలకే వైద్యం

కోవెలకుంట్ల ప్రాంత ప్రజలకు రెండు రూపాయలకే వైద్యం ప్రారంభించారు. 1974 నుంచి 1989 వరకు రెండు రూపాయలకే వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం 2002 ఏడాది నుంచి నేటివరకు ప్రతిశుక్రవారం వందలాదిమందికి ఉచిత వైద్యపరీక్షలు, చికిత్సలు నిర్వహిస్తున్నారు.

ఆత్మసంతృప్తి కోసమే – డా.రామిరెడ్డి

నా కుమార్తెలు శిరీష, నీలిమ ఇద్దరూ వైద్యులే! వీరికి వివాహాలు చేయడంతో జీవితంలో స్థిరపడ్డారు. నాకు ఎలాంటి సమస్యలు లేవు. ప్రస్తుతం నాకు 73 ఏళ్లు. ఎప్పుడు ఏంజరుగుతుందో ఎవరికీ తెలియదు. చివరకు మిగిలేది మంచీచెడే!. అందుకే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. ఇందులో ఎంతో ఆత్మసంతృప్తి లభిస్తోంది. వైద్యవృత్తిలో సంపాదనంతా పేదలకే ఖర్చుచేయాలని నిర్ణయించుకొని ముందుకు వెళుతున్నా.

జీవిత ఆఖరి నిలయాలు..

ఆధ్యాత్మిక వలయాలు



న్యాయవాది ఆధ్వర్యంలో నిర్మితమైన షెడ్డు

ఆఖరి ప్రయాణానికి సేవా సంస్థల చేయూత

యువత నడుం బిగించడంతోనే సాధ్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మనిషి బతికున్నన్ని రోజులు జీవితమనే యుద్ధంలో పోరాడుతూనే ఉంటారు. ధనమున్నంత మాత్రాన అతడు సంతోషంగా ఉంటాడని చెప్పలేం. ఎంత చెట్టుకు అంత గాలి అన్నట్లు ధనవంతుడైనా, పేదవాడైనా ప్రతీ మనిషి జీవన పోరాటం చేయాల్సిందే. ఏదో ఒకరోజు తన చివరి మజిలీ (మృత్యువు)కి చేరుకోవాల్సిందే. ప్రతి ఒక్కరి చివరి మజిలీ శ్మశానమే అవుతుంది. అలాంటి హిందూ శ్మశాన వాటిక ఇటీవల వరకు అధ్వానంగా ఉండేది. అయితే ఆవోపా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువకులు నడుం బిగించడంతో మరణించిన వారి చివరి మజిలీలో నేడు ప్రశాంతత కనిపిస్తోంది.

ఆళ్లగడ్డ పట్టణంలో హిందూ శ్మశాన వాటిక కేవలం 30 సెంట్లలోనే.. అదీ ముళ్ల పొదలతో ఉండేది. శవాల్ని ఆరుబయటే కాల్చేవారు. పూడ్చేందుకు ముళ్లచెట్ల జాగానే గత్యంతరం. అంత్యక్రియలకు వెళ్లాలన్నా సరైన రహదారి లేదు. ఇలాంటి స్థితిలో ఉన్న దాన్ని అభివృద్ధి చేయాలని పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థ ఆర్యవైశ్య ప్రొఫెషనల్స్ అండ్ ఆఫీషియల్స్ అసోసియేషన్ (ఆవోపా) ఆలోచన చేసింది. తొలుత వీరు సాధారణ సేవలకు పరిమితమయ్యారు. మంచినీరు, విద్యార్థులకు పాదరక్షలు, దుస్తులు, చదువుకొనేందుకు డబ్బు సాయం, మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ వంటి సేవలే నిర్వహించేవారు. సాధారణంగా ఎవరైనా మరణించినప్పుడు ఆ కుటుంబీకులు ప్రతీది సంప్రదాయబద్ధంగా నిర్వహించాలనుకుంటారు. ఆళ్లగడ్డలోని శ్మశాన వాటికలో ఇవి నిర్వహించడం చాలా కష్టంగా మారింది. ముఖ్యంగా శవ దహనానికి, స్నానాదులు చేయాలన్నా, అస్తికలు భద్ర పరచాలన్నా అత్యంత కష్టంగా ఉండేది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ యువకులు ముందుకొచ్చి శ్మశానంలో పూర్తిస్థాయి వసతులు కల్పించేందుకు నిర్ణయించారు. శ్మశానంలోని 20 సెంట్లను తమకు అప్పగిస్తే దాన్ని అభివృద్ధి చేసి వైకుంఠధామం సిద్ధం చేస్తామని ప్రతిపాదన ఉంచారు. అధికారుల అనుమతి పొందారు. ఆ మేరకు అస్తికలు భద్రపరిచే లాకర్లు, పూజలు నిర్వహించే గది, స్నానం చేసే సౌకర్యం, సంప్రదాయాలు నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో గది అందుబాటులో ఉన్నాయి. వైకుంఠధామంలోనే శివలింగాన్ని ఏర్పాటు చేసి నిత్యం పూజలు చేస్తున్నారు. మొక్కలు నాటి సంరక్షించారు. వైకుంఠరథం, బాడీ ఫ్రీజరును అందుబాటులో ఉంచారు.

తన వంతుగా: పట్టణానికి చెందిన న్యాయవాది ఆవుల భాస్కర్‌రెడ్డి తన వంతుగా అక్కడ మరికొన్ని పనులు చేయించారు. శ్మశానం పక్కనే రూ.30 లక్షల విలువైన స్థలాన్ని కొనుగోలు చేసి ఆ పత్రాలను నగర పంచాయతీకి అందించారు. ఆపై శవాలను దహనం చేసేందుకు ఓ పెద్ద షెడ్డును నిర్మించారు. శ్మశానం చుట్టూ కంచె ఏర్పాటుచేయించారు..



శ్మశానంలో ఏర్పాటు చేసిన శివలింగం

ఇబ్బందులు లేకుండా చేశాం

– రాజేంద్ర ప్రసాదు, ఆవోపా సభ్యుడు



మా పెద్దలు ఎవ్వరైనా మరణిస్తే అంత్యక్రియలకు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. దీంతో అక్కడ సౌకర్యాల కల్పనకు నడుం బిగించాం. మీతో ఇది సాధ్యమవుతుందా అని కొందరు అనుమానాలు వ్యక్తంచేశారు. అయినా ఏ దశలోనూ వెనుదిరిగి చూడలేదు. త్వరలోనే పర్యావరణహిత అంత్యక్రియల వాటికను ఏర్పాటు చేయబోతున్నాం.

ఆశయం నెరవేరింది

– రవిశంకర్, ఆవోపా సభ్యుడు



వైకుంఠధామం కోసం దాదాపుగా రూ.25 లక్షల నిధులు అవసరమయ్యాయి. ఇది పెద్ద ఎంతో సాహసంతో కూడుకున్న పని. అయితే మేము చేస్తున్నది ఎంతో గొప్ప కార్యమని భావించాం. భావి తరాలకు అందించే కానుకగా భావించాం. పెద్దలు మాకు అండాదండగా నిలవడంతోనే కష్టమైన పనైనా అనుకున్న విధంగా లక్ష్యాన్ని చేరుకున్నాం.

చివరి మజిలీ ఇదే

– అవుల భాస్కర్‌రెడ్డి, న్యాయవాది



ప్రతీ మనిషి చేరుకునే చివరి మజిలీ ఇదే. అందుకే శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలను కొన్నా. ఇందుకు అవసరమైన భూమిని కొనుగోలు చేయడమే కాక అభివృద్ధి కూడా చేస్తున్నాను. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది.

వర్ధమాన గాయకుడు కరీముల్లా

ఈటీవీ ప్లస్ టైటిల్ సాంగ్‌తో మలుపు



కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: అరబిక్‌లో విద్యాభ్యాసం.. చిన్నప్పటి నుంచి పాటలే ప్రాణం. సంగీతంపై మక్కువ పెంచుకున్నారు. 'ఈనాడు పాడుతా తీయగా' కార్యక్రమం జీవితం మలుపుతిప్పింది. ఈటీవీ ప్లస్‌లో టైటిల్ సాంగ్‌తో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించారు. గడిచిన ఏడాదిలో పది వరకు పాటలు పాడి ఒక్కొక్క పాటతో తన అనుభవం పెంచుకుంటూ చిత్ర పరిశ్రమ మన్ననలు పొందారు. కర్నూలు జిల్లాకు చెందిన సయ్యద్ కరీముల్లాపై 'న్యూస్‌టుడే' అందిస్తోన్న ప్రత్యేక కథనం.

కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం మండ్లెం గ్రామానికి చెందిన సయ్యద్ కరీముల్లా తల్లిదండ్రులు సయ్యద్ అష్రాఫ్ ఉన్నీసా, సయ్యద్ ఖాజాపిరాలు. తండ్రి మార్బుల్ వ్యాపారి. కరీముల్లా అరబిక్‌లో డిగ్రీ పూర్తిచేశారు. చిన్నతనం నుంచి పాటలు అంటే ప్రాణం. టీవీ షోలో పాటలు వింటూ పాటపై మక్కువ పెంచుకున్నారు. ఆధునిక సంగీతంపై పట్టు సాధించారు. 2014లో 'ఈటీవీ' పాడుతా తీయగా ఎంపిక పోటీలకు హాజరై ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం ప్రశంసలు పొందారు. అందులో తుదిపోటీల వరకు వెళ్లారు. పాటకు ప్రాణంపోసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కరీముల్లా గాత్రాన్ని గుర్తించిన ఈటీవీ యాజమాన్యం ఈటీవీ ప్లస్‌లో టైటిల్ సాంగ్ పాడే అవకాశం కల్పించింది. ఈ పాట కరీముల్లా జీవితాన్ని మలుపు తిప్పడమేకాకుండా చిత్ర పరిశ్రమవైపు అడుగులు వేయించింది. హై పిచ్‌లో పాడటమే కరీముల్లా ప్రత్యేకత. ఇది విన్న సంగీత దర్శకులు సైతం పాటలు పాడే అవకాశం కల్పించారు. నితిన్ నటించిన ఎక్కడిపోతావు చిన్నదాన చిత్రంతో తొలి పాట పాడారు. ఇలా ఆయా చిత్రాల్లో పదివరకు పాటలు పాడారు. నిర్మాతలు తమ్మారెడ్డి భరద్వాజ్, దిల్‌రాజు ప్రోత్సాహం అందించడంతో తన గాత్రానికి అవకాశం దక్కిందని, తెలుగు భాష మీద పట్టు లేకపోయినా షోల ద్వారా పాటలు వింటూ.. తెలుగు పాటపై మక్కువ పెంచుకున్నట్లు కరీముల్లా ఈ సందర్భంగా పేర్కొన్నారు. హైపిచ్‌లో పాడటమే తన ప్రత్యేకత అని, సినిమాల్లో ఇప్పుడిప్పుడే అవకాశాలు వస్తున్నాయని వెల్లడించారు.

జలసిరులు సొంతం

పాడిపంటల భాగ్య వసంతం



జిల్లాలో కృష్ణమ్మ పరవళ్లు

శ్రీశైలానికి 485 టీఎంసీల వరదనీరు

పైకెగిసిన భూగర్భ జలం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కందనవోలు జలసిరులతో ఉప్పొంగింది. ఈ ఏడాది జిల్లాలో పుష్కలంగా వర్షాలు కురువడంతో జలాశయాలు, చెరువులు నిండుకుండలను తలపించాయి. భూగర్భ జలాలు ఉబికివచ్చాయి. కాస్త ఆలస్యంగానైనా అక్టోబరులో పడిన భారీ వర్షాలు, వరదలతో వాగులు, వంకలు ఏకమయ్యాయి. జిల్లాలో 384 టీఎంసీల వర్షం నమోదైంది. ఇందులో 60 టీఎంసీలకుపైగా భూగర్భంలోకి చేరి ఉంటుందని ఆ శాఖ అంచనావేస్తోంది.

నిండుగా జలం

ఈ ఏడాది ఉత్తర కర్ణాటక, మహారాష్ట్ర పరిధిలో భారీగా వర్షాలు కురువడంతో శ్రీశైలం జలాశయానికి 485 టీఎంసీల వరదనీరు వచ్చి చేరింది. జిల్లాలోని తెలుగుగంగ, ఎస్‌ఆర్బీసీ ప్రాజెక్టుల పరిధిలో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు అవసరమైన నీటి విడుదలకు అవకాశమేర్పడింది. తెలుగుగంగ పరిధిలోని వెలుగోడు జలాశయంలో 16.50 టీఎంసీల నీటిని నిల్వ ఉంచారు. గోరకల్ జలాశయంలో 7.50 టీఎంసీలు, అవుకులో 5 టీఎంసీల నీటిని నిల్వ చేశారు. ఇక అలగనూరు, కేసీ పరిధిలోని సుంకేసుల పూర్తిస్థాయి నీటిమట్టంతో తొణికసలాడుతున్నాయి.

హంద్రీనీవాకు వరం


జిల్లాలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. మల్యాల నుంచి హంద్రీనీవా ద్వారా 6 పంపుల నుంచి నీటిని ఎత్తిపోస్తున్నారు. గతేడాది 37 టీఎంసీలను ఎత్తిపోయగా ఈ ఏడాది ఇప్పటికే 16.500 టీఎంసీలను ఎత్తిపోశారు. వీటిలో జిల్లాలోని పందికోన, కృష్ణగిరి జలాశయాలతోపాటు హంద్రీనీవా పరిధిలోని కొన్ని చెరువులను నింపారు. దీంతో ఆయకట్టుకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయి. హంద్రీనీవా కాల్వకు నీరు ప్రవహించడంతో భూగర్భ జలాలకు డోకా లేకుండాపోయింది. బోర్లకు ఊట జలం అందుతోంది. రైతులు బోరుబావుల కింద పూర్తి స్థాయిలో పంటలు సాగుచేసుకునేందుకు అవకాశమేర్పడింది.

ఆయకట్టు కళకళ

జిల్లాలో ఏఈడాది కేసీ కాల్వ కింద 1.75 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఖరీఫ్‌లో పంటలు ఆలస్యంగా సాగుచేసినా.. అన్నిరకాల పంటలకు నీటిని విడుదలకు అవకాశం ఏర్పడింది. తుంగభద్ర జలాశయం నుంచి నీటివిడుదలతోపాటు ఆశించిన మేర వర్షం కురువడంతో కేసీ కాల్వ కింద పంటలు సాగు చేశారు. వీటిలో అధికశాతం వరి ఇతర పంటలు సాగు చేశారు. దిగువకాల్వ కింద 45 వేల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. వరి పంటలు వేయకుండా ఆరుతడిపంటలు సాగు చేయాలనే అధికారుల సూచనలు రైతులు పాటించడం వల్ల.. పంటలు కోతలకు వస్తున్నాయి.



నీరు-చెట్టు



జిల్లాలో ఈ ఏడాది విస్తృతంగా నీరు-చెట్టు కార్యక్రమం చేపట్టడంతో చెరువులు, ఇతరత్రా భూగర్భంలోకి నీరు పెరిగింది. రూ.110 కోట్ల విలువతో 1,180 పనులు చేపట్టి 3.80 కోట్ల క్యూబిక్ మీటర్ల పూడికమట్టిని తొలగించారు. దీంతోపాటు చెక్‌డ్యాం, వాగులు, వంకల్లో పూడికి తొలగించడంతో నీటినిల్వకు అవకాశమేర్పడింది. జిల్లాలోని చెరువులతోపాటు పంటకుంటల్లోనూ నీరు నిల్వ ఉంది.

- **ప్రస్తుత భూగర్భ జలమట్టం :** 6.10 మీటర్లు
- **అక్టోబరు వర్షపాతం నమోదు :** 153.6 మి.మీ (సాధారణం 114).

గ్యాస్ట్రో విభాగంలో 10 వేల ఎండోస్కోపిక్ సేవలు

★ త్వరలో 24 గంటల వైద్యసేవలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలలోని గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో ఈ ఏడాది 10 వేల ఎండోస్కోపిక్‌లు, 3 వేల కొలనోస్కోపిక్‌లతోపాటు 500 ఈఆర్‌సీపీ చికిత్సలు చేసినట్లు గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డాక్టర్ శంకర్‌శర్మ తెలిపారు. పెద్దాస్పత్రిలోని గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, ఆ విభాగం వైద్యుడు మోహన్‌రెడ్డి, పీజీలు క్రాంతికుమార్, దుర్గారెడ్డి, సుధీవ్యతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా శంకర్‌శర్మ మాట్లాడుతూ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి నవ్యాంధ్రలో డీఎం సీట్లు రావడంతో వార్డుల్లో పీజీల సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఈ ఏడాది రోగులకు గణనీయంగా సేవలు అందించినట్లు చెప్పారు. జీర్ణకోశంలో ఉన్న అల్సర్లు, క్యాన్సర్లను సైతం గుర్తించి చికిత్స చేశామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 12 వేల మంది ఓపీకి రాగా 3 వేల మందికి వార్డుల్లో చికిత్స చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో 24 గంటల వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయని, ఈ విభాగాన్ని రూ.2 కోట్లతో ఆధునికీకరిస్తున్నట్లు వివరించారు. ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ త్వరలో ఆధునికీకరణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు.



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ, ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్

తుంగభద్ర బోర్డుకు బదిలీ

కర్నూలు జలమండలి: కర్నూలు జలమండలి కార్యాలయంలో సీనియర్ సాంకేతిక అధికారి (టీవో)గా విధులు నిర్వహిస్తున్న పూల వీరయ్యను తుంగభద్రబోర్డు (హోసపేట్)కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ కోటా కింద ఒకే ఒక పోస్టుకు వీరయ్యను నియమిస్తూ.. ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. బోర్డు కార్యదర్శి రాజీవ్‌సింగాల్ కూడా విధుల్లో చేరాలని ఆదేశించారు. ఈ మేరకు ఈయన శనివారం ఇక్కడి నుంచి రిలీవ్ అయ్యారు. జనవరి 2న ఆయన బోర్డులో విధుల్లో చేరనున్నారు. టీబీ డ్యాంలో సహాయ సాంకేతిక అధికారి (ఏటీవో)గా పనిచేస్తున్న వెంకటనారాయణను కర్నూలు జలమండలికి నియమించారు. కర్నూలు ఎంఐ డివిజన్‌లో టీవో మద్దిలేటి తిరిగి జలమండలి టీవోగా వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.



పూలవీరయ్య

పరిశ్రమల స్థాపనకు 50 ఎకరాల కేటాయింపు

గుడేకల్లు (ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : పరిశ్రమల స్థాపన కోసం 50.26 ఎకరాలు కేటాయిస్తున్నట్లు ఏపీఎంఐసీ ప్రత్యేక ఉప కలెక్టర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఎమ్మిగనూరు మండలంలోని గుడేకల్లు సమీపంలో ఏపీఎంఐసీకి కేటాయించిన స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భూమి కేటాయింపుపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తున్నట్లు చెప్పారు. ఈయన వెంట ఉప తహసీల్దారు లక్ష్మణ్‌దాస్, ఆర్‌ఐ రామయ్య, లైసెన్స్‌డ్ సర్వేయర్ ఈరన్న తదితరులు ఉన్నారు.



స్థలాలను పరిశీలిస్తున్న ప్రత్యేక ఉప కలెక్టర్

జిల్లా యూత్ ఫ్యూచర్ స్టార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ యూత్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రైన్యూయర్ అవార్డు, జిల్లా యూత్ ఫ్యూచర్ స్టార్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యువ ఆవిష్కర్తలు, యువ పారిశ్రామికవేత్తలు, యువ రీసెర్చి స్కాలర్లు తదితరులను ప్రోత్సహించేందుకుగాను ప్రభుత్వంఈ అవార్డులు అందజేయనుంది. జిల్లాస్థాయి ఫ్యూచర్ అవార్డులకు మొదటి స్థానానికి రూ.లక్ష (ఇద్దరికి), రెండో స్థానానికి రూ.75 వేలు (ఇద్దరికి), మూడో స్థానానికి రూ.50 వేలు (ఇద్దరికి) నగదు ప్రోత్సాహకాలు విద్యార్థి, విద్యార్థియేతరులకు వేర్వేరుగా ఇస్తారు. ఆవిష్కరణలు లేదా వారి ఉత్పత్తులపై పూర్తి నివేదిక (ఇంగ్లిషు), సంబంధిత ధ్రువపత్రాలు, కరపత్రాలు, పత్రికా విశ్లేషకులు, వార్తా లేఖలు, పత్రికల్లో ప్రచురించిన కథనాలు, ఫొటోలు తదితర వివరాలతో వచ్చేనెల 15వ తేదీలోగా కల్లూరు ఎస్టేట్‌లోని సెట్కూరు కార్యాలయంలో దరఖాస్తులతోపాటు అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా యువజన సంక్షేమశాఖ (సెట్కూరు) కార్యాలయంలో నేరుగా లేదా 08518-229146 నంబరును సంప్రదించాలన్నారు.

విదేశాల్లో చనిపోయినవారి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని తండ్రికి ఆర్థిక సాయం అందజేస్తున్న తహసీల్దారు జయరామిరెడ్డి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఒమన్ దేశంలో కారు ప్రమాదంలో మృతి చెందిన నంద్యాలవాసి సయ్యద్ హుసేన్ కుటుంబ సభ్యులకు ఆ దేశం అందించిన ఆర్థిక సాయాన్ని శనివారం తహసీల్దారు జయరామిరెడ్డి అందజేశారు. పట్టణానికి చెందిన సయ్యద్ హుసేన్ కొన్ని నెలల క్రితం ఒమన్‌లో కారు ప్రమాదంలో మృతి చెందాడు. దాంతో ఆ దేశ ప్రభుత్వం మృతుని కుటుంబానికి నష్టపరిహారం కింద కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రూ.24.13 లక్షలు అందజేశారు. ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ నంద్యాల తహసీల్దార్‌కు పంపగా ఆయన హుసేన్ తండ్రి రహీంకు చెక్కును పంపిణీ చేశారు.



జాఫ్రిన్‌కు చెక్కు అందజేస్తున్న కలెక్టర్

ఆస్ట్రేలియా పోటీలకు జాఫ్రిన్ ఎంపిక

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆస్ట్రేలియాలో జరగనున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్ టెన్నిస్ పోటీలకు ప్రత్యేక ప్రతిభావంతురాలు (మూగ, చెవిటి) జాఫ్రిన్ ఎంపికయ్యారు. గ్రీన్‌కో సంస్థ జాఫ్రిన్‌కు రూ.1.50 లక్షల ఆర్థికసాయాన్ని అందించింది. ఈ మేరకు చెక్కును కలెక్టర్ ఎస్.సత్యనారాయణ చేతులమీదుగా క్రీడాకారిణికి శనివారం అందజేశారు. ప్రపంచ ఛాంపియన్ పోటీల్లో బాగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు.

తుంగభద్రపై వంతెన నిర్మాణం అవసరం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : కర్నూలు పాతబస్తీ వద్ద రాఘవేంద్ర మఠం సమీపంలోని తుంగభద్ర నదిపై వంతెనతో కూడిన చెక్‌డ్యాం ప్రతిపాదన, ప్రభుత్వ అనుమతి, ప్రస్తుత పురోగతి తదితర అంశాలపై రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్ ఆరా తీశారు. కర్నూలులోని తన కార్యాలయంలో కర్నూలు ఎంఐ డీఈఈ వై.రఘురామిరెడ్డితో శనివారం సాయంత్రం మాట్లాడారు. తుంగభద్రనదిపై రెండువైపులా వంతెన (డీఎల్‌బీ)తోపాటు చెక్‌డ్యాం నిర్మించడం వల్ల నది అవతలి గ్రామాల ప్రజలకు రవాణా వసతి మెరుగుపడటంతోపాటు 0.500 టీఎంసీలు నిల్వ చేసుకొనేందుకు అవకాశముంటుందని చెప్పారు. 2012-13లో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టులో ఎదురవుతున్న ఇబ్బందులు, వీటిని పరిష్కరించేందుకు మార్గాల గురించి డీఈఈని అడిగి తెలుసుకున్నారు. రాఘవేంద్ర మఠం వద్ద వంతెనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పుడే ఈపీసీ ద్వారా సర్వే, పరిశోధన చేయించి ఉంటే బాగుండేదని తెలిపారు. అప్పట్లో రూ.65 కోట్ల వ్యయానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ప్రస్తుతం ఈ ప్రాజెక్టు వ్యయం రూ.200 కోట్లకు చేరిందని డీఈఈ రఘురామిరెడ్డి ఎంపీకి వివరించారు. మరోసారి తిరిగి ప్రతిపాదనలు పంపి ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేలా దస్త్రాలను సిద్ధం చేయాలని ఎంపీ టీజీ వెంకటేష్ సూచించారు.



రాఘవేంద్రమఠం సమీపంలోని తుంగభద్ర నది

కొత్త కార్డుల దరఖాస్తుల విచారణ

★ పనిచేయని ఈ.పీడీఎస్ వెబ్‌సైట్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డులు లేని నిరుపేదలకు కొత్తగా కార్డులు మంజూరు చేయనుంది. జిల్లాలో 42 వేల మంది కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో 30 వేల దరఖాస్తులు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వెబ్‌పోర్టల్‌లో ఉన్నాయి. మిగిలిన దరఖాస్తులు జిల్లా పరిధిలోనే ఉన్నాయి. వీటికి ఆర్‌సీ నంబర్లు వచ్చాయి. ఈ కొత్తకార్డుల దరఖాస్తులను విచారించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనరేట్ నుంచి జిల్లా సంయుక్త సర్వోన్నతాధికారి, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు వచ్చాయి. మరోవైపు ఈనెల 27వ తేదీన ఈ.పీడీఎస్ వెబ్‌సైట్ నిలిచిపోయింది. దీంతో పది వేల దరఖాస్తులు జిల్లాలోని తహసీల్దార్లు, పట్టణ ప్రాంతాల్లో, ఏఎస్‌వో కార్యాలయాల్లో నిలిచిపోయాయి. వీటికి ఇప్పట్లో మోక్షం వచ్చేలా లేదు. కొత్త రేషన్‌కార్డు కావాలంటే మరో ఏడాది ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. రెవెన్యూ అధికారులు దరఖాస్తులను సమగ్రంగా విచారించి కొత్త కార్డులకు ఆన్‌లైన్ కంప్యూటరీకరణ చేస్తే అర్హులకు న్యాయం జరుగుతుంది. అధికారులు ఎలాంటి విచారణ చేయకుండానే ఈ.పీడీఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేసేయడంతో అర్హులకు అన్యాయం జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రేపు అన్ని యాజమాన్య పాఠశాలలకు ఐచ్ఛిక సెలవు

కర్నూలు విద్య: ఉపాధ్యాయ సంఘాల విన్నపం మేరకు నూతన సంవత్సరం సందర్భంగా అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఐచ్ఛిక సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాధికారిణి తాహెరాసుల్తానా తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యా క్యాలండరులో సూచించిన ఐదు ఐచ్ఛిక సెలవుల్లో ఒక రోజు సోమవారం ఐచ్ఛిక సెలవుగా ప్రకటిస్తున్నామన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. ఆయన శనివారం అమరావతి నుంచి వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్సులో సమీక్షించారు. 2016-17 సంవత్సరానికి ఎన్టీఆర్ గ్రామీణ పథకంలో మంజూరైన గృహాలను జనవరి 15వ తేదీలోగా గ్రౌండింగ్ చేయించి మార్చి నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేస్తామని సీఎస్‌కు కలెక్టర్ ఎస్.సత్యనారాయణ నివేదించారు. ఇప్పటికే 8,516 గృహాలను పూర్తి చేశామని, 1,653 గృహాలు పెండింగులో ఉన్నాయన్నారు. ఎన్టీఆర్ జలసిరి కింద 540 యూనిట్లు విజయవంతంగా నడుస్తున్నాయని సీఎస్ తెలిపారు. అందులో 132 యూనిట్లకు సోలార్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ వీసీలో గృహనిర్మాణశాఖ పీడీ వెంకటేశ్వర్‌రెడ్డి, ముఖ్య ప్రణాళికశాఖ జేడీ ఆనంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు రాజ్యాధికారం రావాలి

★ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

డోన్, న్యూస్‌టుడే: అణగారిన వర్గాలకు రాజ్యాధికారం వస్తేనే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక కొత్తబస్టాండు సమీపంలోని వేడుకల భవనంలో సీపీఐ డోన్ నియోజకవర్గ, పట్టణ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అండతో మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్నాయని ఆరోపించారు. విదేశాల నుంచి నల్లధనం రప్పిస్తామన్న ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక కనీసం వారిపేర్లను వెల్లడించడం లేదని, పెద్దనోట్ల రద్దుతో పేదలను ఇబ్బందులకు గురిచేయగా పెద్దల అక్రమ సంపాదన సక్రమంగా మార్చుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయడం లేదని, రాష్ట్రంలో రాజకీయ విలువలు దిగజారాయన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలను సంతల్లో పశువుల్లా కొనుగోలు చేస్తున్నారని.. ప్రతిపక్ష నాయకుడు జగన్‌కు ఎంపీలు ఉన్నారో లేరో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. డబ్బు రాజకీయాలు పోవాలంటే ప్రజల్లో మార్పురావాలని, అప్పుడే అణగారిన వర్గాలకు రాజ్యాధికారం వస్తుందని, విలువలతో కూడిన రాజకీయాలు నడుస్తాయన్నారు. సమాజంలో, ఎన్నికలలో మార్పుకోసం సీపీఐ పోరాడుతుందన్నారు. ఒక ఇంజినీరు, దేవాదాయశాఖ సహాయ కమిషనర్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి వంటివారు రూ.100 కోట్ల అక్రమాలకు పాల్పడుతున్నారంటే రాష్ట్రంలో అవినీతి ఏస్థాయిలో ఉందో అర్థమవుతుందన్నారు. అధికారులపైనే కాకుండా డబ్బు దోచుకుంటున్న రాజకీయ నాయకులపైనా ఏసీబీ దాడులు చేయాలని ఆయన డిమాండు చేశారు. పట్టణ కార్యదర్శి నక్కీశ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సబీరసూల్, నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంకయ్య, సీపీఐ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, తదితరులు

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

(క్వింటాళ్లు రూ.లలో)

ధాన్యం	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	1611	3890
ఆముదాలు	3536	3998
ఉల్లి	1460	3480
మొక్కజొన్న	1131	1232
కందులు	2900	4390
శనగలు	4158	4158
ఎండుమిర్చి	1200	7500

\- న్యూస్‌టుడే, కర్నూలు పాతనగరం

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

దిగుబడులు	కనిష్ట ధర	గరిష్ట ధర
పత్తి	3708	5446
వేరుసెనగ	2166	3979
ఆముదం గింజలు	3206	3939
పూలవిత్తనాలు	2880	2880

\- న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్

ఒత్తిడిని అధిగమించి.. విజయం వరించి

★ సమయస్ఫూర్తిగా ఆడుతున్న క్రీడాకారులు ★ ఆసక్తిగా "స్ప్రైట్ ఈసీసీ కప్-2017"

కేఎంసీ కళాశాల మైదానంలో..



కేఎంసీ మైదానంలో జరిగిన మొదటి పోటీలో బసిరెడ్డి డిగ్రీ కళాశాల (నందికొట్కూరు), సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్లు తలపడ్డాయి.

టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన నందికొట్కూరు జట్టు ఆరు వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు రెండు వికెట్లు కోల్పోయి 48 పరుగులు మాత్రమే చేసింది. ఈ పోటీలో నందికొట్కూరు జట్టు విజయం సాధించింది.



రెండో పోటీలో పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల (కర్నూలు), శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాల (డోన్) జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన డోన్ జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు 7 వికెట్ల నష్టానికి 71 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. డోన్ జట్టు విజయాన్ని నమోదు చేసుకుంది.



మూడో పోటీలో శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల (కోడుమూరు), బసిరెడ్డి డిగ్రీ కళాశాల (నందికొట్కూరు) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కోడుమూరు జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన బసిరెడ్డి కళాశాల జట్టు ఆరు వికెట్ల నష్టానికి 64 పరుగులు చేసి ఓటమి పాలైంది.



నాలుగో పోటీలో ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల), ఎస్వీబీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోవెలకుంట్ల) తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కోవెలకుంట్ల జట్టు 9 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది.

అనంతరం బ్యాటింగ్ చేసిన నంద్యాల జట్టు ఒక వికెట్ నష్టానికి కావాల్సిన 69 పరుగులు చేసి విజయాన్ని నమోదు చేసుకుంది.

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: పోటీలు సాగేకొద్దీ ఉత్కంఠ మొదలైంది. ఒత్తిడిని అధిగమించిన జట్లనే విజయం వరించింది. చివరి బంతి వరకు విజయం ఎవరిని వరిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. "స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్-2017 పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఈ పోటీలకు నారాయణ విద్యాసంస్థలు ప్రధాన స్పాన్సర్‌గా, కర్నూలు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల జట్టు జిల్లా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఎస్టీబీసీ కళాశాల మైదానంలో శనివారం జరిగిన పోటీలను కర్నూలు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్లు రోశిరెడ్డి, వెంకటేశ్వర్లు కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. క్రీడాకారులకు అత్యవసర వైద్య సేవలను ఎస్‌జే ఆసుపత్రి అందిస్తోంది.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్లు రోశిరెడ్డి, వెంకటేశ్వర్లు

ఎస్టీబీసీ మైదానంలో..



ఎస్టీబీసీ మైదానంలో జరిగిన మొదటి పోటీలో సాయిశ్రీ జూనియర్ కళాశాల (డోన్), కేవీఆర్ఎం జూనియర్ కళాశాల (కోడుమూరు) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కోడుమూరు జట్టు ఐదు వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన డోన్ జట్టు 7.5 ఓవర్లకు 55 పరుగులకు ఆలౌటైంది. కోడుమూరు జట్టు గెలుపొందింది.



రెండో పోటీలో శ్రీసాయికృష్ణ డిగ్రీ కళాశాల (కర్నూలు), విజయసాయి డిగ్రీ కళాశాల (పత్తికొండ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన పత్తికొండ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 66 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల జట్టు మూడు వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. 7 వికెట్ల తేడాతో శ్రీ సాయికృష్ణ కళాశాల జట్టు విజయం సాధించింది.



మూడో పోటీ శ్రీ వినాయక డిగ్రీ కళాశాల (సి.బెళగల్), జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన బెళగల్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు 9 వికెట్లు కోల్పోయి 56 పరుగులు మాత్రమే చేసింది. ఈ పోటీలో సి.బెళగల్ జట్టు గెలుపొందింది.



నాలుగో పోటీలో కేవీ సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంసీఏ (కర్నూలు), ఏఏఎస్ డిగ్రీ కళాశాల (ఆదోని) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఆదోని జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు 7 వికెట్ల నష్టానికి 63 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

సెమీఫైనల్స్‌కు పలు జట్లు

సీనియర్స్ విభాగంలో ఏఏస్ కళాశాల (ఆదోని), కేవీఆర్ఆర్ (కోడుమూరు) జట్లు సెమీఫైనల్స్‌కు చేరాయి. జూనియర్స్ విభాగంలో ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ జట్టు సెమీస్‌కు చేరింది.

డీఎస్‌ఏ మైదానంలో..



డీఎస్‌ఏ మైదానంలో శనివారం జరిగిన మొదటి పోటీలో ఉస్మానియా జూనియర్ (కర్నూలు) కళాశాల, ప్రభుత్వ ఐటీఐ (డోన్) కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన డోన్ జట్టు 8 వికెట్ల నష్టానికి 89 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కర్నూలు ఉస్మానియా జట్టు నాలుగు వికెట్ల నష్టానికి చివరి బంతి వరకు పోరాడి 94 పరుగులు సాధించి జయకేతనం ఎగురవేసింది.



రెండో పోటీ ఎస్ఎల్ఎన్ఎస్ఎస్ అండ్ ఎస్ఎస్ఎస్ జూనియర్ కళాశాల (మద్దికెర), శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన మద్దికెర జట్టు 78 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ చేసిన నంద్యాల జట్టు 7.5 ఓవర్లు ఆడి 55 పరుగులకే కుప్పకూలింది. ఎస్ఎల్ఎన్ఎస్ఎస్ అండ్ ఎస్ఎస్ జూనియర్ కళాశాల జట్టు విజయకేతనం ఎగురవేసింది.



మూడో పోటీలో ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (నంద్యాల), రావూస్ జూనియర్ కళాశాల (నంద్యాల) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన రావూస్ జట్టు 5 వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఈఎస్‌సీ జట్టు రెండు వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసి విజయాన్ని నమోదు చేసుకుంది.

జన్మభూమి నిర్వహణ బాధ్యత రెవెన్యూదే



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ప్రసన్న వెంకటేష్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జన్మభూమి మాఊరు కార్యక్రమం పూర్తి బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉందని జేసీ ప్రసన్న వెంకటేష్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో జన్మభూమి కార్యక్రమం నిర్వహణపై శనివారం సమీక్షించారు. కొత్త కార్డులను అర్హులకు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడకూడన్నారు. ఇక జన్మభూమి గ్రామ సభల్లోనే ఇళ్లపట్టాల పంపిణీ, కొత్త మీసేవా కేంద్రాల నిర్వాహకులను, కొత్త డీలర్లను ప్రజలకు పరిచయం చేయాలన్నారు. మీసేవలో నిర్దేశించిన రుసుంలకంటే అధిక మొత్తంలో వసూలు చేసినట్లు ప్రజలు ఫిర్యాదు చేస్తే తొలగిస్తామని చెప్పారు. వెబ్ ల్యాండ్ ఆధారంగా పాత పట్టాదారు పాసుపుస్తకాల స్థానంలో కొత్త ఈ.పట్టాదారు పాసు పుస్తకాలను గ్రామ సభలోనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను జనవరి 6 నుంచి పంపిణీ చేయాలని కోరారు. జన్మభూమి కార్యక్రమం సందర్భంగా కర్నూలు, నంద్యాల, ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి రోజు గ్రామసభల్లో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్ కంప్యూటరీకరణ చేయాల్సి ఉంటుందన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ఏదో ఒకరోజు జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చే అవకాశముందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో శశిదేవి, ఆర్డీవోలు డి.హుసేన్‌సాహెబ్, సీహెచ్ ఓబులేసు, రాంసుందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ, తహసీల్దార్లు, రెవెన్యూ సెక్షన్ సూపరిటెండెంట్లు పాల్గొన్నారు

ప్రతిభ

2017 క్రీడలు

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.


10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.


6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో
Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. **Expedite** = Speed up. (వేగవంతం చేయడం)
Eg: The manager wanted the setting up of another branch of the company expedited.
✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
Eg: The progress of the work on the bridge has slowed down.

2. **Interrupt** = To cause a break (అంతరాయం కలిగించడం).
Eg: To announce something, he interrupted the programme.
✪ Interrupt X Continue (కొనసాగించడం).
Eg: They continued the programme without any interruption.

3. **Sedentary** = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)
Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).
✪ Sedentary X mobile (moving) (కదిలే).
Eg: A police constable's job is mobile.

4. **Transparent** = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)
b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
Eg: His ideas are very transparent
✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. **Adequate** = Enough (చాలినంత)
Eg: He has adequate money to buy a house.
✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English
ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా
Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).
Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.
Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులున్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

హాయ్! బుజ్జీ!!

ఎన్నెన్నో గుర్తులు!

హాలీవుడ్ హీరో...



మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

గిరగిరా తిప్పేసింది!



ఆటాడించింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

అలరించింది!



ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఆకు కాదిది జీవి..



మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

శ్రీశైలం జలాశయం నీటినిల్వ 141.6680 టీఎంసీలు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయంలోని నీటినిల్వలు శనివారం సాయంత్రం 7 గంటల సమయానికి 141.6680 టీఎంసీలుగా జలాశయం నీటిమట్టం 870.00 అడుగులుగా నమోదైంది. ఇదే సమయానికి కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుదుత్పత్తి చేయడం లేదు. ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో 150 మెగావాట్ల సామర్థ్యంతో 4 యూనిట్ల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ 25,427 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు. జలాశయం వెనుక వైపు నుంచి పోతిరెడ్డిపాడుకు 2 వేలు, హంద్రీనీవాకు 2,363 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 800 క్యూసెక్కులు విడుదల చేశారు.

ఎస్‌ఈని కలిసిన నిర్వాసితులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: జి.ఓ.నెం 98 ప్రకారం తమకు న్యాయం చేయాలని శ్రీశైలం నీటి ముంపు బాధితులు శనివారం సూపరిటెండెంట్ ఆఫ్ ఇంజినీరు మల్లికార్జునరెడ్డిని కోరారు. నియోజకవర్గంలోని శ్రీశైలం జలాశయ నిర్వాసిత కుటుంబాల నిరుద్యోగులు ఎస్.ఈను ఆయన కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముచ్చుమరికి వచ్చిన సమయంలో 2005 వరకు దరఖాస్తు చేసుకున్న వారిని పరిశీలించాలని కలెక్టర్‌ను ఆదేశించిన విషయాన్ని బాధితులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మల్లికార్జునరెడ్డి దరఖాస్తులను పరిశీలించి జనవరి 10 లోపు నివేదికను కలెక్టర్‌కు పంపుతామని ముంపు బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నీటి ముంపు బాధితుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్‌రఫీ, మహేశ్వరరెడ్డి, నాగశేషు, నారాయణరెడ్డి,అబ్దుల్‌కలాంలు ఉన్నారు.



ఎస్‌ఈ మల్లికార్జునరెడ్డికి సమస్య వివరిస్తున్న ముంపు బాధితులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్ '

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ. 12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, **ఉ.8:30 వావ్ ఏమి రుచి** - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, **ఉ.9.30: గోరుముద్దలు** - సూజీ & బ్రెడ్ పిజ్జా, **ఉ.9.45: మమ్మీస్ కిచెన్** - కోకోనట్ కాజు మైసూర్ పాక్, **ఉ.11.00: బాబాయ్ హోటల్** - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, **ఉ.11.30: షాహీ దక్కని** - తుటక్ & తల్వా మూర్గ్, **మ.12.00, రా.8.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **మ.1.00, సా.5.30: అతిథి** - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా షెఫ్** - పొటాటో వీల్స్, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, **మ.2.45: పదండి విందుకు** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్)** - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, **సా.3.30: కారాలు, పొడులు** - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, **సా.4.30: షాహీ దక్కని** - తుటక్ & తల్వా మూర్గ్, **రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - ఖీమ సమోసా, **రా.7.45: డైట్ మెనూ** - మష్రూమ్ ఆమ్లెట్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC (TTD): ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, **మధ్యాహ్నం:** 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, **సాయంత్రం:** 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

స్టార్ మూవీస్: ఉదయం: 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

సోనీ PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, **మధ్యాహ్నం:** 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, **సాయంత్రం:** 06-03 ది కరాటే కిడ్, **రాత్రి:** 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, **మధ్యాహ్నం:** 01-35 హౌస్‌ఫుల్ 2, **సాయంత్రం:** 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం
2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు
3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్
4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి
5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్క్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్ డి) బయోమ్యాగ్నిఫికేషన్
6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
బి) డిసెంబరు నుండి జనవరి
సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు
7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
సి) చలి కాలం డి) వేసవి కాలము
8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం
9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా డి) వీలును బట్టి అన్ని విధానాలలో
10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి- మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
ఎ) యశదం బి) మాలిబ్దినం
సి) బోరాన్ డి) సున్నం
11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
ఎ) మొగ్గంట్ల ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు

జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.



★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెడులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– **న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)**

చేయూతనిస్తేనే అభివృద్ధి సాధ్యం

✦ యునానీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వక్తలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : యునానీ వైద్యకళాశాల అభివృద్ధికి ప్రధానంగా పూర్వ విద్యార్థులతోపాటు ప్రభుత్వం చేయూత అవసరమని, దీని కోసం పూర్వ విద్యార్థులు కృషి చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆయూష్ విభాగం యునానీ అడ్వైజరీ కమిటీ సభ్యుడు డాక్టర్ రైసూర్ రెహ్మాన్ పిలుపునిచ్చారు. నగరంలోని యునానీ వైద్య కళాశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జావెద్‌రషీద్, సయ్యద్ హుస్సేన్ పీర్ ఖాద్రీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ యునానీ కళాశాల ఏర్పడి 64 ఏళ్లు దాటినా ఇప్పటికీ కేవలం బ్యాచిలర్ డిగ్రీ మాత్రమే ఉందని చెప్పారు. పీజీ సీట్లతో పాటు కొత్తగా పరిశోధనలు ప్రారంభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కళాశాలకు ఆర్థికంగా సహకారం లేకపోవడంతో దశాబ్దాలు గడిచినా పీజీ సీట్లు రావడం లేదని చెప్పారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారం అందించి కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కళాశాలల కరస్పాండెంట్ అమీర్‌అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహబూబ్‌పాషా మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడు మాత్రమే పీజీ సీట్లు వస్తాయని, దీనికి పెద్దఎత్తున నిధులు అవరమని చెప్పారు. వక్తలు ఖలీం రెహ్మాన్, హుసేన్ అహ్మద్, రెహ్మాన్ సిద్ధిఖి మాట్లాడుతూ యునానీ బ్యాచిలర్ డిగ్రీ పూర్తిచేసిన వారు పీజీ చేయాలంటే గతంలో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌కు వెళ్లేవారని చెప్పారు. ప్రస్తుతం పీజీ చేయాలంటే ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని, అవసరమైన వసతులు కల్పించి ఇక్కడ పనిచేస్తున్న వైద్యులకు రెగ్యులర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థుల సమావేశానికి దేశవ్యాప్తంగా 700 మంది హాజరవడం విశేషం.



పాటలు పాడుతున్న పూర్వ యునానీ విద్యార్థులు



సదస్సుకు హాజరైన పూర్వ విద్యార్థులు



నిండైన మద్దతు

ప్రభుత్వం వేరుసెనగకు మద్దతు ధర ప్రకటించి కొనుగోళ్లు చేపట్టడంతో డోన్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డు కిటకిటలాడుతోంది. డోన్‌తో పాటు ఇతర మండలాల నుంచి పెద్దఎత్తున బస్తాలు తరలిరావటంతో మార్కెట్ ఎక్కడ చూసినా బస్తాలతో నిండిపోయింది. రైతులు ట్రాక్టర్లు, ఆటోలలో దిగుబడులను తీసుకువస్తుండగా లోపలికి అడుగుపెట్టలేని పరిస్థితి ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోదాముల కొరతతో విక్రయాలు జరగక కష్టాలు పడుతున్నారు. **– న్యూస్‌టుడే, డోన్ గ్రామీణ**

నేటి చిత్రం

తాడోపాయం

ఆర్టీసీ ప్రాంగణంలో ప్రైవేటు వాహనాల తాకిడిని అడ్డుకొనేందుకు కర్నూలులో ఆ సంస్థ అధికారులు వినూత్నంగా ఆలోచించారు. నిత్యం వందల సంఖ్యలో ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు లోపలికి వెళ్తుండం.. ఎక్కడపడితే అక్కడ నిలుపుతుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్సులకు ఎదురుగా వచ్చి ప్రమాదాలకు కారణమవుతూ ప్రయాణికులకు సైతం ఇబ్బందులు ఎదురయ్యేవి. పది మంది కాపలాదారులు ఉన్నా వారిని అడ్డుకోవడం వీలయ్యేది కాదు. ఆర్ఎం చంద్రశేఖర్ ఇద్దరు సిబ్బందిని ఇందుకు ఏర్పాటు చేయడంతో వాహనదారులకు అడ్డుకట్ట పడింది. **– న్యూస్‌టుడే, కర్నూలు పాతనగరం**



ప్రైవేటు వాహనాలు లోపలికి వెళ్లకుండా అడ్డంగా కట్టిన తాడు



బస్సు వచ్చినప్పుడు కిందకు వదిలిన తాడు

పోటీతత్వాన్ని విద్యార్థులకు వివరించాలి

శాంతిరాం వైద్యశాల (పాణ్యంగ్రామీణం), న్యూస్‌టుడే: సమాజంలో పోటీతత్వాన్ని విద్యార్థులకు తల్లిదండ్రులు వివరించాలని ఆర్జీఎం ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపల్ గాయత్రి పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలలో 'స్పెక్ట్రమ్ ది మదర్స్ డే అవుట్' కార్యక్రమం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లులు ఈ పోటీల్లో ఆనందంగా పాల్గొన్నారు. వంటలు చేయడం, జస్ట్ ఏ మినిట్, ఫ్లవర్ అరేంజ్‌మెంట్, మగ్గంవర్క్ తదితర పోటీలను నిర్వహించారు. అనంతరం వారు నిర్వహించిన ఫ్యాషన్‌షో అందరినీ ఆకట్టుకుంది. ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ పోటీల్లో 200 మంది మహిళలు పాల్గొన్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బందికి సఖ్యత ఏర్పడడానికి ఉపయోగపడుతుందన్నారు. తల్లులు తమ రోజు వారి జీవన విధానాన్ని పక్కన పెట్టి ఒక రోజు ఆటవిడుపు కార్యక్రమంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా గడిపారు.



ఆటలో..పోటీ పడుతున్న మహిళలు

ఒకేరోజు మూడు గుండె శస్త్రచికిత్సలు

✦ పెద్దాస్పత్రి వైద్యుల ఘనత

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలలోని కార్డియోథోరాసిక్ విభాగంలో శుక్రవారం ఒకేరోజు మూడు గుండె శస్త్రచికిత్సలు జరిగాయని, ఇలా చేయడం ఇదే మొదటిసారి అని కార్డియోథోరాసిక్ విభాగాధిపతి ప్రభాకరరెడ్డి తెలిపారు. కార్డియోథోరాసిక్ విభాగంలో శనివారం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గతంలో ఇతరుల సాయంతో రెండు గుండె శస్త్రచికిత్సలు చేశామని, మొదటిసారిగా మూడు ఓపెన్‌హార్ట్ సర్జరీలు చేసినట్లు తెలిపారు. శిరివెళ్లకు చెందిన నాగన్న(62)కు గుండె ఎడమవైపు ఉందని, దీనికితోడు రంధ్రం ఉండడంతో అతనికి శస్త్రచికిత్స చేశామన్నారు. దేవనకొండకు చెందిన సోమన్న (60)కు అత్యవసరంగా బీటింగ్ గుండె ఆపరేషన్ చేశామని తెలిపారు. ఆదోనికి చెందిన లక్ష్మి (45)కి రెండు వాల్వులు బ్లాక్ అయ్యాయని, ప్రస్తుతం కొత్తవి అమర్చామని, ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేకుండా కోలుకొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం వారం దరూ కోలుకొంటున్నారని చెప్పారు. అనస్థీషియా వైద్యులు కైలాష్‌నాథ్‌రెడ్డి, రఘురాం సాయంతో ఈ శస్త్రచికిత్సలు చేసినట్లు చెప్పారు.



కార్డియోథోరాసిక్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులు

7న సీఎం చంద్రబాబునాయుడు రాక?

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మాఊరు ఐదో విడత కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే ప్రకటించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 7వ తేదీన జిల్లాకు రానున్నట్లు సమాచారం. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టులైన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం, పులికనుమ ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నాయి. జన్మభూమి కార్యక్రమంతోపాటు సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించే అవకాశాలున్నట్లు సమాచారం. సీఎం రానున్నట్లు ప్రాథమిక సమాచారం అందడంతో జిల్లా అధికారులు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

కబడ్డీ జోనల్ ఛాంపియన్ విజేత తిమ్మాపురం జట్టు

✦ రన్నరప్‌గా నిలిచిన ఈర్నపాడు జట్టు

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: నంద్యాల జోనల్ స్థాయిలో కబడ్డీ అండర్-17గా ఎం.తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాల జట్టు నిలిచినట్లుగా జోనల్ ఛైర్మన్ ఎస్.బంగారెడ్డి, కార్యదర్శి పీవీ రాఘవయ్య ప్రకటించారు. తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం చివరిరోజు జోనల్‌స్థాయి మిగిలిపోయిన కబడ్డీ పోటీలను జోనల్ ఛైర్మన్ బంగారెడ్డితోపాటు అబ్బీపురం ఎంపీటీసీ డి.దస్తగిరిలు తిమ్మాపురం, బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల మధ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇందులో తిమ్మాపురం 32, ఈర్నపాడు 18 పాయింట్లు సాధించి ఛాంపియన్లుగా నిలిచినట్లుగా ప్రకటించారు. అండర్-14 సెమీఫైనల్‌లో నంద్యాలకు చెందిన వెంకటేశ్వర విద్యామందిర్ 27పై కేశవరెడ్డి విద్యార్థులు 32 పాయింట్లతో విజయం సాధించారన్నారు. ఇదే రీతిలో తిమ్మాపురం విద్యార్థులు 29, బండిఆత్మకూరు విద్యార్థులు ఒక్క పాయింట్ తేడా 30తో విజయం సాధించారన్నారు. జూనియర్స్ విభాగం ఫైనల్స్‌లో బండిఆత్మకూరు విద్యార్థులపై కేశవరెడ్డి విద్యార్థులు విజయం సాధించినట్లుగా చెప్పారు. వీరు 35-11 పాయింట్లు సాధించారన్నారు. క్రీడా ఛాంపియన్లుగా నెరవాడలోని కేశవరెడ్డి పాఠశాల ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌ను కూడా ఇదే పాఠశాల సాధించిందన్నారు. స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను నంద్యాలకు చెందిన గుడ్‌షెప్పర్డ్ సాధించినట్లు చెప్పారు. అండర్ 14 విభాగంలో స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను గుడ్‌షెప్పర్డ్ పాఠశాలకు చెందిన వి.చాణిక్య 16 వ్యక్తిగత పాయింట్లు సాధించారన్నారు. అదే పాఠశాలకు చెందిన వి.నవీన్ 20 పాయింట్లు సాధించి అండర్-17 విభాగంలో విజేతగా నిలిచారని వివరించారు. అండర్-17లో బాల్‌బ్యాడ్మింటన్‌లో నారాయణాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విన్నర్‌గా, నంద్యాల గురురాజ ఆంగ్ల మాధ్యమ పాఠశాల రన్నర్‌గా నిలిచిందన్నారు. ఇదే క్రమంలో అండర్-14 విజేతగా నంద్యాల గురురాజ, రన్నర్‌గా నారాయణాపురం నిలిచినట్లుగా చెప్పారు. బాస్కెట్‌బాల్‌లో అండర్-17లో విన్నర్‌గా నంద్యాల ఎస్డీఆర్ పాఠశాల, రన్నర్‌గా పాణ్యం మండలం బలపనూరు విద్యార్థులు నిలిచినట్లు చెప్పారు. జోనల్‌స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లకు, ధ్రువీకరణ పత్రాలను, షీల్డులను అందజేశారు. పీడీలు రవికుమార్, శివకుమార్, శివలింగం, శ్రీకాంత్, శ్రీనివాసులు పాల్గొన్నారు.





కబడ్డీజోనల్ ఛాంపియన్ విజేత తిమ్మాపురం, రన్నరప్‌గా నిలిచిన ఈర్నపాడు జట్లు



స్వామివార్లను దర్శించుకున్న త్రిపుర డీజీపీ నాగరాజు దంపతులు, పక్కన పోలీసు అధికారులు

శ్రీశైలంలో త్రిపుర డీజీపీ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను శనివారం త్రిపుర డీజీపీ నాగరాజు దంపతులు దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. ఆదివారం ఆయన శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. త్రిపుర డీజీపీ వెంట ఒకటో పట్టణ ఎస్సై వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆదోని

అనాథలకు దుప్పట్ల పంపిణీ

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ఫుట్‌పాత్‌లలో చలికి నిద్రిస్తున్న అనాథలను గుర్తించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు అందించారు. శనివారం తెల్లవారుజామున ఆయా ప్రాంతాలకు వెళ్లి చలికి వణుకుతూ నిద్రిస్తున్న అనాథలకు క్లబ్ సభ్యులు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఛైర్మన్ డాక్టరు గోపినాథ్, అధ్యక్షుడు మల్లికార్జునగౌడు, కో-ఆర్డినేటరు ప్రసాద్‌రావు, శంకరమ్మ, మంతరమేష్, ఉషారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : కౌతాళం మండలం బంటనహాలు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాంతన్న అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గుర్తించిన స్థానికులు చికిత్స కోసం ఆదోని ప్రాంతీయ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తెరపై ఈనాడు

ఆదోని మార్కెట్... సత్యం: ప్రాజెక్టు, శివం: 2 కంట్రీస్, రాజ్: జుమాంజీ, **రాజ్‌శ్రీ:** టైగర్ జిందా హై, **ద్వారకా కాంప్లెక్స్ స్క్రీన్ 1:** ఎం.సి.ఎ, **స్క్రీన్ 2:** హల్లో, **స్క్రీన్ 3:** మళ్ళీ రావా, **ప్రభాకర్:** సప్తగిరి ఎల్.ఎల్.బి, **సాయి బాబా:** ఒక్క క్షణం.

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే:

ఆదోని బంగారం ధరలు..

(10 గ్రాములు). 24 క్యారెట్లు : రూ. 30,440.
22 క్యారెట్లు ఆభరణాలు : రూ. 28,200.
వెండి కిల్లో : 40,000.

అవీ.. ఇవీ.. అన్నీ..

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదోని రెడ్డి వసతి గృహంలో రెడ్డి జన సంఘం ఆధ్వర్యంలో కాలమాన పట్టికను శనివారం ఆవిష్కరించారు. అధ్యక్షుడు శివారెడ్డి, కార్యదర్శి సాయినాథ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, బసవన్నగౌడు, ధనుంజయరెడ్డి, రాఘవరెడ్డి, సునిల్‌రెడ్డి, కంబిరెడ్డి, శేషిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సామాజిక కార్యక్రమాలు విస్తృతం చేసి పేదలకు చేయూత ఇవ్వాలని నాయకులు పేర్కొన్నారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని తాలుకా పోలీసుస్టేషన్‌ను శనివారం డీఎస్పీ అంకినీడు ప్రసాద్ తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్‌లో దస్త్రాలు పరిశీలించారు. సీఐ దైవప్రసాద్, ఎస్సై సునిల్‌కు సూచించారు.

● నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా ప్రజలు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపరాదని పెద్ద తుంబళం ఎస్సై ఉసేన్‌బాషా పేర్కొన్నారు. శనివారం పెద్దతుంబళం గ్రామంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ప్రశాంత జీవనం సాగించాలని ఇస్వీ ఎస్సై రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఢణాపురం గ్రామంలో శనివారం రాత్రి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్న చిన్న విషయాలకు ఘర్షణ పడవద్దన్నారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో పేకాట ఆడుతున్న వీరేష్, మరో 7 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 7600 స్వాధీనం చేసుకున్నట్లు ఇస్వీ ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కబడ్డీ టోర్నీ విజేత ఆదోని ఆర్ట్స్ కళాశాల జట్టు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని మండలం సాంబగల్లులో జరిగిన కబడ్డీ టోర్నమెంట్ విజేతగా ఆదోని ఆర్ట్స్ కళాశాల జట్టు నిలిచింది. టోర్నమెంట్‌లో భాగంగా విజయం సాధించిన విజేత జట్టుకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. విజయం సాధించిన విజేత జట్టుకు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందనలు తెలిపింది.

విద్యార్థులకు ప్రత్యేక కర్యాక్రమాలు

ఆదోని, న్యూస్‌టుడే: పట్టణంలోని భీమా ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం భీమాలాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగోలి, వక్తృత్వ, పోస్టర్, పలు అంశాలపై సమర్పణ (ప్రజంటేషన్) వంటి పోటీలు ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, చిప్పగిరి ప్రాంతాల నుంచి విద్యార్థినులు హాజరవుతారన్నారు. ఈ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఉదయం 7.30లకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నందినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

నేరాలు.. ప్రమాదాలతో ఏడాదంతా విషాదం

- 2017లో వరుస ఘటనలతో సంచలనాలు
- యథేచ్ఛగా అసాంఘిక కార్యక్రమాలు
- కొంత వరకు గాడిలో పెట్టే ప్రయత్నం
- పోలీస్ శాఖకు అవినీతి మరకలు



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న అప్పటి ఎస్పీ ఆకె రవికృష్ణ (దాచిన చిత్రాలు)

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఈ ఒక్క రోజు ఆగితే చరిత్రలో 2017 సంవత్సరం ముగుస్తుంది. ఏడాది ఆదోని పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ప్రధానంగా పేకాట జూదం, మట్కా, గుట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలు యథేచ్ఛగా సాగినా.. ఆఖరిలో పోలీసులు కొంత వరకు చెక్కు పెట్టగలిగారు. కాగా సొంతశాఖలోనే పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు సీఐలు, ఒక ఎస్సై, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు, ముగ్గురు హోంగార్డులపై సస్పెన్షన్, వీఆర్ వేటు పడింది. సెప్టంబరులో ఓ వివాహేతర సంబంధం కారణంగా అన్నదమ్ముల హత్య కేసు సంచలనం సృష్టించింది. కాగా.. పట్టణంలో జీరో బంగారం, వెండి వ్యాపారాలపై మొదట్లో దాడులు చేపట్టినా ఆ తర్వాత పోలీసు శాఖ దానిపై దృష్టి సారించలేకపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు పోలీసు శాఖ నూతన సాంతికేక వ్యవస్థ అమలుకు శ్రీకారం



అగ్నిప్రమాదానికి గురైన జిన్నింగ్ పరిశ్రమ

చుట్టింది. ఇందులో ప్రధానంగా ఆదోని పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాల నివారణకై లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్), బ్లూకోల్ట్స్ సేవలు, మహిళలు, విద్యార్థినీల రక్షణకై షీ-టీం సేవలు, ఈ-చలానా విధానం వంటి సేవలను ప్రవేశపెట్టారు.

కొంత మేలనిపించినా..

2017 ఏడాది మొదట్లో మట్కాపై అప్పటి డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు దాడులు చేపట్టినా. . క్రమేణ రానురాను మట్కా నిర్వహణ యథా విధిగా కొనసాగుతూ వచ్చింది. ఆ తర్వాత అక్టోబరు మొదటి వారంలో డీఎస్పీగా బాధ్య



పోలీసులు స్వాధీనం చేసుకొన్న ఆభరణాలు

తలు చేపట్టిన అంకినీడు ప్రసాద్ మట్కా నిర్వహణ, పేకాట జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై వరుసదాడులు చేపట్టడంతో కాస్త అదుపులోకి వచ్చిందనే చెప్పాలి. ఈ ఏడాది ఆదోని ప్రాంతంలో రహదారి ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ విస్తృతంగా ప్రచారాలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా పలు పాఠశాలల్లో.. కళాశాలల్లో పోలీసు శాఖ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసింది. మహిళలు, విద్యార్థినులకు వేధింపులు, ఈవ్‌టీజింగ్ వంటి వాటి నుంచి రక్షించాలన్న ఉద్దేశంతో పోలీసు షీ-టీం బృందాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వేధింపులకు గురి చేసే పలువురు పోకిరీల భరతం పట్టారు.

ఏడాదిలో నెలల వారీగా ప్రధాన ఘటనలు

జనవరి: అప్పటి ఆదోని డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అప్పటి ఎస్పీ ఆకె రవికృష్ణా ఆదోని పట్టణంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కెమెరాల ద్వారా పలు దొంగతనాలను అరికట్టగలిగారు. దీంతో పాటు ద్విచక్ర వాహన చోదకుల దొంగలను పట్టుకోగలిగారు.

ఫిబ్రవరి: ఆదోని పట్టణంలోని ఐశ్వర్య కాటన్ జిన్నింగ్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.కోటికు పైగా పత్తి, దూది కాలిపోయి నష్టం వాటిల్లింది.

మార్చి: ఆదోనిలో జీరో పద్ధతిలో వెండి వ్యాపారంలో భాగంగా వెండిని తీసుకెళ్తున్న వీరేష్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. 14.80 కిలోల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ● ఆదోని డివిజన్ పరిధిలో రుణాలు ఇప్పిస్తామని పలువురికి ఫోన్లు చేసి తన ఖాతాలకు డబ్బులు వేసుకొని సైబర్ మోసాలకు పాల్పడుతున్న హైదరాబాదుకు చెందిన సతీష్‌కుమార్ అగర్వాల్ అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.

ఏప్రిల్: ఆస్పరి బైపాస్ రహదారిలో ఓ చిన్నారిని కొందరు ముళ్లపొదల్లో వదిలేసి వెళ్లారు. దీంతో తీవ్రంగా గాయాలకు గురైన ఆ చిన్నారిని కాపాడిన స్థానికులు పోలీసు, ఐసీడీఎస్ సహకారంలో కర్నూలులోని ఆస్పత్రికి తరలించినా చివరకు ఆ చిన్నారి మృత్యుఒడి చేరింది.

మే: శిల్ప సౌభాగ్యనగర్‌లో న్యూచైతన్య కాలనీకి చెందిన సుమంగళి అనే మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని యువకుడు లాక్కెళ్లిపోయారు.

జూన్: పట్టణంలోని చౌదరిబావి సమీపంలో నివాసం ఉంటున్న రంగనాయుడు, దుర్గమ్మ దంపతుల కూతురు చాతుర్య అనే చిన్నారి నీటిబకెట్‌లో పడి మృత్యుఒడి చేరింది. కుటుంబాన్ని విషాదంలో ముంచింది.

జులై: పట్టణ శివారు కొండల్లోని క్వారీల్లో అనుమతులు లేకుండ బాంబులు పేల్చేందుకు అక్రమంగా నిల్వ చేసిన జిలిటిన్ స్టిక్స్‌ను మూడో పట్టణ పోలీసులు పెద్దమొత్తంలో స్వాధీనం చేసుకున్నారు.

ఆగస్టు: ఆదోని పోలీసులు నకిలీ ధ్రువపత్రాల తయారీ, విక్రయాలు చేస్తున్న ముఠా సభ్యులను అరెస్టు చేసి, పలు నకిలీ సర్టిఫికెట్లు, స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు.

సెప్టెంబరు: ఆదోని పట్టణం విక్టోరియాపేటకు చెందిన నాగేంద్ర అనే యువకుడిని వివాహేతర సంబంధం నేపథ్యంలో కొందరు కిడ్నాప్ చేస్తుండగా అడ్డువచ్చిన తమ్ముడు నరేష్‌పై దాడి చేసి హత్య చేశారు. ఆ తర్వాత నాగేంద్రను దారుణంగా హత్య చేసి నిప్పంటించి కాల్చివేశారు.

అక్టోబరు: డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ అంకినీడు ప్రసాద్ ఆధ్వర్యంలో మట్కా, పేకాట జూదంపై ప్రత్యేక పోలీసు బలగాలు దాడులు చేపట్టారు. పేకాట నిర్వహిస్తున్న బక్కతాజ్‌ను అరెస్టు చేసి రూ.27 లక్షల నగదు, 28 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వహణపై దాడులు చేపట్టి రూ.5లక్షల మేర నగదును స్వాధీనం చేసుకున్నారు.

నవంబరు: సెల్‌ఫోన్లు దొంగలిస్తున్న అంతరాష్ట్ర దొంగలను డీఎస్పీ అంకినీడు ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 65 చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.

డిసెంబరు: గత నెలలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై పోలీసులు దాడులు చేపట్టి రూ.3.65లక్షలు నగదుతో పాటు నిర్వహకులు ఉపయోగిస్తున్న ఫోనులైను పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆన్‌లైన్ పరీక్ష వద్దు

ఆదోని, న్యూస్‌టుడే: అంతర్జాలంలో టెట్, డీఎస్సీ పరీక్షలు నిర్వహించ వద్దని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ లోక్యానాయక్ పేర్కొన్నారు. పట్టణ కార్యదర్శి ఉరుకుందప్ప అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. అంతర్జాలంలో పరీక్షలు నిర్వహిస్తే నిరుద్యోగులు పూర్తిగా నష్టపోతారన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, పట్టణ అధ్యక్షులు రమేష్ నాయుడు, నాయకులు ప్రహ్లాద, మారయ్య, ప్రసాద్, సుధాకర్, శ్రీనివాసులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీజనార్దన స్వామి కల్యాణోత్సవం

పూలబజారు (ఆదోని మార్కెట్), న్యూస్‌టుడే: పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ద్వాదశి పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళ మండలి ఆధ్వర్యంలో లక్ష్మీ జనార్దన స్వామి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 108 మంది వివాహితులతో లక్ష తులసీ అర్చన పూజలు నిర్వహించారు. వాసవీ దేవికి ప్రత్యేక అలంకరణ నిర్వహిచారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. మహిళ మండలి అధ్యక్షురాలు విట్టానిర్మలా, స్వరూపారాణి, సరస్వతి, శ్యామల, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విట్టా సురేంద్రబాబు, తాయి సురేష్‌బాబు, రమణ్‌కుమార్, యాడికి ప్రభాకర్, తిమ్మయశెట్టి, ఓజీ.నాగరాజు, కురవళ్లి సత్య తదితరులు పాల్గొన్నారు.



స్వామి కల్యాణోత్సవం

సంబరాల పేరుతో డబ్బు వృథా వద్దు

ఎస్కేడి.కాలనీ (ఆదోని మార్కెట్), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం దినోత్సవం పేరుతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు డబ్బులు వృథా చేయకుండా, సేవా కార్యక్రమాలకు వినియోగించాలని వైకాపా పట్టణ అధ్యక్షుడు దేవ తెలిపారు. శనివారం స్థానిక భీమాస్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపుమేరకు ఎవరూ డబ్బులు వృథా చేయకుండా ఉండాలన్నారు. ఎమ్మెల్యే సైతం నూతన ఏడాది వేడుకలకు దూరంగా ఉంటారని, దీంతో అభిమానులు, కార్యకర్తలు ఇంటికి పూలు, పండ్లు మిఠాయిలతో రావొద్దన్నారు. వరసగా కరవు బారిన చిక్కి ఆదోనిప్రాంత వాసులు వలసబాట పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో సంబరాలు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు నరసింహులు, యువజన అధ్యక్షుడు నల్లారెడ్డి, సర్పంచి ఈరన్నగౌడ్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని

ఇస్సీ పోలీస్ స్టేషన్ తనిఖీ

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం ఇస్వీ పోలీస్ స్టేషన్‌ను శనివారం సాయంత్రం డీఎస్పీ అంకినీడు ప్రసాద్ తనిఖీ చేశారు. నేరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసుల విధుల గురించి వివరించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. డీఎస్పీ వెంట తాలుకా సీఐ దైవప్రసాద్, ఇస్వీ ఎస్సై రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పనుల ఆలస్యంపై అసంతృప్తి

★ మార్కెట్ యార్డును పరిశీలించిన ఈఈ

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో రూ.7 కోట్లతో నిర్మిస్తున్న పత్తి యార్డు పైకప్పు పనులను శనివారం మార్కెటింగ్ శాఖ ఈఈ విశ్వనాథ్‌రెడ్డి పరిశీలించారు. జరుగుతున్న పనులు, నాణ్యతను తనిఖీ చేసి, ఇంజినీరింగ్ అధికారులతో నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనుల ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 2018 జనవరి 31న నాటికి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని అధికారులు ఈఈకి వివరించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడారు. రాయలసీమ రీజియన్‌లో చిత్తూరు, కర్నూలులో గోదాముల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. రైతులెవ్వరూ తమ పంట దిగుబడులను నిల్వ చేసుకునేందుకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలనేది మా ఉద్దేశమన్నారు. కర్నూలులో బనగానపల్లెలో 1500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రెండు గోదాములు నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో గోదాం నిర్మాణ వ్యయం రూ.90 లక్షలు అన్నారు. డీఈ సుబ్బారెడ్డి, పాహిం, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ ఈఈ విశ్వనాథ్‌రెడ్డి



పీడీఎస్‌యూ దీక్షా శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

పీడీఎస్‌యూ దీక్షకు కాంగ్రెస్ మద్దతు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రిలే నిరాహారదీక్షలు చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నీలకంఠప్ప, జిల్లా నాయకులు అప్సర్‌బాషా మాట్లాడుతూ డివిజన్ కేంద్రంగా ఉన్న ఆదోని పట్టణంలో ఇప్పటి వరకు ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మారుతిరావు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : రాజేంద్రపురంలోని లాలాచెరువులో మసీదు మౌజన్ మహ్మద్ పరూక్‌ను హత్య చేసి, ఖురాన్ పవిత్ర పుస్తకాన్ని కాల్చిన నిందితులను అరెస్టు చేయాలని వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టరు నథడ్ ఇస్మాయిల్, ముస్లిం మైనార్టీ నాయకులు డిమాండు చేశారు. శనివారం ఆదోని ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాబీర్, జునైద్, బషీఅహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులపై తాత్సారం వద్దు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతులపై తాత్సారం ఎందుకని ఎంటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ముజాహిద్ హుసేన్ ప్రశ్నించారు. శనివారం సాయంత్రం నెహ్రూ పురపాలక ఉన్నత పాఠశాలలో ఎంటీఎఫ్ ముఖ్య కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం ఇప్పటికే రెండుసార్లు పురపాలక పరిపాలన శాఖ వారు షెడ్యూలు ప్రకటించినా పదోన్నతులు చేపట్టడంలో విఫలమయ్యారన్నారు. త్వరగా పదోన్నతులు చేపట్టాలని కోరారు. నాయకులు సురేష్, కోటన్న, నాగరాజు, అనిల్‌కుమార్, బసవరాజు, మహేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తే సమాచారం అందించండి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : విద్యార్థినులను పోకిరీలు వేధింపులకు గురి చేస్తే బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని షీటీం బృందం సభ్యులు హుసేన్, ఇస్మాయిల్, వరలక్ష్మి సూచించారు. శనివారం ఆస్పరి మండలం నగరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీటీం పోలీసు సభ్యులు ఆధ్వర్యంలో ఈవ్‌టీజింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థినులను ఎవరైనా వేధింపులకు గురి చేసినా.. సెల్‌ఫోన్లలో అసభ్యకరమైన చిత్రాలు చిత్రీకరించినా వెంటనే సమాచారం అందించాలని సూచించారు.



మాట్లాడుతున్న షీటీం బృందం సభ్యులు

సావిత్రీబాయి పూలె జయంతికి ఏర్పాట్లు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని బీసీ సమాఖ్య ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీన సావిత్రీ బాయి పూలె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరినాయుడు అన్నారు. శనివారం ఆదోనిలో బీసీ సమాఖ్య సర్వసభ్య సమావేశం మిరియాని చెన్నబసప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలె మహిళాభివృద్ధి కోసం.. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాయకులు గుంటెప్ప, బండారి రాజేశ్వరరావు, రమేష్ ఆచారి, వెంకటేశులు, నారాయణ, రాముడు, హుసేనప్ప తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం మత పెద్దలు

మాబూసుబానీ తలనీలాల ప్రదర్శన

కౌడల్‌పేట (ఆదోని మార్కెట్), న్యూస్‌టుడే: పట్టణంలో కౌడల్‌పేటలోని బదర్‌గుల్షన్ ఆధ్వర్యంలో గ్యార్మీ నెల ప్రారంభం కావడంతో.. మాబూసుబానీ తలనీలాల ప్రదర్శన నిర్వహించారు. నిర్వాహకులు సయ్యద్ ఖుద్రుతుల్లాఖాద్రీ మాట్లాడారు. గ్యార్మీ నెల ప్రారంభం కావడంతో స్వామి తలనీలాలను భక్తుల దర్శనార్థం ప్రదర్శించడం జరిగిందన్నారు. ప్రదర్శన సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి ఒక్క ముస్లిం తలనీలాలను దర్శించాలని కోరారు మెరాజ్ సోసైటీ సభ్యులు హుస్సేన్, జాకీర్, సిరాజ్, జునైద్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50లక్షలకు కుచ్చుటోపి పెట్టిన వ్యాపారి?

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణం ప్రభాకర్ థియేటర్ ప్రాంతానికి చెందిన సైకిళ్ల వ్యాపారి ఒకరు రూ.50లక్షల వరకు కుచ్చుటోపి పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. వ్యాపారి తెలిసిన వారి వద్ద నుంచి అందిన కాడికి రూ.లక్షల్లో అప్పు తీసుకున్నారని బాధితులు పేర్కొంటున్నారు. ఐదారు రోజుల కిందట ఎవరికి చెప్పకుండా తన దుకాణానికి, ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా వెళ్లిపోయారని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు ఇంటికి.. దుకాణానికి వెళ్లి మోసపోయామని గుర్తించారు. సదరు వ్యాపారికి ఫోన్ చేసినా స్విచ్‌ఆఫ్ అని వస్తోందని బాధితులు పేర్కొంటున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

ఎక్సైజ్ అధికారుల దాడులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యం, నాటుసారా అక్రమ రవాణాపై ఆదోని సీఐ సైదుల్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా దాడులు చేపట్టారు. స్థానిక మదిరె కూడలి వద్ద అక్రమంగా కర్ణాటక మద్యం ప్యాకెట్లు రవాణా చేస్తున్న కుంటనహాలుకు చెందిన గురురాజా, మదిరెకు చెందిన రమేష్‌లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 68 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనం సీజ్ చేశామన్నారు. అలాగే నాటుసారా తరలిస్తున్న బోయగేరికి చెందిన శీను, శశిలను అరెస్టు చేసి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



స్వామి..అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

హాథిరాంబాబా మఠంలో ద్వాదశి పూజలు

శ్రీరాంనగర్ (ఆదోని మార్కెట్), న్యూస్‌టుడే: పట్టణ శివారులోని హాథిరాంబాబా మఠంలో శనివారం ఆదోని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ముక్కోటి ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, భూదేవి..శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉడిపి కృష్ణాచార్యులు భక్తులనుద్దేశించి ప్రవచనం ఇచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పెద్దహరివాణం రాఘవేంద్రచార్యులు, గాడిచర్ల బాలాజీ, ఉపాధ్యక్షులు శేషాచలం, వెల్లాల మధుసూదన్‌శర్మ, రవీంద్రనాథ్, అర్చకులు సీఆర్ఎం.మిశ్రా, దేశాయి చక్రవర్తి, భక్తులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే కేసు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 31వ తేది అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు యువకులు తమ ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు పీకేసి అల్లరి చేస్తూ వెళ్లే కేసులు నమోదు చేయడంతో పాటు వారి ఆధార్‌ను సైతం లింక్ చేస్తామన్నారు. ప్రధానంగా శాంతికి విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే కేసులు నమోదు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురిని కూర్చో బెట్టుకొని నడపరాదన్నారు. అతివేగంగా వాహనాలు నడపరాదన్నారు. ముఖ్యంగా తమ పిల్లలకు పెద్దలు ద్విచక్ర వాహనాలను ఇవ్వరాదని సూచించారు.

వేరుసెనగ కొనుగోళ్లు ప్రారంభం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మార్కెట్‌యార్డులోని కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద శనివారం వేరుసెనగ కొనుగోళ్లు చేపట్టారు. మూడు రోజుల తర్వాత రైతుల నుంచి కొనుగోలు చేసి తుకాలు వేశారు. కాగా దిగుబడులను మాత్రం తరలించలేదు. వారం రోజులుగా దిగుబడులు కేంద్రం ఆవరణలో ఉండటంతో రైతులు పడిగాపులు కాస్తున్నారు. 1721 మంది రైతులకు సంబంధించి 2030 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు కేడీసీఎంఎస్ మేనేజరు శంకర్ శనివారం తెలిపారు. 75 శాతం సరకులు కొనుగులు చేశామని, మరో 25 శాతం కోనుగోలు చేయాల్సి ఉందన్నారు. అంతకుముందు కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద ఉన్న దిగుబడులను సీపీఐ జిల్లా నాయకులు అజయ్‌బాబు, నాయకులు నాగరాజు, హుసేని పరిశీలించి రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు.

ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

ఆదోని, న్యూస్‌టుడే: పట్టణంలోని భాష్యం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భాష్యం పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలతోపాటు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించినట్లు ప్రధానాచార్యులు రవివర్మ తెలిపారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు శివరాజ్ కుమార్, రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు సంగీత, సురేంద్రబాబు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



అలరించిన విద్యార్థుల నృత్యాలు

కూరగాయల ధరలు - నిన్నటివి (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: టమోటా 10, పచ్చిమిర్చి 20, ఉల్లిగడ్డలు 40, ఆలుగడ్డలు 20, వంకాయ 40, క్యారెట్ 40, బెండకాయలు 40, కాకరకాయలు 40, బీరకాయలు 40, అల్లం 45

మాంసం ధరలు (కిలో రూ.లో)

పొట్టేలు మాంసం 440, కోడిమాంసం 160.

ఆళ్లగడ్డ

నిత్యావసర వస్తువులు (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: కందిబేడలు 58, బియ్యం 46, చక్కెర 39, పామాయిల్ 72, సన్ ఫ్లవర్ ఆయిల్ 84, తెల్లగడ్డలు 50, చింతపండు 200, బెల్లం 50, కొబ్బెర 170, శనగబేడలు 70, గోధుమపిండి 28, ఉప్పారవ్వ 40, ఇడ్లీరవ్వ 30, మినపబేడలు 70, వేరుశనగపప్పులు 75, ఎండు మిర్చి 100.

తెరపై ఈనాడు

ఆళ్లగడ్డ: **శ్రీరామ:** ప్రాజెక్టు 2, **భవానీ:** హలో, **ఏవీ:** ఒక్క క్షణం, **రామలక్ష్మి:** 2 కంట్రీస్, **ప్రతాప్:** ఎంసీఏ.

మతోన్మాదంతో దేశసమగ్రతకు ప్రమాదం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మతోన్మాదంతో దేశ సమగ్రతకు ప్రమాదమని గౌసియా మసీదు ముస్లిం యూత్ నాయకుడు రఫి అన్నారు. రాజమండ్రిలోని మసీదులో మౌజన్ హత్యకు నిరసనగా శనివారం పట్టణంలో ముస్లిం యువకులు ర్యాలీ నిర్వహించారు. కొత్తమసీదు నుంచి నాలుగు రహదారుల కూడలి వరకు మౌన ప్రదర్శన చేశారు. తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని ఉప తహసీల్దారు సత్య శ్రీనివాసులుకి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో అబ్బాస్, నయీముల్లా, ఆసిఫ్, కరీమ్, అనీస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి

దొర్నిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత సాధికారమిత్రలదని ఏపీఎం తిప్పన్న అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వారికి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని కుటుంబాలను గుర్తించాలన్నారు. ఒక్కో సాధికార మిత్ర 35 కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. ఆ కుటుంబాలకు పింఛన్, రేషన్ తదితర పథకాలను అందుతున్నాయో లేదో తెలుసుకోవాలన్నారు. అలా అందని వారెవరైనా ఉంటే.. రానున్న జన్మభూమి కార్యక్రమం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు ప్రశాంతంగా జరుపుకోండి

శిరువెళ్ల, న్యూస్‌టుడే: శిరువెళ్ల సర్కిల్ పరిధిలో ఈ నెల 31వ తేదీ రాత్రి మద్యం తాగి రహదారులపై వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి, కఠినచర్యలు తీసుకుంటామని సీఐ యుగంధర్‌బాబు హెచ్చరించారు. శనివారం ఆయన శిరువెళ్లలో మాట్లాడుతూ నూతన సంవత్సర సంబరాలను ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. అలాకాకుండా మద్యం తాగి వాహనాలు నడిపినా, అల్లరి చేష్టలు చేసినా చర్యలు తప్పవన్నారు. ఆదివారం రాత్రి సర్కిల్ పరిధిలో ప్రతి మండలంలోనూ పోలీసు నిఘా ఉంటుందన్నారు.

రుద్రవరం: కొత్త ఏడాది సంబరాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై హనుమంతయ్య తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. మద్యాన్ని ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ సేవిస్తూ, అతివేగంగా వాహనాలను నడిపితే చట్టప్రకారం వ్యవహరిస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలన్నారు. కొత్త ఏడాది సంతోషాలను ఇవ్వాలి తప్ప వాటిని దూరం చేసేదిగా ఉండకూడదని పేర్కొన్నారు.

దొర్నిపాడు: కొత్త సంవత్సరాన్ని ప్రశాంతంగా పూర్తిచేసుకోవాలని ఎస్సై రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక పోలీసు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ 31వ తేదీ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జామున 3 గంటల వరకు మండల పరిధిలో పలు ప్రాంతాల్లో నిఘా ఉంచుతామన్నారు. యువత వీధుల్లో ద్విచక్ర వాహనాలను అతి వేగంగా నడపడం, 18 సంవత్సరాలు నిండని వయస్సు వారు వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మద్యం సీసాలు స్వాధీనం

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: అహోబిలం గ్రామానికి చెందిన నరసింహులు నుంచి 86 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామయ్య తెలిపారు. మద్యం సీసాలతో వెళ్తున్న అతన్ని బాచేపల్లె వద్ద పట్టుకొన్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచామన్నారు.

హోదా కల్పించారు.. సమస్యలు పెంచారు

- నిధులు వస్తున్నా కానరాని అభివృద్ధి
- నాసిరకంగా రోడ్లు.. మూన్నాళ్లకే బీటలు
- సొంతింటి కల సాకారమయ్యేదెన్నటికో
- సొంత గూడు లేదు.. ఆహ్లాదం లేదు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీగా ఉన్న ఆళ్లగడ్డ నగర పంచాయతీ హోదా దక్కించుకొంది. ఇది జరిగి నాలుగేళ్లు గడచిపోయాయి. కాని పురప్రజల ఆశలు కల్లలే అయ్యాయి. హోదా పెంచి సమస్యలు పెంచారంటూ నగర పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. నిధులొస్తున్నాయి.. కాని పనులు నాసిరకంగా జరుగుతుండడంతో ఫలితం ఉండడం లేదని, అలాగే సొంతింటి కల కల్లనే అవుతోందని వాపోతున్నారు.

2013 నుంచి ఇప్పటివరకు దాదాపుగా రూ.16 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులతో జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే రహదారులు, మురుగు కాల్వల నిర్మాణానికే 90 శాతం నిధులు ఖర్చుపెట్టారు.



ఆళ్లగడ్డ నగర పంచాయతీ

రహదారులు వేయడమే అభివృద్ధి కాదనే విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు మరిచిపోతున్నారు. 2016-17లో దాదాపు రూ.4.17 కోట్లతో ఎస్సీ ఉప ప్రణాళిక నిధులు వచ్చాయి. ఈ నిధులన్నీ దాదాపుగా రహదారుల నిర్మాణానికే వెచ్చించారు. మరి ఇంతగా నిధులొచ్చినా.. ప్రగతే లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

నిధులు రోడ్ల పాలు

ఆళ్లగడ్డలో రోడ్ల నిర్మాణానికే అధిక నిధులు వెచ్చించారు. 2016 చివర, 2017 ప్రారంభంలో వేసిన రహదారుల నాణ్యత దారుణంగా ఉంది. రోడ్లు వేసిన నెలల వ్యవధిలోనే పగుళ్లు కన్పించాయి. ఏడాది పూర్తవకముందే పదేళ్ల కిందటి రహదారుల మాదిరి కన్పిస్తున్నాయి. ముఖ్యంగా ఎస్సీ ఉప ప్రణాళిక కింద వేసిన రోడ్లు నాసిరకంగా ఉన్నాయి. ఇతర నిధులతో వేసిన రోడ్లు ,మురుగు కాల్వల పరిస్థితి కూడా అదేలా ఉంది.



పగుళ్లిచ్చిన రోడ్డు

పారిశుద్ధ్య సమస్యలో మార్పు లేదు

పారిశుద్ధ్య సమస్య ఆళ్లగడ్డ ప్రజలను వేధిస్తూనే ఉంది. ఇక్కడ లెక్కల ప్రకారం 94 మందికి పైగా ఒప్పంద కార్మికులు ఉన్నా పారిశుద్ధ్య సేవల్లో ఉన్నవారు 50కి దాటడం లేదు. పంచాయతీగా ఉన్న సమయంలోనూ ఇంతే సంఖ్యలో కార్మికులు ఉండేవారు. ఇప్పుడూ అదే సంఖ్యలో కార్మికులతో పారిశుద్ధ్య పనులు జరుగుతుండడం గమనార్హం. కొందరు పారిశుద్ధ్య జాబితాలో పేరున్నా ఇతర శాఖల్లో పనిచేస్తున్నారు. పట్టణంలోనే అతిముఖ్యమైన ప్రధాన మురుగుకాల్వగా ఉన్న మొలకలవాగు విస్తరణ పనులు 2018లో జరగనున్నాయి.

నీటి సమస్యకు పరిష్కారం లభించేనా..

2018పై ఆళ్లగడ్డ ప్రజలు ఆశలతో ఉన్నారు. ఈ ఏడాది ఆళ్లగడ్డ తాగునీటి సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం అందుతుందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఆళ్లగడ్డ అధిక తాగునీటి అవసరాలను ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారానే తీరుతున్నాయి. తమ నీటిని వాడుకున్నందుకు పన్నులు చెల్లించాలని పలుమార్లు అధికారులు నగరపంచాయతీకి తాఖీదులు పంపించారు. బకాయిలు పేరుకుని పోతున్నాయంటూ నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటారు. ఈ సమస్య నుంచి బయటపడేందుకు రూ.74 కోట్లతో గండ్లేరు నుంచి నేరుగా ఆళ్లగడ్డ పట్టణానికి నీటిని తరలించే డీపీఆర్‌ను అధికారులు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఇది అంగీకారం పొంది నిధులు ఈ ఏడాది విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రాజెక్టు పూర్తయితే ఆళ్లగడ్డ నగర పంచాయతీకి స్వంత నీటివనరు అందుబాటులోకి వచ్చినట్లవుతుంది.

సొంతింటి కల... కలేనా


ఆళ్లగడ్డ ప్రజలకు మూడేళ్ల కాలంలో పెద్దగా ప్రభుత్వ గృహాలు మంజూరు కాలేదు. గత జన్మభూముల్లో దాదాపుగా 3,720 మంది ప్రజలు గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో స్థలం ఉండీ ఇల్లు లేని వారిని 1,442 మందిని గుర్తించారు. వీరికి త్వరలోనే గృహ నిర్మాణానికి అనుమతులు మంజూరు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు స్థలం,ఇల్లులేని వారికి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వమే వీరికి స్థల సేకరణ చేసి ఇంటినిర్మాణాలు చేపట్టాలి. ఈ దిశగా అధికారులు చేస్తున్న ప్రయత్నాలకు అడ్డంకులే ఎదురవుతున్నాయి. ఈ స్థితిని చూస్తే ఆళ్లగడ్డలోని పేద ప్రజల సొంతింటి కల ఎప్పుడు సాకారమవుతుందో ఆ దేవుడికే తెలియాలి.

విజయవంతంగా ప్లాస్టిక్ నిషేధం

ఆళ్లగడ్డ నగర పంచాయతీ ఈ ఏడాది సాధించిన పెద్ద విజయం ప్లాస్టిక్ నిషేధంగా చెప్పవచ్చు. ప్లాస్టిక్ కవర్లు వాడుతూ ఎవ్వరైనా వ్యాపారులు పట్టుబడితే వెంటనే జరిమానా విధిస్తున్నారు. ప్రజలు కూడా నిషేధానికి సహకరిస్తూ ఉండడం విశేషం. ఇదే పంథా సాగితే 2018లో ప్లాస్టిక్ కవర్లను సంపూర్ణంగా నిషేధించిన పురపాలికల్లో ఆళ్లగడ్డ కూడా ఒకటిగా చేరుతుందనడంలో సందేహం లేదు.

పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది

- రామకృష్ణ, పడకండ్ల



ఆళ్లగడ్డలో ముఖ్యమైన సమస్య పారిశుద్ధ్య సమస్య. ఎక్కడ మురుగుకాల్వలు చూసినా పూడికతోనే ఉన్నాయి. పారిశుద్ధ్య సమస్యతో ఈగలు, దోమలు పెరిగిపోతున్నాయి. చెత్త సేకరణ శివారు కాలనీల్లో సక్రమంగా జరగడం లేదు. మా పడకండ్లలోనైతే పరిస్థితి మరీ ఘోరం.

ఇంటి కోసం ఎదురుచూపులు

- లక్ష్మీనారాయణ, కుద్బావీధి



సొంతింటి కోసం ఎదురుచూపులే మిగులుతున్నాయి. ప్రస్తుతం అద్దె ఇంట్లోనే ఉంటున్నాం. ఇంటి కోసం దరఖాస్తు చేసినా ఇప్పటివరకు ఫలితం లేదు. కనీసం 2018లో నైనా మా మొరను అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలకించాలని కోరుకొంటున్నా.

ఒక్కొక్కటీ పరిష్కరిస్తూ వస్తున్నాం

-వెంకట్రామిరెడ్డి, కమిషనర్



ఆళ్లగడ్డలోని సమస్యలను ఒక్కొక్కటీ పరిష్కరిస్తూ వస్తున్నాం. ప్రస్తుతం 1,442 మంది ప్రభుత్వ గృహాలకు అర్హులని తేల్చాం. వీరి పత్రాలను పరిశీలించాం. త్వరలోనే కొత్త గృహాలకు అనుమతులు వస్తాయి. 2,286 మందిని స్థలం లేని వారిగా గుర్తించాం. వీరికి సైతం స్థల సేకరణ చేస్తాం. ఇక పారిశుద్ధ్య సమస్య నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. తడిపొడి చెత్తను వేర్వేరుగా సేకరించనున్నాం. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య త్వరలో పెరుగుతుంది. పార్కు నిర్మాణానికి తొలి అడుగులు పడ్డాయి. ప్రహరీ నిర్మాణాన్ని ప్రారంభించాం. త్వరలో ముఖ్య పనులు ప్రారంభమవుతాయి.

ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూ పోరాటం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేందుకు ఎస్టీయూ సదా సిద్ధంగా ఉంటుందని మండల అధ్యక్షుడు వెంకటారాముడు అన్నారు. శనివారం ఎస్టీయూ కార్యాలయంలో కాలమాని ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలతో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో క్రియాశీలకంగా వ్యవహరించామన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు బాబూరావు, బాలరాజు, సి.రాముడు, సుధాకర్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

జాగ్రత్తలతోనే నష్టనివారణ

ఆర్టీసీ బస్టాండు (ఆళ్లగడ్డ), న్యూస్‌టుడే: అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకునే జాగ్రత్తలే నష్టాన్ని కొంతమేర నివారిస్తాయని అగ్నిమాపక ఇన్‌ఛార్జి అధికారి మహరూఫ్ అన్నారు. శనివారం ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాద తీవ్రత మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. వరదల సమయంలోనూ, బస్సు ప్రమాదాల్లోను చిక్కుకున్నప్పుడు ఆందోళన చెందకుండా అందుబాటులో ఉన్న వాటి సాయంతో ప్రమాదం నుంచి బయటపడాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి

ఆళ్లగడ్డ

షటిల్ పోటీలు ప్రారంభం

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రిలోని ఇండోర్ స్టేడియంలో శనివారం మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను దాతలు తపాల్ ఇబ్రహీం, రామిశెట్టి గోవిందయ్య, హనీఫ్‌లు ప్రారంభించారు. వీటిలో తొలి నాలుగు స్థానాల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు దాదాపీర్, మహి తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి సాయి యశ్వంత్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అజరయ్యబాబు తెలిపారు. డిసెంబరు 29వ తేదీన నంద్యాల కేశవరెడ్డి పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్‌ఫైర్‌లో సాయి యశ్వంత్ తినే ఆహారపదార్థంలో కల్తీని గుర్తించి నివారించడం అనే అంశంపై ప్రయోగం చేశారన్నారు. అందుకు గాను విద్యార్థికి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి వచ్చిందన్నారు. అలాగే జనవరి 3, 4వ తేదీల్లో విద్యార్థి రాష్ట్రస్థాయిలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఖాశీంవలి, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యశ్వంత్‌తో పాఠశాల యాజమాన్యం

హలో... ఈనాడు

సమస్య: పట్టణంలోని ప్రైవేటు క్లినిక్కుల వ్యర్థాలు (సిరింజిలు, సూదులు) ఊరిబయట వేస్తున్నారు. కొందరు వీధిపిల్లలు వీటిని మళ్లీ సేకరించి పట్టణంలోకి తీసుకువస్తున్నారు. ప్రమాదకర వ్యర్థాలను నిబంధనల మేరకు నాశనం చేసేలా చూడండి.

-సోమశేఖర్, టీబీ రోడ్డు



వ్యర్థాలను సేకరిస్తున్న పిల్లలు

సమాధానం: ప్రైవేటు క్లినిక్కులకు చెందిన వారే వీటిని నాశనం చేయాలి. ఈ విషయాన్ని ఆ నిర్వాహకులకు తెలియజేస్తాం.

సమస్య: బొరుగుల బట్టి ప్రాంతంలో చెత్తసేకరణ జరగడం లేదు. ఎంతో ఇబ్బందిగా ఉంది. సమస్యను పరిష్కరించేలా చూడండి.

-వలి, బొరుగుల బట్టివీధి

సమాధానం: చెత్తసేకరణ జరిగేలా తప్పక చర్యలు తీసుకొంటాను.

-పై ప్రశ్నలకు కమిషనర్ వెంకట్రామిరెడ్డి సమాధానాలు ఇచ్చారు.

సమస్య: కడప రోడ్డు పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న టీ దుకాణం వద్ద వాహనాలు, ఆటోలు అడ్డంగా పెడుతున్నారు. దీని వలన అక్కడ మనగ్రోమోర్ వీధి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దయచేసి సమస్య పరిష్కరించండి.

-కృష్ణారెడ్డి, మన గ్రోమోర్ వీధి

సమాధానం: ట్రాఫిక్ సమస్యలపై తీవ్రంగా స్పందిస్తున్నాం. తప్పక దుకాణం వద్ద ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూస్తాం.

-చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సై, ఆళ్లగడ్డ పట్టణం

☛ ఆళ్లగడ్డ నగర పంచాయతీ పరిధిలోని సామాజిక సమస్యలు ఏవైనా ఉంటే 'హలో ఈనాడు'కు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య **80085 74916**కు ఫోన్ చేసి తెలియజేయండి. ఇదే నంబరుకు సమస్యను చిత్రం తీసి వాట్సప్ అప్ ద్వారా పంపవచ్చు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

వాగు పొంగితే.. నరకయాతనే


ప్రతిపాదనలకే పరిమితమైన రహదారి, వంతెన నిర్మాణం

చాగలమర్రి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన చాగలమర్రి పాతగోపల్లె రస్తాలోని రైతులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. రస్తాలో ఉండే అడ్డవాగు వంకకు పైభాగంలో దాదాపు 2 వేల ఎకరాల పొలం ఉంది. ఏటా పొలంలో పండించే ధాన్యం ఇంటికి చేర్చుకోవాలన్నా, పొలానికి ఎరువులను తరలించాలన్నా వంకను దాటలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో సుమారు 100 ఎకరాల మేర మల్లెపూల తోటను సాగు చేశారు. రైతులు పూలను మార్కెట్‌కు తరలించడానికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. అడ్డవాగు వంకపై వంతెన నిర్మించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.



అడ్డవాగు వంకను దాటుతున్న రైతులు (దాచిన చిత్రం)

ఎరువులను తరలించలేకపోతున్నాం- మాబుపీరా, రైతు



చాగలమర్రి పాతగోపల్లె రస్తాలో 8 ఎకరాల పొలం ఉంది. అడ్డవాగు వంక నిత్యం ప్రవహిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. పొలానికి ఎరువులను తరలించేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. అధికారులు త్వరితగతిన స్పందించి వంతెన నిర్మిస్తే బాగుంటుంది.

నిత్యం నరకమే -ఖాశీంవలి, రైతు



పొలాలకు వెళ్లే దారిలో అడ్డవాగు వంక ఉద్ధృతంగా ప్రవహిస్తుంటుంది. దీంతో నిత్యం నరకం అనుభవిస్తున్నాం. వర్షాకాలంలో పొలాల వైపు వెళ్లలేకపోతున్నాం. కనీసం గ్రావెల్ రహదారి లేకపోవడంతో కొద్దిపాటి చినుకులు పడినా మోకాలిలోతు బురద పేరుకుపోతోంది.

రూ.20 లక్షలతో ప్రతిపాదనలు పంపాం

– కొండారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ

చాగలమర్రి నుంచి పొలాలకు వెళ్లే అడ్డవాగు వంకపై వంతెన, రహదారి నిర్మాణానికి రూ. 20 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాం. జిల్లా స్థాయిలో మంజూరై వచ్చిన వెంటనే పనులను ప్రారంభిస్తాం. ఈ విషయాన్ని ఇదివరకే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

ఎంపీటీసీ సభ్యులకు నిధుల విడుదలేదీ

■ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ధ్వజం

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: ఎంపీటీసీ సభ్యులకు ఎస్‌డీపీ కింద రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని ఎంపీపీ బండి చంద్రుడు అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్‌డీపీ నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కాని ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కలెక్టర్, ఉపముఖ్యమంత్రి దృష్టికి మూడు నెలల నుంచి ఈ విషయం తీసుకెళ్తూనే ఉన్నామని, ఇస్తామంటున్నారే తప్ప ఫలితం కానరావడంలేదని వాపోయారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జడ్పీటీసీ సభ్యులు సుద్దపల్లె చాంద్‌బాషా మాట్లాడుతూ పేదవారికి అందాల్సిన సంక్షేమ పథకాలు సరిగా అందడం లేదన్నారు. ఇళ్ల మంజూరు సక్రమంగా జరగడం లేదని, అక్రమాలు చోటుచేసుకొన్నాయని అన్నారు. వెలుగు సిబ్బంది కార్యక్రమాలు చేస్తున్నపుడు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యవసాయశాఖ, వైద్య, విద్య, వెలుగు శాఖ అధికారులు మాత్రమే హాజరవ్వగా మిగతా శాఖల వారు గైర్హాజరవ్వడం గమనార్హం.



మాట్లాడుతున్న ఎంపీపీ బండి చంద్రుడు

ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు

బనగానపల్లి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ సమీపంలో వెలసిన హజరత్ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఏటా సంప్రదాయబద్ధంగా జరిగే ఉరుసులో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేక విద్యుత్తు దీపాలతో అలంకరించారు. బేతంచెర్ల రహదారిలో వెలసిన దస్తగిరి స్వామి దర్గాకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఖవ్వాలి భక్తులను ఆకట్టుకుంది. ఇరవై ఏడో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

ప్రకృతి వ్యవసాయసాగు శిక్షణకు పయనం

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ నిపుణులు సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో గుంటూరులో జరిగే ప్రకృతి వ్యవసాయ సాగు శిక్షణ కార్యక్రమానికి ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రైతులు బయలుదేరారు. శనివారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయం నుంచి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఈవో బాషా మాట్లాడుతూ గుంటూరులో తొమ్మిది రోజులు జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి ఆళ్లగడ్డ, చాగలమర్రి, రుద్రవరం మండలాల నుంచి 100 మంది రైతులు వెళ్తున్నట్లు చెప్పారు. వీరందరూ ప్రకృతి వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారన్నారు. మరిన్ని కొత్త పద్ధతులతో సాగు చేసేందుకు శిక్షణ ఉపయోగపడనుందని వివరించారు. సీఆర్పీలు నాగేశ్వర్‌రెడ్డి, సిద్ధయ్య, మనోహర్, ఎల్లయ్య, శ్రీకుమార్‌లు రైతులతో పాటు వెళ్లారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండలంలోని పెద్దవంగలి గ్రామానికి చెందిన రైతులు శనివారం బస్సుల్లో గుంటూరుకు బయలుదేరారు. సుభాష్ పాలేకర్ 9 రోజుల పాటు ఇవ్వనున్న రైతుశిక్షణకు మండలానికి చెందిన 30 మంది తరలివెళ్లారు. పెట్టుబడిలేని వ్యవసాయం ఎలా చేయాలన్న విషయాలను అక్కడ వారు తెలుసుకోనున్నారని మండల ప్రతినిధి నాగేశ్వర్ రెడ్డి వివరించారు.



గుంటూరుకు బయలుదేరిన చాగలమర్రి మండల రైతులు

ఆలూరు

కూరగాయల ధరలు నిన్నటివి (కిలో.రూ)

ఆలూరు, న్యూస్‌టుడే: టమోట 10, పచ్చిమిరప 20, వంకాయ 20, బీట్‌రూట్ 40, క్యారెట్ 40, ఉర్లగడ్డలు 20, ఉల్లిగడ్డలు 50, కాలీఫ్లవర్ 20, బీన్స్ 40, ముల్లంగి 20, దోసకాయ 20, కాకరకాయ 30, బెండకాయ 30, చిక్కుడుకాయలు 40, క్యాబేజి 30, బీరకాయలు 40.

తెరపై ఈనాడు

ఆలూరు: గోవర్దన్ (డీటీఎస్): ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్).

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో.రూ.)

బియ్యం కొత్తవి 40, బియ్యం పాతవి 48, మైదాపిండి 30, పప్పులు 75, వట్టికొబ్బెర 160, పెసరబేడలు 80, కందిబేడలు 55, కందిబేడలు (అకోల) 65, శనగబేడలు 75, చింతపండు 200, వెల్లుల్లి 50, ధనియాలు 80, ఉప్మారవ్వ 40, గోధుమపిండి 30, చక్కెర 40, బెల్లం 45, ఉద్దిబేడలు 80, అటుకులు 50, బొంబాయిరవ్వ 40, సన్‌ఫ్లవర్ నూనె (లీటరు) 82, పామోలిన్ 72.



డిడ్డి కాలనీలో రహదారి పక్కనే వేసిన పేడ దిబ్బలు

పారిశుద్ధ్య పనులు చేపట్టండి

హొళగుంద, న్యూస్‌టుడే : గ్రామంలోని డిడ్డి కాలనీలో రహదారి పక్కనే పేడ దిబ్బలు ఉన్నాయని.. దీని వల్ల దుర్వాసన రావడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని కాలనీవాసులు శనివారం వాపోయారు. పేడ దిబ్బలు వేసిన ప్రదేశంలోనే గ్రామానికి తాగునీటిని అందించే పైపులైను ఉందని.. ఒకవేళ నీరు కలుషితమైతే ప్రమాదం తప్పదని వారు హెచ్చరించారు. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

క్రీడల్లో విద్యార్థిని ప్రతిభ

హొళగుంద, న్యూస్‌టుడే : మంత్రాలయంలో జరుగుతున్న అండర్ -14 డివిజన్ స్థాయి షార్ట్ పుట్ క్రీడల్లో హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తబస్సుమ్ అనే విద్యార్థిని ప్రతిభ చూపి రెండో బహుమతి సాధించారని పీఈటీలు వీరనగౌడ్, సురేంద్రగౌడ్ శనివారం తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన వాలీబాల్‌తో పాటు ఇతర క్రీడల్లో సైతం తమ పాఠశాల క్రీడాకారులు చెప్పుకోదగిన స్థాయిలో రాణించారని వారు చెప్పారు. విద్యార్థుల ప్రతిభ పట్ల మండల విద్యాధికారి మహబూబ్‌జాన్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



రెండో బహుమతి పొందిన తబస్సుమ్

విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం

సమ్మతగేరి (హొళగుంద), న్యూస్‌టుడే : మండలంలోని సమ్మతగేరిలో శనివారం మధ్యాహ్నం విద్యుదాఘాతంతో ప్రమాదం జరిగింది. ఈఘటనలో మారెన్న అనే వ్యక్తికి చెందిన ఇల్లు పాక్షికంగా కాలిపోయింది. బాధితుడి వివరాల మేరకు.. ఒక్కసారిగా నిప్పులు ఎగిరిపడి మంటలు వ్యాపించాయన్నారు. ఇంట్లోని దుస్తులతో పాటు బీరువాలో ఉంచిన రెండు తులాల బంగారం, 40 తులాల వెండి, ఇటీవల ధాన్యం అమ్మగా వచ్చిన రూ. 70 వేల నగదు కాలి బూడిదయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు మొత్తం మీద రూ. 1.50 లక్షల నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



కాలిపోయిన బీరువాను చూపిస్తున్న బాధితుడు


ఆధునిక కాలం.. రవాణా సౌకర్యాన్ని ఎరుగం

☛ ఆటోలున్నాయని బస్సులు తిప్పరు ☛ దారుణ రహదారులతో అవస్థలు ☛ బస్సులే వెళ్లని గ్రామాలు 54 ☛ పట్టించుకోవాలని విన్నవిస్తున్న గ్రామీణులు



కంకర తేలిన దౌల్తాపురం తారు రోడ్డు

చిప్పగిరి, న్యూస్‌టుడే: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లవుతున్నా గ్రామీణులకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఆరు మండలాల్లో 99 గ్రామ పంచాయతీలు, 66 మజరా గ్రామాలు ఉన్నాయి. దాదాపు 3.23 లక్షల జనాభా, రూ.2.34 ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సయమంలో వాగ్దానాలే తప్ప సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇప్పటికి 45 గ్రామాల ప్రజలు మట్టి రహదారులపైనే ప్రయాణాలు సాగిస్తున్నారు. 2000-10 మధ్య ప్రధాన మంత్రి సడక్ యోజన కింద వేసిన రోడ్లు కంకర తేలి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారాయి. ఫలితంగా ఆయా గ్రామాల్లో ఆర్టీసీ బస్సులను తిప్పడం లేదు.



దేగులపాడు-గుమ్మనూరు మధ్య వంతెన లేక వాగులో నడిచి వెళ్తున్న మహిళ

రహదారులు బాగున్న గ్రామాలకూ.. ఆటోలు తిరుగుతున్నాయన్న నెపంతో బస్సులు తిప్పడం లేదు. రహదారుల మరమ్మతుల విషయంలో అధికారులు ప్రతిపాదనలు పంపి చేతులు దులుపుకొంటున్నారే తప్ప పరిష్కారానికి శ్రద్ధ చూపడం లేదు.

ప్రత్యేక సర్వీసులు ఎక్కడ?

గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని పల్లె వెలుగు.. తెలుగు వెలుగు పేరుతో బస్సుల సర్వీసులు ఏర్పాటు చేశారు. రహదారులు బాగున్నా ఆర్టీసీ బస్సులు వెళ్లని గ్రామాలు నియోజకవర్గంలో 54 ఉన్నాయి. ప్రజలు డిపో మేనేజర్లకు మొర పెట్టుకున్న ఆటోలు నడుస్తున్నాయనే నెపంతో పల్లె బస్సు సర్వీసులు రద్దు చేస్తున్నారు. గుంతకల్లు- ఆలూరుకు ప్రతి రోజు ఐదు, ఆరు వేల వాహనాలు తిరుగుతాయి. ఇలాంటి మార్గంలోనే రాత్రి 6 గంటలు దాటితే గుంతకల్లు నుంచి ఆలూరు వెళ్లే బస్సు లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఆలోచించాలి. లాభం తప్ప ప్రజలు కష్టాలు ఆర్టీసీ అధికారులు పట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంతెనలు లేక...

కొన్ని గ్రామాలకు రహదారులు బాగున్నా వంతెన సమస్యలు వేధిస్తోంది. చింతకుంట- బేవినహాలు మధ్య రూ.2 కోట్ల వ్యయంతో 2012లో తారు రోడ్డు వేశారు. ఇప్పటికీ వంతెనలు నిర్మించకపోవడంతో లారీలు, బస్సు లాంటి పెద్ద వాహనాలు వెళ్లడం లేదు. చినుకు పడితే రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇలాంటి రహదారులు నియోజకవర్గంలో చాలా ఉన్నాయి. ఖాజీపురం-గుమ్మనూరు, దేగులపాడు-గుమ్మనూరు, చిప్పగిరి-మద్దికెర, చిప్పగిరి-దౌల్తాపురం, రామదుర్గం, హొళగుంద- ముద్దటమగి మధ్య వంతెన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

రహదారులు బాగు చేయాలి

– లింగారెడ్డి, నగరడోణ

నియోజకవర్గంలోని 62 గ్రామాల రహదారులను బాగు చేయాల్సి ఉంది. ఇప్పటికి మట్టి రహదారులపైనే ప్రయాణాలు సాగిస్తున్నాం. చిప్పగిరి-మద్దికెర, చిప్పగిరి-దౌల్తాపురం, బంటనహాలు-ఖాజీపురం, మొదినాబాద్-దౌల్తాపురం, హొళగుంద-ఎల్లార్తి, ఆదోని-హొళగుంద, మొగలవల్లి-ఆస్పరి ఇలా ఇన్నో రహదారులు అధ్వానంగా ఉన్నాయి.



వంతెనలు నిర్మించాలి

– జిలాన్‌బాషా, ఆలూరు


నియోజకవర్గంలో ప్రమాదకరమైన వాగులపై వంతెనలు నిర్మించాలి. దాదాపు చాలా చోట్ల వంతెనలు అవసరమని పంచాయతీ రాజ్ అధికారులు నివేదికలు పంపినా వంతెనలు నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ఈకారణంగా వర్షాకాలంలో రాకపోకలు స్తంభించి మారుమూల గ్రామాల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు.



గుంతకల్లు-ఆలూరు బస్సు నడపాలి

– సోమశేఖర్ నాయుడు, రామదుర్గం

ఆలూరు-గుంతకల్లు మధ్య చిప్పగిరి మీదుగా రాత్రి వేళల్లో బస్సు నడపాలి. ముఖ్య రహదారిలోనే గుంతకల్లు డిపో మేనేజరు బస్సులు రద్దు చేశారు. ఇంతకు ముందు రాత్రి 10 గంటల దాకా అరగంటకో బస్సు ఉండేది. ఏడాదిగా సాయంత్రం 6 గంటల తర్వాత బస్సులన్నీ రద్దు చేశారు. 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



కుల వ్యవస్థను రూపుమాపాలి

హత్తిబెళగల్, (ఆలూరు), న్యూస్‌టుడే : కుల వ్యవస్థను రూపు మాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. ఆలూరు మండలం హత్తిబెళగల్ గ్రామంలో శనివారం పౌర హక్కుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంతో పోల్చితే ప్రస్తుతం కులాన్ని అడ్డు పెట్టుకుని దూషించే వారి సంఖ్య తక్కువయ్యిందని అభిప్రాయపడ్డారు. కొంత మంది చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా అన్యాయం జరిగి ఉంటేనే కేసులు పెట్టాలని సూచించారు. గ్రామాల్లో నేటికి రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయాల్లో ప్రవేశాలు లేకుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇలా ఉండగా ప్రతి ఒక్కరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని చెప్పారు. ప్రధానంగా తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలకు క్రమశిక్షణ అలవర్చాలన్నారు. స్నేహభావంగా ఉండి ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ అబ్దుల్‌గౌస్, ఎస్సై ధనుంజయ, ఎంపీటీసీ సభ్యుడు నాగేంద్ర, గ్రామస్థులు ఈరన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ వినోద్‌కుమార్

అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు

ఆలూరు, న్యూస్‌టుడే : కొత్త సంవత్సర వేడుకలను అడ్డు పెట్టుకుని అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై ధనుంజయ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఎవరైన మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపితే కేసులు పెడతామని హెచ్చరించారు. ఇదే విధంగా వీధి దీపాలతో పాటు బయట నిలిపి ఉన్న వాహనాల అద్దాలు పగలగొట్టడం లాంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు సహకరించి నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

కర్ణాటక మద్యం, నాటుసారాపై ఎక్సైజ్ దాడులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యం, నాటుసారా అక్రమ రవాణాపై ఆదోని సీఐ సైదుల్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా దాడులు చేపట్టారు. స్థానిక మదిరె కూడలి వద్ద అక్రమంగా కర్ణాటక మద్యం ప్యాకెట్లు రవాణా చేస్తున్న కుంటనహాలుకు చెందిన గురురాజా, మదిరెకు చెందిన రమేష్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 68 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనం సీజ్ చేశామన్నారు. అలాగే నాటుసారా తరలిస్తున్న బోయగేరికి చెందిన శీను, శశిలను అరెస్టు చేసి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఆలూరు

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

విజ్ఞానంతో విజయం

ఆలూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రభుత్వ బాలుర ఒకటో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహబూబ్ సాహెబ్, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు కెంజప్ప పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ నిర్వహించాల్సిన గణితశాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని శనివారం స్థానిక ఆదర్శ పాఠశాలలో జరుపుకొన్నారు. అనంతరం విద్యార్థులు గణిత వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి రవి

అందరి భాగస్వామ్యంతో జన్మభూమి

హొలహర్వి, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో ప్రతి ఒక్క వైద్య సిబ్బంది పాల్గొనాలని మండల వైద్యాధికారి రవి అన్నారు. శనివారం మండల ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి- మాఊరు కార్యక్రమం షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామాల్లో తప్పని సరిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే అందుకు తగినట్లుగానే మందులు సైతం ఒకటి, రెండు రోజుల్లో ఆరోగ్య కేంద్రానికి చేరుతాయన్నారు. గ్రామాల్లో జనాభాను బట్టి మందుల వివరాలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న గర్భిణుల వివరాలు, వారిని వైద్యశిబిరం వద్దకు పిలుచుకొచ్చేందుకు తప్పనిసరిగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య పర్యవేక్షకురాలు మార్గరెట్, ఏఎన్ఎంలు రుక్మిణి, మీనాక్షి, సుధాకర్ పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న ఎస్సై మారుతి

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

హొళగుంద, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరం వేడుకలను దృష్టిలో పెట్టుకుని ఆదివారం (31వ తేదీ) రాత్రి 10 గంటల నుంచి జనవరి 1వ తేదీ ఉదయం 5 గంటల వరకు హొళగుంద పరిధిలో ప్రత్యేక దళాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నాయని ఎస్సై మారుతి శనివారం తెలిపారు. ఎవరైనా అతిగా మద్యం తాగి రోడ్డుపైకి రాకూడదని సూచించారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాత్రంతా కొనసాగే తనిఖీలను వీడియో తీసి తాగి వాహనాన్ని నడిపిన వ్యక్తుల వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేస్తామని ఆయన చెప్పారు. పోలీసుల సూచనలను దృష్టిలో పెట్టుకుని వాహన చోదకులు, ప్రజలు మెలగాలని ఆయన పేర్కొన్నారు.

మద్యం దుకాణాలను బంద్ చేయాలి

ఆస్పరి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో యువత మద్యం మత్తులో మునిగిపోకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి దుకాణాలను బంద్ చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో పీడీఎస్‌యూ డివిజన్ సహాయ కార్యదర్శి తిరుమలేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మద్యం తాగి నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాలను నడుపుతున్నారన్నారు. ప్రధానంగా డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో మద్యం దుకాణాలను మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

హెబ్బటం (హొళగుంద), న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శేషగిరి అన్నారు. మండలంలోని హెబ్బటం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించడంతో పాటు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టడంతో పాటు కంప్యూటర్ బోధకున్ని నియమించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. కె. గిరి, మల్లికార్జున, శివ, హరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు



జెండా ఆవిష్కరణలో ఉపాధ్యాయులు తదితరులు

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

ఆలూరు, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, కురవ జయరాములు, నర్సప్ప, నారాయణ, శివప్రసాద్‌శెట్టి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ బాధ్యుడు వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 2019 ఎన్నికల్లో తెదేపా విజయం సాధించేందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. నిర్వహించే వేడుకలకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని విన్నవించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్, పట్టణ అధ్యక్షుడు కొమ్ము రామాంజనేయులు, ముద్దరంగయ్య, గూళ్యం రామాంజనేయులు, నెట్టెప్ప, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెదేపా సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి



రక్తం చేస్తున్న పట్టణ వాసులు

రక్తదానం.. ప్రాణదానం

ఆలూరు, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని ఇచ్చి ప్రాణాలను నిలబెట్టాలని సాయి మందిర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, వెంకటేశ్వరరెడ్డి, పోస్టల్ శ్రీనివాసులు, మల్లికార్జునప్ప, శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సాయి మందిరం ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సేకరించిన రక్తాన్ని గుర్తింపు పొందిన బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరుగుతుందన్నారు. పట్టణానికి చెందిన దాదాపు 80 మంది రక్తదానం ఇచ్చారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి

హొలహర్వి, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రజలు గ్యాస్ వినియోగంపై చాలా అప్రమత్తంగా మెలగాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో పొదుపు మహిళలకు గ్యాస్ వినియోగం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో మహిళలు గ్యాస్ వినియోగంపై సరైన అవగాహన లేకుండా ఇష్టానుసారంగా వినియోగించడం వల్ల గ్యాస్ సైతం తొందరగా ఖాళీ అవుతుందని, దీని వల్ల ఆర్థిక భారం కూడా పడుతుందన్నారు. గ్యాస్ లీకైనప్పుడు భయాందోళనలు చెందకుండా ఇంట్లో ఉన్న కిటికీలు, వాకిళ్లు తెరచి ఉంచాలని సూచించారు. అలాగే ఎలాంటి విద్యుత్తుకు సంబంధించిన వస్తువులు వినియోగించరాదని, దీని వల్ల పెను ప్రమాదం జరిగే అవకాశం అధికంగా ఉంటుందని మహిళలకు వివరించారు. గ్యాస్ వినియోగంపై త్వరలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్యాస్ బుక్ చేసుకొనేందుకు గతంలో వేరే చరవాణి సంఖ్య ఉండేదని జనవరి నుంచి కొత్త చరవాణి సంఖ్యను నమోదు చేసుకోవాలని మహిళలకు తెలిపారు. చరవాణి సంఖ్యలు 7715012345, 7718012345 అనే సంఖ్యలకు ఫోను చేసి గ్యాస్ బుక్ చేసుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం మహిళలు గ్యాస్ వినియోగంలో తలెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, గ్యాస్ సిబ్బంది, శేష రెడ్డి, గణేష్, బసవ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళలు



స్వామికి మహామంగళ హారతి ఇస్తున్న అర్చకులు

ముగిసిన కూర్మనారాయణ స్వామి ఉత్సవాలు

హలిగేర(ఆస్పరి), న్యూస్‌టుడే : మండలంలోని హలిగేర గ్రామ పంచాయతీ పరిధిలోని కూర్మక్షేత్రంలో కొలువైన కూర్మనారాయణ స్వామి ముక్కోటి ఏకదశి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. శనివారం ద్వాదశి పండగను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం మూల విగ్రహానికి పంచామృతాభిషేకాలు, ఇతరత్రా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని జై శ్రీకూర్మనారాయణస్వామి అంటూ నాగ పుట్టలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి భజన కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకులు నరేష్, గ్రామస్థులు తదితరులు తెలిపారు. ఈప్రాంతమంతా కూర్మనారాయణస్వామి నామస్మరణతో మారుమోగింది.

నేడు జన్మభూమి కార్యక్రమంపై సమావేశం

ఆస్పరి, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమంపై శనివారం అన్ని మండల శాఖల, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సలీంబాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. 2018 జనవరి2వ నుంచి 11వ తేదీవరకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2న తంగరడోణ, తుర్వగల్లు, 3న నగరూరు, చిగళి, 4న హలిగేర, చిరుమాన్‌దొడ్డి, 5న ములుగుందం, బనవనూరు, 6న డి.కోటకొండ, కారుమంచి, 7న కైరుప్పల, బిల్లేకల్లు, 8న యాటకల్లు, శంకరబండ, 9న పుటుకలమర్రి, ముత్తుకూరు, 10న చిన్నహోతూరు, జోహరాపురం, 11న ఆస్పరిలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు.

ఎవరి హక్కులకూ భంగం వాటిల్లకూడదు

చింతకుంట (హొలహర్వి), న్యూస్‌టుడే : రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులకు ఎవరూ భంగం కల్పించకుండా మసులుకోవాలని ఎస్సై కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండల పరిధిలో చింతకుంట గ్రామంలో గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో అసమానతలు వల్ల హక్కులకు భంగం కలుగుతోందని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రతి హక్కును మనం వినియోగించడం మన హక్కు అని, దీని వల్ల ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. పల్లెల్లో జనం మధ్య అసమానతలు, వివక్ష వంటి ఉండటంతో అభివృద్ధి సైతం దూరంగా ఉంటున్నారు. హక్కులు సద్వినియోగంలో ఎవరికైనా సందేహాలు ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చని సూచించారు. గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై కృష్ణమూర్తి

ముగిసిన శిక్షణ తరగతులు

అవుకు, న్యూస్‌టుడే: మహిళా సాధికారతలో భాగంగా నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో నాలుగు రోజులపాటు వీటిని నిర్వహించారు. గ్రామాలవారీగా 400 మంది మహిళలు శిక్షణ ఇచ్చినట్లు ఏపీఓ జ్యోతి తెలిపారు. వ్యక్తిగత శుభ్రత, పారిశుద్ధ్యం, పొదుపు, బీమా వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.

నేడు జన్మభూమిపై సమీక్ష

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి మండల పరిషత్తు కార్యాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో జరగనున్న సమావేశానికి అన్నిశాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

బడి భవిత.. మార్చిన చేయూత

➠ పూర్వ విద్యార్థుల ఔదార్యం ➠ చదువుకున్న కళాశాల అభివృద్ధికి సహకారం

కోవెలకుంట, న్యూస్‌టుడే: ఒకప్పుడు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కళాశాల అది.. అందులో విద్యార్థులు చేరడానికే సాహసించేవారు కాదు. పూర్వవిద్యార్థులు అందించిన సహకారంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. విద్యార్థులకు అన్నివసతులు సమకూరడంతోపాటు కళాశాల అభివృద్ధిగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఏటా 450 మంది విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం ఏర్పడింది. ఉత్తమ ఫలితాలు సాధిస్తుండటంతో ప్రస్తుతం కళాశాలలో ప్రవేశం కోసం విద్యార్థులు పోటీపడే పరిస్థితులు నెలకొన్నాయి.




కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల

విరాళాలు ఇలా..

- ◆ గడ్డం ఈశ్వరరెడ్డి రూ.11 లక్షలతో తరగతి గది, సమావేశ గది ఏర్పాటు.
- ◆ పోచా బ్రహ్మానందరెడ్డి రూ.16 లక్షలు ఖర్చు చేసి పోచా ఈశ్వరమ్మ వెంకటరెడ్డి పేరుతో రెండు తరగతి గదులు నిర్మించారు.
- ◆ గోపిరెడ్డి నాగశేషారెడ్డి రూ.10 లక్షల వ్యయంతో రెండు తరగతి గదులు ఏర్పాటు చేశారు.
- ◆ చైల్డ్ ఫండు ఇండియా సంస్థ వారు రూ.2.44 లక్షల వ్యయంతో విద్యార్థుల కోసం సైకిల్ స్టాండు ఏర్పాటు, టాయిలెట్లకు మరమ్మతులు చేయించారు. విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకోవడానికి ఆర్థిక సాయం అందించారు.
- ◆ శిల్పా చక్రపాణిరెడ్డి రూ.60వేలతో మరుగుదొడ్లు నిర్మించారు.
- ◆ పెండేకండి సుబ్రహ్మణ్యం రూ.లక్ష బ్యాంకులో నిల్వచేసి ఏటా ఉత్తమ విద్యార్థులకు వడ్డీ నిధులతో ప్రోత్సాహకాలు అందిస్తూ మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.
- ◆ ప్రవాసాంధ్రులు డా.గురురాజ రూ.10 లక్షలు ఖర్చుచేసి విద్యార్థుల కోసం కంప్యూటర్లు, వాటికోసం పైఅంతస్తు గదిని ఏర్పాటు చేశారు. రూ.30 వేల విలువైన గ్రంథాలయ పుస్తకాలు అందించారు.
- ◆ గడ్డం రామకృష్ణారెడ్డి 30 బల్లలు, పోచా బ్రహ్మానందరెడ్డి 14 బల్లలు విరాళంగా ఇచ్చారు.

పూర్వవిద్యార్థుల సహకారంతో

◆ జనార్దన్ శెట్టి, పూర్వ ప్రధానాచార్యులు



ప్రధానాచార్యులుగా బాధ్యతలు చేపట్టిన సమయంలో కళాశాల శిథిలావస్థలో ఉండేది. గదులు కూలడానికి సిద్ధంగా ఉండేవి. నిధుల కొరతతో విద్యార్థులు ఆరుబయట చదువుకొనేవారు. నాతోపాటు ఇదే కళాశాలలో చదువుకున్న తోటి మిత్రులందరికీ కళాశాల స్థితిగతులను వివరించా. వారంతా మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, తాగునీటి వసతి, బల్లలు, కంప్యూటర్లు వంటివన్నీ విద్యార్థులకు సమకూర్చాం. కార్పొరేటు కళాశాలలకు దీటుగా ఉండటంతో కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలకు పోటీ అధికమైంది. ప్రతిఒక్కరూ తాము చదువుకున్న కళాశాలకు ఎంతోకొంత సహకారం అందిస్తే రాబోయే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

దాతల విరాళాలతో పాఠశాల అభివృద్ధి

కోవెలకుంట్ల ప్రభుత్వ గాంధీ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు ఏర్పాటయ్యాయి. దాతలు అందించిన విరాళాలతో పాఠశాల అన్ని సౌకర్యాలతో ఆహ్లాదరకంగా మారింది. ఈ ఏడాది స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద పాఠశాల ఎంపికైంది. దాతలు అందించిన విరాళాలు ఇలా.

- ● పూర్వ ఉపాధ్యాయిని షాహిదా రూ.20వేల విలువైన బీరువా అందించారు.
- ● సింగరాయకొండ రోటరీక్లబ్ అధ్యక్షులు పాఠశాలకు రూ.30వేల విలువైన బల్లలు, కుర్చీలు.
- ● కోవెలకుంట్ల స్టేట్ బ్యాంకు అధికారులు రూ.20వేల విలువైన కంప్యూటర్, 3 పంకాలు.
- ● ఉపాధ్యాయిని లలితమ్మ రూ.7వేల విలువైన మైకు సెట్టు.
- ● పుష్పాల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌లు రెండునీటి డ్రమ్ములు
- ● వాసగిరి రత్నమ్మ సంఘం అధ్యక్షుడు లాయర్‌బాబు విద్యార్థులకు 130 సంచులు, రూ.10వేల ఖర్చుతో వాష్‌బేసిన్ ఏర్పాటు చేశారు.
- ● వాసగిరి అమర్‌నాథ్ 100 స్టీలు గ్లాసులు, కోవెలకుంట్ల వీరభద్ర శివ ఏటా బాలల దినోత్సవం సందర్భంగా విలువైన బహుమతుల పంపిణీ చేశారు.
- ● రోటరీ క్లబ్ మహిళా విభాగం పాఠశాలను హ్యాపీ స్కూల్‌గా ఎంపికచేసుకొని మొక్కలు నాటి పచ్చదనం కోసం కృషిచేసింది.
- ● మన కోవెలకుంట్ల సభ్యులు విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ.
- ● పాఠశాల ఉపాధ్యాయులు సుమారు రూ.18వేల నిధులతో పాఠశాలకు ఇనుప కటాంజనం ఏర్పాటు.
- ● యువ పారిశ్రామికవేత్త సుధీర్‌రెడ్డి విద్యార్థులకు క్రీడాపరికరాలు పంపిణీ చేశారు.



కోవెలకుంట్ల ప్రభుత్వ గాంధీ పాఠశాల

ఉత్తమ పాఠశాలగా ఎంపిక

- ఈశ్వరయ్య, ప్రధానోపాధ్యాయుడు



దాతలు అందించిన సహకారంతో పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటయ్యాయి. ఆహ్లాదకర వాతావరణంలో పచ్చదనం పరిశుభ్రత మధ్య విద్యార్థులు చదువుకుంటున్నారు. మన కోవెలకుంట్ల, రోటరీ ఇన్నర్‌విల్ క్లబ్ సభ్యులు పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు. ఈ ఏడాది పాఠశాల స్వచ్ఛభారత్ కింద ఎంపికైనట్లు ఉన్నతాధికారులు తెలిపారు. అందరి సహకారంతో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు రావడం హర్షణీయం.

శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే : శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెదేపా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బెలుం వెంకట సుబ్బారెడ్డి అన్నారు. కొలిమిగుండ్లలోని శ్మశాన వాటికను ఆర్డీ శివరామరావుతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక పోవటంతో మృతదేహాలను ఖననం చేసేందుకు గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా కొందరు ఆక్రమిస్తుండటం శోచనీయమన్నారు. అధికారులు సహకరించి అభివృద్ధికి అన్ని ఏర్పాట్లు చేయటంతో పాటు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్వేయర్ దేవరాజు, వీఆర్వో గూడుబాయి పాల్గొన్నారు.



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న తెదేపా నాయకుడు బెలుం వెంకట సుబ్బారెడ్డి

మీరాపురంలో ఉరుసు

మీరాపురం (బనగానపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని మీరాపురం గ్రామంలో శనివారం దస్తగిరిస్వామి ఉరుసు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేకంగా అలంకరించారు. దర్గాలో మతాలకు అతీతంగా ఫతేహాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

యాగంటిలో హుండీ లెక్కింపు

యాగంటి (బనగానపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆలయాధికారి ఆదిశేషనాయుడు ఆధ్వర్యంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తులు సమర్పించిన మూడునెలలకు సంబంధించిన హుండీని లెక్కించారు. రూ.12,20,755 ఆదాయం వచ్చింది. పర్యవేక్షణాధికారి రఘురాం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



లెక్కింపులో పాల్గొన్న ఆలయ సిబ్బంది

గుణాత్మక విద్యను అందించాలి

కానాల (సంజామల), న్యూస్‌టుడే : విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కానాల క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య ఆచారి అన్నారు. మండలంలోని కానాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ, సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాల బోధనను ప్రణాళికబద్ధంగా ఎలా వివరించాలి, పాఠ్య ప్రణాళికల నమూనా తయారీ వంటి అంశాలపై మండలంలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల స్థాయిని గుర్తించి ఉపాధ్యాయులు తమ బోధన తీరును మార్చుకుని వారి మనస్సుకు హత్తుకునేలా బోధించాలని, అప్పుడే 'డి' గ్రేడు విద్యార్థులూ మంచి మార్కులను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు హుసేన్ బాషా, విజయకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య ఆచారి

రైతుకు సేద్యం... కొంగలకు ఆహారం



రైతులు రబీ సాగుకు సమయత్తం అవుతున్నారు. అందులో భాగంగా వరి సాగుకు అవసరమైన నారుమళ్ల కోసం పొలాలను దున్నుతున్నారు. ఓవైపు దుక్కి దున్నుతుండగా మరో వైపు కొంగలు నేల నుంచి బయటపడిన పురుగులను తినేందుకు పరుగులు తీస్తున్నాయి. వందల సంఖ్యలో కొంగలతో పొలాల్లో సందడి నెలకొంది. - న్యూస్‌టుడే, సంజామల

నూతన సంవత్సర వేడుకలకు దూరం

అవుకు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న నిర్వహించనున్న వేడుకలకు మాజీ శాసన సభ్యుడు చల్లా రామకృష్ణారెడ్డి దూరంగా ఉంటున్నారు. ఈమేరకు ఆయన ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో అవుకులో అభిమానులకు అందుబాటులో ఉండడంలేదని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఆనందోత్సాహాలతో ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని, 2018లో అందరికీ మంచి జరగాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముందస్తుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే కేసులు

బనగానపల్లి గ్రామీణ, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణ, అవుకు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో అల్లర్లు చేస్తే కఠినచర్యలు తప్పవని నందివర్గం, కోవెలకుంట్ల, రేవనూరు, అవుకు ఎస్సైలు హనుమంతరెడ్డి, మధుసూదన్, మంజునాథ్, వెంకట్రామిరెడ్డిలు హెచ్చరించారు. శనివారం వారు మాట్లాడుతూ డిసెంబర్ 31న రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజామున 5 వరకు వాహనాల తనిఖీ ముమ్మరం చేస్తామని, తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేయడంతోపాటు వాహనాలు స్వాధీనం చేసుకుంటామన్నారు. మందుబాబుల ఆధార్ వివరాలను రవాణా శాఖకు జతచేస్తామన్నారు. బాణసంచా కాల్చడం వంటివి చేయవద్దని హితవు పలికారు. వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

డోన్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని అల్లుగుండు గ్రామంలో కర్నూలు మైక్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు రాజునాయక్ గ్రామస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వీటివల్ల వ్యాధులు ప్రబలవన్నారు. అనంతరం వివిధ వ్యాధులకు గురైన వారికి మందులను పంపిణీ చేశారు. సిబ్బంది శ్రీకాంత్, రవి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మెల్యే బుగ్గన రాక

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా డోన్ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్థానికంగా అందుబాటులో ఉంటున్నట్లు వైకాపా మండల కన్వీనర్ సీహెచ్ లక్ష్మిరెడ్డి ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు డోన్‌లో, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు బేతంచెర్ల గ్రామంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు.

ద్రోణాచలం.. సంచలనం

కొనసాగిన దోపిడీ, హత్య, ఆత్మహత్యలు ★ జాతీయ రహదారిలో ఆగని ప్రమాదాలు



డోన్ పరిధిలో జరిగిన ప్రమాదంలో తునాతునకలైన లారీ, చెల్లాచెదురుగా పడిన సిలిండర్లు



డోన్, న్యూస్‌టుడే : ఈ ఏడాది డోన్‌లో పోలీసుల తీరు కొంత మోదం.. మరికొంత ఖేదంగా మారింది. డోన్ పరిధిలో పలు నేరాలు తగ్గించినా కొన్ని దేశవ్యాప్తంగా సంచలనం రేపాయి. చోరీలు, రహదారి ప్రమాదాలు, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు వంటివి జరిగాయి. మట్కా మహమ్మారి డోన్‌లో బాగా పాతుకుపోయింది. పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. ఢాబాలనే బార్లుగా మార్చారు. గొలుసు దుకాణాలకు అడ్డుకట్ట పడటం లేదు. 2017 ప్రస్థానం నేటితో ముగియనున్న నేపథ్యంలో నేరాలు, తదితర వాటిపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.

★ ఇతర రాష్ట్రాల దొంగల ముఠా ద్రోణాచలం పరిధిలో భారీ దోపిడీకి పాల్పడింది. రూ. 5.5 కోట్ల చోరీతో ఒక్కసారిగా డోన్ పేరు 2017లో దేశవ్యాప్తంగా మారుమోగింది. అయితే ఈ కేసును ఛేదించడంలో డోన్ పోలీసులు ప్రత్యేక పాత్ర పోషించారు. నిందితుడిని పట్టుకోవడానికి రాజస్థాన్ రాష్ట్రానికి వెళ్లారు. అక్కడ దొంగ భీమ్‌సింగ్ పోలీసులపై కాల్పులు జరిపారు. దీంతో ఎస్సై శ్రీనివాసులు మరికొంతమంది సిబ్బంది ఎదురు కాల్పులు జరపడంతో భీమ్‌సింగ్ హతమయ్యారు. ఇలా దొంగతనం కేసుకు సంబంధించి సంచలన సంఘటనలతో డోన్‌వైపు దేశ ప్రజల దృష్టి పడింది.



వంచనతో హత్యకు గురైన రమిజాబీ

జాతీయ రహదారిలో ఆగని ప్రమాదాలు

డోన్ పరిధిలో జాతీయ రహదారి 42 కి.మీ మేర ఉంది. దీంతో ఈ రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రధానంగా మలుపుల ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. ఒకే నెలలో 8 మంది మృత్యువాతపడ్డారు. ఒక కూడలిలో నెలలో నలుగురు ప్రమాదాల్లో చనిపోయారు. కర్నూలు నుంచి డోన్‌లోకి వచ్చే మలుపు వద్ద జరిగిన గ్యాస్‌సిలిండర్ల లారీ, బస్సు ఢీకొన్న ప్రమాదం భయానకం. పోలీసులు ప్రమాదాలు తగ్గాయని చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో నెలకొన్న లోటుపాట్లతో ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి.

మహిళలపై వంచన..

మహిళలపై దాడులు తగ్గాయి. అయితే అదే సమయంలో యువతిని ప్రేమ పేరుతో మోసం చేసి దారుణంగా హత్య చేసిన పాతిపెట్టిన ఘటన సంచలనం కల్గించింది. డోన్ పట్టణానికి చెందిన రమిజాబి అనే వివాహిత తను రషీద్ అనే విద్యార్థి ప్రేమ పేరుతో వంచించారు. కొంత కాలం బాగానే ఉన్నా.. ఆమె గర్భిణి కావడంతో వదిలించుకోవాలని పథకం పన్ని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన మహిళా లోకాన్ని నివ్వెరపరిచింది.



రహదారి ప్రమాదంలో మృతి

పోలీసుల్లో అలజడి..

ఏడాది చివర్లో వరదరాజులు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పోలీసుల్లో అలజడి రేపింది. వేరుసెనగ కాయల బండితో జీవనం సాగించే అతను బండి పెట్టుకునే ప్రాంతంలో ఇతరులతో గొడవ కారణంగా పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ఎస్సై తనను కొట్టి అవమానించారని మరుసటి రోజు మనస్తాపంతో యాసిడ్ తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన పోలీసులను కలవరానికి గురిచేసింది.

నేటి తాగునీటి సరఫరా ప్రాంతాలు

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణ పరిధిలో ఆదివారం పాతపేట, కొండపేట, కొత్తపేట, చిగురుమాన్‌పేట, శ్రీనివాసనగర్, సుందర్‌సింగ్ కాలనీలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా చేయనున్నారు. తారకరామ నగర్‌లోని 18వ వార్డు ప్రాంతాల్లో, గాంధీనగర్, కేవీఎస్ కాలనీల్లో నీటిని సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

కూరగాయల ధరలు

(శనివారం నాటి ధరలు) కిలో రూపాయలలో..

డోన్: టమోటా: 08, మిర్చి: 30, ఉల్లి: 50, కాకర: 40, బెండ: 40, క్యాబేజి: 20, చిక్కుడు: 30, బీన్స్: 40, క్యారెట్: 40, వంకాయ: 16, ముల్లంగి: 30, బీట్రూట్: 40, సొర: 20, దోస: 30, బీర: 40, దొండ: 40, చౌకాయ: 40, క్యాలీఫ్లవర్: 20, బుడమ: 20, బంగాళదుంప: 20, ఆకుకూరల కట్ట: 03..

తెరపై ఈనాడు

డోన్: రాజా: ఎంసిఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **శ్రీరామా:** ఒక్క క్షణం, **రాఘవేంద్ర:** హలో, **శ్రీనివాస:** ఒక్కడు మిగిలాడు.

గ్యాస్ సమాచారం

డోన్: పట్టణంలో గ్యాస్ సిలిండర్ల కోసం ఈనెల 30 వరకు పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు ఆదివారం పంపిణీ చేస్తున్నట్లు భారత్‌గ్యాస్ పంపిణీదారుడు రాజా విజయ్‌కుమార్ తెలిపారు.

★ హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల కోసం ఈ నెల 30వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు ఆదివారం పంపిణీ చేస్తున్నట్లు పంపిణీదారుడు విశ్వమోహన్‌రెడ్డి తెలిపారు.

పల్లె కబుర్లు

నేరేడుచర్ల (ప్యాపిలి), న్యూస్‌టుడే: పొలం విషయంలో నెలకొన్న వివాదం దాయాదుల మధ్య ఘర్షణకు దారితీసినట్లు రాచర్ల ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. కురువ రామాంజనేయులు పొలం వీరి అన్న పొలం పక్కపక్కనే ఉన్నాయి. శనివారం పొలానికి వెళ్లిన రామాంజనేయులు, వదిన రామలక్ష్మీ రస్తా విషయంలో గొడవ పడ్డారని, వారు పరస్పరం ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

చిన్నమల్కాపురం (డోన్) : గ్రామంలో మనస్పర్థలతో గొడవ పడిన ఇరువర్గాల వారిపై శనివారం కేసులు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్ఐ రామసుబ్బయ్య తెలిపారు. గ్రామంలో ఓ వర్గానికి చెందిన రాజు ఫిర్యాదు మేరకు వెంకటరాముడు, కిట్టు, భాస్కర్‌లపై.. లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు మరోవర్గానికి చెందిన రాజుపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

డోన్ గ్రామీణ: చిన్నమల్కాపురం: గ్రామ పంచాయతీలోని రైతులకు ఎంపీఈఓలు యాంత్రీకరణపై శనివారం అవగాహన కల్పించారు. రైతులకు ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తుందని, ఇందులో స్ప్రేయర్లు, ట్రాక్టర్ పరికరాలు ఉంటాయన్నారు. అర్హులైన రైతులు వ్యవసాయాధికారిని సంప్రదించాలన్నారు.

ఉడుములపాడు: గ్రామ సమీపంలోని కాశిరెడ్డినాయన ఆశ్రమంలో శనివారం భక్తులు పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

శ్రీరంగనాథస్వామికి గోవు విరాళం

పెరవలి (మద్దికెర), న్యూస్‌టుడే : మండలంలోని పెరవలి శ్రీరంగనాథ స్వామికి భక్తులు గోపూజ నిమిత్తం గోవును విరాళంగా ఇచ్చారు. అనంతపురం జిల్లా వజ్రకరూరుకు చెందిన చిన్నరంగన్న కుటుంబ సభ్యులు శనివారం గ్రామానికి వచ్చి రూ.35 వేల విలువైన గోవును ఆలయ సిబ్బందికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బారిక అంజనయ్య తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న సెయింట్ ఆంద్రూస్ చర్చి సభ్యులు

అంధుల కాలనీలో దుస్తుల పంపిణీ

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పట్టణం సమీపంలోని అంధుల కాలనీలో గుంతకల్లుకు చెందిన ఆంద్రూస్ చర్చి పాస్టర్ కె.సంతోష్ ప్రసన్నరావు, సభ్యులు సంపత్‌లు అంధులకు దుస్తులు, దుప్పట్లు వంటి వాటిని శనివారం పంపిణీ చేశారు. ప్రతినెలా నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. కాలనీకి రక్షణగోడ నిర్మించాలని అంధుల కాలనీవాసులు చర్చి నిర్వాహకులను వేడుకున్నారు.

ఐక్యంగా పోరాడాలి

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : కురవలంతా ఐక్యంగా పోరాడాలని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటప్ప అన్నారు. సంఘం నూతన కాలమానిని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే కలసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలోని కురవలను ఐక్యంచేసే కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే సంవత్సరం అందరికీ మంచి జరగాలని కోరారు. నాయకులు గంగన్న, ప్రసాదు, రంగనాథ, పరమేష, పక్కీరప్ప, మల్లికార్జున, రవిమోహన్ తదితరులు పాల్గొన్నారు.



కురవ సంఘం కాలమానిని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు



కేక్ కోస్తున్న ఉపాధ్యాయులు

ముందస్తు వేడుకలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: శ్రీనివాస నగర్‌లోని సార్క్ పాఠశాలలో ముందస్తుగా శనివారం కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జె. చంద్రశేఖర్ కేక్ కోసి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి, 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు కృష్ణవేణి, ఎం.మహాలక్ష్మి, సుమలత, ఇ.శశికళ, కె.అనురాధ, ఎం. నాగలక్ష్మి, కె. జయలక్ష్మి పాల్గొన్నారు.

ముగిసిన భజన పోటీలు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ జిల్లా స్థాయి భజన పోటీలను నిర్వహించారు. వీటిలో కృష్ణగిరి మండలంలోని లక్కసాగరం గ్రామానికి చెందిన భజన బృందం మొదటి స్థానంలో నిలవగా గ్రామానికి చెందిన ఎస్‌బీ మనోహర్ రూ.10 వేల నగదు బహుమతి అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కడిమెట్ల బృందానికి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖరగౌడు రూ.6 వేల నగదు బహుమతి అందించారు. 3, 4, 5 స్థానాల్లో నిలిచిన బృందాలకు స్థానికులు బహుమతులను అందజేశారు.

చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోండి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: గ్రామ ప్రజలు ప్రతిఒక్కరు ప్రధాన మంత్రి చంద్రన్న బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి బొద్దుల రోజమ్మ, ఉపసర్పంచి రామేశ్వరమ్మ పేర్కొన్నారు. శనివారం బేతంచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెలుగు ఏపీఎం వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. హనుమాన్ నగర్‌కు చెందిన రామసుబ్బమ్మ, గోరీపేటకు చెందిన లక్ష్మీదేవి గతనెలలో అనారోగ్య కారణాలతో మరణించారు. వారు చంద్రన్న బీమా చేసుకోవడంతో మొదటి విడతగా రూ.5 వేలు, ప్రస్తుతం రూ.1.95 లక్షలు మంజూరు అయ్యాయని, మంజూరు పత్రాలను బాధిత కుటుంబ సభ్యులు అందజేస్తున్నట్లు వెలుగు ఏపీఎం వెంకటరామిరెడ్డి తెలిపారు. బీమా మిత్ర లక్ష్మీదేవి, సీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పత్రాలను అందిస్తున్న సర్పంచి రోజమ్మ, ఉపసర్పంచి రామేశ్వరమ్మ

డోన్

నేడు మండల స్థాయి అధికారులతో సమావేశం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమంపై ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం ఉంటుందని ఎంపీడీఓ మోహన్‌కుమార్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ తమ అభివృద్ధి నివేదికలు సమర్పించాలన్నారు. అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు హాజరు కావాలని కోరారు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి




కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

దైనందిని, కాలమానిల ఆవిష్కరణ

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ఎస్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో ఆ సంఘం 2018 కొత్త సంవత్సరం కాలమానిని, దైనందినలను మండల విద్యాధికారి ప్రభాకర్ చేతులమీదుగా శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.రమణ మాట్లాడుతూ దైనందినిలో పరిపాలనకు సంబంధించిన ఉత్తర్వుల వివరాలు ఉన్నాయని, అవి ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఎస్టీయూ జిల్లా, మండలశాఖ నాయకులు పి. మౌలాలి, ఇక్బాల్‌బాషా, సి. శ్రీనివాసులు, సుధాకర్‌గౌడ్, శివప్రసాద్, జానకిరాముడు, జి. మద్దిలేటి, పరమేష్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

* విజ్ఞాన్ పాఠశాలలో కరస్పాండెంట్ అక్బర్ పాషా అధ్యక్షతన నూతన సంవత్సరానికి సంబంధించిన కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిస్వామి, నాగరాజు, రంగన్న, ధర్మయ్య, మంజుల, రేవతి, జరీనా, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

జన్మభూమిని జయప్రదం చేయండి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి పురపాలక సంఘంలోని వార్డుల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు పురపాలక ఛైర్‌పర్సన్ కె.గాయత్రీదేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక పురపాలక కార్యాలయంలోని ఇ-సేవా భవనంలో కమిషనర్ ఎ.వి.రమేష్‌బాబు అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పురపాలక సంఘానికి సంబంధించి కొండపేటలో ఉన్న ట్యాంకుల చుట్టూ ప్రహరీ నిర్మించడం తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి పర్ఫార్మెన్స్ గ్రాంటు కింద రూ.221.71 లక్షలు మంజూరు కాగా వాటి పనులు చేపట్టడానికి ముందస్తు అనుమతి కోసం, ఆంధ్ర కార్పొరేషన్, ఎంఏఅండ్‌యూడీ, డిపార్ట్‌మెంట్, ఏపీ వారు రూ.53.90 లక్షలు.. సామూహిక మరుగుదొడ్డి నిర్మాణాలు వంటి నాలుగు అంశాలకు గాను మూడు అంశాలు కౌన్సిలర్ల ఆమోదం పొందాయి. భవన నిర్మాణ ప్లాన్ గీయడానికి, లైసెన్స్ ఫీజులు పొందడానికి కొత్తవారికి రూ.8వేలు, లైసెన్స్ రెన్యువల్‌కు రూ.6,500 నిర్ధారించినట్లు, ఏటా ఒకసారి రెన్యువల్ ఫీజులు 2018 అమలులోకి తెచ్చే విషయాన్ని కౌన్సిల్ ముందు ఉంచగా సభ్యులు వాయిదా వేశారు. పురపాలక ఉపాధ్యక్షుడు టీఈ కేశన్నగౌడ్, పురపాలక అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో పురపాలక ఛైర్‌పర్సన్ గాయత్రీదేవి, కమిషనర్ రమేష్‌బాబు


మాట్లాడుతున్న ఎస్సైలు తిరుపాల్, జీఎండీ బాషా

శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సైలు తిరుపాల్, జీఎండీ బాషా పేర్కొన్నారు. శనివారం బేతంచెర్ల పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడకల సందర్భంగా మద్యం తాగి ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ అల్లర్లకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, అంతకుమించి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దన్నారు. అల్లర్లు, గొడవలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి కేకలు వేస్తూ గ్రామంలో సంచరించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అందరికీ నూతన సంవత్సరంలో మంచి జరగాలని ఆకాంక్షించారు.

4జి సేవలు ప్రారంభం

డోన్ పట్టణం : ఎయిర్‌టెల్‌కు సంబంధించి స్థానిక కొత్తపేటలో ఏర్పాటు చేసిన 4జి సేవలను పురపాలక అధ్యక్షురాలు కె.గాయత్రీదేవి, తెదేపా పట్టణ అధ్యక్షుడు కె.ఫణిరాజ్‌లు శనివారం ప్రారంభించారు. నెట్‌వర్క్ సేవలు దినచర్యలో భాగమన్నారు. పంపిణీదారుడు కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

ప్యాపిలి, న్యూస్‌టుడే : ఉద్యోగంలో చేరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని అధిగమించి మంచి పేరు సాధించి పదవీ విరమణ చేయడం మంచి పరిణామమని విశ్రాంత సబ్‌రిజిస్ట్రార్ భాస్కర్‌రావు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన దావాగ్ని సీతారామయ్య సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు, విక్రయదారులు సీతారామయ్య అందించిన సేవలను కొనియాడారు. బీసీ విజయకుమార్, రాజా సుబ్బరాయుడు, నిచ్చెనమెట్ల శ్రీనివాసులు, మణికంఠ, బచ్చు నాగరాజు, సిబ్బంది కిశోర్, సంజీవ పాల్గొన్నారు.


సబ్‌రిజిస్ట్రార్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

పిల్లలకు అవగాహన కోసమే రంగుల దినోత్సవం

ప్యాపిలి, న్యూస్‌టుడే: విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించేందుకు కలర్స్‌డే నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రియదర్శిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్థసారథి తెలిపారు. శనివారం ఎల్లో డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పసుపు రంగు దుస్తులు వేయించడంతోపాటు పసుపు రంగు పండ్లు, తిండి పదార్థాల గురించి వివరించారు. విద్యార్థులు పసుపురంగు అట్టలతో చేసిన పలు ఆకారాలను ప్రదర్శించారు. ఆరటి, మామిడి పండ్లతో పాటు లడ్డూలు, పసుపు రంగు పూలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు నారాయణస్వామి, శశికళ, సుజాత, సనీత, భాగ్యలక్ష్మీ, మమత, వసంత, లత తదితరులు పాల్గొన్నారు.


రంగుల దుస్తుల్లో విద్యార్థులు



బడి వాహనం.. భద్రంగా చేర్చాలని..

చిన్నారులను పాఠశాలలకు తరలించే వాహనాలకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచిస్తారు. ఇందులో భాగంగా డోన్‌లో ఓ ప్రైవేటు వాహనం పాఠశాల విద్యార్థులను తరలించేందుకు కడ్డీలతో ఇలా ప్రత్యేకంగా భద్రత ఏర్పాట్లు చేసింది. ఇలా పాఠశాలల విద్యార్థులు వెళ్లే వాహనాలన్నింటికీ సరైన జాగ్రత్తలు పాటిస్తే విద్యార్థులను ప్రమాదాల నుంచి రక్షించవచ్చు.

- న్యూస్‌టుడే, డోన్ గ్రామీణ

సోమవారంలోగా రైతుల ఖాతాకు రుణమాఫీ మొత్తం

ప్యాపిలి, న్యూస్‌టుడే: మూడో విడత రుణమాఫీ మొత్తం జనవరి 2లోగా బ్యాంకుకు చేరుతుందని, ఈమేరకు రైతు సాధికారిక సంస్థ నుంచి సమాచారం అందినట్లు వ్యవసాయాధికారి అల్లీపీర తెలిపారు. రుణ ఉపశమన పత్రాలను, ఆధార్ వివరాలను బ్యాంకులకు సమర్పించిన రైతులకు సంబంధించి ఆయా బ్యాంకు అధికారులు వాటిని అంతర్జాలంలో నమోదు చేసి ఉన్నట్లయితే మూడో విడత రుణమాఫీ మొత్తం జమచేస్తున్నట్లు చెప్పారు. రోజుకు రూ.300 కోట్ల మేర సోమవారం వరకు మొత్తం బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 27 నుంచి ప్రారంభమైందని, జనవరి 2లోగా అన్ని ఖాతాలకు నగదు జమచేస్తున్నట్లు తెలిపారన్నారు. రైతులు సోమవారం తరువాత బ్యాంకులకు వెళ్లి స్పష్టత తీసుకోవాలన్నారు. అప్పటికీ రుణమాఫీ మొత్తం అందని పక్షంలో నేరుగా రైతుసాధికారిక సంస్థతో సంప్రదించాల్సి ఉంటుందని లేదా రుణ ఉపశమన పత్రంతో తమను సంప్రదించాల్సిందిగా సూచించారు.

కదం తొక్కిన ఎర్రదళం

డోన్, న్యూస్‌టుడే: డోన్ నియోజకవర్గ, పట్టణ మహాసభల సందర్భంగా సీపీఐ ఎర్రదళం శనివారం డోన్‌లో కదం తొక్కింది. స్థానిక పాలకేంద్రం నుంచి వందలాది మంది కార్యకర్తలతో పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండు, కంబాలపాడు వలయం, ఎస్‌బీఐ మీదుగా కొత్తబస్టాండు వరకు ర్యాలీ కొనసాగింది. పార్టీ జెండాలు, ఎర్రరంగు దుస్తులతో కదలివచ్చారు. ప్రజానాట్యమండలి కళాకారులు డప్పులు కొడుతూ చేసిన నృత్యాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. మహిళలు ఎర్రచీరలతో పార్టీ జెండాలు పట్టుకొని కదలారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నుంచి సీపీఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో సీపీఐ నాయకులు రామాంజనేయులు, రంగనాయుడు తదితరులు పాల్గొన్నారు.


పాతబస్టాండు ఆవరణలో ర్యాలీగా తరలివస్తున్న సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు


నృత్యాలు, డప్పులతో అలరించిన ప్రజానాట్యమండలి కళాకారులు

శిక్షణకు రైతులు

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయంలో 9 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి డోన్ డివిజన్ నుంచి ఆత్మసిబ్బంది, రైతులు శనివారం తరలివెళ్లారు. ఏడీఏ రాఘవరెడ్డి మాట్లాడుతూ గుంటూరులో సుభాష్ పాలేకర్ నిర్వహించే కార్యక్రమంలో రైతులకు ఎన్నో విషయాలు తెలియజేస్తాయన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించే పద్ధతులు, సేంద్రీయ విధానం వల్ల కలిగే లాభాలు వివరిస్తారన్నారు. రైతులు సేద్యంలో రాణించేందుకు కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.

విద్యాభివృద్ధికి తోడ్పాటు

బేతంచెర్ల న్యూస్‌టుడే: సరస్వతి శిశుమందిరాలు సంస్కృతి సంప్రదాయాలతో కూడిన విద్యను అందిస్తున్నాయని, అలాంటి పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని పాఠశాల ప్రధాన కార్యదర్శి మండ్ల మధుమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం బేతంచెర్ల గ్రామంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో తరగతిని నిర్మించేందుకు ఆదోని పట్టణానికి చెందిన విశ్రాంత (ఏఎస్‌టీడీ బీఎస్ఎన్ఎల్) అధికారి ఏవీ కల్యాణంశెట్టి రూ.1.50 లక్షల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిశుమందిరాలు సేవా భావంతో నడుస్తున్నాయన్నారు. ఈ సంస్థకు సహాయ సహకారాలు అందించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలనే దృఢసంకల్పంతోనే విరాళం అందజేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరింత సహాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సావిత్రమ్మ, పారిశ్రామికవేత్త గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


రూ.1.50 లక్షలు అందిస్తున్న దాత ఏవీ కల్యాణంశెట్టి

ఎమ్మిగనూరు

నిత్యావసర సరకులు ధరలు (కిలో..రూల్లో)

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : సోనామసూరి బియ్యం 34, పాతవి 42, తెల్లజొన్నలు 44, హైబ్రిడ్ జొన్నలు 25, ఎండు మిరపకాయలు 100, సజ్జలు 18, కొర్రబియ్యం 42, వేరుసెనగ నూనె (లీటరు) 115, చక్కెర 41, బెల్లం 52, ఉప్పారవ్వ 32, బాంబేరవ్వ 32, గోధుమపిండి 41, మైదాపిండి 40, పప్పులు 108, వేరుసెనగ విత్తనాలు 75, వెల్లుల్లి 60.

కూరగాయల ధరలు (కిలో..రూల్లో) (నిన్నటివి)

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : టమోటా 8, వంకాయ 14, బెండ 25, ఆలుగడ్డ 26, బీన్స్ 30, క్యారెట్ 30, దోసకాయ 30, బీర 45, బీట్రూట్ 35, దొండ 22, ఉల్లిగడ్డ 42, గోబీపువ్వు 50, పచ్చిమిరప 24, చౌకెకాయ 35.

ఇం'ధనం' తాగేస్తున్నాయ్...

- దూరం తక్కువ.. ఖర్చు ఎక్కువ
- చెత్త వాహనాల డీజిల్ వినియోగంలో అక్రమాలు
- రూ.లక్షల్లో దోపిడీ
- పురపాలక ఆదాయానికి గండి



షెడ్డులో ఆగిన ఆటోలు

పురపాలక సంఘాల్లో చెత్త తరలింపులో ఉపయోగించే వాహనాలకు ఇంధనం వినియోగంలో గోల్‌మాల్ జరుగుతోంది. కొందరు అధికారులు సొంత వాహనాలకు వాడుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. వాహనాల వీధుల్లో రాకపోకలు తక్కువే అయినా.. డీజిల్ మాత్రం భారీగా తాగుతున్నాయని చూపిస్తూ పురపాలక ఆదాయానికి గండి కొడుతున్నారు. ఎమ్మిగనూరు పురపాలకలో గతంలో కూపన్ల విధానం ఉండటంతో రూ.లక్షలు పక్కదారి పట్టిన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆదోని, ఎమ్మిగనూరు పురపాలక సంఘాల్లో వినియోగిస్తున్న డీజిల్ ఖర్చు, వాటి మధ్య తేడాపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులో..

ఎమ్మిగనూరు పట్టణ జనాభా 1.06 లక్షలు. 275 కిలోమీటర్ల మేర కాల్వలు, రహదారులు ఉన్నాయి. పట్టణ విస్తీర్ణం 14.50 చదరపు కిలోమీటర్లు. పురపాలకలో ఐదు ట్రాక్టర్లు, రెండు ఆటోలు, డోజర్, కాంపాక్టర్ ఉంది. ప్రతి వాహనం చెత్త తరలింపులో భాగంగా రోజుకు 30 కిలోమీటర్ల లోపే తిరుగుతాయి. ఒక్కో దానికి 30 లీటర్ల డీజిల్ పట్టిస్తారు. ఇది మూడు రోజులకు సరిపోతుందని అంచనా. అయితే సదరు అధికారులు తమ సొంత వాహనాలకు డీజిల్ వేయించుకొని రెండు రోజులకే అయిపోయిందని చూపిస్తూ అక్రమాలకు పాల్పడ్డారు. గతంలో ఇద్దరు అధికారులు ఇష్టారాజ్యంగా కూపన్లు ఇచ్చి డీజిల్ పేరుతో దోపిడీ చేశారు. ఏడాదికి కనీసం రూ.18 లక్షల నుంచి రూ.20 లక్షలు ఇంధనానికే ఖర్చు చేస్తుండటం గమనార్హం.

ఆదోనిలో....

ఆదోని పురపాలక సంఘంలో 2 లక్షల జనాభా ఉంది. పట్టణ విస్తీర్ణం 36 చదరపు కిలోమీటర్లు. పది ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ జరుగుతోంది. 205 మంది కార్మికులు పని చేస్తున్నారు. అద్దె వాహనాలు 10 వినియోగిస్తున్నారు. రోజుకు 70 టన్నులు పైగానే చెత్తను దూరపు ప్రాంతాలకు తరలిస్తున్నారు. పది వాహనాలకు ఏడాదికి రూ.10 లక్షలు ఇంధనం బిల్లు ఖర్చు అవుతుంది. ఫాగింగ్, ఇతర అవసరాలకు మరో రూ.3 లక్షల ఖర్చు చేస్తున్నారు.



ఎమ్మిగనూరు పురపాలక సంఘంలోని చెత్త తరలించేందుకు ఉన్న వాహనాలు

ఎంత తేడా...

ఆదోని, ఎమ్మిగనూరులో చెత్త సేకరణ వాహనాలకు వినియోగిస్తున్న డీజిల్ ఖర్చు ఏడాదికి గాను ఎంత తేడా ఉందో చూడండి. ఎమ్మిగనూరులో రూ.18 లక్షలు ఖర్చు చేస్తుండగా... ఆదోనిలో ఫాగింగ్, ఇంధనానికి రూ.13 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు ఉన్నాయి. ఈ లెక్కన ఎమ్మిగనూరులో డీజిల్ బిల్లుల తేడాపై పలు అనుమానాలకు దారి తీస్తుంది. దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెండు నెలల నుంచి కంప్యూటరు బిల్లు వేస్తున్నాం

– రఘునాథ్‌రెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

గతంలో బిల్లులు విషయంలో తేడాలు ఉన్నట్లు నాకు తెలియదు. అయితే తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి ట్రాక్టర్‌కు ప్రత్యేకంగా పుస్తకం పెట్టాం. రోజు 30 లీటర్లు వేయిస్తాం. పెట్రోల్ బంకులో కంప్యూటర్ బిల్లు వేయించి దానిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. రెండు నెలల నుంచి ఇంధనం బిల్లుల్లో ఎలాంటి అవకతవకలు లేవు. ప్రస్తుతం నెలకు రూ.60 వేల నుంచి రూ.80వేల వరకు ఖర్చు వస్తుంది. ఫాగింగ్ చేసిన నెలలో రూ.లక్షపైగానే అవుతుంది. వాహనాలకు డీజిల్ వేసే విధానం, ఇతర వాటిపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. ట్రాక్టర్ల మైలేజీ తనిఖీ చేస్తున్నా. అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటాం.

3న భక్త చింతామణి నాటక ప్రదర్శన

☛ *ఐదు రోజుల పాటు ఉచిత నాటక ప్రదర్శనలు*

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని బీవీ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 3న భక్త చింతామణి నాటక ప్రదర్శనను ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం రాత్రి తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో ఐదు రోజుల పాటు ఉచిత నాటక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. నాటక రంగంలో జాతీయ స్థాయిలో ప్రశంసలు, పురస్కారాలు అందుకున్న తెనాలికి చెందిన వెంకటేశ్వర రావు, కోటేశ్వరరావు, రోశిరెడ్డి, రంగారెడ్డిలచే ప్రదర్శనలు ఉంటాయన్నారు. రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజాము వరకు ఉంటాయని వెల్లడించారు. జిల్లాలోని కళాకారులు, ప్రజలు పాల్గొని ప్రదర్శనలు తిలకించాలని పిలుపునిచ్చారు.

తడిపొడి చెత్తపై ప్రదర్శన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : ఇంటింటికీ చెత్త సేకరణపై కళా బృందంతో శనివారం ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధులతో పాటు, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో కళాకారుడు రవి పాటల రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛఆంధ్రకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తడిపొడి చెత్తను వేరు వేరుగా ఉంచాలని సూచించారు. పరిసరాల శుభ్రతను పాటించాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

ఐరన్‌బండ (గోనెగండ్ల), న్యూస్‌టుడే : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఆవేశాలకు లోను కాకుండా సమానంగా స్వీకరించాలని తెదేపా నాయకుడు టి.ప్రభాకర్ నాయుడు తెలిపారు. మండలంలోని ఐరన్‌బండలో ఉరుసు సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రారంభించారు. పోటీలకు సుమారు 25 జట్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలుగు యువత నాయకులు చెప్పారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పించినట్లు వారు పేర్కొన్నారు. కొలిట్లయ్యనాయుడు, మాబుబాషా పాల్గొన్నారు.

కేంద్రాలతో ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో సేవా కేంద్రాన్ని ప్రారంభించామని ఎస్‌బీఐ మేనేజర్ ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని తితిదే కల్యాణ మండపం ఎదుట ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. మేనేజరు మాట్లాడుతూ బ్యాంకులో రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలు అందించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని ప్రతి కూడలిలో వీటిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు ఈ సేవా కేంద్రాల ద్వారా ఖాతాలు ప్రారంభించడం, నగదు జమ, విత్‌డ్రా వంటివి చేసుకోవచ్చునని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది అన్వర్, తదితరులు పాల్గొన్నారు.,

నియోజకవర్గ అధికారుల చరవాణి సంఖ్యలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే :
ఏసీబీ డీఎస్పీ : 94404 46178
ఎమ్మిగనూరు సీఐ : 91211 01146
పురపాలక కమిషనర్ : 98499 05861
ఎమ్మిగనూరు తహసీల్దారు : 98499 04177
ఎంపీడీవో : 97042 34607
వ్యవసాయ శాఖ ఏడీఏ : 88866 13944
విద్యుత్తు ఏడీఈ: 94408 13340
నీటి పారుదల శాఖ డీఈ : 98906 10409
పురపాలక డీఈ : 98499 06657
పంచాయతీ రాజ్‌డీఈ : 88861 11531
ఆర్అండ్‌బీ డీఈ : 94408 18399
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ : 91001 22590
ఎమ్మిగనూరు టౌన్ ఎస్సై : 91211 01147.

సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కల్గించే సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమాలు చేస్తామని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బసవరాజు అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు డీఏ, పీఆర్‌సీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండు చేశారు. ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్, పదోన్నతలపై స్పందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సమావేశంలో నాయకులు మోజెస్, ప్రసన్నరాజు, ఎల్లప్ప, ఆడివన్న, బాబయ్య, ఉరుకుందాచారి, రఫిక్, తిమ్మరాజు, యర్రన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరించిన నాయకులు

నీటి వృథా అరికట్టండి

నందవరం, న్యూస్‌టుడే : కనకవీడు గ్రామంలోని చర్చి సమీపంలో ఉన్న కుళాయిలకు బిరడాలు లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతున్నాయి. ప్రధాన వనరుల్లో ఒకటి నీరు. వీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కుళాయిలకు నీరు వదిలినప్పుడల్లా వృథాగా పోతూనే ఉన్నాయి. కొన్ని రోజుల నుంచి ఇదే పరిస్థితి. ఇకనైనా స్పందించి బిరడాలు ఏర్పాటు చేసి వృథా అరికట్టాల్సిన అవసరం ఉంది.



కుళాయిలకు బిరడాలు లేక వృథాగా పోతున్న నీరు



ఆయిల్‌ఫెడ్ కేంద్రం వద్ద నిల్వ ఉన్న కొనుగోలు చేసిన వేరుసెనగ దిగుబడులు

నిలిచిన వేరుసెనగ కొనుగోళ్లు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే : ఎమ్మిగనూరు మార్కెట్‌లో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో మద్దతు ధరతో నిర్వహిస్తున్న వేరుసెనగ కొనుగోళ్లు శనివారం మళ్లీ నిలిచిపోయాయి. గతంలో కొనుగోలు చేసిన బస్తాలు నిల్వ ఉండటంతో వాటిని రెండు రోజుల్లో గోదాముకు తరలించి మళ్లీ కొనుగోలు చేస్తామని సంబంధిత అధికారి తెలిపారు. తరచూ కొనుగోళ్లు నిలుపుదల చేస్తుండటంతో పాటు కొన్న దిగుబడులను సకాలంలో గోదాముకు తరలించకపోవడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకుండా కొనుగోళ్లు చేపట్టడం వల్ల ఈ సమస్యలు నెలకొంటున్నాయని రైతు సంఘాల నాయకులు ఆరోపించారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

ఎమ్మిగనూరు

తెరపై ఈనాడు


ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : మినీశివ : **ఎంసీఏ,** శివప్రియ : **ఒక్క క్షణం,** రాఘవేంద్ర : **2 కంట్రీస్,** అబ్బాస్ : **టెన్,** లక్ష్మణ్ : **ఖాకి,** శివ : **ప్రాజెక్టు జెడ్ (తెలుగు),** మినీశ్రీనివాస : **హలో,** శ్రీనివాస : **జవాన్.**

మాంసం ధరలు (కిలో..రూల్లో)

కోడి మాంసం (వెంకాబ్) : 150, మాంసం : 480, గుడ్లు డజన్ : 52.

సమస్యలతో తడ 'బడి'

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. అధికారులు వివిధ కార్యక్రమాల ద్వారా బడులను సందర్శిస్తున్నారు తప్ప సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 1400 మంది విద్యార్థులు చదువుతున్నారు. కనీస వసతులు లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గదుల కొరతతో చెట్ల కిందనే బోధన సాగిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన గదుల్లోనే ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విధులు కొనసాగిస్తున్నారు. చిన్నపాటి వర్షాలకే గదులు చిత్తడిగా మారుతున్నాయి. దీంతో చదువులు నిలిచిపోతున్నాయి. బడి వదిలిన తర్వాత ఆకతాయిలు ప్రవేశించి బెంచీలు, గదుల తలుపులు ధ్వంసం చేస్తున్నారు. రక్షణ కొరవడింది. పాఠశాలకు గదుల కొరత తీర్చాలని విద్యార్థి సంఘాల నాయకులు, పిల్లల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. అలాగే మండలంలో గోనెగండ్ల, కైరవాడి ఉన్నత పాఠశాలల్లో బాలికలకు సరిపడ మరుగుదొడ్లు లేవు. వేముగోడులో ఉన్నత పాఠశాల ఒక గదిలోనే కొనసాగుతుండటం గమనార్హం.





దెబ్బతిన్న తరగతి గదుల తలుపులు



శిథిలావస్థలో వ్యాయామ ఉపాధ్యాయుల గది



పెచ్చులూడి ప్రమాదకరంగా ఉన్న తరగతి గది పైకప్పు

- న్యూస్‌టుడే, గోనెగండ్ల

అల్లర్లకు పాల్పడితే చర్యలు

నందవరం, న్యూస్‌టుడే : నూతన ఏడాది వేడుకల సందర్భంగా గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసాద్ హెచ్చరించారు. శనివారం నందవరం పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించారు. డీఎస్పీ మాట్లాడుతూ నూతన ఏడాది వేడుకలను ప్రజలు తమ ఇంటి వద్దనే నిర్వహించుకోవాలని సూచించారు. యువత మద్యం తాగి రోడ్లపైకి వచ్చి అల్లర్లు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం దస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రసాద్, ఎస్సై జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ

నూతన ఏడాది వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే : మండలంలో డిసెంబరు 31వ తేదీ రాత్రి మద్యం తాగి అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కృష్ణమూర్తి హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాహనాలు నడుపుతూ మద్యం తాగి పట్టుబడితే వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రజలను కోరారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : నూతన ఏడాది వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని పట్టణ ఎస్సై హరిప్రసాద్ హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో ఆదివారం రాత్రి 9 గంటల నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవన్నారు.

ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే : డిసెంబరు 31 సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపినా, తాగి గొడవలకు దిగినా కేసులు నమోదు చేస్తామని సీఐ ప్రసాద్ అన్నారు. పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

మద్యం దుకాణాలు మూసివేయాలి


ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే : డిసెంబరు 31 పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాలను మూసివేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాజు, పీడీఎస్‌యూ కార్య నిర్వాహక కార్యదర్శి మహేంద్ర డిమాండు చేశారు. దుకాణాలు మూసివేయాలని కోరుతూ శనివారం స్థానిక సోమప్ప కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా వచ్చే నూతన ఏడాది వేడుకల సందర్భంగా యువత అతిగా మద్యం తాగి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగా స్పందించి ఆదివారం రోజున దుకాణాలను మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్రి, నీలకంఠ, సూరి, శ్రీకాంత్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో మద్యం జోరు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే : ఉప విభాగంలో గ్రామాల్లో గొలుసు దుకాణాల ద్వారా మద్యం అమ్మకాలు చాప కింద నీరులా పెరిగిపోయినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. అబ్కారీ శాఖ అధికారులు గొలుసు దుకాణాల నియంత్రణకు అడపాదడపా దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో తగ్గడం లేదు. గ్రామంలో ఇద్దరు ముగ్గురు గొలుసు దుకాణాల ద్వారా గుట్టుగా మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. సరిహద్దు గ్రామాల్లో కర్ణాటక మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు దుకాణదారులు గొలుసు దుకాణాలకు మద్యం విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. వీటిపై పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంగన్న

ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎమ్మిగనూరుకు చెందిన గొల్ల రంగన్న ఎంపికయ్యారు. శనివారం గుంటూరులోని 47వ రాష్ట్ర మహా సభల్లో రంగన్నను జాతీయ కార్యవర్గం ఎంపిక చేసింది. ఆయన ఎంపికపట్ల స్థానిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



రంగన్న

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : ప్రైవేటు, కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ సర్కారు విద్యను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని ఎన్ఎస్‌యూఐ తాలుకా నాయకులు మౌనేశ్వర రెడ్డి ఆరోపించారు. స్థానిక బీసీ వసతి గృహాన్ని శనివారం ఆ సంఘం నాయకులు సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలని డిమాండు చేశారు. అలాగే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే సాకుతో వసతిగృహాలను, పాఠశాలలను మూసివేయడం తగదన్నారు. బడులు, వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఉసేని తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ సాధనకు చలో దిల్లీ

చిన్నమర్రివీడు (గోనెగండ్ల), న్యూస్‌టుడే : వాల్మీకి, బోయల ఎస్టీ సాధన కోసం త్వరలో చలో దిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్ అన్నారు. మండలంలోని చిన్నమర్రివీడులో శనివారం వాల్మీకి సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో వాల్మీకుల ఎస్టీ బిల్లును ఆమోదించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం వాల్మీకి సంఘం నాయకులు కొండయ్య, లక్ష్మన్న, రంగన్న, రంగస్వామి, రామ్‌గోపాల్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిని పురస్కరించుకొని శనివారం స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ తాలుకా కార్యదర్శి వీరేంద్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు తదితర సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటం చేస్తోందన్నారు. ప్రస్తుతం సర్కారు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలతో పేద విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో సూరి, మహేష్, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల , న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూటీఎఫ్ జిల్లా నాయకుడు నవీన్‌పాటి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ నాయకులు నరేంద్రగౌడు నరసింహుడు, జక్రియా, వసంతరాజ్, సురేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు జూనియర్ కళాశాల వద్ద జెండావిష్కరణ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వైభవంగా దస్తగిరి స్వామి ఉరుసు

నందవరం, న్యూస్‌టుడే : నందవరంలో వెలసిన దస్తగిరి స్వామి ఉరుసు శనివారం గ్రామస్థులు వైభవంగా జరుపుకొన్నారు. ఉరుసు సందర్భంగా నిర్వాహకులు దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు, ప్రార్థనలు నిర్వహించారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

- కనకవీడులో గ్రామంలోని దస్తగిరి స్వామి ఉరుసు శనివారం కనులపండువగా జరిగింది. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు ధరణీధర్ రెడ్డి స్వామిని దర్శించుకున్నారు.

రాళ్లదొడ్డి (ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : మండల పరిధిలోని రాళ్లదొడ్డి గ్రామంలో దస్తగిరయ్య ఉరుసు శనివారం ఘనంగా జరిగింది. గ్రామస్థులు దర్గాకు చేరుకొని మొక్కులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బంధువుల రాకతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



నందవరంలోని దర్గా వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

కోడుమూరు

కూరగాయల ధరలు

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: (కిలో రూ.లలో) టమోట 5, ఉల్లి 40, ఆలు 20, వంకాయలు 20, కాకర 30, బెండకాయలు 30, చిక్కుడు 40, ముల్లంగిగడ్డ 30, చౌళెకాయలు 40, బీరకాయలు 30, బీట్ రూట్ 30, క్యారెట్ 50, క్యాబేజి 30, మునక్కాయలు 200, కాలీఫ్లవర్ 40, పచ్చిమిర్చి 30, క్యాప్సికం 40, దోసకాయలు 50, దొండకాయలు 40



గ్రీటింగ్స్‌కు 'టాటా'.. జనం సెల్‌'బాట'

● ఆదరణకు నోచుకోని గ్రీటింగ్ కార్డ్సు ● వెలవెలబోతున్న బహుమతుల దుకాణాలు

● సమాజంలో మార్పు వస్తోందని పెద్దల ఆవేదన ● వినూత్నంగా శుభాకాంక్షలు తెలుపుతున్న యువత

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఒకప్పుడు నూతన సంవత్సర వేడుకలు అంటే చాలు వినూత్నమైన గ్రీటింగ్ కార్డ్సును కొనుగోలు చేసేందుకు అప్పటి యువకులు పోటీపడ్డారు. నేటి యాంత్రీకరణ వ్యవస్థలో సమయం లేదంటూ కేవలం వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలతో శుభాకాంక్షలు తెలుపుకుంటున్నా..యువకుల మధ్య స్నేహం నిలువడం లేదని పెద్దలు ఆందోళన చెందుతున్నారు. స్నేహితులు వంద సంఖ్యలో ఉన్నా రని వారందరికీ గ్రీటింగ్ కార్డ్సు ఇచ్చేందుకు సమయం దొరకదని సామాజిక మాధ్యమాలను ఉపయోగిస్తున్నామనే యువకుల ఆలోచన ధోరణిపై ప్రత్యేక కథనం..



శుభాకాంక్షలు తెలుపుకొనేందుకు ఉపయోగించే వివిధ రకాల పత్రాలు

స్నేహంబంధం చాలా గొప్పది

ఒకప్పుడు గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలల్లో కొందరు స్నేహితులు ఉన్నారు. ఒకరికి ఒకరు ప్రాణంగా స్త్రీ, పురుషులు జీవించారు. పండుగలకు, వేడుకలకు వినూత్నంగా శుభాకాంక్షల కార్డులను పంచుకునేవారు. ఒక స్నేహితుడు ఇచ్చిన గ్రీటింగ్ కార్డును కొన్ని సంవత్సరాలు పదిలం చేసుకుని ఉంచుకునే వారు.

గతంలో తమ ఆప్తులకు శుభాకాంక్షలు తెలిపేందుకు గ్రీటింగ్స్ కొనుగోలు చేసి తపాల ద్వారా తమ వారికి పంపేవారు. దీంతో అప్పట్లో తపాలా పెట్టెలు నిండిపోయి గుట్ట గుట్టలుగా గ్రీటింగ్స్ పేరుకు పోయిన సందర్భాలున్నాయి. వీటిని బట్వాడా చేసేందుకు వారం, పది రోజులు పట్టేది. నేడు పరిస్థితులు మారడంతోపాటు టెక్నాలజీ పెరిగిపోయి సెల్‌లు అందరికీ అందుబాటులో రావడంతో అంతర్జాలం అరచేతిలోకి చేరింది. దీంతో నేటి సమాజంలో వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలతో తక్కువ సమయంలో వేల మందికి శుభాకాంక్షలు తెలిపేందుకు వీలుంటుందని నేటి యువతరం భావిస్తున్నారు. ఏదేమైనా సమాజంలో అందరి మధ్య బేధబావం పెరుగుతుందని కొందరు స్నేహ బంధ విశ్లేషకులు తెలుపుతున్నారు.

వ్యాపారం సరిగా లేదు



– మక్బుల్ బాషా, బహుమతుల షాపు యజమాని

కొన్ని సంవత్సరాల కిందట నూతన ఏడాది, తదితర ప్రత్యేక దినాలలో గ్రీటింగ్, బహుమతులకు వ్యాపారం అధికంగా ఉండేది. సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ షాపింగ్‌లు అధికమవడంతో వ్యాపారం సరిగా లేదు.



రద్దీలేక వెలవెలబోతున్న దుకాణాలు

వినూత్నంగా శుభాకాంక్షలు

– సోమేష్, ఆర్‌యూ పీజీ విద్యార్థి



వినూత్నంగా మిత్రులకు, బంధువులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ రకాల చిత్రాలను వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా పంపుతూ మా ఆనందాన్ని పంచుకుంటున్నాం. గ్రీటింగ్స్‌లో ఆ సౌకర్యం ఉండదు. మారుతున్న కాలంతో పాటు మారాలి అని మా ఆలోచన.

ఉద్యోగ రీత్యా ఇబ్బంది

– శివచరణ్, ఉద్యోగి



నేను కర్నూలు పట్టణ వాసిని. కానీ ఉద్యోగ రీత్యా చెన్నైలో ఉద్యోగం చేస్తున్నాను. ఇలాంటి సమయాల్లో గ్రీటింగ్ కార్డ్సుతో శుభాకాంక్షలు తెలిపేందుకు వీలుపడదు. అందుకే వాట్సాప్, ఫేస్‌బుక్‌ల ద్వారా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరితో అందుబాటులో ఉంటున్నాను.

బంధాల్లో మార్పు వచ్చింది

– నాగభూషణం, ఎస్బీఐ కాలనీవాసి



మా కాలంలో ప్రతి స్నేహితుడిని గుర్తు పెట్టుకుని పోస్టు కార్డులు లేదా నేరుగా కలసి నూతన సంవత్సరం తదితర వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపే వారం. ప్రస్తుతం యువత స్నేహాన్ని వాట్సాప్‌లకు పరిమితం చేస్తున్నారు. మార్పు మంచిదే అయినా స్నేహంలో విలువలు, గౌరవాలు తగ్గుతున్నాయి.



అవగాహన కల్పిస్తున్న డా.సిరిగిరెడ్డి జయారెడ్డి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

దిన్నెదేవరపాడు(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రముఖ సైకాలజిస్టు డా.సిరిగిరెడ్డి జయారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దిన్నెదేవరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠాల పఠనంలో సమస్యలపై ఆయన అవగాహన కల్పించారు. జయారెడ్డి మాట్లాడుతూ పరీక్షలంటే భయం వద్దని సూచించి పలు చిట్కాలను ఉపాధ్యాయులు, విద్యార్థులకు బోధించారు. ప్రధానోపాధ్యాయుడు కె.చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో సైకాలజిస్టు డా.సిరిగిరెడ్డి జయారెడ్డికి శాలువాతో పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, కె.రమాదేవి, శ్రీనివాసులు, ఎల్లప్ప, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రాసం పెంపకంతో రైతులకు ఆదాయం


రేమట(కోడుమూరు గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రాసం పెంపకంతో రైతులకు ఎంతో లాభాలు వస్తాయని ఉల్చాల పశు వైద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలం లోని రేమట గ్రామం లోని రైతు జయన్న పొలంలో కోయంబత్తూరు ఐదో రకం గడ్డి పిలకలను వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పథకం కింద గడ్డిని రైతు వేస్తున్నట్లు చెప్పారు. ఎకర పొలానికి గుత్త కింద ఏడాదికి రూ.30వేలు ఇస్తుందన్నారు. బహువార్షిక గడ్డిసాగుచేయడంతో రెండేళ్లకు కలిపి మొత్తం రూ.69,200లు వస్తుందన్నారు. పంట చేతికొచ్చాక రైతు కిలో గడ్డిని రూ.1 చొప్పున గ్రామంలోని పాడి రైతులకు అమ్ముకోవచ్చునని వివ రించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వాసు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



గడ్డి పిలకలు నాటిస్తున్న పశువైద్యాధికారి

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి మృతి

కృష్ణదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణదొడ్డి గ్రామం వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో రంగన్న(27) అక్కడికక్కడే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కృష్ణదొడ్డి గ్రామం నుంచి శుక్రవారం ఉదయం రంగన్న తన మిత్రుడు తిప్పన్నతో కలిసి ద్విచక్ర వాహనంపై మద్దిలేటి స్వామిని సందర్శించేందుకు బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో కోడుమూరు మండలం మెరుగుదొడ్డి మలుపు వద్ద వాహనం అదుపు తప్పి ఇద్దరూ కింది పడిపోయారు. వెనుక కూర్చున్న రంగన్న తలకు గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందారు. తిప్పన్న సమీపంలోని బంధువులకు చరవాణిద్వారా సమాచారం అందించడంతో వారు చేరుకుని మెరుగైన చికిత్సకోసం తిప్పన్నను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఊహించని సంఘటనతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగారు. మృతుడికి భార్య జయలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.



రంగన్న(పాతచిత్రం)

సీపీఎస్ విధానం వెంటనే రద్దు చేయాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛను విధానం ప్రవేశపెట్టాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణయ్య తెలిపారు. స్థానిక ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తుండగా, ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహించడం నిరాశకు గురిచేసిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా శివరాముడు, అధ్యక్షుడిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా సుంకన్న, ప్రధాన కార్యదర్శిగా గోవింద్, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మధుబాబు, మహిళా కార్యదర్శిగా ఇ. దుర్గమ్మ, సాధారణ కార్యవర్గ సభ్యులుగా తిమ్మారెడ్డి, మేనకాదేవి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగస్వామి, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ర'క్షణం' ఆపేనా

వెంకాయపల్లె(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని వెంకాయపల్లె గ్రామం నుంచి ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే రహదారిలోని వంతెన ఇది. ఇప్పటికే రక్షణ గోడ కొంత కూలిపోయింది. ఏదైనా ప్రమాదవశాత్తూ వాహనం ఢీకొంటే కొంతైనా అదుపు చేయగలదా..? అని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పెద్దదిగా పరిణామం చెందక ముందే అధికారులు మేల్కొని మరమ్మతులు చేపడితే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.





వంతెనపై ఉన్న రక్షణ గోడ కూలి ప్రమాదంగా ఇలా..

కోడుమూరు

ప్రశాంతంగా డీఏడ్ పరీక్షలు

కోడుమూరు గ్రామీణ: కోడుమూరు బాలికోన్నత పాఠశాల నిర్వహిస్తున్న డీఎడ్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. మండలం లోని ఠాగూర్, సత్యం, రాఘవరాం పాఠశాలలకు చెందిన విద్యార్థులు కేంద్రంలో పరీక్షలు రాస్తున్నారు. రెగ్యులర్ విద్యార్థులు 200మందికి గానూ అందరూ హాజరైనట్లు, సప్లి మెంటరీ విద్యార్థులు తొమ్మిది మందికి గానూ ఏడుగురు గైర్హాజరైనట్లు పరీక్ష ముఖ్య కార్యనిర్వహణాధికారి కనకమ్మ తెలిపారు.

వలసల నివారణకు ఉపాధి పనులు

లద్దగిరి(కోడుమూరు గ్రామీణ): వలసలు వెళ్లకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరికీ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తున్నట్లు పథకం ఏపీవో గౌరీబాయ్ శనివారం తెలిపారు. లద్ద గిరి మజరా గ్రామం అల్లినగరం, వర్కూరు, కల్లపరిలో పనులు మొదలైనట్లు చెప్పారు. పొలాల్లో నీటికుంటలు, పంట కుంటల పనులు చేయిస్తున్నట్లు చెప్పారు. కూలీలు ప్రతి ఒక్కరూ పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



అధ్వానంగా ఉన్న పరిసరాలు

రామాలయం వీధిలో 'చెత్త'



నందనపల్లె(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని నందన పల్లె పంచాయతీలోని భూపాల్ నగర్ రామాలయం వీధిలో చెత్తతో రహదారి అధ్వానంగా తయా రైంది. దాదాపు 15రోజులుగా ఈ సమస్య ఉంది. రాత్రివేళ దోమల బెడద ఎక్కువగా ఉంది. ఎన్నిసార్లు సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించ లేదు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉందని, చిన్నారులు అనారోగ్యం బారిన పడకుండా సమస్యపై అధి కారులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

జనవరి నుంచి జన్మభూమి -మాఊరు


గూడూరు, న్యూస్‌టుడే: పట్టణంలో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి ప్రారంభమ వుతుందని కమిషనర్ నయీం అహ్మద్ తెలిపారు. 2న ఒకటో వార్డు ఎస్సీ సామాజిక భవనం, 2వ వార్డు ఎంపీపీ పాఠశాలలోనూ 3వతేదీన ఉదయం, 13వ వార్డులోని ఏబీఎం ప్రాథమిక పాఠశాల, 4వతేదీన జెబీ ప్రాథమిక పాఠశాల, ఐదో వార్డు, 5వతేదీన పాత రాఘవేంద్ర పాఠ శాల మైదానం, ఏడో వార్డు, 6వతేదీన సింగనిగేరి సామా జిక భవనం, తొమ్మిదో వార్డు, 8వతేదీన వీరభద్రస్వామి సామాజిక భవనం, 11వ వార్డు, 9వ తేదీన అంబా భవానీ సామాజిక భవనం, 17వ వార్డు, 10వ తేదీన సంజీవయ్య నగర్ కాలనీలోని స్పెషల్ గాంధీ ప్రాథమిక పాఠశాల, 16వ వార్డు, 11వ తేదీన కొత్త బస్టాండు సమీపంలోని జ్యోతి ఉన్నత పాఠశాల, 18,19వవార్డులు, 14,20వార్డుల్లోనూ గ్రామసభలు ఉంటాయని తెలిపారు.

కోడుమూరులో..

కోడుమూరు: మండలంలో ఈ నెల 2వతేదీ నుంచి 11 వతేదీ వరకు 'జన్మభూమి-మన ఊరు' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆదెయ్య తెలిపారు. మండల స్థాయి అధికారులంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. 2న అనుగొండ, ఎర్రదొడ్డి, 3న అమడగుంట్ల, వెంకటగిరి, 4న లద్దగిరి, 5న గోరంట్ల 6న క్రిష్ణాపురం, ముడుమలగుర్తి, 8న ప్యాలకుర్తి, కల్లపరి, 10న వర్కూరు, పులకుర్తి, 11న కోడుమూరు గ్రామాల్లో 'జన్మభూమి-మన ఊరు' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వేగవంతం.. పంచాయతీ భవన నిర్మాణం

గూడూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీ ఏర్పడిన ఏడేళ్లకు పక్కా భవనం సిద్ధమవుతోంది. వందలాది జనాభా గల ఈ పట్టణ పరిధిలో ప్రజలకు విస్తృతంగా సేవలందించేందుకు చక్కటి పాలనా వాతావరణం గల కార్యాలయం అవసరం. రాష్ట్ర ప్రభుత్వం ఇది గుర్తించి రూ.1.4కోట్ల నిధులు విడుదల చేసింది. భవన నిర్మాణానికి నిధులున్నా స్థల సమస్య కొద్ది కాలం పాటు కొలిక్కి రాలేదు. అయితే పట్టణ అభివృద్ధి కాంక్షించిన దాతలు ముందుకు వచ్చి స్థలం కేటాయించగడంతో పాలక వర్గం సమావేశమై అప్పటి మేజర్ పంచాయతీ కార్యాలయం ఆధునికీకరించి నూతన భవనం నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం మేజర్ పంచాయతీ కార్యాలయాన్నే ఆధునికీకరించి అక్కడే విధులు నిర్వహిస్తున్నారు. కర్నూలు ప్రధాన రహదారి పక్కనే నూతన భవన నిర్మాణం వేగంగా సాగుతోంది. బేసి మట్టం పనులు పూర్తి చేసుకొని గోడలకు పిల్లర్లు నిర్మిస్తున్నారు. నిర్మాణం పూర్తయితే కార్యాలయం ఏర్పడి పట్టణానికి నూతన శోభ సంతరించు కునే అవకాశం ఉంది. కార్యాలయం పరిసరాల్లో వ్యాపార, నివాస కట్టడాలు వెలిసి పట్టణం విస్తరణ జరుగుతోందని స్థానికులు భావిస్తున్నారు.



నిర్మాణంలో ఉన్న నగర పంచాయతీ నూతన భవనం

ఏపీ కాలమానిని ఆవిష్కరణ

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు మండల ఎస్టీయూ నూతన సంవత్సర కాలమానిని కోడుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస యాదవ్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్, విక్టర్, ఆర్థిక కార్యదర్శి మహేష్, ఉపాధ్యాయులు శాంత మూర్తి నాయుడు, ఇస్మాయిల్, బ్రహ్మయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు



దుప్పట్లు పంపిణీ చేస్తున్న విద్యార్థినులు

బాలురకు దుప్పట్ల పంపిణీ

బి.తాండ్రపాడు(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని బి.తాండ్రపాడు గ్రామంలో విజ్ఞాన పీఠం అరక్షిత శిశుమందిరంలోని విద్యార్థులకు అబ్బాస్‌నగర్ రవీంద్ర పాఠశాల పదో తరగతి విద్యార్థులు దుప్పట్లు, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్ర పాఠ శాల విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సేవచేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. దాదాపు 93మంది చిన్నారులకు దుప్పట్లు వితరణ చేసినట్లు ప్రిన్సిపల్ మమతామోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, బాలకృష్ణ, నవీన్, రవీంద్ర, పుష్పలత విద్యార్థులు, శిశు మందిరం నిర్వాహకులు రంగస్వామి, శాంతన్న తదిత రులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి శిక్షణ కేంద్రం మూత

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని జిల్లా శిక్షణా కేంద్రం వచ్చే నెల 1వ తేదీ నుంచి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలోని రీజనల్ ట్రైనింగ్ కేంద్రంలో విలీనమవుతుంది.



జిల్లా శిక్షణ కేంద్రం

అనంతపురం, కడప, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లా కలెక్టరేట్లలోని జిల్లా శిక్షణా కేంద్రాలన్నీ శ్రీకాళహస్తిలో విలీనమవుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ డైరెక్టర్ జనరల్ ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు పోలవరంలోని రీజనల్ శిక్షణా కేంద్రంలో కలుస్తాయి. విజయనగరం, కృష్ణా జిల్లాల కేంద్రాలు విశాఖపట్నంలో విలీనమవుతున్నాయి. జిల్లాస్థాయి శిక్షణా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఆయా రీజనల్ కేంద్రాలకు బదిలీ అవుతారు. కలెక్టర్‌లోని శిక్షణ కేంద్రం శ్రీకాళహస్తిలో విలీనం కావడంపై పలువురు అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలల్లో 2 వేల మందికిపైగా ఉద్యోగులకు పాలనాపరమైన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇక నుంచి ఈ అవకాశం లేకుండా పోతుంది.

మైదానంలో ఆటలతో ఆరోగ్యం

గార్గేయపురం(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులు మైదానంలో ఎక్కువ సమయం గడిపితే ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మండలంలోని గార్గేయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో రాణించి పాఠశాలకు ఖ్యాతి తేవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు రామశేషయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన మాటకు తగినట్లుగా కూలీలను పెట్టి ఐజీ మైదానమంతా శుభ్రం చేయించారని తెలిపారు. ముళ్ల కంపలు, పెద్ద రాళ్లు, గాజు వడకలు, మందు బాటిళ్లు, మందు బాబుల ఆగడాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్సై గిరిబాబు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న ఐజీ షేక్ మహమ్మద్ఇక్బాల్

సమస్యలు నివేదించండి

గూడూరు: మండల వ్యాప్తంగా సాధికార మిత్రలకు కేటాయించిన 35ఇళ్లపై పకడ్బందీ సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని వెలుగు ఏపీఎం శ్రీనివాస గౌడ్ పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా వెలుగు కార్యాలయంలో ఇస్తున్న శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1100 సంఖ్య చరవాణికి ఫోను చేసి సమస్య విన్నవించుకోవచ్చన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

గ్రామీణ బ్యాంకుల అభివృద్ధే లక్ష్యం

సి.బెళగల్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. సి.బెళగల్‌లో నూతన బ్యాంకు శాఖను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018, మార్చి 18వతేదీ నాటికి 560 శాఖల ద్వారా లావాదేవీలు చేపడతామన్నారు. తమ బ్యాంకు సిండికేట్ బ్యాంకు ఆజమాయిషీలో కొనసాగుతోందన్నారు. వ్యవవసాయ అనుబంధ రంగానికి దాదాపు రూ.8100కోట్ల రుణాలు ఇచ్చామని పేర్కొన్నారు. రూ.2లక్షల మేర పంట రుణాలు ఎలాంటి తనిఖీ లేకుండా ఇస్తున్నట్లు తెలిపారు. 2018 మార్చిలోగా 50 ఏటీఎంలు ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాల్లో 980మంది బిజినెస్ కరస్పాండెంట్లను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ప్రాంతీయ అధికారి రామసుబ్బారావు, రమణమూర్తి, గోవిందరెడ్డి, గోపాల్‌రెడ్డి, పాండురంగన్న పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థి ప్రతిభ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఇటీవల నంద్యాలలో నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి ఆశాజ్యోతి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డిజిటల్ టెక్నాలజీ అంశంపై 8వతరగతికి చెందిన పి.చైత్రకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

గూడూరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలో శనివారం యూటీఎఫ్ దైనందిని, కాలమానిని నగర పంచాయతీ ఛైర్ పర్సన్ ఇందిర సుభాషిణి, ఎంఈవో సునీలమ్మ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మారెప్ప, హనుమంతు, ఉపాధ్యాయినులు విశ్రాంతమ్మ, కేశన్న, సుంకన్న, జయపాల్, తిమ్మన్న పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దైనందిని ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తన వంతు సాయంచేస్తానని పేర్కొన్నారు

చంద్రన్న బీమా కుటుంబానికి ఆసరా

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చంద్రన్న బీమా కుటుంబానికి ఎంతో అసరాగా ఉంటుందని వెలుగు ఏపీఎం వీరన్న శనివారం తెలిపారు. స్థానిక కొత్త బస్టాండులో శుక్రవారం రాత్రి బస్సు ఢీకొన్న ప్రమాదంలో కోడుమూరుకు చెందిన శంకరమ్మ అనే మహిళ మృతిచెందిన విషయం విదితమే. మృతురాలి ఇంటికి చేరుకున్న ఏపీఎం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలు శంకరమ్మ గతేడాది చంద్రన్న బీమా చేయడంతో రూ.5లక్షలు మంజూరైందని బాధిత కుటుంబసభ్యులకు చెప్పారు. ఈ మేరకు అత్యవసర ఖర్చుల కింద రూ.5వేల నగదును మృతురాలి కుమారుడు గిడ్డయ్యకు అందజేశారు. నెలలోగా మిగిలిన రూ.4.95లక్షలు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ శ్రీనివాసులు, భీమా మిత్ర లలితమ్మ, వీవోఏ లక్ష్మన్న పరామర్శించారు.



బాధితుడి అత్యవసర ఖర్చులకు నగదు ఇస్తున్న ఏపీఎం

ముస్లింలపై దాడులు తగదు

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : ఇటీవల కాలంలో ముస్లింలపై దాడులు అధికంగా జరుగుతున్నాయని, వాటిని ప్రభుత్వం అరికట్టాలని ఏపీ కాంగ్రెస్ మైనార్టీ సంఘం ఛైర్మన్ అహ్మద్ అలీఖాన్ డిమాండు చేశారు. స్థానిక కళా వెంకట్రావు భవనంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ముస్లింలకు భద్రత లేకుండా పోతుందని వాపోయారు. ముస్లింలను లక్ష్యం చేసుకొని దాడులు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు చందుమియ్య, జావింగ్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి



నిధుల ప్రవాహం... పనులకు అవరోధం

■ నత్తనడకన రహదారి విస్తరణ పనులు ■ అమృత్ నిధులతో తాగునీటి సమస్య దూరం

నగరంలో అభివృద్ధి మూడడుగులు ముందుకు.. ఒకడుగు వెనక్కి అన్న చందంగా ఉంది. కొన్ని పనులు ఆశాజనకంగా ఉండగా.. మరికొన్ని మందగమనంలో సాగుతున్నాయి. వివిధ పథకాల కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు కేటాయించాయి. ఆయా పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు సరిగా దృష్టి సారించడం లేదు. మరోవైపు అమృత్ పనులు మాత్రం ఆశాజనకంగా సాగుతున్నాయి. నూతన ఏడాదిలోనూ పనులన్నింటిపై దృష్టి సారిస్తే అభివృద్ధిలో మొదటి స్థానానికి చేరుకుని రాష్ట్రంలోనే గుర్తింపు పొందొచ్చు. దీనికి అధికారులు, పాలకులు సంయుక్తంగా కృషి చేయాల్సి ఉంది.

న్యూస్‌టుడే-కర్నూలు (నగరపాలక సంస్థ)



కృష్ణానగర్ రైల్వే వంతెన వద్ద నత్తనడకన అప్రోచ్ రహదారి



నగరంలో ఒకవైపు ప్రగతి ప్రవాహం ముందుకు సాగుతుంటే మరోవైపు అభివృద్ధి పలు ప్రాంతాల్లో అర్ధంతరంగా ఆగి పలు సమస్యలకు మూల కారణమవుతోంది. ఒకవైపు ఈ ఏడాది నిధుల లభ్యత పుష్కలంగా ఉన్న కొన్ని పథకాల కింద నిధుల మంజూరులో జాప్యం జరిగింది. మొత్తంమీద 2017 సంవత్సరంలో దాదాపు రూ.50 కోట్ల విలువైన పనులు అమలుకు నోచుకోగా ఇవి పలు దశల్లో ఉన్నాయి. భారీ పథకాల ద్వారా మంజూరైన పనుల్లో కొన్ని మాత్రమే పకడ్బందీగా అమలవుతున్నాయి.



ఆనంద్ థియేటర్ వద్ద నిర్మించనున్న వంతెన ప్రాంతం

మెరుగైన పారిశుద్ధ్యంపై దృష్టి

ప్రజారోగ్య విభాగంలో మెరుగైన పారిశుద్ధ్యానికి చర్యలు మొదలయ్యాయి. జీవో నంబరు 279కు సంబంధించి టెండర్లు పూర్తి అయ్యాయి. దీంతో సూక్ష్మ ప్రణాళిక ఆధారితంగా చెత్త సేకరణ మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో రూ.1.50 కోట్ల వ్యయంతో నాలుగు చెత్త తరలించే కాంపాక్టర్ వాహనాలు, పుష్‌కార్ట్‌లు, చెత్త డబ్బాలను కొనుగోలు చేశారు. ఇంటింటి చెత్త సేకరణను కొన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా ప్రారంభించారు.

● నగరంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు కొంత సత్ఫలితాలను ఇస్తోంది. ఆనంద్ థియేటర్ నుంచి ఈతకొలను వరకు రూ.12 కోట్లతో నిర్మించ తలపెట్టిన వంతెన పనులు ప్రారంభానికి నోచుకోవటం శుభపరిణామం. దీంతోపాటు జొహరాపురం వంతెన ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

నగరంలో పరిస్థితి ఇలా..

● నగరంలో ప్రజా రవాణా సౌకర్యార్థం చేపట్టిన నూతన వంతెన, రహదారి విస్తరణ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఏడాది కాలం గడిచినా నిర్వహణలో పురోగతి మందగించింది. రూ.4 కోట్లతో చేపట్టిన కృష్ణానగర్ రైల్వే వంతెన, అప్రోచ్ రహదారి పనులు నెమ్మదించాయి. ఒకవైపు రహదారి నిర్మాణమే ముందుకు సాగకపోగా, మరోవైపు అసలు పనులే ప్రారంభం కాలేదు. ప్రజారోగ్య సాంకేతికశాఖ కార్యాలయం వద్ద విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. రూ.2 కోట్లతో చేపట్టిన రహదారి పనులు పూర్తైనా ఒకవైపు విస్తరణ పనుల్లో మాత్రం ఆశించిన ప్రగతి కనిపించడం లేదు.

● నగరపాలక పాఠశాలల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత కాస్త మెరుగ్గానే ఉంది. 81 శాతం ఫలితాలు సాధించినా పాఠశాలల్లో సౌకర్యాలలేమి వేధిస్తోంది. ఎస్‌ఏపీ క్యాంపులోని నగరపాలక పాఠశాలలో బోధనేతర సిబ్బంది కొరత ఉండగా మిగతాచోట్ల మరుగుదొడ్లు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. మరుగుదొడ్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిచినా ఇంతవరకు నిర్మాణానికి నోచుకోలేదు.

● గడియారం ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు లేక అవసరార్థులు ఇబ్బంది పడుతున్నారు. సదుపాయాలను వృద్ధి చేసిన అధికారులు సిబ్బంది నియామకంలో చొరవ చూపడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. వీటితోపాటు అల్లోపతి, ఆయుర్వేద, హోమియో, యునానీ వైద్యశాల, ఆరోగ్యాధికారి స్థానాలన్నింటికీ ఒకే ఒక వైద్యుడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీనివల్ల అవసరార్థులకు అందాల్సిన సేవలు అటకెక్కాయి.

● రెవెన్యూ విభాగపరంగా పన్ను వసూళ్లు కొంత ఆశాజనకంగానే ఉన్నాయి. ఆస్తి పన్ను లక్ష్యం రూ.37 కోట్లు కాగా ఇప్పటివరకు రూ.25 కోట్లు వసూలయింది. మరో మూడు నెలల కాలంలో మిగతా లక్ష్యం పూర్తి కావాల్సి ఉంది. నీటి పన్ను సైతం రూ.7 కోట్లకుగాను రూ.5 కోట్ల వరకు వసూలవడం విశేషం.

● జీవోఏపీ కింది రూ.50 కోట్లు మంజూరు కాగా రూ.7 కోట్ల వరకే నిధులు విడుదలయ్యాయి. ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ.50 కోట్ల పనులకు ప్రణాళికలు రూపొందించగా క్షేత్రస్థాయిలో టెండరు దశలో రూ.33 కోట్ల వరకు పనులు కార్యరూపం దాల్చాయి. కానీ వీటికి సంబంధించిన నిధులు ఇంత వరకు విడుదలకాకపోవటం గమనార్హం. 14వ ఆర్థిక సంఘానికి సంబంధించి రూ.15 కోట్ల నిధులతో పనులను ప్రతిపాదించారు. ఇవి సైతం టెండరు దశలో ఉన్నాయి.

● ఈ ఏడాది నగరపాలక ఉన్నతాధికారిగా ఉన్న రవీంద్రబాబు పురపాలక ప్రాంతీయ సంచాలకుడిగా పదోన్నతిపై బదిలీ కాగా ఉప ఉన్నతాధికారి రామలింగేశ్వర్ సైతం ఆదోని పురపాలక సంఘం ఉన్నతాధికారి బదిలీ అయ్యారు. వీరి స్థానంలో ఉద్యానవనశాఖకు చెందిన హరినాథ్‌రెడ్డి డిప్యూటేషన్‌పై నగరపాలక కమిషనర్‌గా నియమితులయ్యారు.

వెల్లువలా అమృత్ నిధులు

నగరవాసులకు నీటి కష్టాల నుంచి ఉపశమనం కల్గించేలా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్ పథకం ఈ ఏడాది పట్టాలెక్కింది. దాదాపు 400 కిలోమీటర్ల మేర నీటిగొట్టాల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికే 65 శాతానికి పైగా గొట్టాలను ఏర్పాటుచేసి అవసరార్థులకు ఉచితంగా కుళాయి కనెక్షన్లు ఇస్తున్నారు. రూ.58 కోట్లతో మంజూరైన ఈ పథకం శరవేగంగా జరుగుతుండగా, రెండో విడతలో రూ.70 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు టెండర్లు సిద్ధం చేస్తున్నారు.



ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలు తొలగిస్తున్న నగరపాలక సిబ్బంది

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : ప్రజా రవాణాకు ఇబ్బందిగా మారటంతోపాటు పార్కింగ్, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండడంతో పట్టణ ప్రణాళిక సిబ్బంది చర్యలు చేపట్టారు. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో దుకాణాల ముందు ఆక్రమణలకు గురైన ప్రాంతాలను యంత్రాలతో శనివారం తొలగించారు. ఈ సందర్భంగా నగర సహాయ ప్రణాళికాధికారి శాస్త్రి షబ్నన్ మాట్లాడుతూ ఇతరులకు అసౌకర్యం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని కోరారు. టీపీఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపిక



యగ్నత్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు ముంబయిలో జరిగే 44వ సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు చిత్తారి వీధికి చెందిన కేశవరెడ్డి పాఠశాల విద్యార్థి యగ్నత్ ఎంపికయ్యారు. ఈ విద్యార్థి రాష్ట్ర జట్టుకు కూడా నాయకత్వం వహిస్తారు. విద్యా సంస్థల డైరెక్టర్ భరత్ రెడ్డి, ఈడీ మల్లికార్జున నాయుడు శనివారం విద్యార్థినిని అభినందించారు. జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.



శిక్షణార్థులతో డీఎఫ్‌వో భూపాల్‌రెడ్డి, ఏడీఎఫ్‌వో రామన్న

ఆసుపత్రి నిబంధనలపై అవగాహన

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆస్పత్రి నిర్వహణ, నిబంధనల అమలుపై అవగాహన కోసం కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ రెండో పటాలంలో శిక్షణ పొందుతున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది శనివారం మైక్యూర్ ఆస్పత్రిని సందర్శించారు. ఆసుపత్రి మెట్లు ఏ విధంగా ఉండాలి, అగ్నిమాపక ఉప కరణాలు తదితర అంశాలపై జిల్లా అధికారి భూపాల్‌రెడ్డి అవగాహన కల్పించారు. అదే ఆసుపత్రిలో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఏడీఎఫ్ఓ రామన్న, ఆసుపత్రి ఏవో శ్రీకాంత్, డాక్టర్ చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటలతో నాయకత్వ లక్షణాలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కర్నూలు పార్లమెంటు సభ్యురాలు బుట్టారేణుక అన్నారు. జాతీయ యువ కో -ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 3న డీఎస్ఏ మైదానంలో రాయలసీమ రీజనల్ పరిధిలో నిర్వహించనున్న 100, 200, 400 మీటర్ల పరుగు పందెంకు సంబంధించిన కరపత్రాలను ఎంపీ తన స్వగృహంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. ఎన్‌వైసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ సునీల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు రెండు విభాగాలుగా విభజించామని తెలిపారు. కేటగిరి ఒకటిలో 11 నుంచి 14 ఏళ్లలోపు, రెండులో 15 నుంచి 17 ఏళ్లలోపు వయస్సు ఉన్న వారికి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ రాణించిన వారికి రాష్ట్ర స్థాయిలో అక్కడ ప్రతిభ చూపితే జాతీయ స్థాయిలో పోటీలు ఉంటాయని వెల్లడించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపితే గెయిల్ స్పోర్ట్స్ అకాడమి నేతృత్వంలో ఉచిత విద్య, క్రీడలపై శిక్షణ ఉంటుందని వివరించారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంపీ బుట్టా రేణుక

క్రీడలను విజయవంతం చేయండి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి జరగబోయే జన్మభూమి సందర్భంగా వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథ రెడ్డి తెలిపారు. కర్నూలులోని తన ఛాంబర్‌లో శనివారం ఆయన క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కె.జగన్నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2న వాలీబాల్, 3, 6, 8వ తేదీన కబడ్డీ, 4న ఖోఖో, 5, 10వ తేదీన అథ్లెటిక్స్, 11వ తేదీ ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. జిల్లాలో 7వ తేదీన 5 కెరన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం ప్రతినిధి విజయ్‌కుమార్, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి హర్షవర్ధన్, తైక్వాండో సంఘం కార్యదర్శి శోభన్‌బాబు, స్కేటింగ్ సంఘం కార్యదర్శి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథరెడ్డి

కర్నూలు

కర్నూలులో పోలీసుల తనిఖీలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కర్నూలు నగరంలో శనివారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. డీఎస్పీ ఖాదర్ బాషా, ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్య ఆధ్వర్యంలో సాయంత్రం 5 నుంచి రాత్రి 10 వరకు సీఐలు, ఎస్సైలు తమతమ స్టేషన్ పరిధిలో తనిఖీ చేపట్టారు. రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక గంట వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఆది, సోమవారం వరకు తనిఖీలు కొనసాగుతాయని కర్నూలు డీఎస్పీ తెలిపారు.

మద్యం జోరుకు సై

- తొలగిన కోడ్ అడ్డంకి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మద్యం జోరుకు ఇక ఏ అడ్డంకి లేకుండాపోయింది. ఎన్నికల కోడ్ అడ్డంకి తొలగిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గతంలో కోడ్ అమలులోకి రావడంతో మద్యం దుకాణాలు, బార్లకు ఐఎంఎల్ డిపోలో పరిమితంగా సరకు కేటాయించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వం అర్ధరాత్రి వరకు అనుమతిచ్చినా.. పరిమిత మోతాదులో ఇవ్వడంతో వ్యాపారులు నిరాశ చెందారు. అయితే ఎన్నిక ఏకగ్రీవం కావడంతో శనివారం కోడ్‌ను అధికారులు ఎత్తి వేశారు. ఆదివారం నుంచి యథావిధిగా కావాల్సినంత సరకులు ఇవ్వనున్నారు. డిసెంబరు 31, జనవరి 1వ తేదీన వ్యాపారులు మద్యం ఏరులై పారించనున్నారు.



అబ్కారీ అప్రమత్తమేనా?

జిల్లా మద్య నిషేధ, అబ్కారీ శాఖ అప్రమత్తతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా వ్యాపారులకు పండగ వచ్చినట్లే. ప్రతి ఏటా వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తోంది. దీన్ని అవకాశంగా చేసుకొని కొందరు కల్తీ మద్యం విక్రయిస్తున్నారు. అసలు మద్యం రసాయన ద్రావణంతో చేస్తున్న సంగతి విదితమే. స్టేట్ టాస్క్‌ఫోర్స్ వచ్చి దాడిచేస్తే గానీ తగ్గలిలో నకిలీ మద్యం బాగోతం బయటపడలేదు. పత్తికొండ పరిధిలో సరేసరి. దీనినంతా గమనిస్తే జిల్లా అధికారులు ఏ మేర అప్రమత్తంగా ఉన్నారో, ఏవిధంగా విధులు నిర్వర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. శనివారం వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం అన్ని దుకాణాల్లో మద్యం కొరత నెలకొంది. కోడ్ ఎత్తివేసినా ఆదివారం అందరికీ కావాల్సినంత మద్యం ఇవ్వటం సాధ్యపడదు. దీన్ని అవకాశంగా చేసుకొని వ్యాపారులు కల్తీ మద్యం విక్రయించే అవకాశాలు లేకపోలేదు. ఉన్నతాధికారులు నిఘా ఉంచి చొరవ తీసుకొని అక్రమ విక్రయాలు జరుగకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది.

ఉస్మానియా మహిళా కళాశాలలో సైన్స్ ఎక్స్‌పో

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉస్మానియా మహిళా కళాశాల, ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో నియాజ్ పర్వీన్ అధ్యక్షతన శనివారం ఉత్సవ్-2018, సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిని కర్నూలు శాసనసభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి సతీమణి విజయ మనోహరి, సాయి కల్పనారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. విద్యార్థినులు స్వతహాగా తయారు చేసిన ఫుడ్ అండ్ ఫన్, హ్యాండీక్రాఫ్ట్స్ ప్రదర్శనలో విక్రయించారు. వాటితో పాటుగా సోలార్ ఎనర్జీ, కంప్యూటర్ మ్యాథ్స్, పజిల్స్, వాటర్ అలారమ్స్, ఎమర్జెన్సీ బ్యాటరీలు, డయాబెటిస్ మొక్కలు, నానో టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ చికిత్స, డెంగీ జ్వరంపై అవగాహన కల్పించారు. దీనిద్వారా వచ్చిన డబ్బులను అనాథ శరణాలయాలకు విరాళంగా అందిస్తారని సభ్యులు శోభారాణి, శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అబ్రజావేద్, తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనను వీక్షిస్తున్న విజయ మనోహరి

తల్లి లేదన్న బాధతో కుమారుడి మృతి

దేవనకొండ (ఆస్పరి), న్యూస్‌టుడే : తల్లి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ వార్తను జీర్ణించుకోలేక కుమారుడు మనోవేదనకు గురై మృతిచెందారు. ఈఘటన దేవనకొండలో శనివారం జరిగింది. గ్రామంలోని నాగమ్మ(65) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందారు. శుక్రవారం అంత్యక్రియలు ముగిశాయి. కుమారుడు శ్రీనివాసులు తీవ్రమనోవేదనతో శుక్రవారం రాత్రి 11గంటలకు గుండెపోటు రాగా చికిత్సనిమిత్తం వైద్యుడి వద్దకు వెళ్లారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యుడు కుటుంబసభ్యులకు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.



దుకాణాల వద్దే అనుమతుల రుసుం వసూలు చేస్తున్న సిబ్బంది

మొండి బకాయిల వసూలుకు చర్యలు

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వ్యాపార అనుమతుల రుసుం వసూళ్లకు నగరపాలక అధికారులు వినూత్న చర్యలు చేపట్టారు. ఏళ్ల తరబడి దుకాణాల చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవటంతో స్పందించిన నగరపాలక అదనపు ఉన్నతాధికారి రమణారెడ్డి వారి దుకాణాల వద్దే ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి వారికి ల్యాప్‌టాప్‌ను అందుబాటులో ఉంచి అక్కడే రుసుం వసూలు చేసేలా సంచార రుసుం వసూలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో గత మూడు రోజుల్లో అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లోనే రూ.1.20 లక్షలు వసూలు కావటం విశేషం. ఈ ప్రయోగం సత్ఫలితాన్ని ఇవ్వటంతో మొండి బకాయిలున్న చోట ఇలాంటి చర్యలు చేపట్టాలని సంబంధిత వర్గాలు యోచిస్తున్నాయి.

సంక్షిప్త సమాచారం

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: హక్కుల సాధనకు ప్రాణాలైన అర్పిస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు సోమసుందరం అన్నారు. నగరంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాదిగ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ఎస్సీ, ఎస్టీలకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : కురువ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి డిమాండ్ చేశారు. స్థానిక కేశవ మెమోరియల్ పాఠశాలలో కురువ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పుల్లన్న అధ్యక్షతన శనివారం కురువ సంఘం నాయకులు సమావేశమయ్యారు. తెదేపా ప్రభుత్వం కురువలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు.

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతోనే ముస్లింలపై దాడులు జరుగుతున్నాయని వైకాపా కర్నూలు నియోజకవర్గ బాధ్యుడు హఫీజ్‌ఖాన్ ఆరోపించారు. నగరంలోని టీజీ భవంతిలోని వైకాపా కార్యాలయంలో శనివారం మాట్లాడారు. పవిత్ర గ్రంథాలు కాల్చి, ప్రార్థనా స్థలానికి నిప్పు పెట్టడం అప్రజాస్వామ్యమన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు, ఈపీఎఫ్, బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మౌలాలీబాషా, నగేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం ఎస్ఈ భార్గవరాముడు, డీఈ ప్రదీప్ కుమార్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల డివిజన్‌లోని ఎస్‌పీఎం షెడ్లలో 30 ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నామన్నారు. కనీస వేతనాలు లేక పెరిగిన నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయలేక కుటుంబాలతో పస్తులుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు ప్రకారం పనిలో చేరిన నెల నుంచి రూ.10 వేలు, 30 ఏళ్ల సర్వీసువారికి రూ.43,200 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఈ భార్గవరాముడికి వినతి పత్రం ఇస్తున్న నేతలు

జిల్లాస్థాయి శిక్షణ కేంద్రం మూత

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కలెక్టరేట్‌లోని జిల్లా శిక్షణ కేంద్రం వచ్చేనెల 1వ తేదీ నుంచి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలోని రీజనల్ ట్రైనింగ్ కేంద్రంలో విలీనమవుతుంది. అనంతపురం, కడప, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లా కలెక్టరేట్లలోని జిల్లా శిక్షణా కేంద్రాలన్నీ శ్రీకాళహస్తిలో విలీనమవుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ డైరెక్టర్ జనరల్ ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు పోలవరంలోని రీజనల్ శిక్షణ కేంద్రంలో కలుస్తాయి. విజయనగరం, కృష్ణా జిల్లాల కేంద్రాలు విశాఖపట్నంలో విలీనమవుతున్నాయి. జిల్లాస్థాయి శిక్షణ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఆయా రీజనల్ కేంద్రాలకు బదిలీ అవుతారు. కలెక్టర్‌లోని శిక్షణ కేంద్రం శ్రీకాళహస్తిలో విలీనం కావడంపై పలువురు అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.



నగరంలోని జిల్లా శిక్షణ కేంద్రం

పదవుల కోసమే వారి తాపత్రయం

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి భీష్మాచార్యుడు అనుకుంటే ధృతరాష్ట్రుడిగా మారారని వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గ కర్నూలు అధ్యక్షుడు బీవై రామయ్య ఆరోపించారు. నగరంలోని వైకాపా జిల్లా కార్యాలయంలో ఆయన శనివారం మాట్లాడారు. పదవుల కోసం శత్రువుగా చూసిన బైరెడ్డిపై ప్రేమ వలకబోయడం దిగజారుడుకు నిదర్శనమన్నారు. ప్రజల సంక్షేమం మరిచి పదవుల కోసం తాపత్రయపడుతున్నారని ధ్వజమెత్తారు. విలువలతో కూడిన రాజకీయం చేస్తున్న తమపై నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి అలంకరించిన తర్వాత బీసీ భవన్ నిర్మిస్తానని హామీ ఇచ్చి నాలుగేళ్లైనా కనీసం పునాదులు వేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సత్యం యాదవ్, సోమిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైకాపా నేత బీవై రామయ్య



ధ్రువపత్రం అందిస్తున్న యాజమాన్యం

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఇటీవల నంద్యాలలో నిర్వహించిన జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి ఆశాజ్యోతి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డిజిటల్ టెక్నాలజీ అంశంపై 8వ తరగతికి చెందిన పి.చైత్రకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అందుకున్న ధ్రువపత్రాలతో విద్యార్థులు

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కర్నూలు శ్రీరాంనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ ఉమారాణి అధ్యక్షతన శనివారం క్రీడోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి క్రీడల అసోసియేషన్ కార్యదర్శి రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన క్రీడల్లో చిన్నారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. గెలుపొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు, డీన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

మంత్రాలయం

జూదరుల అరెస్టు

గోతులదొడ్డి (కౌతాళం (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని గోతులదొడ్డి గ్రామంలో శనివారం పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యంరెడ్డి తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. నిందితులను అరెస్టు చేసి రూ. 21,030 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

వల్లూరు (కౌతాళం (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని వల్లూరు గ్రామంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాజాత బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామన్న, బ్యాంకు సిబ్బంది మధుకర్, సమన్వయకర్త మల్లికార్జునగౌడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠంలో నేటి పూజలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: పుణ్య క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం వేకువజాము నుంచి ప్రహ్లాదరాయల పాదపూజ, కనకాభిషేకం, మూలబృందావనానికి పంచామృతాభిషేకం, కనక కవచ సమర్పణ, అలంకరణ, బంగారు పల్లకోత్సవం, అర్చన సహిత హస్తోదకం సేవలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 4:30 గంటల నుంచి 8 గంటలలోపు పూజలు పూర్తి చేస్తారు. సాయంత్రం కొయ్య, వెండి, బంగారు రథాల ఊరేగింపు, ఊంజల్ సేవ జరుపనున్నారు.

దర్శన వేళలు: తెల్లవారుజామున 4:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనం చేసుకోవచ్చు.

అన్నపూర్ణ భోజనశాల: ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సాయంత్రం 7:30 గంటల నుంచి 9 గంటల వరకు.

వసతి గృహాల సమాచారం: డీవీజీ (దీరేంద్ర), వ్యాస మందిరం, పంచముఖిదర్శన్, సర్వజ్ఞమందిరం, సుజయీంద్ర విశ్రాంతి భవన్, విజయ్ విఠల్ మందిరం, వీవీజీ (వంద గదులు), సుయతీంద్ర విశ్రాంతి నిలయం (200 గదులు), సీఆర్వో (ముఖ్య కార్యాలయం) ఫోన్ నంబరు: కోడ్ 08512-279 659, 279 495, ఎస్‌వీజీ: 85006 88990, బృందావన్ గార్డెన్: 85006 88996, అంతర్జాలంలో ఎస్ఆర్ఎస్‌మఠ్.ఓఆర్‌జీ (వెబ్‌సైట్)లో గదులు నమోదు చేసుకోవచ్చు. 50 గదులు అందుబాటులో ఉన్నాయి.

శ్రీమఠం మేనేజర్ కార్యాలయం: 279 888, సెల్ 94400 77284, పీఆర్వో (పూజా సమాచారం కోసం) కార్యాలయం: 279 700.

రవాణా సమాచారం: మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ విచారణ కేంద్రం: 279 477, తుంగభద్ర రైల్వేస్టేషన్ (మంత్రాలయం రోడ్) విచారణ కేంద్రం: 259 930, మంత్రాలయం పోలీస్‌స్టేషన్: 279 433, మంత్రాలయం సీఐ చరవాణి: 91211 01151. ఎస్సై (మంత్రాలయం) చరవాణి: 91211 01152, మాధవరం ఎస్సై చరవాణి: 91211 01153.

చెత్తే.. స్వచ్ఛతా!

☛ పల్లెల్లో నెలకొన్న అపరిశుభ్రత ☛ పట్టించుకోని అధికారులు



దొడ్డిమేకల గ్రామంలో తిష్టవేసిన చెత్త

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం చూపడం లేదు. గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా చెత్తా చెదారం పేరుకుపోతోంది. పంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచులు పరిశుభ్రతను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అపరిశుభ్రత నెలకొనడంతో రోగాలు వస్తున్నాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. స్వచ్ఛభారత్ కోసం ప్రభుత్వం రూ.లక్షలు నిధులు ఖర్చు చేస్తున్నా అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

● పెద్దకడబూరులో రెండు నెలల్లో ముగ్గురు చిన్నారులు డెంగీ లక్షణాలతో మృతి చెందారు. సుమారు 15 మంది వరకు ఈ వ్యాధి లక్షణాలతో ఆసుపత్రులపాలయ్యారు. ప్రస్తుతం ఓ మహిళ డెంగీ లక్షణాలతో చికిత్స పొందుతోంది. ● కల్లుకుంట గ్రామంలో వందల సంఖ్యలో గన్యా బాధితులు అధికంగా ఉన్నారు. ప్రతి కుటుంబంలో ఐదారుగురు బాధితులు ఉన్నారు. ఎక్కువ మంది బాధితులు ఉన్న కుటుంబాల్లో సుమారు రూ.30 వేలు నుంచి రూ.40 వేల వరకు వైద్య ఖర్చులు అవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ● చిన్నతుంబళం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద మినీ ట్యాంకుల చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. నిత్యం ప్రజలు చేతిపంపు వద్దకు నీటి కోసం వచ్చి అపరిశుభ్రత మధ్య నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజలు రోగాలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. ● కంబళదిన్నెలోని పీర్లచావిడి సమీపంలో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. పక్కనే చెత్తా చెదారంతో అపరిశుభ్రత నెలకొంది. ● పెద్దకడబూరులోని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రహదారి పక్కనే అపరిశుభ్రత నెలకొంది. పంచాయతీ అధికారులు కార్యాలయానికి వస్తారే తప్ప పరిశుభ్రతపై దృష్టి సారించలేకపోతున్నారు. పందులు స్వైర విహారం చేస్తుండటంతో రోగాలు వస్తాయేమోనని స్థానికులు భయపడాల్సి వస్తోంది.

● దొడ్డిమేకల గ్రామంలో అడుగు పెట్టగానే అపరిశుభ్రత దర్శనమిస్తుంది. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ● హెచ్.మురవణిలోని ప్రధాన రహదారిలో మురుగు కాల్వలు, సీసీ రహదారి లేకపోవడంతో అపరిశుభ్రత నెలకొంది.

చర్యలు తీసుకుంటాం

- వరప్రసాదరావు, ఎంపీడీవో, పెద్దకడబూరు

గ్రామాల్లో నెలకొన్న అపరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో సమావేశం నిర్వహించి స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేకుండా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలి.



కంబళదిన్నెలో..



పెద్దకడబూరు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రహదారిలో ఇలా..



చిన్నతుంబళంలో..

పల్లె కబుర్లు

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దూరంగా ఉంటున్నట్లు వైకాపా మండల అధ్యక్షుడు భీమిరెడ్డి శనివారం తెలిపారు.

☛ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో కొనసాగుతున్న గోశాలలో గోవులకు పశుగ్రాసాన్ని వ్యాయామ ఉపాధ్యాయుడు మధు శనివారం అందజేశారు. నాలుగు బండ్ల గ్రాసాన్ని ఇచ్చినట్లు దాత తెలిపారు.

☛ **వగరూరు:** గ్రామంలో వెలసిన మహబుబ్ సుబానీ ఉరుసును శనివారం కనుల పండువగా గ్రామస్థులు జరుపుకొన్నారు. భక్తులు ఫాతేహాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

☛ **రచ్చుమర్రి:** విద్యుదాఘాతంతో గాయపడిన బాధితుడు రమేష్‌కు వైకాపా యువ నాయకుడు, మంచాల సహకార సంఘం అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి ఉన్నారు.

జన్మభూమిపై సమావేశం

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలో జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో తీసుకోవాల్సిన అంశాలపై ఆదివారం సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరలక్ష్మి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరు కావాలన్నారు. జనవరి 2 నుంచి 11 వరకు గ్రామాల వారీగా నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై సమీక్ష సమావేశం ఉంటుందన్నారు. గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తప్పకుండా పాల్గొనాలన్నారు.

భక్తిశ్రద్ధలతో రాఘవేంద్ర స్వామికి పూజలు

☛ దర్శించుకున్న సీఎన్ఆర్ రావు దంపతులు



మఠంలో సీఎన్ఆర్ రావు దంపతులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: పుణ్య క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో శనివారం స్వామి మూలబృందావనానికి విశేష పూజలను నిర్వహించారు. పంచామృతాభిషేకం, బంగారు కవచం, పూలు, పట్టువస్త్రాలతో అలంకరించారు. ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని దర్శించుకొని ప్రహ్లాదరాయల పాదపూజ, కనకాభిషేకం, మూలరాముల పూజలు, బంగారు పల్లకి సేవలో పాల్గొన్నారు. స్వామి దర్శనార్థం మంత్రాలయానికి వచ్చిన భారతరత్న పురస్కార గ్రహీత సీఎన్ఆర్ రావు దంపతులు శనివారం తెల్లవారుజామున స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు శ్రీపదాచార్, బిందుమాధవ్, సీఐ డి.రాము, ఏఎస్ఐ మూర్తి, కానిస్టేబుల్ నాయక్ తదితరులు ఉన్నారు.

● రాఘవేంద్రస్వామి మఠంలో నూతన సంవత్సరానికి సంబంధించిన ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదని పీఆర్‌వో ఐపీ నరసింహమూర్తి తెలిపారు. సాధారణ రోజుల్లానే పూజలు, దర్శనాలు ఉంటాయన్నారు.

ప్రశాంతంగా జీవించాలి

మూగలదొడ్డి (కోసిగి), న్యూస్‌టుడే: గ్రామాల్లో అందరూ కలసిమెలిసి ఉండాలని ఎస్సై అశోక్ కుమార్ సూచించారు. శనివారం మండల పరిధిలోని మూగలదొడ్డి గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఎస్సై మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని, కక్షలు, ఘర్షణలకు పాల్పడకుండా దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇందులో రెవెన్యూ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్‌కుమార్



పౌర హక్కుల దినోత్సవం

నదిచాగి (కౌతాళం (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నదిచాగి గ్రామంలోని దళితవాడలో శనివారం ఎస్సై సుబ్రహ్మణ్యంరెడ్డి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

← ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై సుబ్రహ్మణ్యంరెడ్డి

3న భక్త చింతామణి నాటక ప్రదర్శన

ఎమ్మిగనూరు: నీలకంఠేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని ఈనెల 3న భక్త చింతామణి నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో ఐదు రోజుల పాటు ఉచిత నాటక ప్రదర్శనలు జరుగుతాయన్నారు.

విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం

సమ్మతగేరి (హొళగుంద): సమ్మతగేరిలో శనివారం విద్యుదాఘాతంతో ప్రమాదం జరిగింది. ఈఘటనలో మారెన్న అనే వ్యక్తికి చెందిన ఇల్లు పాక్షికంగా కాలిపోయింది. రెండు తులాల బంగారం, 40 తులాల వెండి, ఇటీవల ధాన్యం అమ్మగా వచ్చిన రూ. 70 వేల నగదు కాలి బూడిదయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు మొత్తం మీద రూ. 1.50 లక్షల నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు.

మంత్రాలయం

భక్తిశ్రద్ధలతో మహబూబ్ సుబానీ ఉరుసు



పింజారీ వీధిలో..



దర్గాలో ఫాతేహా చేస్తున్న భక్తులు

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళంలో శనివారం మహబూబ్ సుబానీ ఉరుసు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రధాన దర్గా, పింజారీ వీధిలోని జెండా కట్ట, బాపురం రస్తాలోని దర్గా వద్ద భక్తులు సందడి చేశారు. ఆయా వీధుల నుంచి జెండాలను ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాలో ఆవిష్కరించారు. ఆదోని బాషా, సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతేహా చేశారు.

కౌతాళం, న్యూస్‌టుడే: స్థానికంగా వెలసిన జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గాలో శనివారం గ్యార్మీ సందర్భంగా ఫాతేహా నిర్వహించారు. స్వామి మాసోత్సవాల్లో భాగంగా ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి వందలాది భక్తులు తరలివచ్చారు. సాయంత్రం వివిధ ప్రాంతాల ఖలీఫాలతో కలిసి ఖాదర్ లింగా స్వామి సమాధిని ఆయన వంశస్థులు పన్నీటితో శుభ్రం చేశారు. నమాజు అనంతరం స్వామి సన్నిధిలో ప్రత్యేక ఫాతేహా నిర్వహించారు. రాత్రి దర్గా ధర్మకర్త సయ్యద్ సాహెబ్ పీర్ చిష్తీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని మహబూబ్ సుబానీ ఉరుసు శనివారం ఘనంగా నిర్వహించారు. జెండాను గ్రామ వీధుల గుండా ఊరేగించారు. మండల పరిధిలోని కల్లుకుంట, పెద్దకడబూరు, చిన్నతుంబళం, జాలవాడి, కంబళదిన్నె, మేకడోన, హెచ్.మురవణి, గంగులపాడు, కంబదహాల్ గ్రామాల్లో ఉరుసు జరుపుకొన్నారు.



కల్లుకుంటలో గంధంతో వస్తున్న భక్తులు

ఆత్మ గౌరవం కోసం..

సూగూరు(మంత్రాలయం), న్యూస్‌టుడే: ఇళ్లు సరిగా లేకపోయినా తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. అంతేగాకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. వీరి పిలుపు అందిపుచ్చుకున్న ఆయన గుడిసె ఉన్నా ఇంటి ఆత్మ గౌరవం కోసం స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్డి నిర్మించుకుంటున్నారు.



మరుగుదొడ్డి నిర్మించుకుంటున్న ఇంటి యజమాని

సూగూరు గ్రామానికి చెందిన నరసింహులు ఇల్లు కట్టాలంటే ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సి ఉంటుందని, అందుకే ప్రభుత్వ సహకారంతో మరుగుదొడ్డి నిర్మించుకుంటున్నానని నరసింహులు తెలిపారు.

హోరాహోరీగా ముగిసిన ఆదోని జోనల్స్

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో ఆదోని జోనల్స్ క్రీడలు శనివారం ముగిసాయి. విజయం సాధించిన జట్లకు శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు బహుమతుల ప్రదానం చేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.నాగమణి పరుగు, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లో పతకాలు సాధించింది.

- అండర్-14 విభాగంలో వంద మీటర్ల పరుగులో కె.మౌనిక (బనవాసి), 200 మీటర్లలో కె.స్రవంతి (గోనెగండ్ల, జడ్పీ), 400 మీటర్లలో కె.సురేఖ (బనవాసి), 800 మీటర్లలో కె.అనిత (ఆదర్శ పాఠశాల, ఆస్పరి), షాట్‌పుట్‌లో కె.స్రవంతి (గోనెగండ్ల జడ్పీ).
- బాల్ బ్యాడ్మింటన్‌లో ఎమ్మిగనూరు జడ్పీ(విన్నర్)-ఏపీఆర్‌జేసీ బనవాసి (రన్నర్), బాస్కెట్ బాల్‌లో కౌతాళం జడ్పీ-మంత్రాలయం పరిమళ పాఠశాల, చదరంగంలో ఎమ్మిగనూరు ఎంఎస్ జడ్పీ-ఎమ్మిగనూరు ఎంఎస్‌జడ్పీ, ఫుట్‌బాల్‌లో ఎమ్మిగనూరు జడ్పీ(రన్నర్), హ్యాండ్‌బాల్‌లో ఎమ్మిగనూరు జడ్పీ-పెరవలి జడ్పీ, హాకీలో సెయింట్ జోసఫ్ ఆదోని-పెద్దతుంబళం జడ్పీ, కబడ్డీలో కనకవీడు జడ్పీ-ప్యాలకుర్తి జడ్పీ, ఖోఖోలో జూటూరు ఎంపీయూపీఎస్-కారుమంచి జడ్పీ, సెపక్‌తక్రాలో పెద్దహోతూరు జడ్పీ- కారుమంచి జడ్పీ, టెన్నికాయిట్‌లో ఆస్పరి- బాపురం, త్రోబాల్‌లో ఆదోని టీజీఆర్‌కే జీహెచ్-సెయింట్ జోసఫ్ ఆదోని, వాలీబాల్‌లో బనవాసి ఏపీఆర్ఎస్-హాలహర్వి కేజీబీవి.
- అండర్ -17 విభాగంలో వంద మీటర్లలో ఎన్.నాగమణి(మంత్రాలయం), 200 మీటర్లలో ఎన్.నాగమణి (మంత్రాలయం), 400లో ఎస్.విజయలక్ష్మి (బనవాసి ఏపీఆర్ఎస్), 800లో ఎస్.విజయలక్ష్మి (బనవాసి ఏపీఆర్ఎస్), షాట్‌ఫుట్: ఎన్.సునిత (మంత్రాలయం జడ్పీ), జావలిన్‌త్రోలో బి.విమల (గోనెగండ్ల జడ్పీ), బాల్ బ్యాడ్మింటన్‌లో బనవాసి ఏపీఆర్ఎస్-ఎమ్మిగనూరు ఎంఎస్ జడ్పీ, బాస్కెట్ బాల్‌లో కౌతాళం జడ్పీ-ఆదోని అక్షరశ్రీ, చదరంగంలో బనవాసి-ఎమ్మిగనూరు జడ్పీ, ఫుట్‌బాల్‌లో మంత్రాలయం జడ్పీ-అమడగుంట్ల జడ్పీ, హ్యాండ్‌బాల్‌లో ఎమ్మిగనూరు జడ్పీ-పెరవలి జడ్పీ, హాకీలో పెద్దనేలటూరు జడ్పీ-పెద్దతుంబళం జడ్పీ, కబడ్డీలో హెబ్బటం జడ్పీ-జంపాపురం జడ్పీ, ఖోఖోలో జొహరాపురం జడ్పీ-దేవరబండ జడ్పీ, సెపక్‌తక్రాలో పెద్దహోతూరు జడ్పీ-మంత్రాలయం జడ్పీ, సాఫ్ట్‌బాల్‌లో రన్నర్ కంబదహాల్ నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉప విద్యాధికారి ఈరన్న, ఛైర్మన్ చంద్రశేఖర్, కార్యదర్శి వెంకటేశులు, వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, బసవరాజు, రాజారామ్మోహన్ ఉపాధ్యాయులు ప్రసాద్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



పరుగులు తీస్తున్న విద్యార్థినులు



క్రీడాకారిణులకు బహుమతి అందజేస్తున్న సుబుదేంద్రతీర్థులు

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

కోలమాన్‌పేట(కోసిగి), న్యూస్‌టుడే: గుంటూరులో సేంద్రియ వ్యవసాయంపై నిర్వహించే అవగాహన సదస్సుకు మండల పరిధిలోని కోలమాన్‌పేట, కందుకూరు గ్రామాల రైతులు శనివారం తరలి వెళ్లారు. సీఏ రామమద్దయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రూ. 7.69కోట్లు ఖర్చు చేసి ఈ సదస్సు నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి నెల 8వ తేదీ వరకు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో సదస్సులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో రామాంజనేయులు, తిక్కయ్య, పెద్దరామయ్య, మల్లయ్య, ఈరన్న, రాజశేఖర్, రమేష్ పాల్గొన్నారు.



గుంటూరుకు బయల్దేరుతున్న రైతులు

ఇతరులకు ఇబ్బంది కల్గించొద్దు


కోసిగి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై అశోక్ కుమార్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబరు 31వ తేదీ రాత్రి 8 గంటల నుంచి 2గంటల వరకు రోడ్డుపై వాహనాల తనిఖీ ఉంటుందన్నారు. మద్యం మత్తులో ఇతరులను ఇబ్బంది పెట్టినా, శాంతి భద్రతలకు విఘాతం కల్గించినా చర్యలు తప్పవన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై అశోక్‌కుమార్

ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

కౌతాళం, న్యూస్‌టుడే: చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకుడు ప్రమోద్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు డిగ్రీ కళాశాలల్లోనూ జెండావిష్కరణ చేశారు. విద్యార్థుల సమస్యల కోసం 48 ఏళ్లుగా ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరన్న, మహేష్, లింగన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ సీనియర్ నాయకుడు

మండల కబుర్లు

కౌతాళం, న్యూస్‌టుడే: నూతన ఏడాది సందర్భంగా మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల కాలమానిని, దైనందినిలను శనివారం ఆవిష్కరించారు. కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్సై సుబ్రహ్మణ్యం రెడ్డి ఏపీటీఎఫ్ కాలమానిని, దైనందిని విడుదల చేశారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మేకడోన గ్రామంలోని దళిత వాడలో శనివారం రాత్రి ఎస్సై శివాంజల్ చట్టాలపై అవగాహన కల్పించారు. దళితులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించరాదన్నారు. ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు అవగాహన

కౌతాళం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై సుబ్రహ్మణ్యంరెడ్డి సూచించారు. కౌతాళంలోని వివిధ కళాశాలల్లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ వేడుకలంటే మద్యం తాగి చిందులేయడం ఓ సంప్రదాయంగా మారిందన్నారు. తోటివారికి ఇబ్బంది లేకుండా వేడుకలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు సంతోష్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు

నందికొట్కూరు

జనవరి 5 నుంచి పాములపాడులో జోనల్ క్రీడలు

పాములపాడు,న్యూస్‌టుడే: జనవరి 5,6,7 తేదీల్లో పాములపాడు ఉన్నత పాఠశాలలో జోనల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు పుల్లారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 36 పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారని అన్నారు. 14 క్రీడాంశాల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో 1800 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. క్రీడాకారులకు ఎంపీ ఎస్పీ.వై రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

పాములపాడు,న్యూస్‌టుడే: మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని వెలుగుశాఖ ఏపీఎం మధుబాబు అన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో నూతన మండల మహిళా ఐక్య సమాఖ్యను ఎన్నుకున్నారు. మండల మహిళ ఐక్య సమాఖ్య అధ్యక్షురాలిగా మరియమ్మ, ఉపాధ్యక్షురాలిగా రాములమ్మ, కార్యదర్శిగా రమణమ్మ, కోశాధికారిగా చంద్రవతిలను ఎన్నుకున్నట్లు ఏపీఎం తెలిపారు.

- 9,800కు గాను 7,900 ఎకరాలకు సాగునీరు
- ఎండిపోతున్న పంటలకు ఊపిరి
- 1900 ఎకరాల సంబంధించి పనులు ప్రారంభం

ఎత్తిపోతలు.. తీరిన వెతలు


నాగటూరు ఎత్తిపోతల నుంచి సంపు పారుతున్న నీరు


మినుము పంటకు పెట్టుకుంటున్న నీరు

పగిడ్యాల, న్యూస్‌టుడే: ఎత్తిపోతల పథకం మండలానికి జీవ కళను తెచ్చింది. మండలంలో ప్రవహిస్తున్న కృష్ణానది నీటిని నందికొట్కూరు నియోజకవర్గ రైతులకు అందుబాటులో తెచ్చేందుకు 1999లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రోద్బలంతో ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు. ఇందులో


కందిపంటకు నీరు పెట్టుకుంటున్న రైతు


కళకళలాడుతున్న మొక్కజొన్న పంట

మొదటి విడత కింద 4,900 ఎకరాలకు, ఫేజ్ 2 కింద నందికొట్కూరు మండలంలో 4,900 ఎకరాలకు మొత్తం 9,800 ఎకరాల మెట్ట భూములకు సాగునీరు అందించే లక్ష్యంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఫేజ్ వన్ కింద నియోజకవర్గంలోని పగిడ్యాల, లక్ష్మాపురం, కొణిదేల, మండ్లేం, బిజినివేముల, గ్రామాలకు నాగటూరు ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 4,900 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. మెట్ట భూములు సాగు చేసిన పంటలు కళకళ లాడుతున్నాయి.

కృష్ణానదిలో నీరు ఉంటే ఈమెట్ట ప్రాంత భూములు సిరుల పంటలు పండిస్తున్నారు. ఈ ఏడాది రబీలో ఆశించిన వర్షాలు లేక ఖరీఫ్‌లో సాగు చేసిన కంది పంటలు ఎండిపోతున్న తరుణంలో నాగటూరు ఎత్తిపోతల నీరు రావడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. పొలాలకు నీరు పెట్టుకొని అనంతరం సమీపంలోని కుంటలను నింపుకొంటున్నారు. దీంతో బోరు, బావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని ఆశిస్తున్నారు.

నీటి విడుదలతోనే పంటల సాగు చేశా



– మహబూబ్‌బాషా, రైతు పగిడ్యాల

ఈ ఏడాది రబీలో వర్షాలు కురవ లేదు. రబీ సాగు చేయాలా వద్దా అని సందిగ్ధంలో ఉన్న సమయంలో నాగటూరు ఎత్తిపోతల పథకం నుంచి గత 15 రోజుల కితం నీరు విడుదల చేశారు. వెంటనే 5 ఎకరాల్లో మినుము పంట సాగు చేశాను. మొదటి తడి నీటిని పొలానికి పెట్టుకున్నాను. రెండు మూడు తడులు పెట్టుకుంటే పంట చేతికి వస్తుంది. ఈ నీరు రావడం మా అదృష్టం. ఈ నీటి కోట్ల పంటలు దిగుబడి వస్తుంది.

15 ఎకరాల్లో కంది వేశా... – జయరాముడు, ఆంజనేయనగర్



15 ఎకరాల్లో కంది పంటను సాగు చేశాను. బోర్లు ఉన్నా భూగర్భ జలాలు లేకపోవడంతో ఆశించిన నీటిని కొట్టడం లేదు. పంటలు ఎండిపోతాయని అనుకున్న సమయంలో ఎత్తిపోతల పథకం నీరు వచ్చింది. కంది పంట బాగానే ఉంది. ఆశించిన దిగుబడి వస్తుందని ఆశిస్తున్నా. ఎత్తిపోతల నీరే ఆధారం లేకపోతే సాగు చేసిన, పెట్టుబడి వృథా అయ్యేది.

9,800 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

– తిమ్మన్న, నీటి పారుదల అభివృద్ధి సంస్థ డీఈ

9,800 ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే ఈ పథకం లక్ష్యం. మొదటి ఫేజ్ 1 కింద 4,900 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. ఫేజ్ 2 కింద 3000 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. 1900 ఎకరాలకు నీరు ఇవ్వలేకపోతున్నాం. నీరు అందించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ పైపుల మరమ్మతులకు గురయ్యారు. పొలాల్లో పంటలు ఉండడం వల్ల మరమ్మతులు చేయలేకపోయాం. పనులు చేసేందుకు నిధులున్నాయి. రబీ పంటలు ముగిసిన వెంటనే పనులు ప్రారంభించి వచ్చే ఏడాది లక్ష్యం 9800 ఎకరాలకు సాగునీరు అందిస్తాం.

శిలాఫలకం ధ్వంసం


పారుమంచాల మలుపు వద్ద కూల్చేసిన శిలాఫలకం

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే : మండలంలోని పారుమంచాల మలుపు వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని శుక్రవారం రాత్రి దుండగులు ధ్వంసం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెదేపాలోకి చేరుతుండటంతో మింగుడు పడని కొందరు అదే పార్టీకి చెందిన వారు లేదా ఇతర పార్టీల వారు ధ్వంసం చేశారా అన్న కోణంలో స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 6న పారుమంచాల మలుపు నుంచి లింగాపురం గ్రామంలోకి వేసిన బీటీ రహదారికి సంబంధించిన శిలాఫలకం ఇది.

పోతిరెడ్డిపాడును పరిశీలించిన కృష్ణయాజమాన్య బోర్డు అధికారులు


డీపీ పరికరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే : మండలంలోని పోతిరెడ్డిపాడు నీటినియంత్రణ వ్యవస్థను కృష్ణా యాజమాన్య బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ కైలాస్ శ్రీనాథ్, అధికారులు శనివారం పరిశీలించారు. పోతిరెడ్డిపాడు నుంచి వెళ్లే ఎస్సార్ఎమ్సీ కాల్వ 600 మీటర్ల వద్ద ఏర్పాటు చేయనున్న టెలిమెట్రీ విధానాన్ని పరిశీలించారు. ఏసీడీపీ పరికరాన్ని నీటిలో బోటు సాయంతో లోతు, ఏరియా, నీటిప్రవాహం తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

షీటీమ్స్‌తో మహిళలకు రక్షణ

మిడుతూరు,న్యూస్‌టుడే: సమాజంలో మహిళలు, బాలికలకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో షీటీమ్స్ విధులు నిర్వహిస్తున్నట్లు సభ్యులు అబ్దుల్ సలీం తెలిపారు. శనివారం స్థానిక కస్తూర్బా విద్యాలయ పాఠశాలలో 'మహిళలు, బాలికలు, యువతుల రక్షణ' అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. బాలికల పట్ల ఎవరైనా ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని, 77778 77700కు సంక్షిప్త సందేశం, వీడియో గానీ తీసి పంపాలని బాలికలకు సూచించారు. స్థానిక ఏఎస్సై సురేష్, టీం సభ్యులు శోభన్, శ్రీను, ప్రశాంతి ప్రత్యేకాధికారి సరోజ తదితరులు పాల్గొన్నారు.


మహిళలు,బాలికల రక్షణ అనే విషయంపై బాలికలకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యుడు సలాం


మాసపేటలో పౌర దినం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుబ్రమణ్యం

పౌరస్మృతిని అనుసరించాలి

మాసపేట (మిడుతూరు), న్యూస్‌టుడే: ప్రజలు రాజ్యాంగంలో సూచించిన మేరకు నడుచుకోవాలని ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం పౌరదినం సందర్భంగా మండలంలోని మాసపేట పంచాయతీలో పౌరులు పాటించాల్సిన విధులు, బాధ్యతలపై ఎస్సై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులకు మంత్రణం నిర్వహించారు.

మొక్కుబడిగా సమావేశం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పురపాలక సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల కోడ్ కారణంగా సమావేశం వాయిదా పడిందని అందరూ అనుకున్నారు. ఎన్నిక ఏకగ్రీవం కావడంతో హడావుడి ఏర్పాటు చేశారు. శనివారం అధ్యక్షురాలు సుబ్బమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం మొక్కుబడిగా జరిపారు. ఈ నెల 2 నుంచి జరగనున్న జన్మభూమిను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డీఈ సభ్యులను కోరారు. కమిషనర్ సెలవులో ఉండడంతో సభ్యులెవరూ సమస్యలను ప్రస్తావించలేదు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పురపాలక డీఈ నాగభూషణంరెడ్డి


సాధికారిక మిత్రలకు శిక్షణ ఇస్తున్న సీసీలు

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చేయాలి..

పగిడ్యాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసేలా సాధికారిక మిత్రలు పనిచేయాలని ఏపీఎం అయ్యమ్మ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శిక్షకులు ముజీబుర్ రహ్మాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలపై మిత్రలకు అవగాహన కల్పించారు. మొత్తం 44 పథకాల విధి విధానాలతో ముద్రించిన పుస్తకాలను పంపిణీ చేశారు. జిల్లా సమాఖ్య కార్యదర్శి సుమనశ్రీ, సీసీలు స్వాములు, స్వర్ణ, ఆయా గ్రామాల సాధికారిక మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు

క్రీడల అభివృద్ధికి కృషి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని నందికొట్కూరు జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నూతన అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి వీరన్న తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జన్మభూమిని విజయవంతం చేయాలి

☛ ప్రతి సమస్యను జన్మభూమిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్యేక అధికారి సుదర్శన్‌కుమార్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామసభల దృష్టికి వచ్చే సమస్యలన్నింటినీ పరిష్కరించేలా చూడాలన్నారు. నూతనంగా వచ్చే పింఛన్లు, రేషన్‌కార్డులను కార్యక్రమం చివరలో పంపిణీ చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను ఏ రోజుకు ఆ రోజువి ఆన్‌లైన్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పక పాల్గొని ప్రజలు అడిగిన వాటికి సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజశేఖరరెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● జనవరి 2 నుంచి మండలంలో ప్రారంభమవుతుంది. మల్యాల, 3న అల్లూరు, 4న శాతనకోట, 5న బ్రాహ్మణకొట్కూరు, 6న వడ్డెమాను, 7న కొణిదేల, 8న బిజినవేముల, 9న నాగటూరు, 10న దామగట్ల, 10బొల్లవరం, 11న కోనేటమ్మపల్లె, కోళ్లబావాపురం గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి సుదర్శన్‌కుమార్ చెప్పారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సుదర్శన్

పాములపాడు, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి నిర్వహించే మాఊరు- జన్మభూమి కార్యక్రమాలపై ఆదివారం మండలస్థాయి అధికారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి మస్తాన్‌వలి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ దశరథరామయ్య పాల్గొన్నారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. జనవరి 2న ముఛ్చుపురం, 3నలక్ష్మాపురం 4న నెహ్రూనగర్, 5న పాత ముచ్చుమర్రి, 6న కొత్త ముచ్చుమర్రి, 8న సంకిరేణిపల్లె, 9న పగిడ్యాలలో నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు విధిగా ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆమె సూచించారు.

నేడు జన్మభూమి మాఊరుపై సమీక్ష

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ, వివిధ శాఖల అధికారులకు జన్మభూమి మాఊరు కార్యక్రమంపై ఆదివారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుబ్బారెడ్డి తెలిపారు. జనవరి 2 నుంచి జరిగే జన్మభూమిపై చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించాల్సి ఉంటుందని వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు

మిడుతూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా యువకులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. మద్యం తాగి రోడ్లపై ద్విచక్ర, ఇతరత్రా వాహనాలతో పందెలు నిర్వహించినా, ఇతర చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆదివారం సాయంత్రం నుంచి రోడ్లపై వాహన తనిఖీలు నిర్వహిస్తామని, పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు.

వ్యక్తికి రిమాండు

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: జూపాడుబంగ్లా కు చెందిన 13 ఏళ్ల బాలికను మాయమాటలు చెప్పి కొన్నిరోజుల కిందట నందికొట్కూరుకు చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కిడ్నాప్ చేయగా బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. శనివారం వెంకటేశ్వర్లు జూపాడుబంగ్లా మీదుగా వెళుతుండగా డీఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేసినట్లు చెప్పారు. నందికొట్కూరు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

జాతీయ జూడోకు నవనంది పాఠశాల విద్యార్థి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరుకు చెందిన శ్రీనవనంది పాఠశాల విద్యార్థి వినయ్‌కుమార్ జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు జిల్లా జూడో కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. జనవరి 3, 4, 5, 6వ తేదీల్లో దిల్లీలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ నెల 4, 5వ తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించడంతో ఈ పోటీలకు వెళుతున్నట్లు తెలిపారు.



క్రీడాకారున్ని అభినందిస్తున్న జిల్లా జూడో కార్యదర్శి శ్రీధర్

ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో ముందస్తుగా నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి బెలూన్స్ ఎగురవేస్తూ సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు షాకీర మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు సంవత్సరం ఉగాది పండుగతో పాటుగా ఆంగ్ల సంవత్సరాన్ని అంతే ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 2018 సంవత్సరం నుంచి అందరూ సంతోషంగా ఉండాలని విద్యార్థులను దీవించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బెలూన్‌లతో విద్యార్థులు

క్రీడలతోనే మానసికోల్లాసం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నంది కళాశాల ఛైర్మన్ శ్రీధరరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల ఆవరణలో నందికొట్కూరు జోనల్ బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో జోనల్ ఛైర్మన్ సుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న కళాశాల ఛైర్మన్ శ్రీధరరెడ్డి

రాష్ట్రపతికి ఇచ్చే మర్యాద ఇదేనా..?

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితులపై వివక్ష చూపుతున్నారని నందికొట్కూరు శాసనసభ్యుడు ఐజయ్య విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్రపతి మొట్టమొదట మన రాష్ట్రం వస్తే ఎలాంటి అనుమతి లేని బోట్‌లో భవాని ద్వీపానికి పంపడంతోనే చంద్రబాబునాయుడు వివక్ష బయటపడుతోందన్నారు. ప్రథమ పౌరుడికి ఇవ్వాల్సిన మర్యాద కూడా ఇవ్వలేదన్నారు.



ఎమ్మెల్యే ఐజయ్య

గ్రామీణ విద్యార్థులకు ఉపాధి అవకాశాలెక్కువ

కొత్తపల్లి (ఆత్మకూరు గ్రామీణ) న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులకు ఉపాధి అవకాశాలెక్కువని ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావ్ అన్నారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు టైబెల్టులు శనివారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శాలి సాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పంపిణీ చేసిన టైబెల్టులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

విభిన్న ప్రతిభావంతుల సహాయకుల పరిహారం పంపిణీ

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండలంలోని విభిన్న ప్రతిభావంతుల చిన్నారులకు భవిత కేంద్రాలకు తీసుకువచ్చేందుకు సహాయకులకు టికెట్టు అలవెన్సును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు. మండల వ్యాప్తంగా 12 మంది చిన్నారుల సహాయకులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున 12 వేలు మంజూరైందన్నారు. వీటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఖాతాలో జమ అయ్యిందని లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. పాలమర్రి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఇద్దరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లన్న, ఉపాధ్యాయులు చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మొత్తాన్ని అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

ఆటోలలో పరిమితికి మించి ఎక్కించరాదు.. సీఐ

పగిడ్యాల, న్యూస్‌టుడే: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని నందికొట్కూరు సీఐ వెంకటరమణ అన్నారు. శనివారం పగిడ్యాల బస్టాండ్ ఆవరణలో ఆటోడ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోల్లో ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకుని వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతివేగంగా వెళ్లడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని చోదకులకు వివరించారు. ప్రతి ఒక్కరు రహదారి సూత్రాలను విధిగా పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే లైసెన్సులను విధిగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా జనవరి 1నుంచి శిరస్త్రాణం ధరించి ప్రయాణాలు చేయాలని లేకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

పల్లె కబుర్లు

పాములపాడు,న్యూస్‌టుడే ఇస్కాల: గ్రామంలో జనవరి 1న సీఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఉంటాయని ఆ సంఘం పెద్దలు శనివారం తెలిపారు. మొదటి ఆరుగురికి నగదు బహుమతులు వరసగా రూ. 20,016, రూ. 12,016, రూ. 6,016, రూ. 3,016, రూ. 2,016, రూ. 1,016 ఉంటాయని అన్నారు.

పాములపాడు : అర్హులైన కాపులకు రాయితీ రుణాలు ఇవ్వాలని ఆంధ్రాబ్యాంకు మేనేజరుకు ఆ సంఘం నాయకులు రామలింగారెడ్డి, నాగిరెడ్డి, రామకృష్ణ, రామభూపాల్, పుల్లయ్యలు వినతి పత్రం అందించారు.

పాములపాడు: ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం ఆశాలకు శిక్షణ కార్యక్రమాన్ని వైద్యాధికారి పూజారాణి, పర్యవేక్షకులు గురప్ప, తదితరులు నిర్వహించారు.

వానాల: గ్రామంలో జనవరి 2న పొట్టేళ్ల పందెలు నిర్వహించనున్నట్లు ఆర్‌సీఎం సంఘం పెద్దలు తెలిపారు. విజేతలకు వెండి బహుమతులు ఉంటాయని అన్నారు.

పాములపాడు: జనవరి 2 తేదీ నుంచి గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాల్లో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు శ్రీనివాస్, నాగేశ్వరరావు అధికారులను కోరారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే:

పడమర ప్రాతకోట : మండలంలోని పడమర ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 3 నుంచి జోనల్స్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు తెలిపారు. క్రీడాకారులు ఆయా క్రీడల సాధనతో మైదానం కళకళలాడుతోంది. నందికొట్కూరు జోనల్స్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పగిడ్యాల : మండలంలోని గండి ఏరియాలో దుర్వాసన వెదజల్లుతోందని ఆయా సమీప కాలనీవాసులు ఆందోళన చెందుతున్నాయి. పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. పంచాయతీ సిబ్బంది స్పందించి పారిశుద్ధ్య పనులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పాలమర్రి : పాలమర్రిలో నీటి సమస్య నెలకొందని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామానికి సరైన సమయంలో నీటి సరఫరా కావడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. రోజు సాయంత్రం వేళల్లో తాగునీరు సరఫరా చేయాలని పొలాలకు వెళ్లిన తర్వాత మధ్యాహ్న సమయంలో వదడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు పేర్కొన్నారు.

పాములపాడు,న్యూస్‌టుడే: మినుము పంటలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక బనవాసి శాస్త్రవేత్త శివరామకృష్ణ అన్నారు. పాములపాడులోని మినుము ప్రదర్శన క్షేత్రాలను శాస్త్రవేత్త పరిశీలించి, రైతులకు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూడిదరంగు తెగులుకు కార్బండిజియం, లద్దె పురుగు నివారణకు థయోడికార్బ్, తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్, ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓ సతీష్, ఎంపీఈఓ, రైతులు పాల్గొన్నారు.

నంద్యాల

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులు ఆదివారం సెలవు దినమైనా నెలవారీ బిల్లులు చెల్లించవచ్చునని ఏడీఈ కనికె నాగరాజు తెలిపారు. విద్యుత్తు కార్యాలయంలో బిల్లుల చెల్లింపుల కోసం కౌంటర్లు తెరిచే ఉంచినట్లు శనివారం ఆయన పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా బిల్లులు చెల్లిస్తే అపరాధ రుసుం ఉండదన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

తెరపై ఈనాడు

సంగీత్:2 కంట్రీస్, **మినీ ప్రతాప్:** దిలాస్ట్ హర్రర్, **ప్రతాప్:** హలో, **ఖలీల్:** టైగర్ జిందా హై, **రాజ్:** గరుడవేగ, **రామ్‌నాథ్:** ఎంసీఏ, **అభిరాం:** ఎంసీఏ, **నిధి:** జుమాంజి, **శ్రీరామ:** జుమాంజి, **రఘురామ:** ఒక్కక్షణం, **ఏఆర్ మిని థియేటర్:** ప్రాజెక్ట్ జడ్



విజేతలను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు

వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం

యాళ్లూరు (గోస్పాడు), న్యూస్‌టుడే: నంద్యాల డివిజన్ స్థాయిలో మహానంది మండలం తిమ్మాపురం ఉన్నత పాఠశాలలో ఈ నెల 28, 29, 30వ తేదీల్లో జరిగిన ఆటల పోటీల్లో యాళ్లూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయుడు పుల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీనియర్ వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జ్ఞాపిక అందుకున్నారని పేర్కొన్నారు. సీనియర్ షాట్‌పుట్‌లో విద్యార్థి పూర్ణచందు రెండో స్థానంలో నిలిచాడన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు నాగశేషుడు, విద్యార్థులను అభినందించారు.



పురస్కారాలు అందజేస్తున్న ఎంఈవో బ్రహ్మం

జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ

క్రాంతినగర్ (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లా స్థాయి 45వ విజ్ఞాన ప్రదర్శనలో మండలంలోని క్రాంతినగర్ నంది అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు అకాడమీ డైరెక్టర్ అరవిందరాణి శనివారం తెలిపారు. ప్రాజెక్టు గైడ్ చంద్రలేఖ ఆధ్వర్యంలో ఆరోగ్యమే-మహాభాగ్యం అనే ప్రదర్శనకు గ్రూప్ విభాగంలో పురస్కారం వచ్చినట్లు పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించేందుకు సహజసిద్ధంగా తయారైన వస్తువుల గురించి విద్యార్థినులు హిమజ, ధరణి, సునీత అద్భుతంగా వివరించి పురస్కారాన్ని అందుకున్నారని ఆమె వివరించారు.

జోనల్ పోటీల్లో ...

చాపిరేవుల (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో జరిగిన బాలుర ఆటల పోటీల్లో నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని మార్నింగ్ స్టార్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జాన్సి జోషెఫ్ శనివారం తెలిపారు. ఈ నెల 27 నుంచి 29 వరకు తిమ్మాపురంలో జరిగిన బాలుర జోనల్ ఆటల పోటీల్లో ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులు హ్యాండ్‌బాల్ అండర్-14, 17 విభాగాల్లో విజేతలుగా నిలిచారన్నారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు సాయిమనోహర్‌ను అభినందించారు. కరస్పాండెంట్ సిస్టర్ లూసీ ఉన్నారు.

సలీంనగరం... సమస్యలు దుర్భరం

❑ అస్తవ్యస్తంగా మురుగు నీటి వ్యవస్థ ❑ పూడిన పాతకాలం కాలువలు ❑ అద్దె భవనంలో ఉర్దూ పాఠశాల

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని సలీంనగర్, ప్రియాంకనగర్, డేనియల్‌పురంలోని కొంత భాగం మొత్తం కలుపుకొని 35వ వార్డు పరిధిలోకొస్తుంది. వీటిలో సలీంనగర్ ప్రాంతం ప్రధానమైనది. చామకాలువ వాగు పరీవాహక ప్రాంతంలో ఉండటంతో సహజసిద్ధంగానే లోతట్టు ప్రాంతంలో ఉంది. గతంలో వరద తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతమిది. చామ కాలువ ఒడ్డునే ఉండటంతో దోమలు, పందులు విపరీతంగా ఉండటంతో రోగాలు కూడా అదే విధంగా వెంటాడుతుంటాయి. చిన్న చిన్న కాలువలు ఉండటంతో దాదాపు అన్నీ పూడుకుపోయాయి. ఒక మోస్తరు వర్షం వస్తే కాలువలు రహదారులు ఏకమైపోతాయి. కాలువల్లో ప్రవాహ సామర్థ్యం లేకపోవటం, పూడిక పేరుకుపోవటం మూలంగా మురుగు రహదారుల్లోకి వస్తోంది. ఉదయం వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటోంది. ప్రియాంకనగర్‌లో విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతున్నాయి. డేనియల్‌పురం దగ్గరిలోని సెయింట్ జోసెఫ్ చర్చి సమీప ప్రాంతంలో రోడ్డు వేయాల్సి ఉంది. సూరజ్ హోటల్ వైపున రోడ్డు వేసేప్పుడు మిగిలిన కాంక్రీటుతో సలీంనగర్ 2వ లైన్‌లో కొంత దూరం వరు రోడ్డు వేశారు. అక్కడి నుంచి సంఘమిత్ర బాలర ఆవాస కేంద్రం వరకు రోడ్డు అసంపూర్తిగా మిగిలింది. రోడ్డు మధ్యలో నిలిచిపోవటంతో వాహనాలు కొత్త రోడ్డు నుంచి పాత రోడ్డులోకి దిగేటపుడు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ వార్డులోని హైదర్ ఆసుపత్రి వద్ద కరిచే కుక్కలున్నాయి. వీటి వల్ల వారానికి ముగ్గురు, నలుగురు బాధితులవుతున్నారు. సలీంనగర్‌లో ఆకతాయిలు ఎక్కువయ్యారు. చీకటైతే పోకిరి యువకులు కేకలు వేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తుంటారు. ఈ ప్రాంతంలో పోలీసు నిఘా అవసరముందని స్థానికులు పేర్కొంటున్నారు. స్థానిక మసీదు వద్ద ప్రైవేటు భవనంలో పురపాలక సంఘంవారు అద్దె చెల్లిస్తూ ఉర్దూ పాఠశాల నడుపుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సంఘమిత్ర వద్ద ఉన్న శిథిలావస్థలో ఉన్న భవనం స్థలంలో ఉర్దూ పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని సలీంనగర్‌వాసులు కోరుతున్నారు. గతంలో ఉర్దూ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు తెలియజేసినా స్పందన లేదని కౌన్సిలర్ మహబూబ్‌బీ తెలిపారు.



వృథాగా ఉన్న శిథిల భవనం



దోమలకు నిలయమైన మురుగు

వార్డుపై చామకాలువ ప్రభావం

స్థానిక సూరజ్ హోటల్ వద్ద ప్రధాన రహదారి నేరుగా చామకాలువ వరకు వచ్చి ఆగింది. అవతల శ్యాంనగర్ రహదారి చామకాలువ వరకు వచ్చి ఆగింది. ఈ రెండింటి మధ్య దూరం దాదాపు 300 మీటర్లు ఉంటుంది. రెండింటి మధ్య రహదారి నిర్మిస్తే దేవనగర్, వీసీ కాలనీ ప్రాంతాలకు దూరం తగ్గిపోతుంది. చామకాలువలో పారే మురుగు ప్రభావంతో దోమలు పెరుగుతున్నాయి.

వార్డ్ సెర్చ్

అస్తవ్యస్తం.. మురుగు వ్యవస్థ

రెండు దశాబ్దాల క్రింతం వేసిన మురుగు కాలువలు ఎక్కడికక్కడ పూడుకుపోయాయి. మురుగు సామర్థ్యానికి తగినంత పెద్దగా కాలువలు లేకపోవడంతో రహదారులపైకి చేరుతోంది. వాహనాలు వెళ్లేప్పుడు మురుగు చుట్టుపక్కల వారిపై పడుతోంది. సలీంనగర్‌లోని 2వ లైను, చామకాలువ లైను, సంఘమిత్ర రోడ్డులోని 3వ లైనులో కాలువలన్నీ సన్నగా ఉన్నాయి, వాటిని పెద్దవిగా మార్చాలి.

వాలిన విద్యుత్తు తీగలు

సలీంనగర్ రెండో లైనులో విద్యుత్తు తీగలు కిందకు వాలి ప్రమాదకరంగా ఉన్నాయి. చామకాలువ లైనులో పాత స్తంభం తీసి కొత్త స్తంభం వేశారు. పాత స్తంభానికి విద్యుత్తు తీగలు అలాగే ఉన్నాయి. ప్రియాంకనగర్‌లో వీధులు ఇరుకుగా ఉండి విద్యుత్తు తీగలు కిందకు ఉండటంతో స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు.

వార్డు వివరాలు

జనాభా	:	5,149
ఓటర్లు	:	4,529
కుటుంబాలు	:	1,157
కాలువలు	:	8,063 మీటర్లు
రహదారులు	:	4,031 మీటర్లు
చేసిన వ్యయం	:	రూ. 55.79 లక్షలు

పైపు లీకేజీతో నీటి వృథా

సూరజ్ హోటల్ నుంచి సలీంనగర్‌లోకి వెళ్లే ప్రధాన రహదారి చివరన బంకు వద్ద పైపు లీకేజీ అవుతోంది. నీళ్లు వచ్చినపుడు వృథాగా పోతున్నాయి. దానికి మరమ్మతులు చేయాల్సి ఉంది. ప్రధాన రహదారికి ఎడమ వైపు బోరింగ్ చెడిపోయింది. పైపులు తుప్పు పట్టిపోయాయని స్థానికులు తెలిపారు.

దోమలతో తప్పని వ్యాధులు
- అహమ్మద్ హుసేన్, చిరు వ్యాపారి



చామ కాలువ పక్కనే ఉండటంతో సలీంనగర్ వాసులకు నిత్యం వ్యాధులు వస్తున్నాయి. వారానికి ఒకసారి ఫాగింగ్ చేస్తే మా ప్రాంతానికి మంచిది. కాలువల్లో మురుగు నిలిచి ఉండటం కూడా దోమలు ఎక్కువ కావడానికి కారణం. వాటిని అదుపు చేస్తే మా ఆరోగ్యాలు బాగుంటాయి.

అసంపూర్తి రోడ్డుతో ప్రమాదాలు
- రహీం, కార్పెంటర్



సంఘమిత్ర వైపునకు వేసిన రహదారి మధ్యలోనే ఆపేశారు. సూరజ్ హోటల్ వైపు వేసిన రోడ్డులో మిగిలిన కాంక్రీటుతో ఈ రోడ్డు వేశారని చెబుతున్నారు. రోడ్డు అసంపూర్తిగా ఆపేయడంతో వాహనాలవారు ప్రమాదానికి గురవుతున్నారు. రహదారులు బాగుంటేనే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. మా కళ్ల ముందు వాహనదారులు కింద పడుతుంటే చూడలేకపోతున్నాం. వెంటనే అసంపూర్తిగా ఉన్న రోడ్డును వేయాలి.

అధికారులకు చెప్పినా స్పందన కరవు
- మహబూబ్‌బీ, 35 వార్డు కౌన్సిలర్



మా వార్డులో ప్రధానంగా మురుగు వ్యవస్థతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై అధికారులకు ఎన్నోసార్లు చెప్పినా స్పందన లేదు. రహదారులు అసంపూర్తిగా ఉన్నాయి. సంఘమిత్ర వద్ద 100 మీటర్లు రోడ్డు వేయాల్సి ఉంది. అక్కడక్కడా రోడ్డును తవ్వి పూడ్చకుండా వదిలేశారు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలి

గోస్పాడు, న్యూస్‌టుడే: స్థానిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సమావేశాన్ని వైద్యాధికారి ప్రేమ్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలింతలు, గర్భిణులు రక్తహీనత రాకుండా అంగన్‌వాడీ పాఠశాలల్లో ఇస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. మాతా, శిశు మరణాలు ఎక్కువగా వ్యక్తిగత సంరక్షణ లేకపోవడంతో జరుగుతాయన్నారు. ప్రతి కార్యకర్త వారిని ప్రతి వారం పరీక్షించి ఆరోగ్య విషయాలను నమోదు చేయాలన్నారు. టీకాలు సక్రమంగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ, పర్యవేక్షకులు హరినాథరెడ్డి, సుభద్రమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి ప్రేమ్‌కుమార్

జన్మభూమిపై అవగాహన

గోస్పాడు, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ నాగేశ్వరమ్మ అధ్యక్షతన ఎంపీడీవో సుగుణశ్రీ జన్మభూమిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జనవరిలో ప్రారంభమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు విజయవంతం చేయాలన్నారు. 2వ తేదీ నుంచి 11 వరకు గ్రామాల్లో జరుగుతాయన్నారు. మండల స్థాయి అధికారులు రెండు జట్లుగా ఎంపీడీవో జట్టు, తహసీల్దార్ జట్టు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

నంద్యాల

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

రైతుబజారులో కూరగాయల ధరలు

(కిలో రూ.లలో) (నిన్నటివి)

టమోట 6, పోలూరు వంకాయ 26, బెండకాయ 30, పచ్చిమిర్చి 28, కాకరకాయ 34, బీరకాయ 40, క్యాబేజి 24, క్యారెట్ 40, దొండ 28, ఆలుగడ్డ 20, ఉల్లిగడ్డ 40, సొరకాయలు 20, మట్టికాయలు 24, దోసకాయ 24 ముల్లంగి 34 , బీట్‌రూట్ 34, అల్లం 80.

మాంసం ధరలు

(కిలో రూ.లలో)

తోలు తీసిన కోడి మాంసం 160, పొట్టేలు మాంసం 420, చేపలు 130.

హెచ్ఐవీ లేని సమాజాన్ని సాధిద్దాం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: హెచ్ఐవీ లేని సమాజాన్ని సాధిద్దామని, ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రాజెక్టు మేనేజర్ కిరణ్మయి పేర్కొన్నారు. శనివారం భారతి ఉమెన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. నెల రోజులుగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తమ సొసైటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు గుర్తించిన సెక్సు వర్కర్ల వద్దకు వెళ్లి వారి సమస్యలను గుర్తించి వారిని పట్టణంలో ఉన్న ఏఆర్‌టీసీ సెంటర్లకు తీసుకెళ్లి హెచ్ఐవీ పరీక్షలు చేయించినట్లు చెప్పారు. వారి మార్పు కోసం కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవనోపాధి కోసం సెక్స్ వర్కర్లుగా పని చేసే వారిని గుర్తించి వారికి కుట్టుమిషన్‌లో శిక్షణ ఇచ్చి కుట్టుయంత్రాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారికి క్రమం తప్పకుండా ప్రభుత్వం అందజేసే మందులు ఇస్తూ పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. సరైన సమాచారం పొంది హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టాల్సిన బాధ్యత ఎక్కువగా యువతపై ఉందని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజర్ కిరణ్మయి

ప్రకృతి వ్యవసాయమే మంచిది

జనవాణి

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: రసాయనాల ప్రభావం లేని నాణ్యమైన పంట పండించేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతో దోహదపడుతుంది.

ఈ దిశగా ప్రభుత్వం దృష్టి సారించింది. రానున్న ఐదేళ్లలో ఇందుకు రూ.500 కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొంది. సుభాష్ పాలెకర్ ఆధ్వర్యంలో 2017 డిసెంబరు 31 నుంచి గుంటూరులో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రకృతి వ్యవసాయంపై రైతుల అభిప్రాయాలను సేకరించింది.

పెట్టుబడి తక్కువ – శ్రీహరి, రైతు, నంద్యాల



ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి తగ్గుతుంది. మంచి దిగుబడులు వస్తాయి. క్రిమీకీటకాలు పంటను ఆశించవు. ఇకపై ఈ పద్ధతిలో వ్యవసాయం చేయాలనుకుంటున్నాం. తగిన వనరులు లభిస్తే నూతన ఏడాది నుంచే ప్రారంభిస్తాను.

ఈ ఏడాది నమూనాగా మిరపలో వేశాను


– శివారెడ్డి, రైతు, పాండురంగాపురం



ప్రకృతి వ్యవసాయం మంచిదేనని తోటి రైతుల ద్వారా తెలుసుకున్నాను. ఈసారి మిరపలో తెగుళ్ల నివారణకు జీవామృతం, ఘనజీవామృతం వాడాను. కొంత మేలుగానే ఉంది. రాబోయే రోజుల్లో ఈ పద్ధతిలో పంట ప్రారంభం నుంచి చేస్తే ఆశించిన ఫలితం ఉంటుందని నా అభిప్రాయం. ఈ విధానాన్ని అవలింబిస్తాను.

జీవ నియంత్రణ మందుల వాడకం

– సురేష్, రైతు, నంద్యాల



ఇప్పటికే పసుపు, వరి పంటల్లో జీవ నియంత్రణ మందులైన ట్రైకోడెర్మవిరడి, సూడోమోనాస్ మందులు వాడుతున్నాం. వాటిలోనే మంచి ఫలితాలు ఉన్నాయి. ఇక ప్రకృతి వ్యవసాయం చేస్తే ఆశించిన ఫలితాలు ఉంటాయనే నమ్మకం ఉంది. వచ్చే సాగులో ప్రకృతి వ్యవసాయం చేపట్టి ఖర్చు ఆదా చేయాలనుకుంటున్నాను. భవిష్యత్తులో ఈ పద్ధతిపై రైతులు ఆసక్తి చూపనున్నారు.

ఆహార అవసరాలకే మంచిది

– ఇస్మాయిల్, రైతు, కానాల



ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులు ఆహార అవసరాలకు మాత్రమే మంచిది. దిగుబడులు ఆశించనంతగా రావు. దీంతో గిట్టుబాటు గగనమవుతుంది. ఇక కౌలు రైతుకు ఏ మాత్రం ఈ పద్ధతి అనువుగా ఉండదు. పొలంలో పరిమితంగా రైతు ఆహార అవసరాలకు సాగు చేసుకుంటే మంచిది.

షిర్డీ సాయిబాబా శతాబ్ది ఉత్సవాల్లో రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన వారికి శీతల పానీయం ఇస్తున్న సమితి సభ్యులు

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: నంద్యాల నాగులకుంట షిర్డీ సాయిబాబా దేవాలయంలో షిర్డీ సాయిబాబా శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. షిర్డీ సాయిబాబా సేవా సమితి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల సుబ్బరామయ్య అధ్యక్షతన పెద్దాసుపత్రి రక్తనిధి బాధ్యుడు డా.సుధాకర్ నేతృత్వంలో నేషనల్ కళాశాల విద్యార్థులు, సేవా సమితి కార్యకర్తలు, భక్తుల నుంచి రక్త సేకరణ చేపట్టారు. రక్తదాతలకు అల్పాహారం, శీతల పానీయాలను సమితి నిర్వాహకులు అందించారు. రక్తదాతలకు సేవా సమితి రక్త సేకరణ ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, రక్త సేకరణ సిబ్బంది, నేషనల్ కళాశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

1న షిర్డీ సాయిబాబాకు రుద్రాక్షల అలంకారం

షిర్డీ సాయిబాబా దేవాలయంలో నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా సోమవారం సాయిబాబా వారి మూలవిరాట్‌ను రుద్రాక్షలతో ప్రత్యేక అలంకారం చేయనున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు సుబ్బరామయ్య శనివారం తెలిపారు. ఆలయంలో భక్తుల రద్దీ పెరగనున్న దృష్ట్యా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఉదయం నుంచి బాబాకు అభిషేకాలు, ప్రత్యేక హారతులు ఉంటాయని తెలిపారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

గోస్పాడు, న్యూస్‌టుడే: ఆంగ్ల సంవత్సరం సందర్భంగా 31 రాత్రి 10 గంటల నుంచి జనవరి 1 తెల్లవారుజామున 3 గంటల వరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు శిరువెళ్ల సీఐ యుగంధర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గోస్పాడులో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రజలు నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్సు, వాహనం లైసెన్సు ఉంచుకోవాలన్నారు. ముగ్గురు వెళ్లరాదని తెలిపారు. మద్యం తాగి వాహనం నడపరాదన్నారు. రాత్రి 1 గంట తర్వాత ఎవరూ బయటతిరగరాదు. హోటళ్లు, దాబాలు రాత్రి 11 గంటల తర్వాత మూసివేయాలని సూచించారు. రాత్రివేళ గస్తీ సిబ్బందికి సహకరించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

'జన్మభూమి వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు'

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెబుతున్న జన్మభూమి కార్యక్రమం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సద్దాం హుసేన్ ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలుగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. వీటిల్లో ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యల్లో ఎన్నింటిని పరిష్కరించారో చెప్పిన తర్వాతనే మళ్లీ చేపట్టాలని డిమాండు చేశారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు ఎంత మంది దరఖాస్తు చేశారు, వారిలో ఎంత మందికి పట్టాలు ఇచ్చారో తెలపాలని పేర్కొన్నారు. జనవరి 2 నుంచి నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలోనైనా అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిబాబానగర్‌కు చెందిన వస్త్ర వ్యాపారి ఆశ శనివారం గోపవరం మెట్ట సమీపంలో ఉన్న ఎంపీ ఎస్పీవై రెడ్డి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆశ మాట్లాడుతూ.. వృద్ధులకు చలికాలం ఇబ్బందిగా ఉంటుందని అందుకే వాటిని పంపిణీ చేశామన్నారు. అనంతరం అక్కడ ఉన్న వృద్ధులతో కేకు కోయించి నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. కార్యక్రమంలో సాయిబాబానగర్ మదర్‌థెరిస్సా పొదుపు సంఘం గ్రూపు సభ్యులు కృష్ణవేణి, కోటేశ్వరమ్మ, జమాల్‌బీ, ఆదిలక్ష్మి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

రైతుబజారులో నిత్యావసర సరకుల ధరలు

(కిలో రూ లలో): బియ్యం (సోనామసూరి పాతవి) 50, కందిపప్పు 80, జొన్నలు 26, గోధుమపిండి 36, సన్‌ఫ్లవర్‌నూనె 88, పామాయిల్ 70, వేరుసెనగనూనె 126, గోధుమరవ్వ 36, బొంబాయిరవ్వ 30, మినపగుండ్లు 80, శెనగబేడలు 80, వేరుశెనగ పప్పులు 98, చింతపండు 188, కొబ్బెర 180, చక్కెర 44, బెల్లం (మంచిరకం) 56.

ముస్లింలపై దాడులు తగదు

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : ఇటీవల కాలంలో ముస్లింలపై దాడులు అధికంగా జరుగుతున్నాయని, వాటిని ప్రభుత్వం అరికట్టాలని ఏపీ కాంగ్రెస్ మైనార్టీ సంఘం ఛైర్మన్ అహ్మద్ అలీఖాన్ డిమాండు చేశారు. స్థానిక కళా వెంకట్రావు భవనంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ముస్లింలకు భద్రత లేకుండా పోతుందని వాపోయారు. ముస్లింలను లక్ష్యం చేసుకొని దాడులు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు చందుమియ్యా, జావింగ్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి



నిధుల ప్రవాహం... పనులకు అవరోధం

■ నత్తనడకన రహదారి విస్తరణ పనులు ■ అమృత్ నిధులతో తాగునీటి సమస్య దూరం

నగరంలో అభివృద్ధి మూడడుగులు ముందుకు.. ఒకడుగు వెనక్కి అన్న చందంగా ఉంది. కొన్ని పనులు ఆశాజనకంగా ఉండగా.. మరికొన్ని మందగమనంలో సాగుతున్నాయి. వివిధ పథకాల కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు కేటాయించాయి. ఆయా పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు సరిగా దృష్టి సారించడం లేదు. మరోవైపు అమృత్ పనులు మాత్రం ఆశాజనకంగా సాగుతున్నాయి. నూతన ఏడాదిలోనూ పనులన్నింటిపై దృష్టి సారిస్తే అభివృద్ధిలో మొదటి స్థానానికి చేరుకుని రాష్ట్రంలోనే గుర్తింపు పొందొచ్చు. దీనికి అధికారులు, పాలకులు సంయుక్తంగా కృషి చేయాల్సి ఉంది.

న్యూస్‌టుడే-కర్నూలు (నగరపాలక సంస్థ)

నగరంలో ఒకవైపు ప్రగతి ప్రవాహం ముందుకు సాగుతుంటే మరోవైపు అభివృద్ధి పలు ప్రాంతాల్లో అర్ధంతరంగా ఆగి పలు సమస్యలకు మూల కారణమవుతోంది. ఒకవైపు ఈ ఏడాది నిధుల లభ్యత పుష్కలంగా ఉన్న కొన్ని పథకాల కింద నిధుల మంజూరులో జాప్యం జరిగింది. మొత్తంమీద


కృష్ణానగర్ రైల్వే వంతెన వద్ద నత్తనడకన అపోచ్ రహదారి

2017 సంవత్సరంలో దాదాపు రూ.50 కోట్ల విలువైన పనులు అమలుకు నోచుకోగా ఇవి పలు దశల్లో ఉన్నాయి. భారీ పథకాల ద్వారా మంజూరైన పనుల్లో కొన్ని మాత్రమే పకడ్బందీగా అమలవుతున్నాయి.

మెరుగైన పారిశుద్ధ్యంపై దృష్టి

ప్రజారోగ్య విభాగంలో మెరుగైన పారిశుద్ధ్యానికి చర్యలు మొదలయ్యాయి. జీవో నంబరు 279కు సంబంధించి టెండర్లు పూర్తి అయ్యాయి. దీంతో సూక్ష్మ ప్రణాళిక ఆధారితంగా చెత్త సేకరణ మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో రూ.1.50 కోట్ల వ్యయంతో నాలుగు చెత్త తరలించే కాంపాక్టర్ వాహనాలు, పుష్‌కార్టులు, చెత్త డబ్బాలను కొనుగోలు చేశారు. ఇంటింటి చెత్త సేకరణను కొన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా ప్రారంభించారు.

● నగరంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు కొంత సత్ఫలితాలను ఇస్తోంది. ఆనంద్ థియేటర్ నుంచి ఈతకొలను వరకు రూ.12 కోట్లతో నిర్మించ తలపెట్టిన వంతెన పనులు ప్రారంభానికి నోచుకోవటం శుభపరిణామం. దీంతోపాటు జొహరాపురం వంతెన ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.


ఆనంద్ థియేటర్ వద్ద నిర్మించనున్న వంతెన ప్రాంతం

వెల్లువలా అమృత్ నిధులు

నగరవాసులకు నీటి కష్టాల నుంచి ఉపశమనం కల్గించేలా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్ పథకం ఈ ఏడాది పట్టాలెక్కింది. దాదాపు 400 కిలోమీటర్ల మేర నీటిగొట్టాల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికే 65 శాతానికి పైగా గొట్టాలను ఏర్పాటుచేసి అవసరార్థులకు ఉచితంగా కుళాయి కనెక్షన్లు ఇస్తున్నారు. రూ.58 కోట్లతో మంజూరైన ఈ పథకం శరవేగంగా జరుగుతుండగా, రెండో విడతలో రూ.70 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు టెండర్లు సిద్ధం చేస్తున్నారు.



నగరంలో పరిస్థితి ఇలా..

● నగరంలో ప్రజా రవాణా సౌకర్యార్థం చేపట్టిన నూతన వంతెన, రహదారి విస్తరణ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఏడాది కాలం గడిచినా నిర్వహణలో పురోగతి మందగించింది. రూ.4 కోట్లతో చేపట్టిన కృష్ణానగర్ రైల్వే వంతెన, అప్రోచ్ రహదారి పనులు నెమ్మదించాయి. ఒక వైపు రహదారి నిర్మాణమే ముందుకు సాగకపోగా, మరో వైపు అసలు పనులే ప్రారంభం కాలేదు. ప్రజారోగ్య సాంకేతికశాఖ కార్యాలయం వద్ద విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. రూ.2 కోట్లతో చేపట్టిన రహదారి పనులు పూర్తైనా ఒకవైపు విస్తరణ పనుల్లో మాత్రం ఆశించిన ప్రగతి కనిపించడం లేదు.

● నగరపాలక పాఠశాలల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత కాస్త మెరుగ్గానే ఉంది. 81 శాతం ఫలితాలు సాధించినా పాఠశాలల్లో సౌకర్యాలలేమి వేధిస్తోంది. ఎస్‌ఏపీ క్యాంపులోని నగరపాలక పాఠశాలలో బోధనేతర సిబ్బంది కొరత ఉండగా మిగతాచోట్ల మరుగుదొడ్లు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. మరుగుదొడ్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించినా ఇంతవరకు నిర్మాణానికి నోచుకోలేదు.

● గడియారం ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు లేక అవసరార్థులు ఇబ్బంది పడుతున్నారు. సదుపాయాలను వృద్ధి చేసిన అధికారులు సిబ్బంది నియామకంలో చొరవ చూపడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. వీటితోపాటు అల్లోపతి, ఆయుర్వేద, హోమియో, యునానీ వైద్యశాల, ఆరోగ్యాధికారి స్థానాలన్నింటికీ ఒకే ఒక వైద్యుడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీనివల్ల అవసరార్థులకు అందాల్సిన సేవలు అటకెక్కాయి.

● రెవెన్యూ విభాగపరంగా పన్ను వసూళ్లు కొంత ఆశాజనకంగానే ఉన్నాయి. ఆస్తి పన్ను లక్ష్యం రూ.37 కోట్లు కాగా ఇప్పటివరకు రూ.25 కోట్లు వసూలయింది. మరో మూడు నెలల కాలంలో మిగతా లక్ష్యం పూర్తి కావాల్సి ఉంది. నీటి పన్ను సైతం రూ.7 కోట్లకుగాను రూ.5 కోట్ల వరకు వసూలవడం విశేషం.

● జీవోఏపీ కింది రూ.50 కోట్లు మంజూరు కాగా రూ.7 కోట్ల వరకే నిధులు విడుదలయ్యాయి. ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ.50 కోట్ల పనులకు ప్రణాళికలు రూపొందించగా క్షేత్రస్థాయిలో టెండరు దశలో రూ.33 కోట్ల వరకు పనులు కార్యరూపం దాల్చాయి. కానీ వీటికి సంబంధించిన నిధులు ఇంత వరకు విడుదలకాకపోవటం గమనార్హం. 14వ ఆర్థిక సంఘానికి సంబంధించి రూ.15 కోట్ల నిధులతో పనులను ప్రతిపాదించారు. ఇవి సైతం టెండరు దశలో ఉన్నాయి.

● ఈ ఏడాది నగరపాలక ఉన్నతాధికారిగా ఉన్న రవీంద్రబాబు పురపాలక ప్రాంతీయ సంచాలకుడిగా పదోన్నతిపై బదిలీ కాగా ఉప ఉన్నతాధికారి రామలింగేశ్వర్ సైతం ఆదోని పురపాలక సంఘం ఉన్నతాధికారి బదిలీ అయ్యారు. వీరి స్థానంలో ఉద్యానవనశాఖకు చెందిన హరినాథ్‌రెడ్డి డిప్యూటేషన్‌పై నగరపాలక కమిషనర్‌గా నియమితులయ్యారు.

ఆక్రమణల తొలగింపు

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : ప్రజా రవాణాకు ఇబ్బందిగా మారటంతోపాటు పార్కింగ్, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండడంతో పట్టణ ప్రణాళిక సిబ్బంది చర్యలు చేపట్టారు. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో దుకాణాల ముందు ఆక్రమణలకు గురైన ప్రాంతాలను యంత్రాలతో శనివారం తొలగించారు. ఈ సందర్భంగా నగర సహాయ ప్రణాళికాధికారి శాస్త్రి షబ్నన్ మాట్లాడుతూ ఇతరులకు అసౌకర్యం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని కోరారు. టీపీఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆక్రమణలు తొలగిస్తున్న నగరపాలక సిబ్బంది

జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు ముంబయిలో జరిగే 44వ సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు చిత్తారి వీధికి చెందిన కేశవరెడ్డి పాఠశాల విద్యార్థి యగ్నత్ ఎంపికయ్యారు. ఈ విద్యార్థి రాష్ట్ర జట్టుకు కూడా నాయకత్వం వహిస్తారు. విద్యా సంస్థల డైరెక్టర్ భరత్ రెడ్డి, ఈడి మల్లికార్జున నాయుడు శనివారం విద్యార్థినిని అభినందించారు. జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.


యగ్నత్


శిక్షణార్థులతో డీఎఫ్‌వో భూపాల్‌రెడ్డి, ఏడీఎఫ్‌వో రామన్న

ఆసుపత్రి నిబంధనలపై అవగాహన

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆస్పత్రి నిర్వహణ, నిబంధనల అమలుపై అవగాహన కోసం కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ రెండో పటాలంలో శిక్షణ పొందుతున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది శనివారం మైక్యూర్ ఆస్పత్రిని సందర్శించారు. ఆసుపత్రి మెట్లు ఏ విధంగా ఉండాలి, అగ్నిమాపక ఉప కరణాలు తదితర అంశాలపై జిల్లా అధికారి భూపాల్‌రెడ్డి అవగాహన కల్పించారు. అదే ఆసుపత్రిలో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఏడీఎఫ్ఓ రామన్న, ఆసుపత్రి ఏవో శ్రీకాంత్, డాక్టర్ చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటలతో నాయకత్వ లక్షణాలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కర్నూలు పార్లమెంటు సభ్యురాలు బుట్టారేణుక అన్నారు. జాతీయ యువ కో -ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 3న డీఎస్‌ఏ మైదానంలో రాయలసీమ రీజనల్ పరిధిలో నిర్వహించనున్న 100, 200, 400 మీటర్ల పరుగు పందెంకు సంబంధించిన కరపత్రాలను ఎంపీ తన స్వగృహంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. ఎన్‌వైసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ సునీల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు రెండు విభాగాలుగా విభజించామని తెలిపారు. కేటగిరి ఒకటిలో 11 నుంచి 14 ఏళ్లలోపు, రెండులో 15 నుంచి 17 ఏళ్లలోపు వయస్సు ఉన్న వారికి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ రాణించిన వారికి రాష్ట్ర స్థాయిలో అక్కడ ప్రతిభ చూపితే జాతీయ స్థాయిలో పోటీలు ఉంటాయని వెల్లడించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపితే గెయిల్ స్పోర్ట్స్ అకాడమి నేతృత్వంలో ఉచిత విద్య, క్రీడలపై శిక్షణ ఉంటుందని వివరించారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంపీ బుట్టా రేణుక

క్రీడలను విజయవంతం చేయండి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి జరగబోయే జన్మభూమి సందర్భంగా వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథ రెడ్డి తెలిపారు. కర్నూలులోని తన ఛాంబర్‌లో శనివారం ఆయన క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కె.జగన్నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2న వాలీబాల్, 3, 6, 8వ తేదీన కబడ్డీ, 4న ఖోఖో, 5, 10వ తేదీన అథ్లెటిక్స్, 11వ తేదీ ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. జిల్లాలో 7వ తేదీన 5 కెరన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం ప్రతినిధి విజయ్‌కుమార్, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి హర్షవర్ధన్, తైక్వాండో సంఘం కార్యదర్శి శోభన్‌బాబు, స్కేటింగ్ సంఘం కార్యదర్శి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథరెడ్డి

పాణ్యం

పొలంలోకి ప్రవేశించారని కేసు నమోదు

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో పొలంలోకి అక్రమంగా ప్రవేశించి మృత దేహాన్ని పూడ్చిన సంఘటనలో గ్రామానికి చెందిన రవి, శేఖర్, చిన్నస్వామి, నడిపి సుంకన్న, సంజన్నలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామాంజనేయ రెడ్డి తెలిపారు. బాధితుడు మధుసుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేశామన్నారు. తన పట్టాపొలంలో నిందితులు అక్రమంగా ప్రవేశించి మృతదేహాన్ని పూడ్చిపెట్టారని బాధితుడు ఫిర్యాదు చేశాడని ఎస్సై వివరించారు.

వాహనాలకు రూ.53,220 జరిమానా

పాణ్యం, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించని, దస్త్రాలు సక్రమంగా లేని 122 వాహనాలకు రూ. 53,220 జరిమానా విధించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. శనివారం పాణ్యం బస్టాండు సమీపంలో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. వివిధ వాహనాలను పరిశీలించి దస్త్రాలు సక్రమంగా ఉండాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపే వారికి జరిమానా విధించామన్నారు.

మద్యం తాగి అల్లర్లు చేస్తే చర్యలు

పాణ్యం, న్యూస్‌టుడే: యువకులు, విద్యార్థులు మద్యం తాగి అల్లర్లు చేస్తే చర్యలు తప్పవని ఎస్సై చిరంజీవి తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ 31వ తేదీ రాత్రి ద్విచక్ర వాహనాలపై అతివేగంగా, శబ్ధం చేసుకుంటూ తిరిగితే కేసులు నమోదు చేస్తామన్నారు. రాత్రి 9గంటల నుంచి ఉదయం ఐదు గంటల వరకు రహదారులపై తనిఖీలు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసివేసి ఎక్కువ శబ్ధం వచ్చేలా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు.

బంగారం అపహరణ

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని రాగమయూరిలోని ఓ ఇంట్లో శనివారం ఐదు తులాల బంగారు నెక్లెస్ అపహరణకు గురైనట్లు ఎస్సై చంద్రబాబు నాయుడు తెలిపారు. కాలనీకి చెందిన గుడ్ల డ్యూలా అనే మహిళ రాగ మయూరిలో నివాసమున్నారని చెప్పారు. భర్త బాలు స్వామి తాడిపత్రిలోని ఓ కళాశాలలో ప్రధానాచార్యులుగా పనిచేస్తున్నారని తెలిపారు. బాధితురాలి బంధువు మృతి చెందగా అక్కడికి వెళ్లారని పేర్కొన్నారు. ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగుల గొట్టి ఐదుతులాల బంగారు నెక్లెస్ అపహరించినట్లు చెప్పారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

కాల్వబుగ్గను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: కాల్వబుగ్గను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని జిల్లా జడ్పీ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్, తెదేపా పాణ్యం ఇన్‌ఛార్జి ఏరాసు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయానికి చెందిన 2018 కాలమానిని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నాటికి భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం కావలసిన అవసరాలను ప్రతిపాదనల రూపంలో నివేదిస్తామన్నారు. ఈ సందర్భంగా రహదారులు, నీటి సమస్యలను ఆలయ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఛైర్మన్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం బుగ్గరామేశ్వరస్వామికి, భ్రమరాంబదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రసాద్, ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ శర్మ, కాల్వ, హుసేనాపురం సర్పంచులు బాకర్ సాహెబ్, చిన్నఅయ్యన్న, ధర్మకర్తలు కోదండరామిరెడ్డి, వడ్డె రాముడు, రమేష్‌బాబు, వెంకటరమణ పాల్గొన్నారు.



ఓర్వకల్లు మండలం కాల్వలోని ఆలయం

కేసీకి నీరివ్వకుంటే రైతులకు నష్టం

గడివేముల, న్యూస్‌టుడే: కేసీ ఆయకట్టుకు నీరివ్వకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని మండల ఉపాధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, చిందుకూరు సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు తిరుపంరెడ్డి తెలిపారు. గడివేములలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయకట్టుకు నీరందక పంటలు క్రమంగా ఎండుతున్నాయన్నారు. మండలంలోని పది గ్రామాల పరిధిలో పదివేల ఎకరాల్లో పంటలు సాగులో ఉన్నాయన్నారు. జొన్న కంకి దశలో ఉందన్నారు. ప్రస్తుతం నీరు పెట్టుకుంటే పంట ఎండిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టినా, మిరప ఎండిపోతే రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుందన్నారు. జిల్లా సర్వోన్నతాధికారి చర్యలు తీసుకుని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి రెండు పంపులు ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని కోరారు.



శ్రమదానం చేస్తున్న ఐజీ షేక్ మహమ్మద్‌ఇక్బాల్

మైదానంలో ఆటలతో ఆరోగ్యం

గార్గేయపురం(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులు మైదానంలో ఎక్కువ సమయం గడిపితే ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మండలంలోని గార్గేయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో రాణించి పాఠశాలకు ఖ్యాతి తేవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు రామశేషయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన మాటకు తగినట్లుగా కూలీలను పెట్టి ఐజీ మైదానమంతా శుభ్రం చేయించారని తెలిపారు. ముళ్ల కంపలు, పెద్ద రాళ్లు, గాజు వడకలు, మందు బాటిళ్లు, మందుబాబుల ఆగడాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్సై గిరిబాబు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాకు బైరెడ్డి సేవలు అవసరం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీకి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి సేవలు అవసరమని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి పేర్కొన్నారు. స్థానిక పాణ్యం బస్టాండు సమీపంలో నిర్మిస్తున్న వినాయకుని ఆలయాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నుంచి వచ్చిన కొందరు డూప్లికేట్ నాయకులు పచ్చ చొక్కాలు వేసుకుని అన్యాయం చేస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా తెదేపాకు ఆయన సేవలందించారన్నారు. ఎమ్మెల్సీగా కె.ఇ. ప్రభాకరరెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక కావడం జిల్లా అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. పాణ్యం ప్రజలకు మనోధైర్యాన్ని ఇచ్చిన వినాయక గుడి రహదారి విస్తరణలో తొలగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఆటోమాబు, కరుణాకరరెడ్డి, రాజశేఖర్, కుట్టి, తదితరులు పాల్గొన్నారు.



దేవాలయం నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి

సరళ పద్ధతిలో గణిత బోధన

గని(గడివేముల), న్యూస్‌టుడే: సరళ పద్ధతిలో గణిత బోధన చేసేందుకు కృషి చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. గణిత పాఠ్యాంశాలకు సంబంధించి వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సూత్రాలు, రేఖాంశాలు వంటి వాటిని చార్టుల రూపంలో ప్రదర్శించారు. చతురస్రాలు, త్రిభుజాలు తయారు చేసి ప్రదర్శించారు. గ్రామంలోని మండల పరిషత్, ప్రత్యేక పాఠశాల, ఉర్దూ పాఠశాల విద్యార్థులు వచ్చి తిలకించారు. గణితం సరళతరంగా బోధిస్తే విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌బాషా, శాలిమియ్యా తదితరులు పాల్గొన్నారు.



గణితంపై ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

దూపాడు(కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి తప్పకుండా మొక్కలు నాటి పరిరక్షించాలని డా. కె. వి. సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఛైర్మన్ డా. కె. వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దూపాడు సమీపంలోని డా. కె. వి. సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో శనివారం విద్యార్థులు ఔషధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మనం నాటే మొక్కలు భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగంగా నిలుస్తాయన్నారు. మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ప్రతి కళాశాల, పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఎ. వి. బద్రీనాథ్, వైస్ ప్రిన్సిపల్ బి. వి. రమణ, వీణ, లత, మోహనప్రియ, జోనా, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, కళాశాల యాజమాన్యం

ఖాతాదారులు ఆందోళన చెందవద్దు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్లమెంటులో త్వరలో ప్రవేశ పెట్టబోతున్న ఎఫ్ఆర్‌డీఐ బిల్లుపై ఖాతాదారులు, సామాన్యుల్లో నెలకొన్న అపోహలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం పాణ్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఖాతా దారులకు మరింత రక్షణ కల్పించడానికే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. బయట వస్తున్న వదంతులను నమ్మి భయాందోళన చెందవద్దని తమ బ్యాంకులో డిపాజిటర్ల సొమ్ముకు పూర్తి భద్రత ఉంటుందన్నారు.

ఏపీయూటీఎఫ్ కాలమానిని విడుదల

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య(ఏపీయూటీఎఫ్) నూతన సంవత్సరం కాలమానిని, దైనందినిని శనివారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో కోటయ్య విడుదల చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఏపీయూటీఎఫ్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుసేన్, వెంకట్రాముడు, వరాహ మయ్య, రవికుమార్, వీరేష్, ఉపేంద్ర, శ్రీహరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భోగేశ్వరం అభివృద్ధికి ధర్మకర్తల మండలి కృషి

గడివేముల, న్యూస్‌టుడే: దుర్గాభోగేశ్వరాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ధర్మకర్తల మండలి ఎంతో కృషి చేస్తోందని ఎస్సై రామాంజనేయరెడ్డి తెలిపారు. భోగేశ్వరాలయంలో శనివారం కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఏటా ఆలయం తరఫున కాలమానిని ముద్రించి భక్తులకు అందివ్వడం సంతోషకరమన్నారు. ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్, ఆలయ ఛైర్మన్ శ్రీనివాసులు, సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రసాద్, పరమేశ్వరరెడ్డి, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎస్ఐ రామాంజనేయరెడ్డి

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

గడివేముల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనీ ఏపీఎం అంబమ్మ సూచించారు. గడివేములలో జరిగిన పొదుపు సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సాధికారమిత్రల సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం 42 పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ పథకాలు అందించేలా చర్యలు తీసు కోవాలన్నారు. సంఘంలోని 35మంది సభ్యులకు ఒక సాధికార మిత్ర ఉంటారని చెప్పారు. చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం, చంద్రన్న పసుపు కుంకుమ, కాపు కార్పొరేషన్, వడ్డెర, బ్రాహ్మణ సంక్షేమం, ఎంబీసీ కులాలకు రుణాల పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వాటన్నింటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం అంబమ్మ

పత్తికొండ

కూరగాయల ధరలు- నిన్నటివి (కిలో రూ.లలో)

పత్తికొండ గ్రామీణ: టమోటా 10, ఉల్లిగడ్డలు 30, పచ్చిమిర్చి 10, వంకాయలు 20, బీర 20, చౌళెకాయలు 20, క్యాబేజీ, 30 క్యారెట్ 30, ఆలూ 30, బెండ 20, బీన్స్ 50

మాంసం, చికెన్ ధరలు (కిలో రూ.లలో)

మాంసం 440, చికెన్ 150

వృద్ధులకు దుప్పట్ల అందజేత

మద్దికెర, న్యూస్‌టుడే : మద్దికెరలోని శివజ్యోతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్థానిక విద్యాసాయి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు శనివారం దుస్తులు, పండ్లు, దుప్పట్లు అందజేశారు. అలాగే బురుజుల గ్రామానికి చెందిన యువకులు కూడా వృద్ధులకు అవసరమైన దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు నారప్ప తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

పత్తికొండ- లక్ష్మి: ఎంసీఏ, **వెల్దుర్తి- గౌరి:** హలో



గోవును విరాళంగా ఇస్తున్న చిన్నరంగన్న

శ్రీరంగనాథస్వామికి గోవు విరాళం

పెరవలి (మద్దికెర), న్యూస్‌టుడే : మండలంలోని పెరవలి శ్రీరంగనాథ స్వామికి భక్తులు గోపూజ నిమిత్తం గోవును విరాళంగా ఇచ్చారు. అనంతపురం జిల్లా వజ్రకరూరుకు చెందిన చిన్నరంగన్న కుటుంబ సభ్యులు శనివారం గ్రామానికి వచ్చి రూ.35 వేల విలువైన గోవును ఆలయ సిబ్బందికి అప్పగించారు. గోవును ఇలా ఇవ్వడం ఎంతో మంచిదని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బారిక అంజనయ్య తదితరులు పాల్గొన్నారు.

జనవరి 2 నుంచి జన్మభూమి- మా ఊరు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2వ తేదీ నుంచి జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అబ్దుల్‌వహిద్ తెలిపారు. 2న మల్లెపల్లి, అల్లుగుండు, 3న నార్లపురం, అల్లుగుండు, చెరుకులపాడు, 4న బొయినపల్లి, నర్సాపురం, సర్పరాజపురం, 5న రత్నపల్లి, లక్ష్మినగరం, 6న రామళ్లకోట, గోవర్ధనగిరి, 7న బుక్కాపురం, కలుగొట్ల, 8న శ్రీరంగాపురం, పుల్లగుమ్మి, 9న సూదేపల్లి, బింగిదొడ్డి, 10న పేరేముల, బోగోలు, 11న వెల్దుర్తి, మదార్‌పురం గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కృష్ణగిరి: జనవరి 2 నుంచి 11 వరకు మండలంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మురళీ మోహనమూర్తి శనివారం తెలిపారు. 2న ఎస్.హెచ్.ఎర్రగుడి, 3న అమకతాడు, 4న లక్కసాగరం, సీహెచ్.ఎర్రగుడి, 5న టి.గోకులపాడు, తొగర్చేడు, 6న పోతుగల్లు, ఆగవేలి, 8న కోయిలకొండ, చిట్యాల, 9న ఆలంకొండ, కటారుకొండ, 10న ఎరకల చెరువు, కంబాలపాడు, 11న కృష్ణగిరి గ్రామాల్లో కార్యక్రమాలు ఉంటాయని ఆయన వెల్లడించారు.

అదనపు విధులు.. అందని సేవలు

- గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం
- మండలానికి ఐదుగురికి మించి కార్యదర్శులు లేని పరిస్థితి
- ఒక్కో కార్యదర్శికి రెండేసి గ్రామాల బాధ్యతలు



హంప ఎస్సీ కాలనీలో చేతిపంపు దుస్థితి

మద్దికెర, వెల్దుర్తి, న్యూస్‌టుడే: పంచాయతీల పాలనకు అవసరమైన అధికార యంత్రాంగం కొరతతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. కనీసం సౌకర్యాలను కల్పించలేని దుస్థితిలో ఇంకా ఎన్నో పంచాయతీలు ఉన్నాయి. పారిశుద్ధ్య చర్యలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పలు గ్రామాలు నోచుకోవడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగానే మిగిలిపోయింది. కొన్ని గ్రామాలకు మంజూరైన నిధులను సైతం ఖర్చు చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రతి పంచాయతీ కార్యదర్శికి అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంపైనా వారు పూర్తిస్థాయిలో దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి పాటుపడలేని పరిస్థితి నెలకొంది.

జిల్లాలో 889 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉన్నది 400 మంది కార్యదర్శులే. దీంతో సగటున 2 పంచాయతీల నుంచి 6 పంచాయతీల వరకూ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామాల్లో పాలనపై దృష్టి సారించలేకపోతున్నామంటూ వారంటున్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యమే కాకుండా కనీసం ముఖ్యమైన పారిశుద్ధ్య పనులను సైతం పర్యవేక్షించి అమలు చేయలేని దయనీయ పరిస్థితులు గ్రామాల్లో ఉన్నాయి. ఈ కారణంగా ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి, మురుగునీరు నిలిచిపోయి వ్యాధులు ప్రబలే పరిస్థితి తలెత్తిందంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నియోజకవర్గంలోని తుగ్గలి మండలంలో 19 గ్రామ పంచాయతీలు 34 మజరా గ్రామాలు ఉండగా ఇక్కడ కేవలం ఐదుగురు కార్యదర్శులు మాత్రమే పనిచేస్తున్నారు. మద్దికెరలో 7 పంచాయతీలకు గాను నలుగురు కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. వెల్దుర్తిలో 22 గ్రామపంచాయతీలకు 11 మంది కార్యదర్శులు పనిచేస్తున్నారు. కృష్ణగిరి మండలంలో 15 పంచాయతీలకు గానూ 9 మంది విధుల్లో ఉన్నారు. పత్తికొండ మండలంలో 15 గ్రామ పంచాయతీలకు గానూ ఐదురు కార్యదర్శులు మాత్రమే పనిచేస్తుండడం విశేషం.



నడిచేందుకు సైతం సరైన దారిలేని ఈ గ్రామం వెల్దుర్తి మండలం మల్లేపల్లెలోది. వీధుల్లో మురుగునీరు పారేందుకు కాలువలు లేక పోవడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు లేని కారణంగా గ్రామాలు మురుగుమయంగా మారాయి. దీంతో స్థానికులు ఈ దారుల్లో నడిచేందుకు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాకుండా మురుగునీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మా ఇబ్బందులు పట్టించుకునే వారే లేరంటూ స్థానికులు వాపోతున్నారు. ఇలా ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధ్యం లోపించి ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం 11 మంది కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. దీంతో ఒక్కో పంచాయతీ కార్యదర్శికి అదనపు బాధ్యతలు అప్పగించారు. వారు గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టేందుకు అవసరమైన సిబ్బంది కొరతతో గ్రామాలు చెత్తకుప్పలను తలపిస్తున్నాయి.

శిథిలమైనా పట్టించుకునే వారేరీ

శ్రీనివాసులు, బసినేపల్లి



గ్రామంలో ఉన్న పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. అయినా పట్టించుకునే వారు లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి. కొత్త భవనం నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలి. గ్రామాల్లో ఇప్పటికి సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. కార్యదర్శులు లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడంలేదు.

అదనపు బాధ్యతలతో ఇబ్బందులు

సంజప్ప, పంచాయతీ కార్యదర్శి, అగ్రహారం



నాకు అగ్రహారంతో పాటు యడవలి పంచాయతీని అప్పగించారు. దీనివలన విధుల్లో ఇబ్బంది అవుతోంది. దీనికి తోడు ఓడీఎఫ్ గ్రామాల లక్ష్యాన్ని చేరుకునే పనిలో ఇతర పనులను సకాలంలో పూర్తి చేయలేని పరిస్థితి. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలకు అవసరమైన సిబ్బంది కొరత వేధిస్తోంది. అదనపు బాధ్యతలు లేకుంటే.. గ్రామాభివృద్ధి విషయంలో పురోగతి చూపగలం.

ఆదోని డివిజన్‌లో కొరత అధికంగా ఉంది

వీరభద్రప్ప, డివిజనల్ పంచాయతీ అధికారి



ఆదోని డివిజన్‌లో 297 పంచాయతీలకు గానూ 135 మంది పంచాయతీ కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. దీంతో అదనపు బాధ్యతలు ఇవ్వక తప్పడంలేదు. త్వరలోనే జిల్లాకు కొత్తగా 86 మంది కార్యదర్శుల నియామకం జరగనుంది. వారు వస్తే డివిజన్‌కు ప్రాధాన్యమిచ్చేలా ఉన్నతాధికారులను కోరతాం. దీనికి తోడు ప్రభుత్వం ఒప్పంద పద్ధతిపై పంచాయతీ కార్యదర్శులను నియమించే ప్రక్రియ చేస్తోంది. ఇవన్నీ పూర్తయి, కార్యదర్శుల నియామకం జరిగితే ఇబ్బందులు తప్పుతాయి.

ఇండోర్ స్టేడియం ప్రారంభమయ్యేదెప్పుడో



పత్తికొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియం ఎప్పుడు ప్రారంభిస్తారని క్రీడాకారులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారు. ఇండోర్ స్టేడియం భవనం నిర్మాణం పూర్తయింది, విద్యుత్తు సౌకర్యం, జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. నాలుగేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభమై ఇప్పటికీ ఉపయోగంలోకి రాలేదని క్రీడాకారులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లింపులు జరగకపోవడంతో గుత్తేదారుడు స్టేడియాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించలేదని తెలిసింది. వెంటనే ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. పాలకులు, అధికారులు చొరవ తీసుకొని కొత్త ఏడాదిలోనైనా అందుబాటులోకి తేవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, పత్తికొండ

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

మద్దికెర, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో యువతకు, విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధికారి నరసింహారెడ్డి అన్నారు. శనివారం రమణ మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి స్థానికులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. స్థానికులు కిష్టన్న, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.



రమణ మహర్షి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న స్థానికులు

పడక గది.. పాకశాలై..



ఈ చిత్రంలో వంటపాత్రలు ఉన్న గది వాస్తవానికి ఎస్సీ బాలికల వసతి గృహంలో బాలికలు చదువుకోవడానికి, రాత్రి పడుకోవడానికి కేటాయించారు. అయితే వసతి గృహంలో వంటశాల శిథిలమైంది. మరమ్మతులకు నిధులు కేటాయించలేదు. దీంతో వంట చేసేందుకు గదులు లేకపోవడంతో ఇందులో ఉన్న విద్యార్థినులను మరో గదికి బదలాయించి ఈ గదిని వంటశాలకు ఉపయోగిస్తుండటం గమనార్హం.

- న్యూస్‌టుడే, పత్తికొండ పట్టణం



పత్తికొండ

రహదారి భద్రతపై అవగాహన

తుగ్గలి, న్యూస్‌టుడే : తుగ్గలిలోని ఏఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతపై పోలీసులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కేశవ మాట్లాడుతూ యువత రహదారి నియమాలు పాటించేలా గ్రామీణులను చైతన్యం చేయాలని కోరారు. రహదారి ప్రమాదాలపై చైతన్యం కలిగేంచి లఘు చిత్రాలను ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు చూపించారు. అలాగే నూతన ఏడాది వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి ఎవరైనా మద్యం తాగి ద్విచక్ర వాహనాలపై అతి వేగంగా వెళ్లడం, రహదారులపై అల్లర్లు చేయడం, ప్రజలకు ఇబ్బంది కల్గించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ ధ్యేయం

కృష్ణగిరి, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడమే యూటీఎఫ్ ప్రధాన ధ్యేయమని మండల యూటీఎఫ్ అధ్యక్షులు ఎన్.వి.శేషారెడ్డి అన్నారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో మండల విద్యాధికారి రామ్మోహన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసే ఉద్యమం ఆపేది లేదన్నారు. అనంతరం 2018 నూతన కాలమానిని, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హేమంత్, రవికుమార్, కృష్ణవేణి, ప్రమీలాకుమారి, ప్రసాద్ రెడ్డి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న మండల విద్యాధికారి రామ్మోహన్, ఇతరులు


వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని అల్లుగుండు గ్రామంలో కర్నూలు మైక్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు రాజునాయక్ గ్రామస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వీటివల్ల వ్యాధులు ప్రబలవన్నారు. అనంతరం వివిధ వ్యాధులకు గురైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీకాంత్, రవి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భజన పోటీలు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ జిల్లా స్థాయి భజన పోటీలను నిర్వహించారు. వీటిలో కృష్ణగిరి మండలంలోని లక్కసాగరం గ్రామానికి చెందిన భజన బృందం మొదటి స్థానంలో నిలవగా గ్రామానికి చెందిన ఎస్‌బీ మనోహర్ రూ.10 వేల నగదు బహుమతి అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కడిమెట్ల బృందానికి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖరగౌడు రూ.6 వేల నగదు బహుమతి అందించారు. 3, 4, 5 స్థానాల్లో నిలిచిన బృందాలకు స్థానికులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి అధ్యక్షుడు రమేష్‌గౌడు, సభ్యులు చంద్రశేఖర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


పోటీల్లో పాల్గొన్న ఓ భజన బృందం

సౌర దీపాలు.. నిర్వహణ లోపాలు

-దాతల దాతృత్వం.. దొంగల పాలు

మద్దికెర, న్యూస్‌టుడే: గ్రామాల్లో విద్యుత్తు కోతల సమయంలోనూ సౌరవెలుగులు నింపాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వీధి దీపాలు దొంగల పాలవుతున్నాయి. వీటి ఏర్పాటు కోసం ప్రజల వాటా కింద 20 శాతం నిధులు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి అర్ధగేరి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు రూ.2.50 లక్షలు సమకూర్చారు. వాటర్ షెడ్ పథకం నుంచి రూ.10 లక్షలు జమ చేశారు. ఆ నిధుతో వీధుల్లో 35 దీపాలు ఏర్పాటు చేశారు. అయితే ఈ పథకం మూన్నాళ్ల ముచ్చటైంది. 3 నెలలు గడవక ముందే అవి మూలనపడ్డాయి. కారణం వాటి సంరక్షణ పట్టించుకోకపోవడమే.

సమన్వయం లేక..

వీధి దీపాలు ఏర్పాటు చేసిన వాటర్‌షెడ్ సిబ్బంది కాని, ఇటు పంచాయతీ సిబ్బంది కాని వీటి నిర్వహణను పట్టించుకోవడం లేదు. పైగా తమకు సంబంధం లేదంటున్నారు. మొత్తంగా నిర్వహణను గాలికి వదిలేశారు. దీంతో రూ.లక్షల విలువైన పరికరాలు పాడై దొంగల పాలవుతున్నాయి. ఏర్పాటు చేసేంత వరకే తమ బాధ్యత అంటూ వాటర్‌షెడ్ విభాగం అంటుంటే.. ఆ దీపాల్లో నాణ్యత లేదంటూ పంచాయతీ పాలకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వాటి నిర్వహణను ఎవరో ఒకరు చేపట్టి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.


బ్యాటరీ చోరీకి గురై.. సౌరదీపం మొక్కుబడై..

నిర్వహణ బాధ్యత పంచాయతీదే

శ్రీధరరెడ్డి, వాటర్‌షెడ్ ప్రాజెక్టు అధికారి, పత్తికొండ

గ్రామాల్లో వాటర్‌షెడ్ పథకం అమలు చేసే సమయంలో ప్రవేశ పని కింద మంజూరైన నిధులు వెచ్చించి గ్రామంలో సౌరవీధి దీపాలు ఏర్పాటు చేసిన మాట వాస్తవమే. ఏర్పాటు చేసే వరకే మా బాధ్యత. ఆపై వాటి నిర్వహణను పంచాయతీ వారే చేపట్టాలి. వీధి దీపాల నిర్వహణ వారి పరిధి లోదే. సంబంధం లేదనడం భావ్యం కాదు. నాణ్యమైన వాటినే ఏర్పాటు చేశాం. నిర్వహణ లోపించడం వల్లే అవి పనిచేయడం లేదు.

అభివృద్ధిని కాలరాస్తున్నారు

-రాజశేఖర్, మద్దికెర



దాతలు వెలుగు చూపితే.. పంచాయతీ పాలకులు అభివృద్ధిని కాలరాస్తున్నట్లు ఉంది. దీపాల నిర్వహణ పంచాయతీ చూడాలి. కనీసం ఆ మాత్రం కూడా చేయలేరా. దాతలు, వాటర్‌షెడ్డు నిధులు సమకూర్చి పంచాయతీలో సౌరదీపాలు ఏర్పాటుచేస్తే.. కనీసం వాటి నిర్వహణ పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు ఈ విషయంలో బాధ్యత వహించాలి.

కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది

రఘునాథ్, మద్దికెర



సౌర వీధి దీపాలను ఎత్తుకెళ్లి ముళ్ల పొదల్లో పడవేసినా రక్షించుకొనే దిక్కులేదు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ముఖ్యంగా పంచాయతీ పాలకులే వీటి నిర్వహణ చేపట్టాలి. వారే తప్పించుకునే ధోరణిలో వ్యవహరించడం మంచిది కాదు. ఇప్పటికైనా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలి. అందులోని విలువైన బ్యాటరీలు చోరీకి గురికాకుండా చూడాలి. లేకుంటే ఇకముందు ఇలాంటి పనులకు దాతలెవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడుతుంది.

నాణ్యత లేనివి ఏర్పాటు చేశారు

నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి



రూ.లక్షలు వెచ్చించి నాణ్యత లేని సౌర వీధి దీపాలు ఏర్పాటు చేశారు. అందువల్లే అవి పని చేయకుండా మూలనపడ్డాయి. ఇంత వరకూ వాటర్ షెడ్ అధికారులు వాటిని పంచాయతీకి అప్పగించలేదు. అందువల్లే మేము వాటి నిర్వహణను పట్టించుకోవడం లేదు. వాటి స్థానంలో త్వరలోనే ఎల్ఈడీ దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. మాకు అప్పగించని కారణంగా వాటి నిర్వహణ పంచాయతీ పరిధిలోకి రాదు.

మద్దికెరలోని సాయినగర్ కాలనీలో ముళ్లపొదల్లో పడివున్న సౌరవీధి దీపం ఇది. గ్రామానికి చెందిన దాతలు వీటి ఏర్పాటుకు 20 శాతం నిధులు వెచ్చించగా వాటర్ షెడ్డు పథకం నుంచి మిగతా నిధులు ఇందుకు సమకూర్చారు. ఇలా ఒక్కో సౌర దీపం ఏర్పాటుకు రూ.35 వేలు వెచ్చించారు. ఇలా మొత్తంగా రూ.12.5 లక్షల నిధులు ఖర్చు చేశారు. అయితే వీటి నిర్వహణను అటు వాటర్‌షెడ్ అధికారులు కాని, పంచాయతీ కాని పట్టించుకోని కారణంగా నిరుపయోగంగా మారాయి. ఇదే అదనుగా కొందరు స్తంభాలనీ పెకలించి బ్యాటరీలు అపహరించారు. ఇలా గ్రామంలో 20కి పైగా పనిచేయకుండా పోయినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వీటి బ్యాటరీలు ట్రాక్టర్లకు వినియోగిస్తున్నట్లు సమాచారం. ఇలా విలువైన వస్తువులకు భద్రత లేకపోవడంతో పాటు దాతల దాతృత్వం దొంగల పాలవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ముళ్లపొదల నడుమ సౌరశక్తి వీధి దీపం